శ్రీమతే రామానుజాయ నమః

పూదత్తాళ్వారులు అనుగ్రహించిన

ఇరణ్డామ్ తిరువన్దాది

శ్రీ పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్య, అప్పిళ్ళై ఉరైలతో

మొదటిభాగం (1-50 పాశురాలు)

భావప్రకాశిక ఆంధ్రవ్యాఖ్యానంతో

'పండితరత్న' డా|| ఉ. వే. శ్రీమాన్ ఈయుణ్ణి అళగ శింగరాచార్యులు.

ఉ.వే.శ్రీమాన్ డా.కందాళవేంకటాచార్యస్వామి వారి

88వ తిరునక్షత్రోత్సవ జ్ఞాపిక

శ్రీ పెరియవాచ్చాన్‌పిళ్ళై

శ్రీమతే రామానుజాయ నమః

పూదత్తాళ్వారులు అనుగ్రహించిన

ఇరణ్డామ్ తిరువన్దాది

శ్రీ పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్య, అప్పిళ్ళై ఉరైలతో

మొదటిభాగం (1-50 పాశురాలు)

భావప్రకాశిక ఆంధ్రవ్యాఖ్యానంతో

'పండితరత్న' డా|| ఉ. వే. శ్రీమాన్ ఈయుణ్ణి అళగ శింగరాచార్యులు.

ఉ.వే.శ్రీమాన్ డా.కందాళవేంకటాచార్యస్వామి వారి

88వ తిరునక్షత్రోత్సవ జ్ఞాపిక

ఇరండామ్ తిరువందాది – సవ్యాఖ్యానమ్

అనువాదం : **'పండితరత్న' డా|| ఉ. వే. శ్రీమాన్ ఈయుణ్ణి అళగ శింగరాచార్యులు.**

ప్రకాశకులు : **ఆచార్య కుటుంబసభ్యులు**

ప్రతులు : 500

ప్రథమ ముద్రణం: **జూలై 2024**

ఆవిష్కరణం : 19-7-2024

వేదిక : **కాంచీపురం**

ముఖచిత్రం : పూదత్తాళ్వారులు

ఈ గ్రంథము, ఉ.వే.శ్రీమాన్ డా.కందాళవేంకటాచార్యస్వామి(విజయనగరము) వారి 88వ తిరునక్షత్రోత్సవ జ్ఞాపికగా వారి కుటుంబసభ్యులు ముద్రించినది.

"శ్రీమద్భూతమునీశ్వరస్య వేదసదృశం దివ్యప్రబంధం పర–
జ్ఞానావిష్కరణే ధృతస్వహృదయం శ్రీకృష్ణసూర్యాహ్వయః,,
అంతాదిక్రమబంధురం మధురయా రత్నప్రవాళాఖ్యయా
శైల్యా సంజనయన్ ముదం బహువిదాం చక్రే గురుః వ్యాకృతమ్."

భూత మునీంద్రులు అనుగ్రహించిన " ఇరండామ్ తిరువందాది" అనే ప్రబంధం వేదంతో సమానమైనది. అందులో, పరజ్ఞానం అనే భక్తిదశావిశేషం విశేషించి ప్రతిపాదింపబడింది. ఇది అంతాది అని ద్రావిడ సాహిత్య ప్రక్రియాక్రమంలో రచింపబడినందువల్ల చాలా అందమైనది. దీనిని, శ్రీకృష్ణసూరి అనే పేరు కలిగిన పెరియ వాచ్చాన్ పిళ్ళై అనే ఆచార్యులు మణిప్రవాళశైలిలో పండితులకు ఆనందాన్ని కలిగిస్తూ వ్యాఖ్యానించారు.

శ్రీమతే రామానుజాయ నమః

ఉభయ వేదాంత వాచస్పతి, ద్రావిడ వేదాంత విశిష్ట పండిత,
పండితరత్న, టిటిడి ఏడిపి నాలాయిర దివ్యప్రబంధపరీక్షాధికారి
K. Venkatacharyulu, M. A.
Retd. Head of the Dept of Telugu,
Sri Y N College, NRASAPUR.
4 –1– 22/1, Kovela Street,
NARASAPUR–534 275, W. G Dist.
Phone– 08814–275811

STHANACHARYA,
Sri Adikesava &Emberumanar
Swami Temple.

స్వస్తి శ్రీ ర్దిశతాత్ Date: 19-06-2024

పూదత్తాళ్వారులు– ఇరండామ్ తిరువందాది – పరజ్ఞాన దశ

ఇఱైవనై క్కాణుమ్ ఇదయత్తిరుళ్ కెడ, ఞానమ్ ఎన్నుమ్
నిఱై విళక్కేఱ్ఱియ పూతత్ తిరువడి తాళ్ కళ్ –, నెంజత్తు
ఉఱైయ వైత్తాళుమ్ ఇరామానుశన్ పుగళ్ ఓదుమ్ నల్లోర్
మఱైయినై న్కాత్తు, ఇన్ద మణ్ణగత్తే మన్న వైప్పవరే

(ఇరామానుశ నూఱ్ఱన్దాది– తొమ్మిదవ పాశురం)

సర్వస్వామి అయిన శ్రీమన్నారాయణుని దర్శనానుభవానికి ఆటంకమైనది – హృదయంలోని అజ్ఞానం అనే అంధకారం. అది తొలగడానికి జ్ఞానదీపాన్ని వెలిగించి, స్వామి వైభవాన్ని పూర్ణంగా దర్శించి అనుభవించినవారు, పూదత్తాళ్వార్లు. వారి శ్రీచరణాన్ని సంతత భావన చేసినవారు, శ్రీరామానుజులు. వారి కళ్యాణ గుణాన్ని సంతతస్మరణ చేసే మహాత్ములు బాహ్య కుదృష్టులచే అవిచాల్యమైన రీతిలో వేదాన్ని రక్షించేవారు.

తిరుక్కోవలూర్ దివ్య క్షేత్రంలో వేంచేసి ఉండే త్రివిక్రమ భగవానుని సేవించడం కోసం వేంచేసిన ముదలాళ్వార్లు పొయ్‌గై ఆళ్వారులు, పూదత్తళ్వారులు, పేయాళ్వారుల మధ్యలో చేరి, సమర్థం కావించిన

శ్రియఃపతిని దర్శించి, అనుభవ పరీవాహ రూపంగా అనుగ్రహించిన పాశురాలే ముదలాళ్వారుల మూడు తిరువందాదులు. వీరిలో మొదటి వారైన పొయ్యిగై ఆళ్వారులు భగవానుని దర్శించడానికి భూమిని ప్రమిదగాను, సముద్రాన్ని నేయిగాను, సూర్యుని అందులో వెలిగే దీపంగాను భావన చేసి, ఆ భగవానుడు "*ఆళ్వి*యాన్" సుదర్శన చక్రధారి అని అనుభవించినారు. రెండవవారైన పూదత్తాళ్వారులు తమ ప్రేమనే ప్రమిదగాను, భగవదనుభవాన్ని నేయిగాను, సతత భావననే వెలిగే వత్తిగాను భావించినారు. ఈ రెండు దీపముల ద్వారా భగవానుని "తిరుక్కండేన్ పొన్ మేని కండేన్"– లక్ష్మిని దర్శించాను లక్ష్మీసాహచర్యంతో ప్రకాశించే భగవానుని దివ్యమంగళవిగ్రహాన్ని దర్శించానని ఆనందించినారు పేయాళ్వారులు. పొయ్గై ఆళ్వారులు భగవానుని చక్రధారి అని, పూదత్తాళ్వారులు అతడు నారణన్ అని, పేయాళ్వార్లు ఆ భగవానుడు లక్ష్మీసహితుడైనవాడని తెలిపినారు. దీనిద్వారా తెలిసిన విషయం – భగవంతుడు పంచాయుధధరుడు, నారాయణ శబ్దవాచ్యుడు, లక్ష్మీపతి – అని నిర్ణయించడం జరిగినది. దీనివలన, స్వామికి పరికరములు, దివ్య మంగళ విగ్రహము, లక్ష్మీనాథత్వము అంగీకరింపని దుర్మతములు అన్ని నిరస్తములైనవి.

ఈ ఆళ్వారులు ముగ్గురివి పరభక్తి, పరజ్ఞాన, పరమ భక్తి దశలు. స్వామిని ప్రత్యక్షంగా దర్శించాలనే కోరిక పరభక్తి. సేవించి ఆనందించడం పరజ్ఞానం. స్వామితో ఎడబాటు సహింపలేని స్థితి పరమ భక్తి. ఆళ్వారులు ముగ్గురికి ఈ మూడు దశలు సమానమైనవి అయినను, "ప్రాధాన్యేన వ్యపదేశాః భవంతి" అనే న్యాయానుసారం, వారి వారి అవస్థలను అనుసరించి

పై వ్యవహారములు కలిగినవి. "ఆవిద్య మంధతమసం పరిహర్తు మారాత్" అనే సూక్తిని అనుసరించి సర్వాధికారమైన రీతిలో దీనిని ఆళ్వారుల ద్వారా భగవానుడు లోకానికి కృప చేశాడు.

ముదలాళ్వారులు పరత్వంలోనూ, తిరుమలలోను అభినివేశం కలిగినవారు.

ఇక రెండవ తిరువందాదిలో పూదత్తాళ్వారుల అనుభవానికి చెందిన రెండు విషయములు.

1) తిరుమలను వర్ణించుచు, తిరుమలలోని భద్ర గజము (మదము స్రవించునది) రెండు కణుపులను గల లేత వెదురు గడను సమీపంలో గల తేనెలో రంగరించి, తన ప్రియురాండ్రకు (కరేణువులకు) తినిపించుచున్నది. అట్టిది నీలవర్ణుడైన వేంకటేశుడు వేంచేసి ఉండే పర్వతము.

భగవద్రామానుజులు తిరుమలకు వేయించినప్పుడు శిష్యుల ప్రార్థనతో ద్వయార్థాన్ని తిరుమంత్ర, చరమశ్లోకాలతో కలిపి, మధురంగా ఉపన్యసించినారు.

పైన ఉదాహరించిన పాశురంలోని భద్రగజం "పండరు మాఱన్ పశుమ్ తమిழ் ఆనందమ్ పాయ్ మదమాయ్ " – తిరువాయ్ మొழిలోని నమ్మాళ్వార్ల శ్రీసూక్తి అర్థాన్ని భావించి, ఆనంద తుందిలులైన భగవద్రామానుజులు, రెండు కనులకు వెదురుదండము – ద్వయ మంత్రం. దాని సమీపంలోని తేనె – అష్టాక్షరి, చరమశ్లోకాలు. త్రికాలజ్ఞులైన

పూదత్తళ్వార్లు శ్రీరామానుజుల ఉపన్యాస మాధుర్యాన్ని భావనచేసి, "పెరుకు మదవేఴ్‌మ్" అనే పాశురాన్ని అనుగ్రహించారని అనందాఴ్వాన్ సరస సూక్తి. అష్టాక్షరి, ద్వయం, చరమశ్లోకం సర్వేశ్వరుని ముఖారవింద నుండి సవించిన మధువులే కదా.

ఇక, రెండవది.

"అత్తియూరాన్" అనే 96వ పాశురం. "కాంచీక్షేత్రవాసి, గరుడవాహనారూఢుడు, త్రేతాగ్ని సమారాధ్యుడు, ముక్తిప్రదుడు, సముద్రమథనంలో ఉద్భవించిన హాలాహలాన్ని మింగి నీలకంఠ నామధేయం కల శివునకు కూడా ఉపాస్యదైవమైనవాడు" అని కంచి వరదుని వైభవాన్ని వర్ణించినారు.

నాలాయిరదివ్యప్రబంధాలకు సరస గంభీర వ్యాఖ్యానములను అనుగ్రహించిన వ్యాఖ్యాన చక్రవర్తి అయిన పెరియవాచ్చాంబిళ్ళై గారు ఇయఱ్పా దివ్యప్రబంధ పాశురాలకు కృప చేసిన వ్యాఖ్యానములు సంగ్రహములు.

వారి శ్రీసూక్తులలో స్వారస్యమును గ్రహించుటకు ఉభయ వేదాంత పరిణతప్రజ్ఞ అత్యంతావశ్యకము. మీదుమిక్కిలి, రచన వైశద్యము పాటవములు అపేక్షితములు. టీవీ పుష్కలంగా కలిగిన, పండిత రత్నోత్యారి బిరుదాంచితులైన, ఉ. వే. శ్రీమాన్ డాక్టర్. ఈ. ఏ. శింగరాచార్యస్వామివారు ఈ దివ్య ప్రబంధానువాదములగుట ప్రపన్న భక్తుల భాగ్య ఫలము.

విజయనగరం ప్రపన్నగోష్ఠిని వైకుంఠ తుల్యంగా మార్చినవారు– కీర్తిమూర్తి, ఉభయవేదాంత మమహోది, ఉ. వే. శ్రీమాన్ కందాళ

వేంకటాచార్యస్వామివారు. తమ తండ్రిగారు, గ్రంథాచార్యులైన ఉ. వే. శ్రీమాన్ కందాళ వేంకటాచార్యస్వామిద్వారా సంప్రదాయ గ్రంథములను సాకల్యంగా అభ్యసించినవారు ఉభయ వేదాంత విదుషీమణి శ్రీమతి జానకమ్మగారు. ప్రసార మాధ్యమాల ద్వారా ఉభయరాష్ట్రాలలోని ప్రపన్నగోష్ఠికి శ్రీమతి జానకమ్మగారు సంప్రదాయ గ్రంథాలను, స్తోత్రాలను అనుగ్రహించుట ముదావహము.

వార్షికంగా తమ తండ్రిగారి తిరునక్షత్రాన్ని (ఆషాఢ మాసం మూల) పురస్కరించుకొని, పండిత సలను, విశిష్ట పండిత సత్కారాన్ని శ్రీమతి జానకమ్మ గారు నిర్వహిస్తున్నారు. వారు ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాంచీపురంలో పెరుందేవి త్తాయార్, పేరరుళాళన్ సన్నిధిలో ఆ ప్రాంతమున ఈ కార్యక్రమాన్ని చేయడం "హేమ్నః ఫరమామోదః".

ఈ ఆచార్య తిరునక్షత్రకార్యక్రమములు వైభవంగా జరగాలని అస్మదారాధ్యదైవమైన స్వామి ఎంబెరుమానార్ సన్నిధిలో ప్రార్థించుచున్నాను.

"శుభం భూయాత్"

ఇట్లు

భాగవత విధేయుడు,

కిడాంబి వేంకటాచార్యదాసుడు.

ఇరండామ్ తిరువందాది

తులాశ్రవిష్ఠాసంభూతం భూతం కల్లోలమాలినః,
తీరే పుల్లోత్పలే మల్లాపూర్వ మీడే గదాంశజమ్.

ద్రావిడ వేదంగా ప్రసిద్ధి చెందిన నాలాయిర దివ్య ప్రబంధంలో మూడవ సహస్రంగా పరిగణింపబడేది ఇయఱ్ఱా. ఇందులో, నాథమునులచే కూర్పబడిన రెండవ ప్రబంధం ఇరండామ్ తిరువందాది. దీనిని పూదత్తాళ్వార్లు అనే దివ్యసూరి అనుగ్రహించారు. వీరు, తులా మాసం ధనిష్ఠా నక్షత్రంలో అవతరించారు. వీరు అనుగ్రహించిన ఇరండామ్ తిరువందాదిలో వెణ్బా ఛందస్సులో అనుగ్రహింపబడిన నూరు పాశురాలు ఉన్నాయి. భూతయోగి అని సంస్కృతభాషలో వ్యవహరింపబడే వీరు సరోయోగికి, మహాయోగికి సమకాలీనులు. ఈ ముగ్గురు దివ్య సూరులు తిరుక్కోవలూర్ అనే దివ్యక్షేత్రంలో భగవత్సంకల్పవశంచేత ఒకచోట ఒకనాటి, రాత్రి వర్షం కురిసే వేళ, కలసి కొన్నారు. భగవానుడు అదృశ్యంగా వీరి మధ్యకు వచ్చి, వీరి ముగ్గురికి సమర్ధాన్ని కలిగించి, తన అనుభవాన్ని అనుగ్రహించాడు. అప్పుడు కలిగిన తమ భగవదనుభవ పరీవాహ రూపంగా సరోయోగి ముదల్ తిరువందాది అనే ప్రబంధాన్ని, భూతయోగి ఇరండామ్ తిరువందాది అనే ప్రబంధాన్ని, మహాయోగి మూన్డామ్ తిరువందాది అనే ప్రబంధాన్ని అనుగ్రహించారు. ఈ మూడు ప్రబంధాలలోను నూరు పాశురాలు ఉన్నాయి. కాలక్రమాన్ని బట్టి చూస్తే, నాలాయిర దివ్య ప్రబంధ సాహిత్యంలో ఈ మూడు ప్రబంధాలు మొట్టమొదటి ప్రబంధాలు అని చెప్పవలసి ఉన్నది. అయినప్పటికీ, నాథమునులు ఈ ప్రబంధాలలోని ప్రతిపాద్యవిషయప్రాధాన్యాన్ని బట్టి, వీటిని

మూడవ సహస్రంలో మొదటగా చేర్చారు. మూడవ సహస్రం అయిన ఇయఱ్ఱా శ్రీకృష్ణ చరమశ్లోకంలోని అర్థాన్ని ప్రతిపాదిస్తున్నదని పూర్వాచార్యుల నిర్వహణ క్రమం ఉన్నందున, ఈ ప్రబంధాలు మూడు ప్రధానంగా శ్రీకృష్ణ చరమ శ్లోకార్థాన్ని అనుసంధిస్తున్నవని భావించవచ్చు. ఇది కేవలం అర్థ ప్రాధాన్యాన్ని బట్టి చేసిన నిర్వాహమే, అంతే. , ఈ ప్రబంధాలలో కూడా అష్టాక్షరి మహా మంత్రార్థం ఆ విధంగానే ద్వయ మంత్రార్థం కూడా అనుశీలింపబడింది అని భావించవలసి ఉన్నది.

ఈ ప్రబంధాలకు మూడింటికి వ్యాఖ్యాన చక్రవర్తి అని ప్రసిద్ధి చెందినవారు, పరమ కారుణికులు అయిన, శ్రీకృష్ణ సూరి అనే నామంతో సంస్కృతంలో వ్యవహరింపబడే మహాచార్యులు పెరియ వాచ్చాన్ పిళ్ళై సంగ్రహమైన మణిప్రవాళ వ్యాఖ్యానాన్ని కృప చేశారు. ఈ వ్యాఖ్యానానికి పెద్దలు కృప చేసిన సంగ్రహమైన అరుంబద వివరణం కూడా ఉన్నది. ఈ తిరువందాదులకు మూడిటికి అప్పిళ్ళై అనే తిరునామాన్ని కలిగినవారు, శ్రీమణవాళ మహామునుల కాలానికి చెందినవారైన ఆచార్యులు ఒకరు మనణిప్రవాళ భాషలో ప్రతిపదార్థరూపమైన “ఉరై” ను అనుగ్రహించారు.

ఈ వివరణలే కాకుండా, నమ్మాళ్వారుల తిరువాయి మొழி ప్రబంధానికి ఈడు అనే, 36వేల గ్రంథ పరిమితిని కలిగిన, పరమరస్యమైన వ్యాఖ్యానాన్ని కృప చేసినవారైన నంబిళ్ళై ఈ తిరువందాదులకు కూడా ఈడు అనే పేరుతోనే ఒక అద్భుతమైన మణిప్రవాళవ్యాఖ్యానాన్ని కృప చేశారు. చాలాకాలం వెలుగు చూడని దీనిని, చెన్నై నగర వాస్తవ్యులు ప్రొఫెసర్. ఉ. వే.

శ్రీమాన్ వేంకట కృష్ణ స్వామివారు ద్రావిడ భాషలో తాము రచించిన సరళ వివరణతో పాటు ముద్రించారు. ఈ వ్యాఖ్యానాలే, కాకుండా గత శతాబ్దిలో శ్రీరామానుజ సిద్ధాంత సంప్రదాయాలకు అద్వితీయంగా ప్రచార పరిరక్షణలను చేసిన మహానుభావులు కాంచీ మహావిద్వాన్, ప్రతివాది భయంకరమ్ అణ్ణంగరాచార్య స్వామివారు అనుగ్రహించిన దివ్యార్థదీపిక అనే పేరు కలిగిన ద్రావిడ వ్యాఖ్యానాలు కూడా ఉన్నాయి.

శ్రీరంగ దివ్యక్షేత్రానికి సమీపంలో ఉండే పుత్తూరు అగ్రహారంలో నివసించిన మహనీయులు, "శ్రీవైష్ణవ సుదర్శనమ్" అనే పేరుతో తమిళ మాస పత్రికను సుమారు 60 సంవత్సరాలకుపైగా నిర్వహించివారైన శ్రీ వైష్ణవ సింహం, ఉ. వే. శ్రీమాన్ ఎస్. కృష్ణ స్వామి అయ్యంగార్ స్వామివారు ఆ పత్రిక ద్వారా ఆళ్వారుల దివ్య ప్రబంధాలకు పెరియ వాచ్చాన్ పిళ్ళై అనుగ్రహించిన మణిప్రవాళ వ్యాఖ్యానాలకు సులభమైన ద్రావిడ భాషలో వివరణలను అనుగ్రహించారు.

ప్రస్తుతం, ఇరండామ్ తిరువందాది ప్రబంధంలోని మొదటి 50 పాశురాలకు పెరియ వాచ్చాన్ పిళ్ళై వ్యాఖ్యానం, దానికి శ్రీ కృష్ణ స్వామి అయ్యంగార్ స్వామి వారు అనుగ్రహించిన ద్రావిడ వివరణను అనుసరించి సిద్ధం చేసిన తెలుగు అనువాదం ముద్రిముంపబడుతున్నవి. తమ గ్రంథాలను అన్నిటిని తెలుగులో అందరికరించి, ప్రచురించడానికి అనుమతిని ఉదారంగా అనుగ్రహించిన శ్రీ కృష్ణ స్వామి అయ్యంగార్ స్వామివారికి దాసుడు అనేక కృతజ్ఞతలను సమర్పించుకుంటున్నాడు. ఈ అనువాదంలో ఉండే దోషాలు దాసునివే అని సవినయంగా మనవి చేసుకుంటున్నాడు.

ఈ గ్రంథం ఇప్పటికి సుమారు 6 సంవత్సరాల క్రితమే సిద్ధం చేయబడినప్పటికీ, అనూహ్యమైన అనేక కారణాల కారణంగా దీని ముద్రణ వాయిదా పడుతూ వచ్చింది. ఇప్పటికి ఇది భగవానుని కృప, భూతయోగి అనుగ్రహం, భగవద్రామానుజ కటాక్షంవల్ల ముద్రించబడడం ఆనందంగా ఉన్నది. ఇది, కీర్తి మూర్తులు, ప్రసిద్ధ విద్వాంసులు ఉ. వే. శ్రీమాన్ కందాళ వేంకటాచార్యస్వామివారి తిరునక్షత్ర మహోత్సవ భవ్య స్మృతిగా ముద్రింపబడడం ఇంకా ఆనందదాయకం. దీనికి సహకరించ, ప్రోత్సహించిన ప్రసిద్ధ విదుషీమణి శ్రీమతి కె. వి జానకమ్మగారికి నా హృదయపూర్వక ధన్యవాదసమర్పణను చేసుకుంటున్నాను. ఈ అనువాదాన్ని కటాక్షించి, మంగళాశాసనాలను అనుగ్రహించిన పండితరత్న, ఉభయ వేదాంత వాచస్పతి, ఉ. వే. శ్రీమాన్ కిడాంబి వేంకటాచార్య స్వామివారి సన్నిధిలో కృతజ్ఞతాపూర్వకంగా దండం సమర్పిస్తున్నాను. ఈ గ్రంథాన్ని డిటిపి చేయడంలో సహకరించిన శ్రీ చంద్రశేఖర్, శ్రీమతి జయలక్ష్మి (తిరుపతి) గార్లకు అనేక కృతజ్ఞతలు. దీనిని ముద్రణకు అనుకూలంగా సిద్ధం చేయడంలో సహకరించిన హైదరాబాదు వాస్తవ్యులు, శ్రీమాన్ వంగల కేశవ అయ్యంగార్ స్వామివారికి నా మంగళాశాసనాలు. స్వస్తి.

ఇట్లు
భాగవత విధేయుడు,
ఈ. ఏ. శింగరాచార్యులు

అస్మద్గురుభ్యో నమః

వాధూలాన్వయ సంజాత మప్పలార్య తనూభవమ్।
గోపాలాచార్య సచ్ఛాత్రం వన్దే వేంకటదేశికమ్॥

ముక్తాఫలము

ఎన్ పిఱవి తీర ఇఱైంజినే నిన్నముతా
అన్బేతకళి యళిత్తానై, – నన్ పుకళ్ శేర్
శీతత్తార్ ముత్తుక్కుళ్ శేరుమ్, కడల్ మల్లై
పూదత్తార్ పొన్నుమ్ కళల్.

భగవద్బంధువులకు భక్తిపూర్వక వందనములు. భగవదనుగ్రహముతో పదిమంది భక్తిరూపాపన్న జ్ఞానమును పొంది పరవశులై పరమాత్మను కీర్తించినారు. భగవదనుభవమున తలమునుకలయినవారు కావున వారు ఆళ్వారులయినారు. భగవన్నిత్యయోగసంపన్నులు కావున వారు పరమయోగులనబడినారు. భగవద్వైభవ మననము నిరంతరము చేయుటవలన మునులని కొనియాడబడినారు. బాహ్యాంభ్యంతర తమోహరులు అయి దివ్యసూరులుగ వాసికెక్కినారు. "తమో బాహ్యం వినశ్యేత్తు పావకాదిత్య సన్నిథౌ। బాహ్యమాభ్యంతరం చైవ విష్ణుభక్తార్క సన్నిథౌ. "

వారిలో "ముదలావార్ మూవర్" మొదటివారు ముగ్గురు. ఇంపయిన కవిత్వసంపద కల గొప్ప కవులు. "ఇన్ కవి పాడుమ్ పరమకవిగళ్". వీరు పాడిన పాటలే మూడు దివ్యప్రబంధములు. ఇవి జ్ఞాన, భక్తి , సాక్షాత్కారములను, పరభక్తి, పరజ్ఞాన, పరమభక్తి దశలను తెలియజేస్తున్నాయని పెద్దల నిర్వాహము. "పురవిరుళ్, ఇదయత్తిరుళ్, మన్నియ పేరిరుళ్" అని చెప్పబడిన చీకటి ఎంత దట్టమయినదయినా వీరు

ప్రకాశింపజేసిన జ్ఞానదీపప్రభలతో పటాపంచలవుతుంది. భగవద్దివ్యదర్శన భాగ్యము లభిస్తుంది.

పొయ్‌గై, పూదత్త, పేయాళ్వార్లని ప్రసిద్ధులయిన వీరిలో రెండవవారు పూదత్తాళ్వారులు. భట్టరువారు అనుగ్రహించిన "భూతం సరశ్చ. . . . . " అనే తనియన్ శ్లోకమునందు అగ్రగణ్యులయినారు. నమ్మాళ్వారుల ఉత్తమాంగస్థానీయులుగ కీర్తింపబడినారు. వీరు సంసారసాగరమును తరించిన ముక్తులు. "కరై కడన్ద ముత్తు", "కడల్ మల్లై పూదత్తార్" అని వీరి ఆభిజాత్యము చెప్పబడుతుంది. తిరుక్కడల్ మల్లై (మహాబలిపురం) అనే దివ్యదేశమున అవతరించినారు. తెల్లని కెరటాలతో చల్లని మంచి ముత్యములను తీసుకొనివచ్చే సాగరతీరమది. "శీతత్తార్ ముత్తుక్కళ్ శేరుమ్ కడల్ మల్లై". విలువయిన వస్తువులు వచ్చి చేరే ప్రదేశమది. "ముత్తొళి మరకతమే," అని "శంగిడం కొళ్ ముత్తు అని ముచ్చటగ పిలువబడే పరమాత్మకు ఆవాసమది. అటువంటి ఆణిముత్యమునకు పరిపూర్ణమయిన జ్ఞానదీపమును వెలిగించినవారు పూదత్తిరువడి (స్వామి). "అముదన్న శొన్మాలై యేత్తి తొళుదేన్" అని, (అమృతము వంటిపాశురమాలికతో స్తుతించి సేవించేను) "ఇరున్దమిళ్ నన్మాలై యిణైయడిక్కే శొన్నేన్" (గొప్ప ద్రావిడ భాషలో మంచివాక్ మాలను చెప్పి స్వామి చరణములందు సమర్పించేను) అని, "పెరున్దమిళన్"అని తామే చెప్పుకున్నారు. ప్రాప్తవిషయంలో ఈ భావన ఆదరణీయమయినదేనని పెద్దలు నిర్వహిస్తారు.

ఇరణ్డామ్ తిరువన్దాది అట్టి మహనీయులు అనుగ్రహించిన భగవద్వైభవ సూక్తి ముక్తాహారము. ప్రేమతో నిండినప్రబంధము. "అన్బు"తో ఆరంభమయి"అన్బు" తోనే పరిపూర్ణమవుతుంది. "ఇన్నముతా అన్బేతకళి అళిత్తానై" అంటారు. భోగ్యతలో అమృతమే. దీనిని పానము చేసినవారికి జన్మ ఉండదు. అమృతత్వము సిద్ధిస్తుంది.

ఈ దివ్యప్రబంధామృతమును వ్యాఖ్యాతృ చక్రవర్తి పెరియవాచ్చాంబిళ్ళై వ్యాఖ్య, అప్పిళ్ళై ఉరై, తో అభినవవ్యాసులు పండితరత్న ఉ. వే. శ్రీమాన్ డా. ఈ. ఏ. శింగరాచార్య స్వామివారి ఆంధ్రవివరణముతో ప్రథమభాగము (1నుండి50పాశురములు) ఆవిష్కరించుకొనే సదవకాశము కలిగినది. ఈ గ్రంధము 2018 ఆషాఢమూల మా తండ్రిగారు, ఆచార్యులు కీర్తిమూర్తులు ఉ. వే. శ్రీమాన్ డా. కందాళ వేంకటాచార్య స్వామివారి తిరునక్షత్ర మహోత్సవ జ్ఞాపికగ ఆవిష్కరించుకోవలసి యున్నది. కాని"శ్రేయాంసి బహు విఘ్నాని" అని అంటారు కదా. వాటిని అతిక్రమించి నేటికి కార్యరూపముదాల్చినది. "కాలే ఫలంతి" అనుకూలమయిన సమయము ఆసన్నమయినది. ఆచార్యకుటుంబము కార్యోన్ముఖమయినది.

ఈ సంవత్సరము ఆచార్య తిరునక్షత్రము, సద్గ్రంథాధ్యయన సంగోష్ఠి (ఆన్ లైన్) (ఉభయతెలుగురాష్ట్రములు) తృతీయవార్షికోత్సవము పెరుమాళ్ కో యిల్ కాంచీపురమున జరుపుకుంటున్నాము. పూదత్తాళ్వారులు అత్తియూరాన్ అని ఆ స్వామికి మంగళాశాసనము చేసినారు. ఈ సందర్భమున ఈ గ్రంథావిష్కరణ జరగడము ఆ స్వామి సంకల్పము. ఆలస్యమయినా అమృతముగానే అందుకుంటున్నాము.

ఆత్మీయులు, సహృదయులు శ్రీమాన్ శింగరాచార్యస్వామివారు బాధ్యత వహించి గ్రంథమును ముద్రణకు సిద్ధము చేసినారు. వారికి శిరస్సు వంచి కృతజ్ఞతాపూర్వకముగ దాసోహములు సమర్పిస్తున్నాను. మా విన్నపమును మన్నించి తమ మంగళాశాసనములు అనుగ్రహించిన పెద్దలు ఉ.వే. శ్రీమాన్ కిడాంబి వేంకటాచార్యస్వామివారికి సవినయముగ దాసోహములు సమర్పిస్తున్నాను. ద్వితీయభాగము కూడ వీలయినంత త్వరగ వెలుగులోకి రావాలని పరమాత్మను ప్రార్థిస్తున్నాను.

భాగవతవిధేయురాలు

కె. వి. జానకి(బెంగుళూరు)

★★★★★

ముదలాళ్వార్లు

(మహావిద్వాన్, కాంచీ అణ్ణంగరాచార్యస్వామివారి ద్రావిడవ్యాసం ఆధారంగా)

మన సంప్రదాయంలో, ముదలాళ్వార్లు అనే పేరుతో కీర్తింపబడేవారు– సరోయోగి అనే పేరును కలిగిన పొయ్‌గై అళ్వార్లు, భూతయోగి అనే పేరును కలిగిన పూదత్తాళ్వార్లు, మహాయోగి అనే పేరును కలిగిన పేయాళ్వార్లు అనే ముగ్గురు. "ఓడి త్తిరియుమ్ యోగిగళ్" (సదా సంచరిస్తూ ఉండే యోగులు) అనే విధంగా గ్రామైకరాత్రంగా సంచరిస్తూ ఉండేవారై, తమలో తాము ఎవరికీ తెలియకుండా చాలాకాలం వీరు ఉన్నట్లు, ఈ ముగ్గురిని ఒకే చోట చేర్చి అనుగ్రహించాలని భగవంతుడు కుతూహలాన్ని పొందినట్లు, ఒకనాడు సూర్యుడు అస్తమించిన తరువాత, పొయ్‌గై ఆళ్వార్లు, చాలా పెద్ద వర్షం కురిసినందున, తిరుక్కోవలూర్ అనే క్షేత్రాన్ని చేరి, అక్కడ మృకండుముని ఆశ్రమానికి వెళ్లి, ఆ ఇంటి మధ్య భాగంలో పరుండి ఉన్నట్లు, ఆ సమయంలో పూదత్తాళ్వార్లు, పేయాళ్వార్లు కూడా అక్కడికే వచ్చి చేరి, ఆ చోటనే వారు కూడా తలదాచుకున్నట్లు, ఈ విధంగా ఈ ముగ్గురు కలిసి ఉండే ఆ సమయంలో భగవంతుడు అదృశ్యంగా వచ్చి వీరి మధ్యలో చేరి సమ్మర్ధాన్ని కలిగించినట్లు వీరి చరిత్రలో చెప్పబడింది. ఇందువల్ల ఈ ఆళ్వార్లు ముగ్గురు తిరుక్కోవలూర్ దివ్యక్షేత్ర విషయంలో చాలా అభినివేశం కలిగినవారు– అని తెలుస్తున్నది. అన్యోన్యం కీర్తింపబడేవారుగా చెప్పబడే ఆళ్వార్లలో చివరివారైన తిరుమంగై మన్నన్ తిరుక్కోవలూర్ దివ్యదేశాన్ని కీర్తించే దశకంలో పలికేటప్పుడు, పై వృత్తాంతాన్ని పరమ రహస్యంగా అనుసంధించిన సొబగు విజ్ఞాపన చేయబడుతున్నది.

తిరుమంగై మన్నన్ పెరియ తిరుమొళి ప్రబంధంలోని తిరుక్కోవలూర్ క్షేత్రానికి కీర్తించే దశకంలోని నాలుగవ పాశురంలో (2–10–4) "ఆంగరుంబి క్కణ్ణీర్ శోర్ న్దన్బు కూరు మడియవర్ కట్కు

అరావముదు మానాన్ తన్నై" అని పలికిన శ్రీ సూక్తినిగూర్చి ఆచార్యహృదయం అనే దివ్య గ్రంథంలో నాయనార్ తెలియజేసిన పరమ రహస్యార్థం ఇక్కడ వివరింపబడుతున్నది. ఆ గ్రంథంలో మూడవ ప్రకరణంలో మేఘానికి స్వాపదేశార్థాన్ని తెలియజేసే "పూండనాళ్ నీర్కడలై ఉట్కొండు" ఇత్యాది చూర్ణికలోని "అన్బు కూరు మడియవర్" అనే పదసందర్భాన్ని వ్యాఖ్యానించే మణవాళ మహాములులు "ఆంగరుంబి క్కణ్ణిర్ శోర్ న్దన్బు కూరు మడియవరాన ముదలాళ్వార్గళ్" అని వివరిస్తూ పలికిన సూక్తి గమనించదగినది. "ఆంగరుంబి క్కణ్ణిర్ శోర్ న్దన్బు కూరు మడియవర్" అనే శ్రీసూక్తి తిరుమంగై యాళ్వార్ తిరుక్కోవలూర్ దశకంలో ఉండే ప్రయోగం అనే విషయాన్ని ఇక్కడ మనం మరువకూడదు. అటువంటి, తన విషయంలో ప్రేమను వ్యక్తం చేసే భక్తులకు అమృతంగా ఉండేవాడు, తిరుక్కోవలూర్ దివ్యదేశంలో వేంచేసి ఉండే స్వామి" అని ఆ సూక్తిలో స్తుతింపబడింది. అక్కడ "అడియవర్" అనే పదానికి ముదలాళ్వార్లు– అని అర్థం– అని మన పూర్వాచార్యులు ఏకకంఠంగా అభిప్రాయపడ్డారు– అనే విషయాన్ని శ్రీ మణవాళ మహాముల వ్యాఖ్యాన సూక్తి ద్వారా వ్యక్తం అవుతున్నది. ఈ అర్థనిర్వాహం చాలా చక్కని ఉపపత్తితో కూడినది– సప్రమాణంగా నిరూపింపబడుతున్నది.

"అడియవర్, అన్బుకూరు మడియవర్, ఆంగరుంబి క్కణ్ణిర్ శోర్ న్దన్బు కూరు మడియవర్" అని ఈ విధంగా ఇక్కడ ఆళ్వార్ల ప్రయోగాన్ని విభాగం చేసి, మూడు విధాలుగా అన్వయించుకోవాలి, ముందుగా, "అడియవర్" అనే పదం పేయాళ్వార్లను తెలియజేస్తుంది. వీరు తమ ప్రబంధంలో "తిరుక్కండేన్ పొన్మేని కండేన్" అని మొదటి పాశురంలో భగవంతుని దివ్య మంగళ విగ్రహాన్ని తాము దర్శించినట్లుగా పలికి, ఆ దివ్య మంగళ విగ్రహంలోని శ్రీచరణాలే మనకు ఉద్దేశ్యం– అనే విషయాన్ని తమ మూన్ట్రామ్ తిరువందాదిలో ఆదిమధ్యాంతాలలో చాలా అందంగా తెలియజేశారు. "ఇన్నే కళల్ కండేన్" అని ప్రారంభంలో అన్నారు. "పైంబొన్

ముడియా నడియిణక్కే పూరిత్తెన్నెంజే పురి", "ముయన్ను తొళు నెంజే! ---తణ్ణలంగల్ మాలైయాన్ తాళ్", "కరియాన్ కళలే తొల్లరుళ్ తన్ మేల్ కండాయ్ తెళి", "వాళుమ్ వకై అఱిన్దేన్--- ఎంగళ్ పెరుమానడి శేర ప్పెట్రు" అని మధ్యలో పలకడం గమనించవచ్చు. ప్రబంధం చివరలో కూడా "కుట్టత్తు క్కోళ్ ముదలై తుంజ కుఱిత్తెరింద శక్కరత్తాన్ తాళ్ ముదలే నంగట్కు చ్చార్ వు" అని భగవంతుని శ్రీచరణాలే గతి అని పలుకుతూ ప్రబంధాన్ని పూర్తి చేశారు. అందుచేత, ఈ విధంగా భగవంతుని శ్రీ చరణాలనే దృఢంగా ఆశ్రయించినవారు– అనే కారణంచేత పేయాళ్వార్లు "అడియవర్" అని చెప్పబడ్డారు.

తరువాత, "అన్బు కూరు మడియవర్" అనే ప్రయోగం పూదత్తాళ్వారులను తెలుపుతుంది. ఏ విధంగా అంటే, "అన్బు కూరుమ్" అనే ప్రయోగానికి "ప్రేమ అతిశయించినవారు"– అని అర్థం. ఈ ఆళ్వారులు "అన్బే తకళియా" అని ఆరంభించి, "విళవిన్ కాయ్ కన్నినాల్ వీళ్త్తవనే! ఎన్నళవన్నాల్ యానుడైయ అన్బు" (వెలగ కాయను లేగ దూడ ద్వారా రాలగొట్టిన వాడా! నా అవధికి మించినది సుమా, నా ప్రేమ) అని చివరి పాశురంలో తమ ప్రేమాధిక్యాన్ని స్వయంగా నోరు తెరిచి పలికినందున, వీరు "అన్బుకూరు మడియవర్" అని చెప్పదగినవారు అయ్యారు.

ఇక, చివరగా, "ఆంగరుంబి క్కణ్ణీర్ శోర్ న్దన్బు కూరు మడియవర్" ఎవరంటే, పొయ్గై యాళ్వారులే. ఏ విధంగా అంటే, ఈ ఆళ్వారులు "పళుదే పల పగలుమ్ పోయిన ఎన్ను అంజి అళుదేన్" (వ్యర్థంగా పలు దినాలు గడచిపోయాయి అని భయపడి ఏడ్చాను) అని తమ వాక్కుతో పలికిన విధంగా కన్నీరు కార్చినవారు వీరు, కనుక.

ఈ విధంగా ముదలాళ్వార్లను ముగ్గురిని అందంగా సూచించి, వీరికి ముగ్గురికి అమృత స్వరూపుడై ఉండేవాడు, తిరుక్కోవలూర్ క్షేత్రంలో ఉండే స్వామి –అని తిరుమంగై ఆళ్వార్లు అనుగ్రహించారు.

శ్రీమన్నిగమాంత మహాదేశికులు కూడా "అడియవర్ కట్కు ఆరముదమానాన్" అనే సూక్తిని దృష్టిలో పెట్టుకొని, దేహళీహస్తుతిలో "కాసారపూర్వకవిమఖ్య విమర్దజన్మా పణ్ణాతటేషు సుభగస్య రసో బహు స్తే" (పొయ్‌గై ఆళ్వారులు మొదలైన గొప్పకవులైన ముదలాళ్వారులకు కలిగిన సమ్మర్దంచేత పుట్టిన పణ్ణా నదీతీరంలోని సాంద్రమైన చెరకువలె భోగ్యుడై ఉండేవాడు) అని అన్నారు. "అముదమ్" అని ఆళ్వారులు పలికిన దానిని దృష్టిలో పెట్టుకొని, దేశికులు "చెరకు" అని అన్నారు. దీనివల్ల పరమ భోగ్యత చెప్పబడింది. "అడియవర్ కట్కు ఆరముదమానాన్ తన్నై" అనే పాశురంలోనే "కుழா వరివండిశై పాడుమ్ పాడల్ కేట్టు తీంగరుంబు కణ్ వళరుమ్ కழని శూழ్న్ద" (శ్రేష్ఠమైన తుమ్మెదలు పాడే పాటలను విని, తీయని చెరకు కణుపులు పెరిగే క్షేత్రాలను చుట్టూ కలిగిన) అనే సూక్తిని దృష్టిలో పెట్టుకొని దేశికులు ఈ విధంగా అనుగ్రహించారు.

"అడియవర్ కట్కు" అనే ప్రయోగాన్ని నిశితంగా గమనిస్తే, తిరుమంగై మన్నన్ ఇక్కడ ఈ ముగ్గురు ఆళ్వార్లను ఉద్దేశించి పలికారు– అని ఏర్పడుతుంది. "అడియవన్, అడియవర్, అడియవర్ కళ్" అని ఇక్కడ మూడు విధాలుగా చెప్పే అవకాశం ఉండడం గమనించాలి.

తిరుమంగై మన్నన్ ఈ విధంగా పరోక్షంగా కాకుండా ఈ ముగ్గురి నామాలను స్పష్టంగానే నిర్దేశించి, పాశురాన్ని పాడి ఉండకూడదా? అని కొందరు సందేహపడవచ్చు. స్పష్టంగా, వాచ్యంగా పలకడం కంటే, ఈ విధంగా ధ్వనించేటట్లుగా పలకడం చాలా హృద్యం. శ్రీయామునులు నమ్మాళ్వారులను స్తుతించాలని ఆరంభించి, "మాతా పితా యువతయః" అనే శ్లోకంలో వారి పేరునే ప్రస్తావించలేదు. ఒక విధంగా చూస్తే, ఆ శ్లోకం భగవంతుని గూర్చినదేనా! అనేటట్లు ఉంటుంది. అయినప్పటికీ కూడా, "వకుళాభిరామమ్" అనే ఒక విశేషణ స్వారస్యంచేతనే ఆ శ్లోకం నమ్మాళ్వారుల విషయమైనది– అని నిర్ణయింపబడుతున్నది. ఈ విధంగా, సూక్ష్మంగా గమనించి తెలిసేటట్లు పలకడం చెప్పేవాని గాఢమైన జ్ఞానం,

సామర్థ్యం అనే వీటిని సూచిస్తుంది, అంతేకాక, ఆళ్వారుల భక్తి సాంద్రతను కూడా తెలుపుతుంది.

అల్పిశి మాసం శ్రవణా నక్షత్రంలో కాంచీపురం దగ్గరలో ఉండే తిరువెక్కాలో శ్రీయథోక్తకారిస్వామి సన్నిధి పుష్కరిణిలో సరోయోగి అవతరించారు. వీరు అనుగ్రహించిన దివ్య ప్రబంధం వంద పాశురాలను కలిగిన ముదల్ తిరువందాది. అల్పిశి మాసం ధనిష్ఠా నక్షత్రంలో తిరుక్కడల్ మల్లై (మహాబలిపురం) లో పూదత్తాళ్వారులు అవతరించారు. వీరు నూరు పాశురాలను కలిగిన ఇరండామ్ తిరువందాది అనే ప్రబంధాన్ని అనుగ్రహించారు. అల్పిశి మాసం శతభిషా నక్షత్రంలో "మాడ మామయిల్ "అని కీర్తింపబడే మయిలాపురిలో పేయాళ్వార్లు అవతరించారు. వీరు అనుగ్రహించిన దివ్య ప్రబంధం నూరు పాశురాలను కలిగిన మూన్డామ్ తిరువందాది అనే ప్రబంధం.

ముదలాళ్వార్ తిరువడిగళే శరణమ్

★★★★★

శ్రీశైలేశ దయాపాత్రం ధీభక్త్యాది గుణార్ణవమ్|
యతీంద్ర ప్రవణం వన్దే రమ్యజామాతరం మునిమ్||

లక్ష్మీనాథ సమారంభామ్ నాథయామున మధ్యమామ్|
అస్మదాచార్య పర్యంతామ్ వందే గురు పరంపరామ్||

యో నిత్యమచ్యుత పదాంబుజ యుగ్మరుక్మ
వ్యామోహతః తదితరాణి తృణాయ మేనే |
అస్మద్ గురోః భగవతోస్య దయైకసింధోః
రామానుజస్య చరణౌ శరణం ప్రపద్యే ||

మాతా పితా యువతయః తనయా విభూతిః
సర్వం యదేవ నియమేన మదన్వయానా |
ఆద్యస్యనః కులపతేః వకుళాభిరామమ్
శ్రీమత్ తదంఘ్రి యుగళం ప్రణమామి మూర్ధ్నా ||

భూతం సరశ్చ మహదాహ్వాయ భట్టనాథ
శ్రీభక్తిసార కులశేఖర యోగివాహాన్|
భక్తాంఘ్రిరేణు పరకాల యతీంద్ర మిశ్రాన్
శ్రీమత్ పరాంకుశ మునిం ప్రణతోస్మి నిత్యమ్||

పూదత్తాళ్వారుల తనియన్లు

నిత్య తనియన్

మల్లాపుర వరాధీశం మాధవీ కుసుమోద్భవమ్|
భూతం నమామి యో విష్ణోర్ జ్ఞానదీప మకల్పయత్||

తిరునక్షత్ర తనియన్

తులా శ్రవిష్ఠా సంభూతం భూతం కల్లోలమాలినః,
తీరే ఫుల్లోత్పలే మల్లాపూర్వ మీడే గదాంశజమ్.

వాళి తిరునామములు

అన్బే తగళి నూఱుం అరుళినాన్ వాళియే
ఐప్పశియిల్ అవిట్టత్తిల్ అవదరిత్తాన్ వాళియే
నన్బుగళ్ శేర్ కురుక్కత్తి నాణ్మలరోన్ వాళియే
నల్ల తిరుక్కడల్ మల్లై నాదనార్ వాళియే
ఇన్బురుగు శిందై తిరి ఇట్ట పిరాన్ వాళియే
ఎళిళ్ ఞానచ్చుడర్ విళక్కేత్తినాన్ వాళియే
పొన్ పొరైయుం తిరువరంగర్ పుగళ్ ఉరైప్పోన్ వాళియే
పూదత్తార్ తాళిణై యిప్పూదలత్తిల్ వాళియే

★★★★★

శ్రీమతే రామానుజాయ నమః

పూదత్తాళ్వార్ అనుగ్రహించిన

ఇరణ్డామ్ తిరువన్దాది

శ్రీభూతయోగిముఖపద్మగళన్మరందమ్
అంతాదిరూప మతులం సుధియః! పిబంతు,
భావప్రకాశవివృతిః కలితా మయైషా
తత్రాప్నుయా చ్చషకభావ మనూన మార్యాః !.

జయతు జయతు యోగీ భూతనామా మహాత్మా
జయతు జయతు నిత్యం తత్సుధాకల్పసూక్తిః,
జయతు జయతు భవ్యం కృష్ణసూరిప్రణీతం
విబుధజనమనోజ్ఞం టీకనం చైతదీయమ్.

తిరుక్కురుకై ప్పిరాన్ అనుగ్రహించిన తనియన్

ఎన్ పిఱవి తీర ఇఱైక్కిన్నే నిన్నముతా,
అన్బే తకళి యళిత్తానై, - నన్ పుకళ్ శేర్
శీతత్తార్ ముత్తుక్కళ్ శేరుమ్, కడల్మల్లై
ప్పూదత్తార్ పొన్నడిగళ్

ఇన్ =తీయని (భోగ్యమైన), అముదు+ఆక = అమృతం అయేటట్లు, అన్బే తకళి= "అన్బే తకళి" అని ప్రారంభం అయ్యే ఇరణ్డామ్ తిరువన్దాదిని, అళిత్తాన్ = అనుగ్రహించినవారై, నల్ = గొప్ప, పుకళ్ = కీర్తి, శేర్ = కల్గినది,

శీదత్తు ఆర్=చల్లదనం నిండిన, ముత్తుక్కళ్ = ముత్యాలు, శేరుమ్ = చేరేది అయిన, కడల్ మల్లై = "తిరుక్కడల్ మల్లై" అనే తిరునామాన్ని కల దివ్యదేశంలో అవతరించిన, పూదత్తార్= పూదత్తాళ్వార్ల, పొన్ అమ్ కళల్ = బంగారం వలె అభిలషించదగిన అందమైన శ్రీచరణాలను, ఎన్= నా, పిఱవి = జన్మలు, తీర = తీరేటట్లు (తీరడంకోసం), ఇఱైఞ్జినేన్ = స్తుతించాను.

పిళ్ళైలోకమ్ జీయర్ అరుళిచ్చెయ్‌త

తనియన్ వ్యాఖ్యానమ్

అవ : (ఎన్ పిఱవి తీర ఇత్యాది) ఇతిల్ -దివ్యప్రబన్ధ ప్రదాతావుమాయ్, దివ్యదేశత్తై జన్మదేశమాక ఉడైయరుమాయిరుక్కిఱ పూదత్తారుడైయ స్పృహణీయమాన తిరువడికళై జన్మసంబన్ధ మఱుమ్బడి భజిత్తేన్- ఎన్గిఱతు. ఇన్నముతా వన్బే తకళి యళిత్తారుమాయ్, నన్పుకళ్ శేర్ శీతత్తార్ ముత్తుక్కళ్ శేరుమ్ కడల్ మల్లై పూదత్తార్ పొన్నమ్ కళల్కళై ఎన్ పిఱవి తీర ఇఱైఞ్జినేన్- ఎన్గిఱతు.

వ్యాఖ్యానమ్ : (ఎన్ పిఱవి తీర ఇఱైఞ్జినేన్) ఎన్ పిఱవి యావతు- ఇవర్తామ్, "ఇప్పిఱవి యావతు" ఎన్తరుళిచ్చెయ్‌తపడియే "మాఱి మాఱి ప్పల పిఱప్పుమ్ పిఱన్దు", "పల్ పిఱవియిల్ పిఱన్దు" పిఱవిప్పెరుఞ్జడలిలే "ఉడలాళ్‌ప్పిఱప్పిలే" పుక్కున్ ఎళుకై. ఏవంవిధమాన జన్మపరంపరైకళ్ తీరుమ్బడి జన్మవైభవత్తైయుడైయ పూదత్తార్ పొన్నళగళై ఇఱైఞ్జినేన్ -ఎన్గిఱతు. ఇఱైఞ్ఞై -భజిక్కై. అతావతు- సేవిక్కై- ఎన్తపడి. "పొన్నమ్ కళలే తొళుమిన్ ముళువినైకళ్ మున్నమ్ కళలు ముడిన్దు" ఎన్నుమాప్పోలే పూదత్తిరువడికళుడైయ పొన్నమ్ కళఱుక్కు ఆన జన్మమ్ కళలుమిఱే,

ఇని, అవర్ ఉపకారకత్వ వైభవమ్ శొల్లుకిఱతు. ఇన్నముతా అన్బే తకళి యళిక్కైయావతు. అముతన్న శొన్మాలైయాన "ఇరున్దమిళ్ నన్మాలై

ఇఱైయడిక్కే శొన్నేన్", "నారణఱ్కు ఞానత్తమిళ్ పురిన్ద నాన్" ఎన్నుమ్బడియాన "అన్బే తకళి" ఎన్నుమ్బడియాన ప్రబన్ధత్తై "ఉత్తమన్ పేరేత్తుమ్ తిఱమటిమిన్" ఎన్నుమ్బడి ఉపకరిక్కై. అన్టిక్కే, కొడుక్కై.

కీళ్ జ్ఞానవైభవమ్ శొల్లినీర్; ఇని, జన్మవైభవమ్ శొల్లుకిఱతు. (నన్పుకళ్ శేర్‌శీతత్తార్ ముత్తుక్కళ్ శేరుమ్ కడల్ మల్లై ప్పూదత్తార్) ఎన్ఱు. అతావతు- శ్లాఘ్యమాన యశస్సు శేరు మూరుమాయ్, శీతళాతిశయ ముక్తామణికళ్ శేరుమ్బడియాయు మిరుక్కిఱ స్థలమ్-ఎన్తై. శీతక్కడలిలే పిఱన్ద ముక్తాదికళుమ్ శీతళమాయిరుక్కుమిఱే. నన్పుకళ్‌ఆవతు- "యశస శ్చైకభాజనమ్", "శేరుమ్ కొడై పుకళ్‌లైయిలానై", "అన్దమిల్ పుకళ్ కారెళిలణ్ణలే", "ఎణ్ణిఱన్ద పుకళ్‌నానై" ఎన్నుమ్బడియాన కడల్‌మల్లైత్తల శయనత్తుఱైవారైయుమ్, ఎప్పువియుమ్ పేశుమ్ పుకళ్ పూదత్తారైయు ముడైత్తాకైయాలుమ్, ఉణ్డాన ముత్తుక్కళ్ వన్దుతిత్త వెణ్డిరైకళ్ వెణ్ ముత్తత్తై క్కొళ్‌ళిక్కై. "మామణి వన్దున్దు మున్నీర్ మల్లై"యిఱే. "శఙ్గిడమ్ కొళ్ ముత్తా"న్ఱుమ్ "కరైకడన్ద ముత్తా"న్ఱుమ్ శేరుమ్ స్థలమ్. "ఇక్కరై యేఱి" ఎన్నక్కడవతిఱే. "కరై కణ్డార్" ఎన్నుమ్బడియాన ముక్తరాయినీర్, ఇవరుమ్.

కడల్‌మల్లై- విలక్షణవస్తుక్కళ్ శేరుమ్ దేశమ్. "శఙ్గు తఙ్గు తడఙ్గడల్ కడల్‌మల్లై" యిఱే. "మామయిలై" ఎన్ఱిఱే ఇవర్ తాముమ్ మణ్డియిరుప్పతు, "కచ్చి క్కిడన్దవనూర్ కడల్ మల్లై త్తలశయనమ్" ఎన్ఱు అడుత్తడుత్త ప్పడిక్కుమ్ దేశమాకవిఱే పాడినార్. ఆకైయాలే వన్ పడుకాడు కిడక్కుమ్ దేశ మెన్గిఱతు. (కడల్ మల్లై ప్పూదత్తార్) "తడఙ్గడల్ పళ్ళి ప్పెరుమాన్ తన్నుడై ప్పూదమ్" ఎన్నలామ్బడియాన తరత్తై యుడైయవర్. "పాఱ్కడల్ పామ్బణైమేల్ పళ్ళిక్కొణ్డరుళుమ్ శీతనైయే తొళువార్ విణ్ణుళారిలుమ్ శిరియరే" ఎన్నక్కడవతిఱే. "ఇన్ఱై కొణ్డు తొణ్డరేత్త వెప్పుళ్ కిడన్దాన్" ఎన్గిఱపడియే "మిక్క శీర్ తొణ్డ"రాన "పుణ్డరీకర్ వణ్డుకిణ్డు నఱున్దుళాయలఙ్గల్" కొణ్డు శాత్తక్కిడన్ద

విడమిఱే.

(కడల్‌మల్లై ప్పూదత్తార్) తిరుక్కడల్ మల్లైయిల్ కుఱుక్కత్తి ప్పూవిలేయిఱే, పూతత్తార్ ఐప్పశియిలవిట్టత్తిలే అవతరిత్తతు. ఇవరుమ్ **"ఇరున్దమిழ్‌నన్మాలై ఇణైయడిక్కే శూట్టి"**నారిఱే. అత్తై యిట్టు కడల్‌మల్లై ప్పూదత్తార్- ఎన్గిఱతు, అవనుక్కుమ్ **"కడల్‌మల్లై త్తలశయనత్తుఱైవార్"** ఎన్ఱిఱే నిరూపకమ్.

(పూదత్తార్ పొన్నఝ్‌ழల్ ఇఱైఞ్జినేన్) "మేనినేన్ అవన్ పొన్నడి" ఎన్నుమాప్పోలే. **"తమిழ్‌త్తలైవన్ పొన్నడి"** ఎన్నక్కడవతిఱే, **"పొన్నఝ్‌ழల్ ఎన్ పిఱవి తీర ఇఱైఞ్జినేన్"** ఇవర్ పొన్నడి యడియాకవిఱే జన్మసంసారబన్ధమ్ నీఙ్గువతు. ఇత్తాల్ - పూదత్తార్ పాతత్తై ప్పణియవే పిఱప్పఱుమ్ - ఎన్ఱతాయి***న్ఱో***.

ఇరణ్డామ్ తిరువన్దాది తనియన్ వ్యాఖ్యానమ్ ము***న్ఱిన్ఱో***.

తనియన్ వ్యాఖ్యానానికి- ఆంధ్రానువాదం అవతారిక

ఈ తనియన్ పాశురాన్ని భగవద్రామానుజుల ప్రియశిష్యులైన తిరుక్కురుకైప్పిరాన్ పిళ్ళాన్ అనుగ్రహించారు. (రచించారు) ఇందులో- ''ఇరణ్డామ్ తిరువన్దాది అనే ఈప్రబంధాన్ని లోకం ఉజ్జీవించేటట్లు అనుగ్రహించినవారు, తిరుక్కడల్ మల్లై అనే దివ్యదేశాన్ని జన్మస్థలంగా కలవారైన పూదత్తాழ్వార్ల, ఆశపడదగిన శ్రీచరణాలను జన్మసముద్రం ఇంకిపోయేటట్లు స్తుతించాను''. అని పల్కుతున్నారు. **"ఇన్నముదా అన్బే తకళి యళిత్తారాయ్, నన్ పుకழ్ శేర్ శీతత్తార్ ముత్తుక్కళ్ శేరుమ్ కడల్ మల్లై ప్పూదత్తార్ పొన్నమ్ కழలై ఎన్ పిఱవి తీర ఇఱైఞ్జినేన్"** అని అన్వయించి అర్థాన్ని చెప్పాలి.

వ్యాఖ్య : **(ఎన్ పిఱవి తీర ఇఱైఞ్జినేన్)** నా జన్మ తీరేటట్లుగా స్తుతించాను-

అని భావం. జన్మ అంటే- **"ఇదు కణ్డాయ్ ! నన్నెఞ్జే ! ఇప్పిఱవి యావదు"** (ఇరణ్డామ్-66) (ఓ మనసా ! సంసారమనే సముద్రం యొక్క క్రౌర్యం ఇటువంటిది) అని ఈ ఆழ్వార్లు, **"మాటి మాటి ప్పల ప్పిఱప్పుమ్ పిఱన్దు"** (మాటి మాటి పలు జన్మలలో జన్మించి) (తిరువాయ్-2-6-8) అని, **"పన్నా మాయప్పల్ పిఱవియిల్ పడికిట్ట యాన్"** (తిరువాయ్3-2-2) (అనేక విధాలైన జన్మలలో పడి ఉండే నేను) **"పిఱవిప్పెరుఙ్కడల్"** (జన్మ అనే మహాసముద్రం (పెరియతిరు-8-9-8), **"ఉడలాழ్ ప్పిఱప్పు"** (తిరువాయ్-1-4-10) అని మిగిలిన ఆழ్వార్లు కూడా పల్కిన రీతిలో పలు విధాలైన జన్మలలో మాటి మాటి జన్మించి, సంసారజీవనంలోనే మునిగి, సంసారమనే మహాసముద్రంలో శరీరాలనే సుడిగుండాలు తిరుగుతూ వచ్చే జన్మలలో పరిభ్రమించడం.

(ఎన్‌పిఱవి తీర పూదత్తార్ పొన్నఝ్‌ழల్ ఇఱైఞ్జినేన్) - "పునరపి జననం పునరపి మరణమ్" (మళ్ళీ మళ్ళీ పుట్టడం, మళ్ళీ మళ్ళీ చావడం) అనే విధంగా మాటి మాటి కలిగే జన్మలు తీరే రీతిలోని అవతారమహిమను కల పూదత్తాழ్వార్ల ఆశపడదగిన అందమైన శ్రీచరణాలను స్తుతించాను- అని అంటున్నారు. **"ఇఱైఞ్ఞుకై"** అంటే- వాక్- మనస్సు, శరీరాలతో భక్తిని కల్గి ఉండడం. అంటే- త్రికరణాలతో నమస్కరించడం. **"పాదునిన్ట పొన్నమ్ కழలే తొழుమిన్ ముழువినైకళ్ మున్నమ్ కழలుమ్ ముడిన్దు"** (మూన్ఱామ్ తిరు-88) (అందఱిని ఆశ్రయించదగిన అందమైన, బంగారువలె ఆశపడదగిన స్వామి చరణాలనే సేవించండి, పూర్వపాపాలన్నీ పూర్తిగా నశించి తొలగిపోతాయి) అనేవిధంగా అసురులకు, దేవతలకు సమానంగా ఉండే బంగారు పాదాలను నమస్కరించినందున విరోధినివృత్తి కల్గితే భూసురులైన పూదత్తాழ్వార్ల బంగారు శ్రీచరణాలను దర్శించి, ఆ చరణాలను మనస్సులో స్థిరంగా నిలుపుకొన్నవారికి ఇక జన్మలు తొలగిపోవడంలో సందేహం లేదు కదా.

ఇక, పూదత్తాழ్వార్లు చేసిన ఉపకారంయొక్క వైభవం తెలుపబడుతున్నది.

(ఇన్నముదా అన్బే తకళి అళిత్తాయై) **"అన్బే తకళి"** అంటే -ఆ పదాలతో ఆరంభమవుతున్న ఇరణ్డామ్ తిరువన్దాది అనే ప్రబంధం. **"అళిక్కై"** అంటే- ఇవ్వడం. అంటే- విలువకట్టడానికి సాధ్యం కాని మాణిక్యాన్ని తామే స్వయంగా పిలిచి ఇచ్చేవారివలె, **"ఉత్తమన్ పేర్ ఏత్తుమ్ తిఱమ్ అటిమిన్"** (ఇరణ్డామ్-39) (ఉత్తముని నామాన్ని కీర్తించే రీతిని తెలియండి) అని తామే పిలచి, పల్కి ఉపకారం చేయడం. **"ఇన్నముదా అళిక్కై"** అంటే- **"అముదన్న శొన్మాలై"** (ఇరణ్డామ్ తిరు- 85) (అమృతంవంటి వాఙ్మాల)అని, **"తొణ్డర్ క్కముదుణ్ణచ్చొన్ మాలైకళ్ శొన్నేన్"** (తిరువాయ్-9-4-9) (భక్తులకు అమృతం ఆస్వాదించేటట్లు వాఙ్మాలికలను పలికాను) అని పల్కినట్లు భక్తులకు అమృతం వలె ఉండే గ్రంథాన్ని అనుగ్రహించడం. **"ఇరున్దమిళ్నన్ మాలై ఇణై యడిక్కే శొన్నేన్ పొరున్దమిళ్ నల్లేన్"** (ఇరణ్డామ్-74) (గొప్ప ద్రావిడభాషలో చక్కని వాఙ్మాలికను స్వామి పాదద్వయికే సమర్పించాను), **"నారణఱ్కు ఞానత్తమిళ్ పురిన్ద నాన్"** (ఇరణ్డామ్-1) (జ్ఞానాన్ని కల్గించే ద్రావిడపాశుర మాలికను రచించిన నేను) అని ఈ ఆళ్వార్లే తమ గ్రంథవైలక్షణ్యాన్ని గూర్చి పల్కుతూ **"నన్మాలై"**, **"ఞానత్తమిళ్"** అని అన్నారుకదా !

"అన్బే తకళి యళిత్తాయై" అని పూదత్తాళ్వార్ల జ్ఞానవైభవం తెలుపబడింది. ఇక, వారి అవతారమహిమ తెలుపబడుతున్నది. **"నన్ పుకళ్ శేర్ శీతత్తార్ ముత్తుక్కళ్ శేరుమ్ కడల్ మల్లై పుదత్తార్"** అని. అంటే - శ్లాఘ్యమైన కీర్తి చేరే ఊరైన, మిక్కిలి చల్లని ముత్యాల మణులు వచ్చి చేరేటట్లుండే స్థలం -అని అర్థం. చల్లని చోటులో పుట్టిన మణులు కూడా చల్లగా ఉంటాయికదా ! **"నన్ పుకళ్"**అంటే- **"యశసశ్చైకభాజనమ్"** (కీర్తికి అద్వితీయమైన స్థానం. (శ్రీరామా-కిష్కింధ-15-19) అని **"శేరుమ్ కొడై పుకళ్ ఎళ్లైయిల్లానై"** (తిరువాయ్ 3-9-7) (వచ్చి చేరే కీర్తికి అంతు లేనివాడు, అంతులేని కీర్తిని కలవాడు) అని, **"అన్దమిల్ పుకళ్ క్కాదలిల్ అణ్ణల్"** (అంతు లేని కీర్తిని కల, నల్లని ప్రకాశించే మేఘంవంటివాడైన స్వామి) (తిరువాయ్-3-3-2) అని,

"ఎణ్ణిఱన్ద పుకళినానై" (లెక్కలేనంత కీర్తిని కలవాడు) (పెరియ తిరు-2-5-8), అనే రీతిలోని కడల్మల్లై స్థలశయనమ్ అనే దివ్యదేశంలో వేంచేసి ఉండే స్వామిని) భూమిలో అంతటా ఉండే వారంతా కీర్తించే పూదత్తాళ్వార్లను కల్గి ఉన్నందున ఏర్పడిన కీర్తి- అని అర్థం.

(శీతత్తార్ ముత్తుక్కళ్ శేరుమ్ కడల్మల్లై) చల్లగా ఉండే ముత్యాలను, మణులను సముద్రం పైకి కొట్టుకొని వచ్చిన తీరంలో ఉండే గొప్పతనాన్ని కల కడల్మల్లైక్షేత్రం- అని అర్థం. **"శీతక్కడల్"** (చల్లని సముద్రం) (పెరియాళ్వార్-తిరు-2-1) అని అనబడే రీతిలో చల్లదనం నిండిన సముద్రంలో పుట్టిన ముత్యాలు **"శీతత్తార్ ముత్తుక్కళ్"** (చల్లదనం నిండుగా ఉండే ముత్యాలు)గా ఉంటాయి కదా ! **"దిశైకళ్ వీశుమ్ శెమ్మామణికళ్ శేరుమ్ తిరుక్కుడన్దై"** (తిరువాయ్-5-8-9) (దిక్కులలో అంతటా గొప్పగా ప్రకాశించే రత్నాలు వచ్చి చేరే తీరాన్ని కల తిరుక్కుడన్దై కుంభకోణ దివ్యక్షేత్రం) అనే విధంగా ముత్యాలు, మణులు అంటే- స్వాపదేశంలో జ్ఞానవైరాగ్యంతో లోకంలో అంతటా వెలిగే భాగవతోత్తములని అర్థం. శమదమాదిగుణాలను కలవారు కనుక, వారిని కూడ **"శీతత్తార్ ముత్తుక్కళ్"** అని అనవచ్చు.

(శీతత్తార్ ముత్తుక్కళ్ శేరుమ్) -ఈ లోకంలో పుట్టిన ముత్యాలు, సముద్ర తీరంలో పుట్టిన తెల్లని కెరటాలతో కొట్టుకొని తీసికొని రాబడ్డ తెల్లని ముత్యాలు- అని మొదలైన అన్ని ముత్యాలు ఇక్కడ చెప్పబడ్డాయి. **"మామణివన్దున్దు మున్నీర్ మల్లై"** (గొప్ప రత్నాలు వచ్చి చేరే) మూడువిధాలైన (నదీజలం, వర్షజలం, ఊటనీరు- అనే మూడు విధాలైన నీటినికల తిరుక్కడల్ మల్లై క్షేత్రం. (తిరు.నెడు-9) అని కీర్తింపబడే తిరుక్కడల్మల్లైలో పాంచజన్యమనే శంఖాన్ని ఎడమ చేతిలో కల్గి **"శఙ్గిడమ్ కొళ్ ముత్తు"** (శంఖాన్ని ఎడమ చేతిలో కల ముత్యం వంటివాడు) అయిన స్వామి, **"కరై కడన్ద ముత్తు"** (సంసార సాగర తీరాన్ని దాటిన ముక్తులైన) అయిన ఆళ్వార్లు చేరి కలసి ఉండే చోటు- అని

కూడా భావం. అయితే ఆళ్వార్లు తీరాన్ని దాటారా? అని అంటే, **"అక్కరై ఎన్నుమ్ అనత్తకడలుళ్ అళ్ళున్ది ఉన్ పేరరుళాల్ ఇక్కరై ఏఱి"** (పెరియాళ్వార్ 5-3-7) (అనర్ధమనే సముద్రంలో మునిగి నీ గొప్ప కరుణతో ఈతీరాన్ని చేరి) అని, **"కరై కణ్డోర్"** (తీరాన్ని దాటినవారు) (తిరువాయ్-8-3-10) అని చెప్పబడినట్లు ఈ తీరాన్ని దర్శించినవారు అయిన ముక్తులలో ఒకరు వీరు- అని చెప్పేటట్లుగా ఉండేవారు కదా ఈ ఆళ్వార్లు.

(కడల్ మల్లై) సముద్రాన్ని దగ్గరగా చేరి ఉండే చోటు అయినందున చాలా విలువైన వస్తువులు వచ్చి చేరే దేశం ఇది. **"శఙ్గుతఙ్గు తడమ్ కడల్ కడల్ మల్లై క్కిడన్దాయ్"** (శంఖాలు నిండుగా చేరే తీరాన్ని కల సముద్రాన్ని కల్గిన తిరుక్కడల్ మల్లై క్షేత్రంలో శయనించినవాడా !) (పెరియతిరు-3-5-8) అని తిరుమంగై ఆళ్వార్లు పలికారు.ఈ గొప్పతనాన్ని భావించి కదా ఈ ఆళ్వార్లు కూడా **"తమరుళ్ళుమ్ మామల్లై"** (ఇరణ్డామ్ తిరు- 70) (భక్తులు మనస్సులో భావించే తిరుక్కడల్ మల్లై) అని ఈదివ్యదేశం పట్ల అభినివేశాన్ని చూపారు. **"కచ్చి క్కిడన్దవనూర్ కడల్‌మల్లై త్తలైశయనమ్"** (పెరియ.తిరు-2-6-5) (కంచిలో శయనించిన స్వామి ఊరు కడల్ మల్లైత్తలై శయనమ్ అనే క్షేత్రం) అని తిరుమంగై ఆళ్వార్లు కంచిని, తిరుక్కడల్ మల్లై క్షేత్రాన్ని పరమాత్మ మాటి మాటికి శయనించి ఉండే దేశంగా కదా, పాడారు (కీర్తించారు). అందువల్ల అతడు స్థిరంగా వేంచేసి ఉండే చోటు- అని చెప్పబడింది.

(కడల్ మల్లైపూదత్తార్) "తడమ్ కడల్ పళ్ళిప్పెరుమాన్ తన్నుళ్ళైప్పుదమ్" (తిరువాయ్-5-2-4) (విశాలమైన సముద్రంలో శయనించే స్వామికి సొత్తు అయిన జీవులు) అని నమ్మాళ్వార్లచే కీర్తింపబడ్డ వైభవాన్ని కలవారు. **"పాఱ్కడలై ప్పామ్బణైమేల్ పళ్ళికొణ్డరుళుమ్ శీతనైయే తొళువార్ విణ్ణులారిమ్ శీరియరే"** (తిరువిరు-79) (క్షీరాబ్ధిలో ఆదిశేషునిపై శయనించి ఉండే శీతలస్వభావునే కొలిచేవారు నిత్యసూరులకంటే గొప్పవారు) అని ఈ ఆళ్వార్లవంటి వారిని

నిత్యసూరులకంటే గొప్పవారనికదా అన్నారు.

"ఇణ్ణై క్కొణ్డు తొణ్డరేత్త ఎవ్వుళ్ కిడన్దానై" (భక్తులు స్తుతించేటట్లు తిరువళ్ళూర్ శయనించిన వానిని) అని పల్కినట్లుగా **"మిక్క శీర్ తొణ్డర్"** (గొప్ప భక్తి సంపదను కల దాసుడు) అనే పుండరీకుడు, తుమ్మెదలు మూగే, గొప్ప సువాసనను కల తులసీమాలికను చేతిలో గ్రహించి సమర్పించగా శయనించి ఉండే చోట తిరుక్కుడల్‌మల్లై -అని కదా పురాణాలలో చెప్పబడింది.

(కడల్ మల్లై పుదత్తార్) - తిరుకుడల్‌మల్లై అనే ఈ దివ్యదేశంలో "కురుక్కత్తిపూవులో కదా, పూదత్తాళ్వార్లు అల్పిశి (ఆశ్వయుజ) మాసంలో ధనిష్ఠా నక్షత్రంలో అవతరించారు. పుండరీకుడనే భక్తుడు పూమాలికను సమర్పించి కైంకర్యం చేసినట్లుగా వీరు కూడా **"ఇరున్దమిళ్ నన్మాలై ఇణైయడిక్కే శొన్నేన్"** (14) (గొప్ప ద్రావిడ పాశురాలనే చక్కని మాలికను భగవత్పాదారవిన్ద్వయిని గూర్చి పలికాను) అని వీరే స్వయంగా పల్కినట్లుగా పూమాలికను సమర్పించి కైంకర్యం చేశారుకదా ! ఈవిధంగా ఆ ఊరిలో జన్మించి, జీవించి, అక్కడి స్వామికి సేవచేసినందువల్ల వీరిని **"కడల్ మల్లై పూదత్తార్"** అని అంటున్నారు. అక్కడి భగవంతుని కూడా **"కడల్‌మల్లై తలశయనత్తుఱైవర్"** (పెరియతిరు-2-6-4) అని ఆ ఊరినామాన్ని పురస్కరించుకొని కదా వ్యవహరిస్తున్నారు.

(పూదత్తార్ పొన్నఙ్కళల్ ఇణైశ్శినేన్) "మేవినేన్ అవన్‌పొన్నడి" (అతని బంగారువలె స్పృహణీయమైన పాదాలను అభిమానించి కొలిచాను) (కణ్ణినుణ్-21) అనే రీతిలో పలికారు.

(పూదత్తార్ పొన్నఙ్కళల్)- "తమిళ్ తలైవన్ పొన్నడి" (ద్రావిడ భాషా నిర్వాహకులైన పూదత్తాళ్వార్ల బంగారు వలె ఆశపడదగిన శ్రీచరణాలు) (ఇరామానుశ-10) అని అముదనార్ కూడా అన్నారుకదా!

(పొన్నమ్ కలల్ ఎన్ పిఱవి తీర ఇత్తైశ్చినేన్)- వీరి బంగారు వంటి శ్రీపాదాలే జన్మసంసార బంధాన్ని విచ్ఛేదం చేస్తాయి- అని భావం. ఈ తనియన్‌లో పూదత్తాళ్వార్ల శ్రీచరణాలను సేవించగానే జన్మమరణాలనే సంసారం విచ్ఛిన్నమవుతుంది- అని చెప్పబడింది.

శ్రీపిళ్ళైలోకమ్ జీయర్ అనుగ్రహించిన
తనియన్ వ్యాఖ్యానానికి ఆంధ్రానువాదం సంపూర్ణం

శ్రీమతే రామానుజాయ నమః

పూదత్తాళ్వార్లు అనుగ్రహించిన

ఇరణ్డామ్ తిరువన్దాది

పెరియవాచ్చాన్‌పిళ్ళై అనుగ్రహించిన మణిప్రవాళవ్యాఖ్యానమ్

అవతారికై

(అన్బే తకళి)- కీళ్ప్పిల్ తిరువన్దాదియిలే- ఉభయవిభూతి యుక్తనానవన్ జగత్తుక్కు శేషి-యెన్నార్, ఇవర్, ఇవ్వుభయవిభూతియైయుమ్ తమ్ముడైయ భక్తియాలే అనుసన్ధిత్తు, భక్తిపరవశరాయ్ క్కవిపాడుకిఱార్. అవర్‌క్కున్న భక్తి యిల్లైయో? ఎన్నిల్, ఉణ్డు; కారణకార్యరూపమాన అవస్థాభేదమే యుళ్ళతు. ఉభయవిభూతియైయుమ్ అనుసన్ధిత్తు ప్పిఱన్న జ్ఞాన మవరతు; అతు పక్వమాయ్, భక్తిరూపాపన్నమానపడి ఇవరతు. ఆళ్వార్ కళ్ ఒరుత్తర్‌క్కొరుత్తర్ భావజ్ఞరాయితే పరిమాఱువతు.

అరుమ్బదవిళక్కమ్ :

ప్రవేశే- భక్తియాలే అనుసన్ధిక్కై- జ్ఞానద్వారా ఉభయవిభూతియైయుమ్ భక్తిక్కు విషయామక్కుకై; జ్ఞానత్తాలే యఱిన్దు స్వరూపరూపగుణ విభూతికళిలే స్నేహమ్ పిఱక్కై ఎన్నపడి. జ్ఞానవిశేషమ్ భక్తియాకైయాలే కారణమాన జ్ఞానత్తోడు, కార్యమాన భక్తియోడు భేదమిల్లై; అవస్థాభేదమే యుళ్ళతు. అవరతుమ్ భక్తి- ఎన్నపడి. జ్ఞానభక్తికళ్ ఏకాశ్రయత్తిలే యుణ్డాకవేణ్డి యిరుక్క అవరుడైయ జ్ఞాన మివరుక్కు పక్వమాక క్కూడుమో? ఎన్న; అరుళిచ్చెయ్‌కిఱార్ (ఆళ్వార్ కళిత్యాది).

అప్పిళ్ళార్ ఉరైయిన్ అవతారికై

కీళ్ఱిల్ తిరువన్దాతియిలే. ఉభయవిభూతినాథనాయ్, సర్వస్మాత్పరనా యిరుక్కిఱ సర్వేశ్వరనుడైయ స్వరూపగుణవిభూతికళై తన్నిర్హేతుక కటాక్షవిశేషజ్ఞరాయ్, పరభక్తి దశాపన్నమాన జ్ఞానవిశేషత్తాలే సాక్షాత్కరిత్తు అనుభవిత్తు. అనుభవజనిత ప్రీతిప్రకర్షత్తాలే అనుభవిత్తపడియే సవిభూతికనాన ఎమ్బెరుమానై ప్పేశి, ప్రాప్తా వాన ఆత్మావినుడైయి శేషత్వమాన స్వరూపత్తైయుమ్, శేషియాన ఎమ్బెరుమాన్ తిరువడికళే ప్రాప్యత్తై క్కైప్పడుత్తి త్తరుమ్ స్వరూపానురూపమాన ప్రాపకము మవన్ తిరువడికళే -ఎన్నుమిడత్తైయుమ్ అఱుతి యిట్టార్, ముతలాఴ్వార్కళిల్ ముతలాఴ్వారాన పొయ్కైయార్,

అనన్తరమ్, పూదత్తార్, "వైయ్యన్దకళి"యిల్ అరుళిచ్చెయ్‌త ఎమ్బెరుమాన్ పడికళై క్కూడ ఇరున్దు ఉత్తరోత్తర మనుభవిత్తుక్కొణ్డు పోరుకైయాలే, ఎమ్బెరుమానుడైయ అరుళే దళమాక ముళైత్తు క్కిళర్న్ద తమ్ముడైయ పరభక్తియానతు పరజ్ఞానదశోపన్నమామ్బడి పరిపక్వమాయ్ వళర, అన్ద సర్వజ్ఞాన దశాపన్నప్రేమవిశేషత్తాలే అవర్ పడికళై క్కట్టడఙ్గ సాక్షాత్కరిత్తు, అనుసన్ధిత్తు, తామనుభవిత్త ప్రకారత్తై నాడఱిన్దు అనుసన్ధిత్తు వాఴ్‌మ్బడి, "నడై విళిఙ్గు తమిఴ్‌ాలే" పేశి త్తలైక్కట్టుకిఱార్.

భగవచ్ఛేషమాన విభూతియై "స్వతన్త్రమ్" ఎన్ఱుమ్, "అన్యశేషమ్" ఎన్ఱు భ్రమిక్కిఱ బాహ్యమాన అజ్ఞానాన్ధకారమ్ నీఙ్గుమ్బడి పృథివ్యాది భూతభౌతిక పదార్థఙ్గళై త్తకళియుమ్, నెయ్యుమ్, విళక్కుమాక రూపిత్తుక్కొణ్డు పేశినార్, పొయ్కైయార్. ఇవర్, అన్తరమాన భగవత్ప్రేమత్తిల్ ఆస్థావిశేషఙ్గళై త్తకళియుమ్, నెయ్యుమ్, విళక్కుమాక రూపిక్కుమ్బడి ఇవ్విషయత్తిలే ఉళ్ళుళ అవగాహిత్తు, "ఇప్పొవనై క్కాణుమ్" హృదయత్తై ప్పన్ఱి క్కిడక్కిఱ" ఉళ్ళిరుళ్ నీఙ్గు"మ్బడియాక ప్రత్యగ్వస్తువాన ఆత్మా, పరమాత్మాక్కళిల్ ఉణ్డాక క్కడవ సంశయ విపర్యయఙ్గళై అఱుక్కిఱార్.

పరభక్త్యాదికళ్ మూన్ఱుమ్ మూవర్క్కుమ్ తన్దవిత్తనియే కుఱైవఱ ఉణ్డాయిరుక్క చ్చెయ్‌తేయుమ్, ఓరొరుత్తర్క్కు ఓరోనవస్థై తలై యెడుత్తు, అల్లాత అవస్థైకళ్ అతుక్కుళ్ళే అడఙ్గి ప్పిడుక్కుమ్, పరజ్ఞానపరమభక్తర్‌కళ్ నిఴలిట్టు త్తోన్ఱుమ్బడి పరమభక్తియే విఞ్ఞియిరుక్కు మవర్క్కు. పరభక్తిమున్ఱి పక్వమానతాయ్, పరమభక్తి శిరస్కారాన పరజ్ఞానమేయా యిరుక్కు మివర్క్కు. పరమభక్తియే విఞ్ఞి, పరభక్తి పరజ్ఞానఙ్గళ్ ఇరణ్డు మతన్ కీఴే శెరుకిక్కిడక్కుమ్, మున్ఱియవర్క్కు. పరభక్త్యాదికళినుడైయ ఉత్పత్తియుమ్, వృద్ధియు మిన్నార్క్కు ఇన్నపోతిన్నతు తలైయెడుక్కక్కడవతు, ఇన్న తుడఙ్గి క్కిడక్కక్కడవతు- ఎన్ను మివై యెల్లా మీశ్వరన్ నినైవావే ఉణ్డాక త్తట్టిలై.

భగవద్విషయత్తై సాక్షాత్కరిక్కవేణుమెన్ను మభినివేశమ్- పరభక్తి. సాక్షాత్కారమ్ పరజ్ఞానమ్. పిన్బు ఉత్తరోత్తరమ్ అనుభవిక్కవేణుమ్- ఎన్నుమ్ అభినివేశమ్ పరమభక్తి. సంశ్లేషత్తిల్ సుఖిత్తు, విశ్లేషిత్తాల్ దుఃఖిక్కుమ్బడియిరుక్కై -పరభక్తి; "అడియరోడిరున్దమై" ఎన్నుమ్బడి పూర్ణసాక్షాత్కారమ్- పరజ్ఞానమ్, అనుభవమ్ పోఱావిడిల్ నీరై ప్పిరిన్ద మత్స్యమ్బోలే మూచ్చడఙ్గుమ్బడియిరుక్కై- పరమభక్తి ఎన్ఱరుళిచ్చెయ్యుమ్బడి. నిరూపిత్తాల్ తన్నిల్ ఇరణ్డు మొక్కుమ్, ఇవై ప్రామాణికర్క్కు ముక్త్యవస్థైయిలే యుణ్డామిత్తనై. "మయర్వఱుమతినల"మరుళ ప్పెన్ఱ ఆఴ్వార్కళుక్కు ఇఙ్గే యిరుక్కచ్చెయ్‌తే భగవత్ప్రసాదత్తాలే యుణ్డాయ్‌త్తు. ఇని, "పరభక్తిపరజ్ఞానపరమభక్తిస్వభావం మాఙ్కురుష్వ" ఎన్ఱు ప్రామాణికర్క్కు అవస్యక్కలిలే ప్రార్థిత్తు ప్పెఱవేణుమ్. జ్ఞానదర్శన ప్రాప్తికళెన్ఱు శాస్త్రఙ్గళిలే పరభక్త్యాదికళై చ్చొల్లుమ్, "జ్ఞాతుం ద్రష్టుఞ్చ తత్త్వేన ప్రవేష్టుఞ్చ; పరన్తప" ఎన్ఱిఱే గీతాచార్యర్వార్తై. "సంజ్ఞాయతే సన్ప్రశ్యతే వాఽప్యథి గమ్యతే వా" ఎన్ఱిఱే పరాశరవచనమ్.

అవతారికై మున్ఱిన్ఱు

(పెరియవాచ్చాన్‌పిళ్ళై అనుగ్రహించిన మణిప్రవాళవ్యాఖ్యానానికి ఆంధ్రానువాదం)

అవతారిక

ముదల్ తిరువన్దాది ప్రబంధంలో **"వైయమ్ తకళియా"** అని లీలావిభూతిని, నిత్యవిభూతిని కలవాడు, భగవంతుడు - అని ఆరంభించి, అనంతర పాశురాలలో ఆవిషయాన్నే వివరించినందున, ఉభయవిభూతులను కల నారాయణుడే లోకానికి స్వామి- అని పొయ్‌కై ఆళ్వార్లు తెలిపారు- ఈ ఇరణ్డామ్ తిరువన్దాదిలో పూదత్తాళ్వార్లు **"అన్బే తకళియా"** అని ఆరంభించి, **"ఎన్దళవన్దాల్ యానుడైయ వన్బు"** (నా ప్రేమ (భక్తి) నా పరిమితిలో ఉన్నదికాదు) అని ముగించినందున ఈ ఆళ్వార్లు, పూదత్తాళ్వార్లచే అనుభవింపబడిన (దర్శింపబడిన) ఉభయవిభూతులను, వాటికి స్వామి అయిన నారాయణుని ప్రేమ అనే భక్తితో అనుసంధించి, భక్తిపరవశులై పాశురాలను పల్కుతున్నారు. అయితే, పొయ్‌కై ఆళ్వార్లకు భక్తి లేదా? అంటే, ఉన్నది; లేకపోలేదు. **"శేముషీ భక్తిరూపా"** (భక్తిరూపాన్ని పొందిన జ్ఞానం) అనే విధంగా భక్తి అనేది జ్ఞానవిశేషమే. జ్ఞానం పరిణమించి భక్తియొక్క ప్రారంభమైన దశ పొయ్‌కై ఆళ్వార్ల దశ. ఆ భక్తిపూర్తిగా పండిన దశ, ఈ ఆళ్వార్ల దశ. వారిది కారణదశ; వీరిది కార్యదశ. ఉభయవిభూతులను అనుభవించి, తద్ద్వారా కల్గిన జ్ఞానం పొయ్‌కై ఆళ్వార్ల జ్ఞానం; అది పండి భక్తి దశను పొందిన రీతి ఈ ఆళ్వార్లది. వారికి కల్గిన జ్ఞానం వీరికి పరిణమిస్తుందా? అంటే - ఆళ్వార్లు ఒకరి భావాన్ని ఇంకొరు గ్రహించి, వినిమయం చేసికొనగల్గినవారైనందున ఇది సంభవమే.

దీనిని మూడవ ఆళ్వార్ల (పేయాళ్వార్లు) విషయంలో కూడా గమనించవచ్చు. **"తిరు క్కణ్డేన్ పొన్ మేని కణ్డేన్"** (మూన్రామ్ తిరు-1) (లక్ష్మిని దర్శించాను బంగారు స్వామి తిరుమేనిని దర్శించాను), **"ఇన్రే కళల్ కణ్డేన్"**, (ఈనాడే శ్రీచరణాలను దర్శించి) **"కాణ్ కాణెన విరుమ్బుమెన్ కళ్"** (35) (చూడు, చూడు- అని నా నేత్రాలు దర్శించగోరుతాయి) అని, **"పజ్కయమే నీణెడుమ్కణ్ కాట్టుమ్"** (55) (తామరపూవు దీర్ఘమైన, విశాలమైన స్వామినేత్రాన్ని స్మరింపజేస్తుంది), **"నెడుమాల్ నిఱమ్పోల్ క్కార్వానమ్ కాట్టుమ్ కడిలన్దు"** **(86)** (వర్షాకాలంలోని ఆకాశం భగవానుని వర్ణాన్ని దర్శింపజేస్తుంది), **"కణ్ణా! నిన్ మేని మలర్న్దు మరతకమే కాట్టుమ్"** **(87)** (కృష్ణా ! నీ తిరుమేని వికసించి, మరకతమణిని దర్శింపజేస్తుంది), **"ఉణర్వెన్నుమ్ ఒళికొళ్ విళక్కేన్రిన్ వైత్తవనై నాడి వలైప్పడుత్తేన్"** **(94)** (సిద్ధోపాయ జ్ఞానమనే ప్రకాశవంతమైన జ్ఞానాన్ని వెల్గించి, ఆ స్వామి వెదకి పట్టుకొని స్వాధీనం చేసికొన్నాను) అని ఆరంభంలో మధ్యలో, చివర పల్కినట్లుగా జ్ఞానభక్తులు పండి సాక్షాత్కార దశను పొందినవారై పెరిగారు కదా !, పేయాళ్వార్లు. అందువల్ల, మూడు తిరువందాది ప్రబంధాలలోను వరుసగా జ్ఞానభక్తిసాక్షాత్కారాలు తెలుపబడ్డాయి.

"వైయమ్ తకళియా- శుడరాళ్ళియాన్" (జ్ఞానాన్ని కల్గించే ద్రావిడమాలికను) అని ఆరంభించినందున, ఉభయవిభూతులను కలవాడు సర్వేశ్వరుడు- అని పొయ్‌కై ఆళ్వార్లు అన్నారు. **"నారణర్క్కు ఞానత్తమిళ్ పురిన్ద నాన్"** (జ్ఞానాన్ని కల్గించే ద్రావిడమాలికను రచించిన నేను నారాయణునకు) పూదత్తాళ్వార్లు ఆరంభించినందున సర్వేశ్వరుని తెలిపే ప్రత్యేకనామం నారాయణనామమని తెలిపారు. **"తిరుక్కణ్డేన్"** అని ఆరంభించినందున పేయాళ్వార్లు లక్ష్మీసంబంధాన్ని పురస్కరించుకొని పరతత్త్వనిర్ణయం చేసినవారయ్యారు. ఈ ముగ్గురిని అనుసరిస్తూ నమ్మాళ్వార్లు **"ఉయర్వఱ"** అనే తిరువాయ్‌మొళి ప్రథమదశకంలో ఉభయవిభూతులను కలవాడని, రెండవ దశకంలో **"వణ్‌పుకళ్ నారణన్"** అని నారాయణ శబ్దాన్ని పురస్కరించుకొని, మూడవ దశకంలో **"తిరుపుడై యడికళ్"** అని లక్ష్మీసంబంధాన్ని చూపి పరతత్త్వనిర్ణయాన్ని చేశారు కదా ! వీటిని బట్టి ఆళ్వార్లు ముగ్గురు ఒకరికొకరు భావజ్ఞులు; పరస్పర హృదయభావాలను వినిమయం చేసికొనేవారు- అనేది స్పష్టమవుతున్నది.

ఈ మూడు తిరువన్దాది ప్రబంధాలలోను పరభక్తి-పరజ్ఞాన-పరమభక్తిదశలు తెలుపబడినట్లు నిర్వహించే క్రమంకూడా ఉన్నది. అది ఏ విధంగా? అంటే -ఉభయవిభూతులకు నాథుడై, అందఱికంటే అధికుడైన సర్వేశ్వరుడు తన స్వరూప, రూప, స్వరూపగుణ, రూపగుణ విభూతులు మొదలైనవానిని తన నిర్హేతుక కటాక్షంతో పొయ్‌కై ఆళ్వార్లకు కలిగిన పరభక్తి అనబడే జ్ఞానవిశేషం ద్వారా చూపించగా వారు దర్శించి, ఆనందించి, ఆ అనుభవం వల్ల కల్గిన ఆనంద ప్రవాహంలో, తాము అనుభవించిన రీతిలోనే **"వైయమ్ తకళియా"** అవి ఆరంభించి విభూతులతో కూడిన భగవంతుని గూర్చి పల్కి, **"వాయవనై యల్లదు"** అని **"తిరుమాలై యల్లదు దెయ్‌వమెట్టు ఏత్తేన్"** అని మొదలైన పాశురాలలో ప్రాప్త (పొందేవాడైన) జీవుని యొక్క భగవదనన్యార్హశేషత్వ స్వరూపాన్ని **"ఊళియాన్ పాదమ్ మరువాదార్క్కు ఉణ్డామో వాన్?"** (జగత్కారణ భూతుడైన వాని శ్రీచరణాలను సేవించిన వారికి పరమపదం లభిస్తుందా?) **"ఓరడియుమ్ శాడుదైత్త"** ఇత్యాది పాశురాలలో సర్వస్వామి అయిన సర్వేశ్వరుని శ్రీచరణాలలో చేసే నిత్యకైంకర్యమే మన అనన్యార్హశేషత్వ స్వరూపానికి తగిన ప్రాప్యమనే విషయాన్ని, ఆ ప్రాప్యాన్ని మనకు పొందేటట్లు చేయగల్గినదై, మన అత్యంత పారతంత్ర్యానికి తగినవాడు ఉపాయం ఆ భగవంతుని శ్రీచరణాలే- అనే విషయాన్ని ముదలాళ్వార్ మొదటివారైన పొయ్‌కై ఆళ్వార్లు ముదల్ తిరువన్దాది ప్రబంధంలో నిర్ణయించారు.

అనంతరం, పూదత్తాళ్వార్లు, ముదల్ తిరువన్దాదిలో పొయ్‌కై ఆళ్వార్లు పల్కిన భగవంతుని స్వరూపరూపగుణ విభూతులను వారి వెంటనే ఉండి మాటి మాటికి దర్శించి ఆనందించి పాశురాలను పల్కినందున పరమపురుషుని నిర్హేతుక కృపయే కారణంగా కల్గి వర్ధిల్లిన తమ పరభక్తి అనేది పరజ్ఞానదశను పొందేటట్లుగా పండి, వర్ధిల్లగా, పరజ్ఞాన మనబడే ఆప్రేమతో (భక్తితో) అతని స్వరూపాదులను అన్నిటిని దర్శించి ఆనందించి, తాము అనుభవించిన రీతిలోనే

లోకులు కూడా గ్రహించి, ఆనందించి, ఉజ్జీవించేటట్లు **"నడైవిళజ్గు తమిళ్‌మాలై"** (చక్కని శైలితో పెరిగే ద్రావిడపాశురమాలిక) (పెరుమాళ్-1-11) అని అనదగిన ఇరణ్డామ్ తిరువన్దాదిలో తమ అనుభవాన్ని గూర్చి పల్కి తమ ప్రబంధాన్ని ముగించారు.

తదనంతరం, పేయాళ్వార్లు, ఈ ఇద్దఱి ఆళ్వార్ల పరభక్తి- పరజ్ఞాన దశలను వారివెంటనే ఉండి దర్శించి అనుభవించినందున, తమ పరభక్తి పరజ్ఞాన దశను కూడా దాటి పరమభక్తి దశను చేరేటట్లు వర్ధిల్లగా, ఆ పరమభక్తితో అతని (భగవంతుని) స్వరూపాదులను దర్శించి, ఆనందించి ఇతరులుకూడా వానిని దర్శించి ఉజ్జీవించేటట్లుగా మూన్ఱామ్ తిరువన్దాదిలో తమ అనుభవాన్ని తెలిపారు.

పొయ్‌కై ఆళ్వార్లు **"వైయమ్ తకళియా"**అని, రెండవ ఆళ్వార్లు **"అన్బే తకళియా"** అని తమ తమ ప్రబంధాలను ఆరంభం చేయడంలో ఉద్దేశ్యం ఏమి? అంటే, పరమపురుషునకు చెందిన లోకం ఇంక ఎవ్వరికీ చెందినది కాదని, మిగిలిన దైవాలకు చెందిన సొత్తు అని భ్రమపడే బాహ్యవిషయాలను గూర్చిన అజ్ఞానం తొలగేటట్లుగా, భూమి మొదలైన పంచభూతాలను, వాటిద్వారా ఏర్పడే వస్తువులను ప్రమిదగా, నేయిగా, దీపంగా రూపించి పొయ్‌కై ఆళ్వార్లు పలికారు. వీరు (పూదత్తాళ్వార్లు), ఆత్మలో ఉండే భగవద్భక్తియొక్క పలు దశలైన **అన్బు, ఆర్వమ్, పరజ్ఞానం** మొదలైనవానిని **అకల్, (ప్రమిద)గా, నేయిగా, దీపంగా** రూపించే రీతిలో భగద్విషయంలో పొయ్‌కై ఆళ్వార్లకంటె ఇంకా లోతుగా అవగాహించి, ఆనందించి, **"ఇణైవనై క్కాణుమ్ ఇదయత్తిరుళ్ కెడ"** (భగవంతుని దర్శించే హృదయంలోని చీకటి తొలగిపోయేటట్లు) (ఇరామానుశ-9) అని అముదనార్ పల్కినట్లుగా సర్వేశ్వరుని దర్శించే **"నెఞ్జైనుట్టుమ్ ఉట్కణ్"** (మనస్సు అనే ఆంతరనేత్రాన్ని) (పెరియతిరువన్దాది-28) ఆశ్రయించి ఉండే ఆంతరతమస్సు తొలగిపోయేటట్లు, తనకు తానే ప్రకాశించే

ప్రత్యక్‌వస్తువైన ఆత్మ-పరమాత్మల స్వరూపస్వభావాలలో ఏర్పడే భ్రమ ప్రమదాది దోషాలకు తీర్చారు.

పరభక్తి, పరజ్ఞాన, పరమభక్తులనే మూడు దశలు ముగ్గురు ఆళ్వార్లకు ప్రత్యేక ప్రత్యేకంగా పరిపూర్ణంగా కలుగవలసి ఉన్నా, ఒక్కొక్కరికి ఒక్కొక్కటి మిక్కిలిగా అతిశయించి, మిగిలిన రెండు దానిలో అంతర్భవించి ఉంటాయి. పొయ్‌కై ఆళ్వార్లకు పరజ్ఞాన- పరమభక్తులు అప్రధానంగా స్ఫురించేటట్లు పరభక్తి, దశ అతిశయించి ఉంటుంది. రెండవ ఆళ్వార్లకు పరభక్తి పరిణమించగా, పరమభక్తిని కల్గించే పరజ్ఞానమే ప్రధానంగా ఉంటుంది. మూడవ ఆళ్వార్లకు పరమభక్తియే ప్రధానమై, పరభక్తి- పరజ్ఞానాలు రెండు దానిలో అంతర్భవించి ఉంటాయి. పరభక్తి మొదలైనవాని ఉత్పత్తి, వృద్ధి, ఈ ఆళ్వార్లకు ఈ కాలంలో ఇది ప్రధానమై ఇది అప్రధానమై ఉన్నది- అనే నియమం కూడా ఈశ్వరసంకల్పంతోనే ఏర్పడినందున ఏ కొఱత లేదు.

పరభక్తి మొదలైనవాని లక్షణాలు ఏవి? అంటే- "భగవత్ స్వరూపాదులను సాక్షాత్తు దర్శించాలనే ఆశ పరభక్తి. వాటిని దర్శించడం పరజ్ఞానం. దర్శించిన తరువాత ఇంకా ఇంకా దర్శించాలని ఆశపడడం పరమభక్తి- అనేవి వీటి లక్షణాలు. భగవానునితో కలసి ఉంటే ఆనందించడం, విశ్లేషిస్తే దుఃఖపడడం అనే దశ పరభక్తి. **"అన్దమిన్ పేరిన్బత్తు అడియోడిరున్దమై"** (తిరువాయ్-10-9-11) (అంతు లేని మహానందాన్ని కల ఆనందాన్ని కల భాగవతులతో కలసి ఉండడం) అనే విధంగా పరమపదంలో ఉండే పరిపూర్ణంగా దర్శించడం పరజ్ఞానం. దానిని పొందలేకపోతే, నీటినుండి దూరమైన చేపవలె, ప్రాణాలను విడచేటట్లుండే దశ పరమభక్తి- అనేది వీటి ఇంకొక లక్షణం. బాగా గమనించి చూస్తే ఈ రెండు లక్షణాలు ఒకటిగానే తెలుస్తాయి. ప్రమాణాలలో గమనించిన సాధనాలను అనుష్ఠించిన వారికి లక్షణాలను అనుష్ఠించే వారి ఈ పరమభక్తి మొదలైన దశలు ముక్తిదశలో కల్గుతాయి. భ్రమప్రమదాది దోషరహితమైన

భక్తిరూపాపన్న జ్ఞానాన్ని భగవదనుగ్రహంవల్ల పొందిన ఆళ్వార్లకు ఇవి ఇక్కడ ఈ లోకంలో ఉండేటపుడే కల్గుతాయి. ఇక, సర్వజ్ఞులైన మన పూర్వాచార్యులకు "పరభక్తి పరజ్ఞాన పరమభక్తులనే సహజంగా కల్గినవానిని నన్ను చేయాలి", **("పరభక్తి, పరజ్ఞాన పరమభక్త్యేకస్వభావం మాం కురుష్వ")** (శరణాగతి గద్య-15) అని పరమపురుషుని వద్ద ఈ దశలను ప్రార్థించి పొందవలసినట్లుగా ఉంటాయి. పరభక్తి మొదలైన ఈ మూడింటిని శాస్త్రాలు జ్ఞానం, దర్శన, ప్రాప్తి- అని ఘోషిస్తున్నాయి. **"జ్ఞాతుం ద్రష్టుం చ తత్త్వేన ప్రవేష్టుం చ పరంతప!"** (గీత-11-54) (శత్రువులను తపింపజేసేవాడా ! యథాతథంగా తెలియడానికి, దర్శించడానికి, అనుభవించడానికి) అని కదా గీతాచార్యసూక్తి. **"సంజ్ఞాయతే సందృశ్యతే వాఽప్యధిగమ్యతే"** (విష్ణు.పు-6-5-8-7) (తెలియబడుతున్నది, దర్శింపబడుతున్నది, పొందబడుతున్నది) అని జ్ఞానదర్శన ప్రాప్తులను గూర్చి శ్రీపరాశర భగవాన్ పలికారు కదా.

అవతారిక -ఆంధ్రానువాదం సమాప్తం

పూదత్తాళ్వార్ల అనుగ్రహించిన

ఇరణ్డామ్ తిరువన్దాది

1. అన్బే తకళియా ఆర్వమే నెయ్యాక,
ఇన్బురుకు శిన్తై యిడు తిరియా,- నన్బురుకి
ఞానచ్చుడర్ విళక్కేన్ఱినేన్ నారణఱ్కు,
ఞానత్తమిళ్ పురిన్ద నాన్

ఞానమ్ తమిళ్ = జ్ఞానాన్ని కల్గించే ద్రావిడమాలను, పురిన్ద = రచించిన, నాన్= నేను, అన్బే = భక్తినే, తకళియా = ప్రమిదగా, ఆర్వమే= పరభక్తినే, నెయ్ ఆక= నేయిగా, ఇన్బ ఉరుకు శిన్తై = భోగ్యతవల్ల కఱగిపోయే మనస్సును, ఇడు తిరియా= ప్రమిదలో పెట్టబడే వత్తిగా చేసి, నన్బ = జ్ఞానస్వరూపమైన ఆత్మ, ఉరుకి= కఱగి, ఞానమ్= పరజ్ఞానం అనే భక్తి దశను, శుడర్ విళక్కు = ప్రజ్వలించే దీపంగా, నారణఱ్కు = శ్రీమన్నారాయణునకు, ఏఱ్ఱినేన్ = వెలిగించాను.

పెరియవాచ్చాన్‌పిళ్ళై అనుగ్రహించిన మణిప్రవాళవ్యాఖ్యానమ్

1. వ్యాఖ్య : అవ : ముతఱ్పాట్టు : జగద్వైచిత్రియినుడైయ నిర్వాహకత్వమ్ పోరుమ్, ఎన్నై త్తిరుత్తిన పడి -ఎన్ఱు అనుసన్ధిక్కిఱార్.

(అన్బే తకళియా) "వైయమ్ తకళియా" ఎన్ఱు వైయత్తై త్తమ్ముడైయ భక్తియిలే అనుసన్ధిత్తు, భక్తియై త్తకళియాక క్కొళ్ళుకిఱార్. తైలవర్తికళుక్కొరు ఆధారమ్ వేణుమ్.

(ఆర్వమే నెయ్యాక) అతడియాక ప్పిఱన్ద అభినివేశమే నెయ్యాక. ఆర్వమాకిఱతు- అన్బినుడైయ ద్వితీయపర్వమ్. (ఇన్బురుకు శిన్తై

యిడుతిరియా) విషయత్తినుడైయ రస్యత్తైయాలే శిథిలమాన హృదయమ్ తిరియాక. (నన్బురుకీత్యాది) 'నన్బు" ఎన్ఱ జ్ఞానమ్. "తద్గుణసారత్వాత్" ఎన్గిఱపడియే జ్ఞాతావై క్కాట్టుకిఱతు; "అదాహ్యాः" ఎన్గిఱ ఆత్మా. ఇన్ద భక్తిక్కు అనురూపమాన సంబన్ధత్తై యుడైయవరుక్కు. (ఞానచ్చుడర్ విళక్కేన్ఱినేన్) పరభక్తియాకిఱ విళక్కేన్ఱినేన్. (ఞానత్తమిళ్ పురిన్ద నాన్) పరభక్తి పరవశనాయ్క్కవిపాడుకిఱ నాన్.

అరు : పాట్టుక్కు అవతారికైయరుళిచ్చెయ్‌కిఱార్ (జగద్వైచిత్రి ఇత్యాది) జగత్తై భూమియుమ్, సముద్రముమ్, ఆదిత్యతేజస్సుమాక విచిత్రమాక్కినాప్పోలే, ఎన్నైయుమ్ నానావిధభక్తి యుడైయనామ్బడి పణ్ణువతే!- ఎన్ఱు ఈడుపడుకిఱార్. ముతఱ్పాట్టిల్ జ్ఞానవిషయమాన భక్తియై త్తకళియాక్కినార్ అవర్, ఇవర్- జ్ఞానవిశేషమాన భక్తియై త్తకళియాక్కుకిఱార్- ఎన్ఱపడి. తకళితాన్ ఎతుక్కు? ఎన్న; అరుళిచ్చెయ్‌కిఱర్ (తైలవర్తీత్యాది).

అప్పిళ్ళైయుఱై

ముదఱ్పాట్టు- భగవత్ప్రసాదలబ్ధమాన తమ్ముడైయ ప్రేమావస్థా విశేషఙ్గళై త్తకళియుమ్, నెయ్యుమాక నిరూపియానిన్ఱుకొణ్డు, సర్వశేషియాన నారాయణనుక్కు ప్పరజ్ఞాన మాకిఱ ఉజ్జ్వలదీపత్తై యేఱ్ఱి అడిమైశెయ్యప్పెఱ్ఱినెన్ఱు కృతార్థరాకిఱార్.

అన్బే - విషయవైలక్షణ్యమ్ తళమాక ఇశైత్తు క్కిళరుకిఱ పరభక్త్యుపక్రమరూపమాన స్నేహమానతు తకళియా- మేల్ శొల్లుకిఱ నెయ్ తిరి ముతలానవఱ్ఱుక్కు ఆధారమాన తకళియాకవుమ్. ఆర్వమ్- అన్ద విషయ వైలక్షణ్యత్తుక్కు ఎన్ పుకురుకిఱతో? ఎన్ఱు, పరిన్ద కాప్పిడుమ్బడి పరిపక్వదశాపన్నమాన అభినివేశమానతు, నెయ్యాక- మేలేఱ్ఱత్తైడుకిఱ విళక్కై వళర్క్కైక్కుఉప్పాన నెయ్యాకవుమ్, ఇన్బు- విషయవైలక్షణ్యాను

సన్దానజనితమాన ఆనన్దత్తాలే, ఉరుకు- ద్రవీభూతమాన, శిన్తై- అన్ద ప్రేమావస్థైకళుక్కు జ్ఞానావస్థైయిల్ కరణమాన నెఞ్చుమ్, కరణియాన ఆత్మావుమ్ ఉరుకు మెన్గిఱ విశేషమ్ తో **నిన్ఱు**కైక్కాక. వాయ్త్తలైయాన హృదయమానతు, ఇదు- మేఱ్చొల్లుకిఱ పరజ్ఞానమాకిఱ విళక్కుక్కుక్కిడప్పడుమ్, తిరియా- తిరియాకవుమ్. నన్బు- జ్ఞానానన్ద లక్షణమాయ్ జ్ఞానగుణకమాయ్, భగవదనన్యార్హ శేషమాకైయాలే అత్యన్తవిలక్షణమాన ఆత్మవస్తువానతు, ఉరుకి - భగవద్గుణాస్వాదరసత్తాలే ద్రవద్రవ్యమా యురికి, ఞానమ్ - పరజ్ఞానమాకిఱ, శుడర్ విళక్కు- ఉజ్జ్వలదీపత్తై, ఞానమ్- భగవత్తత్త్వయాథాత్మ్యజ్ఞానజనకమాయ్, తమిళ్-వేదాదికళ్పోలే అధికారానధికారమన్ఱిక్కే, సర్వాధికారమాన ద్రావిడప్రబన్ధత్తై. పురిన్ద- లోకోపకారమాక ప్పణ్ణిన, నాన్- నాన్, నారణఱ్కు- సర్వశేషియాన నారాయణనుక్కు, ఏ**నిన్ఱి**నేన్- స్వస్వరూప పరస్పరూపజ్ఞళ్ ఉళ్ళనడియే ప్రకాశిక్కుమ్బడి ఏ**నిన్ఱి**నేన్. పేశువిక్క ఒరుప్పట్ట ఈశ్వరన్ సత్యసఙ్కల్పనాకైయాలుమ్, పేశి త్తలైక్కట్టి యల్లతు ధరిక్కమాట్టాత తమ్ప్రకృతియాలుమ్ సిద్ధవత్కరిత్తు, త్తమిళ్ "పురిన్ద" ఎన్గిఱార్. "అప్రైకళిల్ శుడర్ప్పొన్నామరై శూడుతఱ్కు ఆవారుయిరురుకి యుక్క నేరియ కాతలన్బ" ఎన్ఱాళ్వారుమ్ పరభక్త్యాదికళ్ మూన్ఱుమ్ తమక్కుణ్డు ఎన్ఱరుళిచ్చెయ్కిఱ పోదు, శూడుతఱ్కువావెన్ఱు పరభక్తియై మున్దుఱ అరుళిచ్చెయ్తు, పరజ్ఞాన మరుళిచ్చెయ్కిఱ విడత్తిల్, "అవావారుయిరురుకి యుక్క నేరియ కాతలె"న్ఱు పరభక్తియాలే యురుకియుక్క ఆరుయిరుణ్డు- ఆత్మవస్తు. అతినిడత్తిల్ ఉణ్డాన సూక్ష్మమాన కాతలెన్ఱు పరజ్ఞానావస్థైయిల్ ఆత్మా ద్రవద్రవ్యమాయురుకు మెన్నుమిడ మరుళిచ్చెయ్తారిత్తే. అన్ద నేరియ కాతలాలే యుణ్డాన అన్బెన్ఱు పరమభక్తియై చ్చొల్లుకిఱతు. "ఆవలన్బుడైయార్" ఎన్ఱుమ్, "శిరత్తై తన్నాల్ వేట్టై మీతూరుమ్" ఎన్ఱుమ్, "ఈరనెల్విత్తి పేరమర్ కాతల్" ఎన్ఱుమ్ పరభక్తితనక్కే యిరణ్డు ముణ్డాక అరుళిచ్చెయ్కైయాలే అన్బు. ఆర్వమ్ -

ఎన్ఱ ఓరవస్థైతన్నిల్ ఉపక్రమచరమావస్థైకళై చ్చొల్ల త్తట్టిలై. "సఙ్గాత్ నూఱాయతే కామః" ఎన్ఱిత్తే గీతాచార్య నరుళిచ్చెయ్తతు. "కామో నామ సఙ్గస్య విపాకదశా" ఎన్ఱిత్తే అతుక్కు భాష్యమ్. "స్నేహో మే పరమః... భక్తిశ్చ నియతా వీర!" ఎన్ఱానిత్తే తిరువడియుమ్. ఆకైయాలే పరభక్త్యంకురరూపమాన అన్బే తకళి యెన్ఱుమ్, అత్తలైక్కు ప్పరిన్దల్లతు నిఱ్కవొణ్ణాతపడి పరిపక్వమాన పరభక్తియై నెయ్యేన్ఱుమ్, నన్బరుకి ఞానచ్చుడర్విళక్కెన్ఱు- ఆశ్రయమాన ఆత్మవస్తు ఉరుకి విళుమ్బడియాన పరజ్ఞానావస్థైయై విళక్కెన్ఱుమ్ ఇవరు మరుళిచ్చెయ్తారాయ్ **నిన్ఱు**. "ఈర నెల్విత్తి ముళైత్త నెఞ్చిప్పెరుఞ్జెయ్యుళ్" ఎన్ఱు భక్త్యంకురమాన సఙ్గావస్థై ముతలాక నెఞ్చు తళమాక ఉణ్డామతాయిరుక్క, పరజ్ఞానావస్థైక్కు క్కారణమాక నెఞ్జై చ్చొల్లుకిఱతు. "ఉరుకు మాల్ నెఞ్చుమ్ ... పెరుకు మాల్ వేట్కై" ఎన్ఱు- పరభక్త్యవస్థైయిల్ కరణమాన నెఞ్చమురుకుమ్, పరజ్ఞానావస్థైయిల్ కరణమాన నెఞ్చుమ్, కరణియాన ఆత్మావుమ్ ఉరుకుమ్- ఎన్గిఱ విశేషమ్ తో **నిన్ఱు**కైక్కాక.

ఆంధ్రానువాదం

1. అవ : పొయ్కై ఆళ్వార్ "వైయమ్ తకళియా" అని ఆరంభించి భగవానుడు విచిత్రమైన జగత్తును నిర్వహించే గొప్పతనాన్ని అనుసంధించారు. అన్బు, ఆర్వమ్ (భక్తి, పరభక్తి) మొదలైనవానిని కల్గించి, నన్ను సంస్కరించిన రీతిని చూస్తే, విచిత్రమైన జగత్తును నిర్వహించిన దానితో సాటి వచ్చేదిగా ఉన్నది- అని ఈ పూదత్తాళ్వార్ ఈ మొదటి పాశురంలో అత్యంతం అభినివేశాన్ని పొందుతున్నారు. పరమపురుషుని అనుగ్రహం వల్ల కల్గిన తమ భక్తిదశలన్నిటిని నేయిగా రూపించి పల్కుతూ, అందఱికి నాథుడైన శ్రీమన్నారాయణునకు పరజ్ఞానమనే నిరంతరం జ్వలించే దీపాన్ని వెలిగించి, కైంకర్యం చేయగలిగాను- అని అంటూ ఆనందిస్తున్నారు.

వ్యాఖ్య : (అన్బే తకళియా ఆర్వమే నెయ్యాక... శిన్తై ఇడు తిరియా...

ఞానచ్చుడర్ విళక్కేన్రినేన్) ఒక దీపాన్ని వెలిగిస్తే, దానికి, నేయి మొదలైనవానికి ఆధారంగా ప్రమిద ఉండాలి. ఆ ప్రమిదను ఆధారంగా కల్గినదై, దీపానికి ఉపాదాన కారణమైన నేయి కావాలి. దీపానికి సాక్షాత్తు ఆధారమైన వత్తి కావాలి. నేను వెలిగించిన జ్ఞానదీపానికి అన్బు (భక్తి)యే ప్రమిదగా, ఆర్వమే (పరభక్తియే) నేయిగా, మనస్సు వత్తిగా అయినవి- అని ఆళ్వార్లు అంటున్నారు.

(అన్బే తకళియా) - ఇది పరమభక్తియొక్క ఆరంభదశ, భగవంతుని గొప్పతనాన్ని దర్శించగానే కల్గి వర్ధిల్లే భక్తి అనబడే **"అన్బు"** నేను వెల్గించిన జ్ఞానదీపానికి, దానికి కావలసిన మనస్సు అనే వత్తికి, పరభక్తి అనే నేయికి ఆధారమైన ప్రమిదగా అయినది- అని పల్కుతున్నారు.

(ఆర్వమే నెయ్యాక)- ప్రమిదను ఆధారంగా కల్గిన నేయివలె, భక్తిని ఆధారంగా కల్గి వర్ధిల్లిన (భక్తి పండిన దశయైన) పరభక్తి నేయిగా అయినది.

(ఆర్వమ్) భక్తికి, పరజ్ఞానానికి మధ్యలో ఉండే ప్రేమదశ. భగవానునకు ఏమి ఆపద కల్గుతుందో? అనే ప్రేమాధిక్యం చేత తగని (అస్థానే) భయశంకను పొంది, ప్రేమపూర్వకంగా మంగళాశాసనం చేసే పొంగి పొర్లే ప్రేమదశ, ఇది.

(నెయ్యాక) పైన వెలిగించబోయే పరజ్ఞానమనే దీపానికి ఉపాదానమై, దానిని వర్ధిల్లజేసే నేయి పరభక్తి అవుతున్నది.

(ఇన్బురుకు శిన్ఱై యిడు తిరియా) భగద్విషయంయొక్క గొప్పతనాన్ని అనుసంధించినందున ఏర్పడే ఆనందంతో కఱిగి, తడసి, ఆర్ద్రమైన మనస్సు, పరజ్ఞానమనే దీపానికి పెట్టే వత్తి అవుతున్నది.

(శిన్ఱై తిరియా) దీపానికి సాక్షాత్తుగా ఆధారమై ఉండే వత్తివలె, ఈ మనస్సు కూడా పరజ్ఞానమనే భక్తిదశకు ఆధారమవుతున్నది- అని భావం. భక్తి అనేది పరభక్తిగా పెరిగి, మనస్సును ఆధారంగా చేసికొని ఉండే, పరజ్ఞానమనే దశను పొందుతున్నది- అని భావం.

(నమ్బరుకి) ఆత్మ అనే వస్తువును కఱిగి- అని అర్థం. **"నమ్బు"** అనే పదం జ్ఞానాన్ని తెల్పుతుంది. ఇక్కడ జ్ఞానాన్ని, ఆ జ్ఞానం యొక్క దశావిశేషమైన ఆనందాన్ని స్వరూపంగా కల్గినది, జ్ఞానాన్నే స్వభావంగా కల్గినదైన ఆత్మను సూచిస్తున్నది. **"తద్గుణసారత్వాత్తు తద్వ్యపదేశః"** (బ్రహ్మసూత్రాలు-2-3-39) (జ్ఞానగుణాన్నే సారంగా కల్గినది అయినందున ఆత్మ జ్ఞానమనే పదంతో వ్యవహరింపబడుతున్నది) అని బ్రహ్మసూత్రాలలో చెప్పబడింది కదా ! లేక, **"నమ్బు"** అనే పదం మంచిని తెలిపేదై, ఇక్కడ జ్ఞానానందాలకంటే గొప్పదైన భగవదనన్యార్హ శేషత్వాన్ని (భగవానునకు ఒక్కనికి మాత్రమే శేషవస్తువై ఉండే స్థితిని) కల్గి ఉన్నందున చాలా గొప్పదైన ఆత్మను తెలుపుతున్నదని చెప్పవచ్చు. ఆత్మయొక్క ధర్మభూతజ్ఞానమే పరజ్ఞానదశను పొందుతున్నందున, ఆత్మ కఱిగి పోతున్నదని చెప్పబడుతున్నది. భగవంతుని కల్యాణగుణాలనబడే మధువును తాగి, **"కాలాళుమ్ నెఞ్ఞళియుమ్ కణ్ శుళలుమ్"** (కాళ్ళు తడబడుతాయి, మనస్సు కఱిగిపోతున్నది, కన్నులు సుడులు తిరుగుతున్నాయి) (పెరియ తిరువన్దాది-2-24) అని చెప్పబడే ఆత్మ నీటిబుగ్గవలె కరగుతున్నది. ఆర్వమనే నేయి కూడా కఱుగుతున్నది. మనస్సు కూడా కఱుగుతున్నది. అన్నిటికి ఆధారమైన ఆత్మయే కఱుగుతున్నది. భగవద్గుణాలు పెట్టే పాట్లు కదా ఇవి.

(ఞానచ్చుడర్ విళక్కు ఏన్రినేన్) -ముదలాళ్వార్లు (పొయ్‌కై, పూదత్తు, పేయాళ్వార్లు) జ్ఞానభక్తి సాక్షాత్కారాలను వ్యక్తం చేశారనే పక్షంలో, జ్ఞానంయొక్క దశావిశేషమైన భక్తి అనే నిరంతరం వెలిగే దీపాన్ని వెల్గించాను- అని అర్థం. **"శేముషీ భక్తిరూపా"** (భక్తిరూపాన్ని పొందిన జ్ఞానం) అని అన్నారు కదా శ్రీరామానుజులు. ముదలాళ్వార్లు పరభక్తి- పరజ్ఞాన- పరమభక్తులను వ్యక్తం చేస్తున్నారు- అనే పక్షంలో పరజ్ఞానమనే నిరంతరం వెలిగే దీపాన్ని వెలిగించాను- అని అర్థం. ఈ దీపం వెల్గించడం ఎవరికోసం? అంటే- దీపం వెల్గించదగిన వానికి- అని సమాధానం ఇస్తున్నారు, ఇకపై.

(నారణఱ్కు) - సకల పదార్థాలను తనలో కల్గినవానికి - అని అర్థం. సకల రత్నాలను తనలో కల్గిన పెట్టిని, దీపాన్ని వెల్గించి, దాని సహాయంతో చూచి ఆనందించేటట్లు, దర్శించి ఆనందించాను. భక్తిని కల్గి ఉండదగిన విషయంలో భక్తిని కల్గి ఉన్నాను.

ఇంతవరకు ప్రబంధంలో ప్రతిపాదింపబడ్డ అర్థాన్ని తెలిపారు. ఇక, ప్రబంధవైలక్షణ్యాన్ని, కర్త అయిన తమ వైలక్షణ్యాన్ని తెల్పుతున్నారు.

(ఞానత్తమిழ్ పురిన్దనాన్) -పరభక్తికి వశమై, కవిత్వాన్ని పలికే నేను- అని అర్థం.

(ఞానమ్)- భగవంతుని గూర్చిన యథార్థజ్ఞానాన్ని కల్గించే గ్రంథం.

(తమిழ్)- సంస్కృతవేదంవలె మొఱటుగా, కఠినంగా ఉండేదై, మూడు వర్ణాలకు చెందినవారే అభ్యసించదగినదిగా, మిగిలినవారు నేర్చుకోవడానికి సాధ్యం కానిదిగా ఉండడం కాకుండా, అందఱు అభ్యసించదగినదిగా ఉండే తీయని ద్రావిడభాషలోని గ్రంథాన్ని-అని అర్థం. ద్రావిడభాషకు ఉండే ఈ వైలక్షణ్యాలను గమనించి కదా **"అన్దమిழిన్ ఇన్బప్పావినై అవ్వడమొழిగళై"** (అందమైన ద్రావిడ భాషలోని ఆనందాన్ని కల్గించే పాశురాల సమూహాన్ని, ఆ సంస్కృతాన్ని) (పెరుమాళ్ తిరు-1-4) అని, **"శెన్దిఱత్త తమిழ్శెయ్ వడశొల్లాకి"** (తిరునెడు-4) (అందమైన రీతిని కల ద్రావిడంలోని రాగ యుక్తమైన పాశురాలై, సంస్కృత భాషయై) అని అంటూ ఆழ్వార్లు సంస్కృతభాషకంటే ద్రావిడభాషకు గల వైలక్షణ్యాన్ని విశేషించి పలికారు.

(పురిన్ద నాన్) ద్రావిడగ్రంథాన్ని లోకానికి ఉపకారంగా అందించిన నేను- అని అర్థం. ఇతరులకు ఉపకారం చేయడమే నాకు గొప్ప ప్రయోజనంగా తలచి యత్నించి రచించిన నేను-అని అర్థం. **"పురిశై"** అంటే- కోరి చేయడం. ఇపుడే గ్రంథాన్ని రచించడం ఆరంభించినా, తమచే ఈ ప్రబంధాన్ని పలికించే

సర్వేశ్వరుడు సత్యసంకల్పుడు కనుక, ఈ ప్రబంధాన్ని పూర్తిగా పల్కి ముగించకుండా ఉండలేని తమ స్వభావాన్ని చూచి, ప్రబంధం ముగిసిపోయినట్లుగా నిశ్చయించి **"పురిన్ద"** (రచించిన) అని ఆழ్వార్లు భూతకాలంలో క్రియాపదాన్ని ప్రయోగిస్తున్నారు.

(నాన్)- **"కురుకూర్ శడకోపన్"** అనేవిధంగా తమ విశ్వసనీయతను ఈ పదం ద్వారా పల్కుతున్నారు.

(నారణఱ్కు నాన్ విళక్కేన్ற்றినేన్)- నారాయణుడైన అతని స్వరూపాన్ని, జీవుడైన నా స్వరూపాన్ని లోకం అంతా యథాతథంగా తెలిసికొని ఉజ్జీవించేటట్లుగా జ్ఞానదీపాన్ని వెల్గించాను.

(విళక్కేற்றినేన్)- అజ్ఞానమనే చీకటిపోయేటట్లు దీపాన్ని వెల్గించాను.

"అఴైకழల్ శుడర్ పూన్దామరై శూడుదఱ్కు అవా ఆరుయిర్ ఉరుకి ఉక్క నేరియ కాదలన్బు" (తిరువాశిరియమ్-2) అని నమ్మాழ్వార్లు కూడా పరభక్తి -పరజ్ఞాన- పరమభక్తులు మూడు తమకు ఉన్నాయని పల్కినపుడు **"అఴైకழల్ శుడర్ పూన్దామరై శూడుదఱ్కు అవా"** (పరమపురుషుని శ్రీచరణపద్మాలను తలపై అలంకరించుకోవాలనే ఆశ) అని పరభక్తిని మొదట పలికారు. తరువాత **"అవా ఆరుయిర్ ఉరుకి ఉక్క నేరియ కాదల్"** (ఆశ అనే పరభక్తితో **"ఆరుయిర్"** అయిన ఆత్మ కఱగిపోగా, దానివల్ల ఏర్పడిన పరజ్ఞానం) అని పరభక్తినుండి పుట్టే పరజ్ఞానాన్ని, తదనంతరం **"కాదల్ అన్బు"** అనే పరజ్ఞానం వల్ల ఏర్పడే పరమభక్తిని తెలిపారు. ఆ విధంగా పలికేటపుడు, "పరజ్ఞానదశలో ఆత్మ నీటిబుగ్గలా కఱుగుతున్నది"- అని అన్నారుకదా ! ఆ విధంగానే వీరు కూడా **"నన్బరుకి ఞానచ్చుడర్ విళక్కు"** అని అన్నారు. **"ఆవల్ అన్బుడైయార్"** (నాచ్చియార్ తిరు-4-8) అని, **"శిరత్తై తన్నాల్ వేట్టై మీదు"** (తిరుక్కుఱు-4) అని, **"ఈర నెల్ విత్తి పేరమర్ కాదల్"** (తిరువాయ్-5-3-

4) అని పరమభక్తికి ఆవల్, శ్రద్ధ, తడి- అనబడే ఆరంభదశ, **అన్బు, వేట్కై, పేరమర్ కాదల్-** అనబడే చివరి దశ ఉన్నదని ఆళ్వార్లు పల్కినట్లే, వీరుకూడా **"అన్బు"** అని పరభక్తియొక్క ఆరంభదశను, **"ఆర్వమ్"** అని దాని చివరి దశను పల్కుతున్నారు. **"సంగాత్ సంజాయతే కామః"** (గీత-2-62) (సంబంధంవల్ల కామం ఏర్పడుతుంది) అని ఇతర విషయాలలోని కామంలోకూడా సంగం, కామం- అనే రెండు దశలున్నాయని గీతాచార్యుడు తెలిపాడు. **"కామో నామ సంగస్య విపాకదశా"** (కామం అనేది సంగం యొక్క పరిణతదశ) అని ఆ శ్లోకంలోని శ్రీభాష్యంలో శ్రీరామానుజులు కూడా అన్నారు. **"స్నేహో మే పరమో రాజన్!, ...భక్తిశ్చ నియతా వీర!"** (రామా-ఉత్తర- 40-16) (రాజా ! నాకు నీపట్ల ఉండే స్నేహం చాలా గొప్పది. వీరా ! నీ పట్ల భక్తికూడా నిత్యమై ఉన్నది) అని హనుమంతుడు కూడా భక్తికి రెండు దశలు ఉన్నవి- అని అన్నాడు. ఆ విధంగానే వీరుకూడా, పరభక్తియొక్క ఆరంభదశ అయిన **"అన్బు"** (భక్తి)యే దీపానికి కావలసిన ప్రమిదగాను, సర్వేశ్వరునకు పల్లాండు పాడితే తప్ప నిలువ లేని పరిణతదశను ఆ ప్రమిదకంటే దీపానికి అంతరంగకారణమైన నేయిగాను, ఈ రెండిటివల్ల ఏర్పడేది, **"నన్బురుకి ఞానచ్చుడర్ విళక్కు"** (ప్రేమ కరగి జ్ఞానమనే ప్రకాశించేదీపం) అనేవిధంగాను తనకు ఆధారమైన ఆత్మవస్తువును సైతం కఱగించే పరజ్ఞానదశను ప్రమిదను, నేతిని ఆధారంగా చేసికొని వెలిగే దీపంగా, పలికినవారయ్యారు- **"ఈరనెల్ విత్తి ముళైత్త నెఞ్జ పెరుమ్ శెయ్యుళ్ పేరమర్ కాదల్ కడల్ పురైయ విళైవిత్త"** (తిరువాయ్-5-3-4) (ఆశ అనే ధాన్యాన్ని విత్తి మొలచిన మనస్సు అనే గొప్పక్షేత్రంలో గొప్పగా ఉండే ప్రేమను సముద్రం వలె అపరిమితంగా కల్గించిన) అనే విధంగా పరభక్తికి ఆరంభదశ అయిన **"అన్బు"** అనేదశ నుండి పరమభక్తి పర్యంతమైన అన్నీ మనస్సును ఆశ్రయించి ఉండేవై ఉండగా, **'ఇన్బురుకి శిన్నై ఇడు తిరియా ఞానచ్చుడర్ విళక్కేన్ఱినేన్"** (భోగ్యతవల్ల కఱగిపోయే మనస్సును వత్తిగా చేసి జ్ఞానదీపాన్ని వెల్గించాను) అని పరజ్ఞాన దశ ఒక్కదానికే ఆధారంగా మనస్సును పల్కడంలో ఏమి

కారణం? అంటే, **"ఉరుకు మాల్ నెఞ్జమ్ .. పెరుకుమాల్ వేట్కై"** (తిరువాయ్-9-6-1) (మనస్సు కరుగుతుంది, ఆశ పెరుగుతుంది) అని పరమభక్తి దశలో ఆంతర ఇంద్రియమైన మనస్సుమాత్రం కఱుగుతుంది, పరజ్ఞాన దశలో ఇంద్రియమైన మనస్సు ఆ ఇంద్రియాన్ని కల్గిన ఆత్మకూడా కఱుగుతుంది - అనే పరజ్ఞానంయొక్క గొప్పతనం స్ఫురించడంకోసం ఆ విధంగా పలికారు.

2. ఞానత్తాల్ నన్గుణర్న్దు నారణన్దన్ నామఙ్గళ్
తానత్తాల్ మఱ్ఱవన్ పేర్ శాఱ్ఱినాల్- వాన
త్తణియమరర్ ఆక్కువిక్కు మఙితన్ఱే, నఙ్గళ్
పణియమరర్ కోమాన్ పరిశు

నారణన్ తన్ = శ్రీమన్నారాయణుని, నామఙ్గళ్ = స్వరూపరూపగుణాలను తెలిపే) నామాలను, మఱ్ఱు = ఇంకా, అవన్ పేర్ = ఆ స్వామియొక్క (విభూతి విస్తృతికి వాచకాలైన) తిరునామాలను, ఞానత్తాల్ = భక్తిరూపాపన్న జ్ఞానంతో, నన్గు ఉణర్న్దు = యథాతథంగా తెలిసి, తానత్తాల్ = (భక్తిపరాకాష్ఠ అయిన) స్థానంలో నిలచి, శాఱ్ఱినాల్ = అనుసంధిస్తే, నఙ్గళ్ పణి అమరర్ కోమాన్ పరిశు = మనకు బంధువులుగాను, సదా కైంకర్యపరులుగానే ఉండే నిత్యసూరులకు నాథుడైన భగవానుని స్వభావం, వానత్తు అణి అమరర్ ఆక్కువిక్కుమ్ అఙితు అన్ఱే = పరమపదానికి అలంకారభూతులతో అయిన నిత్యసూరులతో సమానంగా మనలనుకూడా చేస్తుంది కదా!

2. అవ : ఇరణ్డామ్బాట్టు : (ఞానత్తాల్) భక్తిపరవశరాయ్ క్కవి పాడినార్క్కు అవన్క్కొడుక్కుమ్ పరిశు శొల్లుకిఱతు.

(ఞానత్తాల్ నన్గుణర్న్దు) భక్తియాలే నన్తాక ఉణర్న్దు. **(నారణన్ తన్నామఙ్గళ్)** అసాధారణమాన నారాయణాదినామఙ్గళై, విభూతియోగత్తై ప్పఱ్ఱిన నామఙ్గళై. **(తానత్తాల్ మఱ్ఱవన్పేర్ శాఱ్ఱినాల్)** భక్తియాలే ఉణర్న్దపడియే శొన్నాల్. **(వానిత్యాది)** పరమపదత్తుక్కు ఆభరణమాన

నిత్యసూరికళోడే ఒరు కోవైయిలే కోక్కుమతిఱే. (నఙ్గళిత్యాది) ఒరునాళ్ పణియాతిరాతే పణికైయే స్వభావమాన అమరర్కోమానుడైయ పడి.

అరు : ఇరణ్డామ్బాట్టు - తానమ్ - స్థానమాయ్, భక్తిస్థానత్తిలే.

ఇరణ్డామ్బాట్టు- అవ :- అప్పిళ్ళై భక్తిపరవశర్కళాయ్క్కొణ్డు అక్రమమాక తిరునామఙ్గళై చ్చొల్లి క్కూప్పిడుమవర్కళై సర్వేశ్వరన్ నిత్యసూరికళోడొత్త తరత్తై క్కొడుత్తు రక్షిక్కుమ్ -ఎన్గిఱార్.

నారణన్తన్ - వకుత్త శేషియాన సర్వేశ్వరునుడైయ, నామఙ్గళ్ - విగ్రహాదికళుక్కు వాచకమాయ్, అసాధారణమాన తిరునామఙ్గళైయుమ్, మన్నిన్రుమ్ విభూతియోగత్తుక్కు వాచకమాన తిరునామఙ్గళైయుమ్, ఞానత్తాల్- ప్రేమదశాపన్నమాన జ్ఞానత్తాలే- నన్గు- అవనుక్కుమ్, తనక్కుముణ్డాన శేషశేషిత్వరూపమాన ఉఱవళవుమ్ శెల్ల, ఉణర్న్దు- ఉళ్ళపడి అఱిన్దు, తానత్తాల్- **"పేర్ పల శొల్లి ప్పిత*న్నిన్రి"*** ఎన్గిఱపడియే శొల్లియల్లతు నిఱ్కవొణ్ణాతపడి తలైమణ్ణైకొణ్డు ప్రేమత్తినుడైయ ముడిస్థానత్తిలే నిన్ఱు, శా*న్నిన్రి*నాల్- అడైవుకెడ కూప్పిట్టాల్. వానత్తు- పరమాకాశ శబ్దవాచ్యమాన పరమపదత్తిల్, అడి- స్పసమ్బన్ధత్తాలే నిఱమ్ కొడుక్కుమ్బడి యాన వలక్కైయుడైయరాన, అమరర్- సూరికళోడొత్త పెరుమైయై యుడైయరామ్బడి, ఆక్కువిక్కుమమతు- పణ్ణుమతు, అన్ఱే - అన్ఱో, నఙ్గళ్- నమక్కు నిరుపాధిక బన్ధుక్కళాయ్, పణి- "నిత్యాఞ్జలిపుటాः" ఎన్గిఱపడియే కైయుమఞ్జలియుమాయ్క్కొణ్డు తొ*ళు*కైయే నిత్యయాత్తైయాక ఉడైయరాయిరుక్కిఱ, అమరర్- అనన్తనైనతేయాది కళాన నిత్యసిద్ధపురుషర్కళుక్కు- కోమాన్ -నిరుపాధిక శేషియానవనుడైయ, పరిశు- ప్రకారమ్, ఇఙ్గే యడైవు కెడ తిరునామమ్ శొన్నవర్కళై అఙ్గే అడైవు కెట్టు క్కూప్పిడుమ్ గోష్ఠియిలే వైక్కుమ్- ఎన్ఱపడి.

అవ : భక్తికి పరవశులై, భగవన్నామాలను ఒక క్రమం అనేది లేకుండా పల్కి, ఎలుగెత్తి పిలిచే (కవిత్వాన్ని పలికేవారికి) సర్వేశ్వరుడు నిత్యసూరులతో

సాటి వచ్చే గొప్పతనాన్ని పరమపదంలో ఇచ్చి, రక్షిస్తాడు- అని ఈ రెండవ పాశురంలో ఆళ్వార్లు పల్కుతున్నారు.

వ్యాఖ్యానమ్ : (నారణన్తన్ నామఙ్గళ్)- నరసమూహాలకు సహజంగానే ఏర్పడిన స్వామి అయిన నారాయణుని విలక్షణమైన నామాలు- అని అర్థం. నారాయణ, విష్ణు, హరి మొదలైన అతనిని తెలిపే నామాలు; పరవాసుదేవ, అనిరుద్ధ, రామ, కృష్ణాది అతని విగ్రహాలను తెలిపే నామాలు- **"నారణన్ తన్ నామఙ్గళ్"** అనబడుతున్నాయి. ఇవి, వేఱొక దైవాన్నికూడా తెల్పుతున్నవా ! అని సందేహించడానికి, ఏ మాత్రం అవకాశం లేదుకదా!

(మన్నిన్రుమ్ అవన్ పేర్) బ్రహ్మ, రుద్రుడు, ఇంద్రుడు, వాయువు, ఆకాశం మొదలైన అతని విభూతులను నిర్దేశించేవి, శరీరి అయిన భగవంతునివరకు బోధించకుండా ఉండలేనివి అయినందున అతని నామాలుగా చెప్పదగిన పేర్లు. ఏవో వేఱు తత్వాలకు నిర్దేశించే నామాలా? -అని పామరులు సందేహపడినా, వేదాంత వ్యుత్పత్తిని కలవారికి ఇవి కూడా అతని నామాలే- అని భావం.

(ఞానత్తాల్ నన్గుణర్న్దు) భక్తి దశను పొందిన జ్ఞానంతో చక్కగా తెలిసికొని,

(నన్గుణర్న్దు)- అతడు స్వామి, మనం అతని సొత్తు- అనే సంబంధపర్యంతం సాగే రీతిలో చక్కగా గ్రహించి. వేదాంత వ్యుత్పత్తిని కలవారికి ఇవి కూడా అతని నామాలే- అని భావం.

(తానత్తాల్) - "పేర్ పల శొల్లి ప్పిద*న్నిన్రి* పిత్తరెన్ఱే పలర్ కూఱు" (పలు నామాలను పల్కి పలవరించి, వీరు పిచ్చివారు -అని ఇతరులు పలికేటట్లు) తిరువాయ్-3-5-8) అనే విధంగా తిరునామాలను పల్కక పోతే నిలువ లేని రీతిలో ఉన్మత్తకమైన భక్తికి పరమావధిదశలో నిలచి,

(శా*న్నిన్రి*నాల్) - "అత్యంత భక్తియుక్తస్య నైవ శాస్త్రం న చ క్రమః" (మిక్కిలి

భక్తిని కలవానికి శాస్త్రం లేదు, క్రమం లేదు) అనేవిధంగా క్రమవివక్ష లేకుండా పల్కితే- అని, లేక, తెలిసినంత అవధిలో పల్కితే- అని అర్థం. ఈ విధంగా స్వయంప్రయోజనంగా తిరునామాలను పలికే వారికి భగవంతుడనుగ్రహించే ఫలం. ఇకపై తెలుపబడుతున్నది.

(వానత్తు అణి అమరర్ ఆక్కువిక్కుమ్ అంఙదన్నే)- పరమాకాశం- అనబడే పరమపదంలో, ఆ పరమపదానికి కూడా అందాన్ని కల్గించేవారైన నిత్యసూరులతో సమానులుగా చేస్తాడు కదా !

(నఙ్గళ్ పణియుమరర్ కోమాన్ పరిశు) - మనతో సహజంగానే సంబంధాన్ని కలవారై, **"నిత్యాంజలిపుటాः హృష్టా నమ ఇత్యేవవాదినः"** (ఎల్లప్పుడు అంజలిచేసేవారు, ఎల్లప్పుడు ఆనందాన్ని పొందినవారు, ఎల్లప్పుడు **"నమः"** అని పల్కుతూ ఉండేవారు) అనేవిధంగా ఎల్లప్పుడు కైంకర్యం చేయడమే స్వభావంగా కలవారైన ఆదిశేసుడు, గరుడుడు మొదలైన నిత్యసూరులకు సహజంగానే స్వామియైన సర్వేశ్వరుని స్వభావం- అని అర్థం. ఈ లోకంలో స్వయం ప్రయోజనంగా, భక్త్యతిశయంవల్ల క్రమం తెలియకుండా, తిరునామాలను పలికేవారిని, ఆ లోకంలో క్రమవివక్ష లేకుండా తిరునామాలను అనుసంధించే నిత్యసూరుల గోష్ఠిలో, తనకు ప్రాప్యంగా సర్వేశ్వరుడు నిలుపుతాడు- అని భావం. **"నఙ్గళ్ అమరర్"** (మనకు సహజబంధువులైన దేవతలు) **"పణి అమరర్"** (కైంకర్యం చేయడమే స్వభావంగా కల దేవతలు) అని విశేషించి పల్కినందున, అమరర్ - అంటే అహంకారులైన ఇంద్రాదిదేవతలు కారు - అని స్పష్టమవుతున్నది.

3. పరిశు నఱు మలరాల్ పాఱ్కడలాన్ పాతమ్,
పురివార్ పుకప్పెఱువర్ పోలామ్,- పురివార్కళ్
తొల్లమరర్ కేళ్వి త్తులఙ్గొళిశేర్ తో*న్ఱి*త్తు,

నల్లమరర్ కోమాన్ నకర్

పాల్ కడలాన్ పాదమ్ = క్షీరాబ్ధినాథుని చరణాలను, నఱు మలరాల్ = పరిమళం అతిశయించిన పుష్పాలతో, పరిశు పురివార్ = భక్తిమార్గంలో ఆశపడి, సేవించేవారు, పురివార్కళ్ తొల్ అమరర్ = సాధనానుష్ఠానపరులైన బ్రహ్మాది సనాతన దేవతలకుకూడా, కేళ్వి = (నేత్రాలతో దర్శించడానికి సాధ్యం కాకుండా) చెవులతో మాత్రం వినడానికి వీలయినది, తులఙ్గ ఒళి శేర్ తో*న్ఱి*త్తు = చాలా గొప్పగా వెలిగే, కాంతి నిండిన దర్శనాన్ని కల్గినది అయిన, నల్ అమరర్ కోమాన్ నకర్ = నిత్యసూరుల నాథుని గొప్ప నగరం అయిన పరమపదాన్ని, పుక పెఱువార్ పోలామ్ = పొందగలవారే అవుతారు.

3. వ్యాఖ్య : అవ : మూన్ఱామ్బాట్టు : (పరిశు) అవన్ శెయ్తతిలే తా మీడుపడుకిఱార్.

(పరిశు నఱుమలరాల్) భక్తిప్రకారత్తాలే శెవ్విప్పూవై క్కొణ్డు. (పాఱ్కడలాన్ పాతమ్ పురివార్) సంసారికళై అక్కరై ప్పడుత్త వేణుమెన్ఱు తిరుప్పాఱ్కడలిలే కణ్వళరుకిఱవనుడైయ తిరువడికళై ఆశ్రయిక్కుమవర్కళ్. (పుక పెఱువర్ పోలామ్). (పురివార్కళిత్యాది) సాధకరాయ్ ముప్పడ నాలునాళిరున్దుళ్ళ బ్రహ్మాదికళెన్ఱుమ్ కేట్టే పోవతామ్. (తులఙ్గొళి శేర్ తో*న్ఱి*త్తు.) "అత్యర్కానలదీప్తంతత్" ఎన్ఱు మొ*ళి*యై యుడైత్తా యిరున్దుళ్ళ. (నల్లమరర్ కోమాన్ నకర్) ఎన్ఱుమ్ సాధ్యరాన నిత్యసూరికళుక్కు శేషియాయిరున్దుళ్ళవనుడైయ నకరై. "పరిశు నఱుమలరాల్ పాఱ్కడలాన్ పాతమ్ పురివార్ పుక పెఱువర్ పోలే" ఎన్న ఆశ్చర్యమో? ఎన్ఱు ఈడుపడుకిఱార్.

*అరు : మూన్ఱామ్బాట్టు- పురికై - ముయలుకై. తులఙ్గుకై, తో*న్ఱి*మ్ - మిక్క వొళియై యుడైయత్తాయ్ ప్రకాశిక్కై.*

మూన్ఱామ్బట్టు. అవ : అప్పిళ్ళై : ఆడుత్తణిత్తాక త్తిరుప్పాఱ్కడలిలే

వన్దు కణ్వళర్న్దరుళుకిఱ నీర్మైయై యుడైవయనై ఆశ్రయిక్కుమవర్కళ్ పరమపదత్తై చ్చెన్ఱు ప్రాపిక్కప్పెఱువర్ -ఎన్గిఱార్.

ఉరై : పరిశు - శెవ్వి కున్ఱాత, నఱు - అళ్గకియ, మలరాల్ - పూక్కళైక్కొణ్డు, పాఱ్కడలాన్ - సంసారికళై అక్కరైప్పడుత్తుక్కైక్కాక త్తిరుప్పాఱ్కడలిలే ముఱ్కోలి వన్దు కణ్వళర్న్దరుళుకిఱవనుడైయ, పాతమ్- తిరువడికళై, పురివార్ - శాస్త్రోక్తమాన ప్రకారత్తాల్ భక్తిపరవశరాయ్క్కొణ్డు, ఆశ్రయిక్కుమవర్కళ్, పురివార్కళ్- ముళ్గుకువతు, మూక్కుప్పుతైప్పతు, జపిప్పత్తు, తొళ్గువతు, పుకళ్గువతాయ్క్కొణ్డు, ఇడైవిడామల్ అవనై ఆశ్రయిత్తుక్కొణ్డు పోరక్కడవర్కళాయ్, తొల్ -సంసారికళిల్ పళ్గైయరాన బ్రహ్మాదిదేవర్కళ్ కాణవొణ్ణాతే, ఎన్ఱమ్ కేట్టే పోమిత్తనైయాయ్, మలఙ్గాళి శేర్- నిరవధికతేజస్సై యుడైత్తాయ్క్కొణ్డు, తోన్ఱిత్తాల్- ప్రకాశిక్కక్కడవతా యిరున్దు, నల్ - పిరియిల్ తరిక్కమాట్టాత నన్మైయైయుడైయ, అమరర్- నిత్యసూరికళుక్కు, కోమాన్ - నాయకనాన సర్వేశ్వరనుడైయ, నకర్ - వైకున్ఠమానకరత్తై, పుక- ప్రాపిక్క, పెఱువర్పోలామ్- పెఱువరామ్.

3. అవ : గడచిన పాశురంలో పల్కిన విషయాన్నే ఇందులో ఇంకా వివరిస్తున్నారు. పరమపదంనుండి బయలుదేరి సంసారులకు సమీపంలో ఉండేదైన క్షీరాబ్ధిలోకి వచ్చి నిద్రించే సౌలభ్యాన్ని కల్గినవాని తిరునామాలను ఉపాయంగా ఆశ్రయించేవారు బ్రహ్మాయొదలైన దేవతలచే పొందడానికి సాధ్యం కాని అరుదైన పరమపదాన్ని పొందుతారు- అని తమకు భగవంతుడు చేసిన హితంలో అభినివేశాన్ని పొంది ఆళ్వార్లు పల్కుతున్నారు.

వ్యాఖ్య : **(నఱుమలరాల్)** ఉండేచోటు మాఱనిది కనుక, సువాసన అతిశయించి ఉన్నవి, అందమైనవి అయిన పూలను తీసికొని- అని అర్థం.

(పాఱ్కడలాన్ పాదమ్)- సంసారిజనులను సంసారసాగరం నుండి ఆవలి

తీరానికి చేర్చాలి- అనే ఉద్దేశ్యంతోనే పరమపదం నుండి బహుదూరం వచ్చి సంసారమండలంలో ఉండే క్షీరాబ్ధిలో యోగనిద్రను చేసేవాని శ్రీచరణాలను- అని భావం.

(పరిశు పురివార్)- భక్తిప్రకారంలో ఆశ్రయించేవారు-అని, శాస్త్రోక్తక్రమంలో ఆశ్రయించేవారు- అని కూడా అర్థం.

(పాదమ్ పురివార్) "పురిదై" - ఆశపడి పొందడం- అని అర్థం. శ్రీచరణాలను ఉపాయంగా కోరి పొందేవారు- అని అర్థం. దీనివల్ల **"ఞానత్తాల్"** అని పల్కిన రీతిలోను, **"పరిశు"** అని ఈ పాశురంలో ప్రస్తావింపబడిన భక్తి ప్రనన్నులను కూడ ఉండే సాధ్యభక్తి అనే స్వయం ప్రయోజనరూపమైన భక్తియే తప్ప, సాధనభక్తి కాదని తెలుపబడింది. గడచిన పాశురంలో తిరునామసంకీర్తనం కూడా **"నన్గుణర్న్దు"** అని స్వరూపజ్ఞానాన్ని పురస్కరించుకొని చేయాలని చెప్పినందున అది స్వయంప్రయోజనమై, ఫలరూపమై ఉండేదే తప్ప సాధనరూపమైనది కాదు. ఇక్కడ చెప్పబడిన పుష్పాలను సమర్పించి ఆశ్రయించడం కూడా అటువంటిదే. ఇక, ఈ విధంగా అతని శ్రీచరణాలను శరణు పొందినవారికి లభించే ఫలాన్ని గూర్చి పల్కుతున్నారు.

(పురివార్కళ్)- **"పురిదై"** ప్రయత్నించడం- అని అర్థం. కర్మజ్ఞాన యోగాలను అంగాలుగా కల్గిన భక్తినే సాధనంగా ఆశ్రయించినవారైనందున, తీర్థాలలో ముణగడం, ప్రాణాయామం చేయడమనే ముక్కు మూసుకోవడం, జపించడం నమస్కరించడం, స్తుతించడం మొదలైన కర్మలను సాధనబుద్ధితో నిరంతరం చేస్తూ, అతనిని ఆశ్రయించే బ్రహ్మాది దేవతలను తెలుపుతున్నది.

(తొల్లమర్) మనవంటివారికంటే కొన్నాళ్ళు ముందు జన్మించినవారు- అని అర్థం.

(అమరర్) - కల్పాదిలో జన్మించి, ఆ కల్పం పూర్తి అయేవరకు

జీవించేవారైనందున **"అమరర్"** (మరణం లేనివారు) అని చెప్పబడే బ్రహ్మ, శివుడు మొదలైన దేవతలు,

(తొల్లమరర్) "తొల్" - (పూర్వం) అనే కాలాన్ని తెలిపే పదాన్ని పురస్కరించుకొని జన్మమరణాలు లేనివారని పిలువబడేవారు,

(కేళ్వి నకర్) - వీరు వినడం మాత్రమే తప్ప ఏనాడూ దర్శించలేని పరమపదం ఈ పదంచేత తెలుపబడుతున్నది. **"యన్న దేవా మునయో న చాహం న చ శంకరః, జానంతి పరమేశస్య తద్విష్ణోః పరమం పదమ్"** (విష్ణు.పు. 1-9-55) (దేనిని, దేవతలు, మునులు బ్రహ్మను అయిన నేను, శంకరుడు దేనిని తెలియలేమో, అదే పరమేశ్వరుడైన విష్ణువు యొక్క పరమపదం) ఇత్యాది పలు వేల ప్రమాణాలలో బ్రహ్మ, రుద్రుడు, మొదలైన దేవతలు పరమపదాన్ని తెలియలేరని ఘోషింపబడుతున్నది కదా ! ఈ విధంగా పరమపదం బ్రహ్మరుద్రాలకు కూడా గోచరించక పోవడానికి గల కారణం ఇక తెలుపబడుతున్నది-

(తులజ్ఞు ఒళ్ళి శేర్ తోన్ఱత్తు నకర్) - అని అంటూ. అంతు లేని తేజస్సును కల్గినదై వెలిగే నగరం కనుక, ఎవరికీ దర్శించడానికి సాధ్యం కానిది- అని భావం. **"అత్యర్కానలదీప్తం తత్ స్థానం విష్ణోర్మహాత్మనః, స్వయైవ ప్రభయా రాజన్ ! దుష్ప్రేక్ష్యం దేవదానవైః"** (భార-ఆర-136-18) (మహాత్ముడైన విష్ణువుయొక్క ఆస్థాన సూర్యునియొక్క, అగ్నియొక్క కాంతిని మించినది. రాజా ! అది తన కాంతితో దేవతలకు, అసురులకు కూడా చూడ శక్యం కానిది) అని భారతంలో ఘోషింపబడుతున్నది.

(నల్లమరర్) - అతనిపై ఎదురు బాణాన్ని ప్రయోగించే ఆ **"తొల్లమరర్"** (దేవతల) వలె కాకుండా, అతనిని ఒక్క క్షణం విశ్లేషిస్తే, **"న చ సీతా త్వయా హీనా న చాహ మపి రాఘవ !"** (రామా-అయ-53-31) (రాఘవా ! నిన్ను విడిస్తే సీతగాని, నేనుగాని ప్రాణాలను ధరించి ఉండలేము) అనే రీతిలో సత్తను

కోల్పోయేవారైనందున, ఆపరమపురుషునిపట్ల అత్యంతప్రీతిని కల్గి ఉండడమనే గొప్పతనాన్ని కల నిత్యసూరులను ఈ పదం తెల్పుతున్నది.

(నల్లమరర్- తొల్లమరర్) ఈ మంచితనం లేనందువల్ల చిరకాలం ఉన్నా, వారు (దేవతలు) ఏనాడూ మనకు సాధ్యులు (పొందదగినవారు) కారు. ఈ మంచిని కలవారైనందు వల్లనే వీరు (నిత్యసూరులు) వీరు మనకు ఎల్లప్పుడు సాధ్యులయ్యారు. **"యత్ర పూర్వే సాధ్యా స్సంతి దేవాః"** (పురుషసూక్తమ్) (ఏ పరమపదంలో పూర్వులైన సాధ్యులైన నిత్యసూరులున్నారో) అని వేదంలో కూడా దీనివల్లనే నిత్యసూరులు సాధ్యదేవులని నిర్దేశింపబడ్డారు.

(తొల్లమరర్కోమాన్నకర్ పుకప్పెఱువర్ పోలామ్) నిత్యసూరులకు నాయకుడైన శ్రీమన్నారాయణునకు సొత్తుగా ఉండే వైకుంఠమహానగరాన్ని సులభంగా పొందగలరట ! ఇదేమి ఆశ్చర్యం! ఆహా!

(పోలామ్) -ఈ పదం ఆశ్చర్యాన్ని తెల్పుతున్నది. చిరకాలం సాధనానుష్ఠానాన్ని చేసినవారికికూడా పొందడానికి దుర్లభమైన పరమపదం ఒక్క పర్యాయం అతనినే సాధనంగా తలచిన వారికి సులభం కావడం ఎంతో ఆశ్చర్యం కదా ! ఈ ఆశ్చర్యం సంభవించడానికి కారణం బ్రహ్మాదిదేవతలకు భగవత్ సంబంధ జ్ఞానం పరిపూర్ణంగా ఉండడమే. కూలి చేసి కూలిని పొందాలని కోరే కూలివానికి, కూలికి తగిన పనిని చేసిన తరువాతే ఫలం కల్గడాన్ని, సంబంధజ్ఞానం కల భార్యపిల్లలు మొదలైన బంధువులు ఏ పనిచేయకపోయినా, ఫలం పొందడాన్ని లోకంలో చూస్తున్నాము కదా! ఈవిధంగా అతడు మనకు అన్ని విధాలుగా బంధువు- అనే విషయాన్ని తెలియక, ఏదో ఒక సాధనాన్ని అనుష్ఠించి, మోక్షప్రాప్తిని పొందాలని బ్రహ్మాదులకు సాటి లేని పురుషార్థమైన మోక్షానికి ఏ కొంచెం అయినా సాటి వచ్చే (అనురూపమైన) గొప్ప ప్రయత్నానికి చేసిన తర్వాతనే ఫలాన్ని స్వామి ఇస్తున్నాడు. "అతడు మనకు సర్వబంధువు కనుక, మనకార్యాన్ని చేయడం

అతని బాధ్యత" అని తలచి ఉండే ప్రపన్నునకు అయితే ఏ ప్రయత్నం ఎదురు చూడకుండా పరమపురుషార్థాన్ని ఇస్తాడు. ఇదే ఈ పాశురంలో తెలుపబడిన గొప్ప ఆశ్చర్యం కల్గడానికి కారణం.

4. నకరిళ్ళైత్తు నిత్తిలత్తు నాణ్మలర్ కొణ్డు, ఆఙ్గే
తికళుం మణివయిరమ్ శేర్త్తు,-నికరిల్లా
పైఙ్గమల మేన్ది ప్పణిన్దేన్ పనిమలరాళ్,
అఙ్గమ్ వలమ్ కొణ్డానడి

నకర్ ఇళ్ళైత్తు = నా మనస్సును భగవానుడు నివసించదగిన గొప్ప నగరంగా మలచుకొని, నిత్తిలత్తు నాళ్ మలర్ కొణ్డు = (అందులో) ముత్యంవంటి స్నేహాన్ని అపుడే విరిసిన బయటి పూరేకుగా చేసికొని, తికళుమ్ మణి వయిరమ్ శేర్త్తు = సంగం, కామం- అనే మంచి మాణిక్యాన్ని, వజ్రాన్ని ఆ తామరలోని కేసరాలుగా, పుప్పొడిగా అమర్చి, నికర్ ఇల్లా = సాటి లేని, పైఙ్గమలమ్ ఏన్ది = భక్తి అనే అందమైన తామరపూవును ధరిస్తూ, పని మలరాళ్ అఙ్గమ్ వలమ్ కొణ్డాన్ = చల్లని తామరపూవులో వేంచేసి లక్ష్మిని వక్షఃస్థలంలో కుడివైపున కల భగవానుని, అడి= శ్రీపాదాలను, పణిన్దేన్ = సేవించాను.

4. పెరియ వ్యాఖ్య : అవ : నాలామ్బాట్టు : (నకరిళ్ళైత్తు) "అన్బే తకళియా" ఎన్ను ఒరువిళక్కు రూపిత్తాప్పోలే ఒరు పుష్పమాక రూపిత్తు అత్తై క్కొణ్డు ఆశ్రయిక్కిఱార్.

(నకరిళ్ళైత్తు) నెఞ్జై క్కోయిలాక క్కొణ్డు. (నిత్తిలత్తిత్యాది) కుళిర్న్ద ముత్తై ఇతళాక క్కొణ్డు. (ఆఙ్గిత్యాది) అతిలే తికళానిన్ట మణివయిరఙ్గళాకిఱ అల్లియైయుమ్, తాతైయుముణ్డాక్కి. (నికరిత్యాది) ఒప్పిన్తిక్కే యిరున్దుళ్ళ ఆర్వమాకిఱ పుష్పత్తై క్కొణ్డు పణిన్దేన్. (పని మలరాళిత్యాది) పణివుక్కు విషయమావాన్ శ్రియఃపతియిఱే. అవళుడైయ సన్నిధియిల్ అపుష్కలమాన

సంశ్రయణముమ్ పుష్కలమామిఱే.

అరు : నాలామ్బాట్టు- భక్తియై పుష్పమాక రూపిక్కైయాలే, ఇఙ్గు మణిముక్తాదికళ్ సఙ్గకామానురాగఙ్గళ్. అఙ్గమ్ పలమ్ - తిరుమేనియిల్ పల పార్శ్వత్తిలే.

అప్పిళ్ళై నాలామ్బాట్టు. అవ :- "అన్బే తకళి"ఎన్ట తుడఙ్గి, తమ్ముడైయ భక్ష్యవస్తావిశేషఙ్గళై త్తకళియుమ్, నెయ్యుమ్ విళక్కుమాక నిరూపిత్తాప్పోలే, తమ్ముడైయ భక్ష్యవస్తావిశేషఙ్గళై ఇతళుమ్, అల్లియుమ్, తాతుమా యిరుప్పతొరు తామరైప్పూవాక నిరూపిత్తుక్కొణ్డు, అవనై ఆశ్రయిక్కిఱార్.

4. నకర్ - భక్ష్యోత్పత్తిస్థానమాన నెఞ్జై రాజాధిరాజనాన సర్వేశ్వరనుక్కు త్తిరుప్పడైవీడాక, ఇళైత్తు- వకుత్తు, అఙ్గే - అన్ద త్తిరుప్పడై వీట్టిలే, నిత్తిలమ్ - అన్నెఞ్జిలే యుణ్డాయ్ స్వాతన్త్ర్యమాకిఱ అళుల్ తట్టామైయాలే కుళిర్న్ద "సర్వగన్ధః" ఎన్ఱిఱ విషయత్తై ప్పఱ్ఱి క్కిళరుకైయాలే పరిమళితమా యొళివిడుకిఱ న్నేమాకిఱ ముత్తై, నాళ్- శెవ్వి కున్దాత, మలర్ - ఇతళాక, కొణ్డు - వకుత్తుక్కొణ్డు, తికళుమ్- ప్రాప్తియైయుమ్, వైలక్షణ్యత్తైయుమ్ విషయీకరిత్తు, ఇరణ్డు కూఱాక ఎళున్దిరుక్కిఱ అభినివేశమాకిఱ ఉజ్జ్వలమాన, మణివయిరమ్- మాణిక్యవయిరఙ్గళై, శేర్త్తు- అల్లియా మల్లియైయుమ్ తాతైయు ముడైత్తాకైయాలే, నికరిల్లా- ఉపమానరహితమాన, భక్తియాకిఱ పెరియ కమలమ్- తామరైప్పూవై, ఏన్ది - అళుకు పెఱ ధరిత్తుక్కొణ్డు, పని- కుళిర్న్ద, మలరాళ్- తామరైప్పూవై ఇరుప్పిడమాక ఉడైయ, భోగ్యతైకవేషైయాన పెరియపిరాట్టియారై, అఙ్గమ్ - తిరుమేనియిల్, వలమ్- వలవరుకాన తిరుమార్విలే, కొణ్డాన్ - వైత్తుక్కొణ్డవనుడైయ, అడి- తిరువడికళిలే, పడిన్దేన్ - నిర్మమనాయ్క్కొణ్డు విళున్దు ఆశ్రయిత్తేన్.

నెఞ్జై నగరమాక రూపిక్కైయాలే, నగరమాకిల్ ముత్తు, మాణిక్యమ్

ముతలాన విలక్షణవస్తువై యుడైత్తాయిరుక్కు మెన్ను భక్త్యవస్థాభేదమాన స్నేహాదికళై ముత్తుమాణిక్యాదికళాక రూపిక్కిఱతు. పైఙ్గమలమేన్ది యెన్ను - భక్తియైత్తామరైయాక నిరూపిక్కైయాలే అన్ద భక్త్యవస్థాభేదమాన స్నేహాదికళై అతుక్కితఴుమ్ అల్లియున్దాతుమాక రూపిక్కిఱతు. భక్తియినుడైయ భోగోపకరణత్వముమ్ భోగ్యతైయుమ్ తోన్ఱుకైక్కాక అత్తై త్తామరైయాక నిరూపిక్కిఱతు. నెఞ్జై నగరమాక రూపిక్కిఱతు. కలఙ్గాప్పెరునకరత్తిల్ పణ్ణుమ్ విరుప్పత్తై త్తన్నెఞ్జిలే పణ్ణిక్కొణ్డు, అవన్ రసోత్తరమాక వర్తిక్కుమెన్ను తోన్ఱుకైక్కాక.

4. అవ : **"అన్బే తకళి"** అనే మొదటి పాశురంలో భక్తిప్రారంభదశలను ప్రమిదగా, నేయిగా, పండిదశ అయిన పరజ్ఞానాన్ని ఒక దీపంగా రూపణం చేస్తూ పల్కినట్లే, తమ భక్తిదశలను (తామరపూవు) రేకు, బొడ్డు, కేసరాలు మొదలైనవానితో కూడిన ఒక తామరపూవుగా రూపణం చేసి, ఆ పూవుతో భగవంతుని ఆశ్రయిస్తున్నారు.

వ్యాఖ్య : **(నకరిఴైత్తు)** - భక్తి ఏర్పడే స్థానమైన మనస్సును సర్వలోకచక్రవర్తి అయిన సర్వేశ్వరునకు రాజధానిగా ఏర్పరచి- అని అర్థం.

(నకర్) - **"నెఞ్జమే నీళ్నరాక"** (మనసే గొప్ప నగరంగా) (తిరువాయ్-3-8-2) అని నమ్మాళ్వార్లు దీనిని వివరించారు. ఉపమేయాన్ని మఱుగుపరచి ఉపమానంగానే పల్కడం వల్ల **"రూపకాతిశయోక్తి"** అనబడే అలంకారం ఇది. తరువాత పాశురాలలో కూడా ఈ అలంకారాన్నే గమనించవచ్చు. నగరాన్ని ఏర్పరచాలంటే ముత్యాలు, మాణిక్యాలు, వజ్రాలు మొదలైనవి కావాలికదా ? అని అంటే, అవికూడా ఉన్నాయి -అని ఇకపై పల్కుతున్నారు.

(నిత్తిలత్తు నాణ్మలర్ కొణ్డు) ముత్యాలవంటి స్నేహాన్ని అపుడే వికసించిన తామరపూవులోని బయటి రేకుగా గ్రహించి- అని అర్థం. **"నిత్తిలమ్"**- అంటే-

ముత్యం. సాధనభక్తినిష్మల స్నేహం స్వాతంత్ర్యమనే వేడిమితో కలసి ఉంటుంది. ఆ వేడిమి లేకుండా పారతంత్ర్యమనే స్వభావాన్ని కలసి ఉన్నందున, ఇక్కడ భక్తిప్రారంభదశ అయిన స్నేహాన్ని చల్లని ముత్యంగా పల్కుతున్నారు.

(నిత్తిలత్తు నాణ్మలర్ కొణ్డు) మనస్సు అనే రాజధానిలో, **"సర్వగంధః"** (అన్ని సుగంధాలను కలవాడు) అని వేదాంతాలలో కీర్తింపబడే భగవద్విషయాన్ని ఆశ్రయించుకొని ఉత్పన్నమైనది కనుక సువాసనతో నిండినదై, అందమైనదై, ప్రకాశించే స్నేహమనే చల్లని ముత్యాన్ని భక్తి అనే తామరపూవు యొక్క అపుడే విరిసిన బయటి రేకుగా గ్రహించి,

(మలర్)- సైన (పాశురంలో) **"పైఙ్గమలమ్"** అనే లోపలి రేకులను నిర్దేశింపబడబోతున్నాయి. కనుక, ఇక్కడ **"మలర్"** అనేది బయటి రేకును తెల్పుతుంది.

(ఆఙ్గే తికఴుమ్ మణివయిరమ్ శేర్త్తు) స్నేహానికి అనంతరం సంగం, కామం- అనే రెండు భక్తి దశలు కల్గుతాయి. "సర్వేశ్వరుడు మనకు తగిన (సహజమైన) స్వామి అని అతనితో గల ప్రాప్తిని (సంబంధాన్ని) అనుసంధించేటపుడు సంగం అనే భక్తిదశ కల్గుతుంది. "సర్వేశ్వరుడు భోగ్యుడు" అని అతని గొప్పతనాన్ని అనుసంధించినపుడు **"కామమ్"** అనే భక్తిదశ ఏర్పడుతుంది. ఈ రెండు కలసి అభినివేశం (కాదల్) అనబడుతున్నాయి. రెండు భాగాలుగా వెలువడి వచ్చే సంగం- కామాలు ఇక్కడ బయటకు ప్రకాశించే కాంతిని కల మణి- వజ్రాలుగా చెప్పబడ్డాయి.

(మణి వయిరమ్ శేర్త్తు) భక్తి అనే అందమైన తామర పూవుకు సంగం-కామాలను లోపలి రేకులుగా, కేసరాలుగా చేర్చి- అని అర్థం. అల్లి- అంటే లోపలి రేకులు, **తాదు**- కేసరాలు- అని అర్థం.

(నికరిల్లా పైఙ్గమలమ్ ఏన్ది)- సాటి లేని భక్తి అనే తామరపూవును

ధరించి- అని అర్థం. లోకంలో కన్పించే (తామరపూవులోని) లోపలి రేకులు, బయటి రేకులు, కేసరాలు- మొదలైనవానిని అవయవాలుగా కల్గిన తామరపూల కొంతకాలానికి వాడిపోయి నశిస్తుంది. ఈ భక్తి అనే తామరపూవు, దాని అవయవాలైన స్నేహ సంగకామాలు- ఏనాటికీ పచ్చగానే ఉంటాయి. కాలం గడచేకొద్దీ వృద్ధి చెంది, నశించకుండా ప్రకాశిస్తాయి. కనుక ఇక్కడ ఈ ఆళ్వార్లకు ఉండే పరజ్ఞానదశను పొందిన భక్తి **"నికరిల్లా పైఙ్గమలర్"** అని అనబడుతున్నది.

(పైఙ్గమలమేన్ది) భక్తితామరపుష్పాన్ని అందంగా ధరించి,

(పనిమలరాళ్ అఙ్గమ్ వలమ్ కొణ్డానడి పణిన్దేన్)- చల్లని తామరపూవును వాసస్థానంగా కల్గినది, ఆ తామరయొక్క సౌకుమార్యం, సౌగంధ్యం, భోగ్యత్వం మొదలైన గుణాలు అన్నీ ఒక రూపాన్ని ధరించాయా? అనేటట్లుగా ఉండేదైన లక్ష్మీదేవిని తిరుమేనిలో కుడివైపున కల సర్వేశ్వరుని శ్రీచరణాలలో అహంకారమమకారాలను విడచి, వాలి, నమస్కరించాను- అని అర్థం. కొఱత-లోటును కల సమాశ్రయణాన్ని తీర్చిదానికి పూర్ణతను పొందించ గల్గిన పురుషకారాన్ని (లక్ష్మిని) పురస్కరించుకొని నారాయణుని శ్రీచరణాలను ఆశ్రయించాను- అని భావం. ద్వయమంత్రం పూర్వఖండంలోని చెప్పబడిన అర్థం ఉండే తీరు ఇది. స్నేహం సంగం, కామం- మొదలైన వానిని ముత్యాలు, మాణిక్యాలు, వజ్రాలు- అని, బయటి రేకులు, లోపలి రేకులు, కేసరాలు- అని రెండు రీతులలో రూపణం చేయడం ఎందుకు ?అంటే, మనస్సును నగరంగా రూపణం చేసినందున, ఆ నగరమనేది ముత్యాలు, మాణిక్యాలు, వజ్రాలు కల్గినదని చూపడం కోసం స్నేహం మొదలైనవానిని ముత్యాలు, మాణిక్యాలు మొదలైనవానినిగా రూపిస్తున్నారు. **"పైఙ్గమలమేన్ది"** అని భక్తిని తామరగా రూపించినందున భక్తియొక్క పూర్వదశలైన స్నేహాదులను బయటి రేకులు మొదలైనవిగా రూపించారు. కొన్నిటిని స్పష్టంగాను, మఱి కొన్నిటిని

మఱుగుపరచి పల్కుతున్నారు. భక్తి అనేది భగవానుని అనుభవించడానికి (దర్శించి ఆనందించడానికి) సాధనంగా, (అంగంగా), తాను అనుభవిందగినదిగా ఉన్నందున, ఇతర ఆనందాలను అనుభవించడానికి సాధనంగా, తానుకూడా అనుభవించదగినదిగాను ఉండే తామరగా (సాధ్యంగా) దానిని నిరూపించారు. మనస్సును రాజధానిగా రూపించడంలో భావమేమి? అంటే, శరణు పొందిన వెంటనే **"కలఙ్గా పెరునకర్"** అయిన పరమపదం పట్ల కల్గి ఉండే ఆశ కంటే మించిన అభినివేశాన్ని తన మనస్సు పట్ల కల్గినవాడై, అతడు పరమానందంతో వెల్గుతున్నాడు- అని స్ఫురించడం కోసం మనస్సును రాజధానిగా ఆళ్వార్లు రూపించారు.

5. అడి మూన్ఱివ్వులకమ్ అన్ఱళన్దాయ్ పోలుమ్,
అడిమూన్ఱిరన్దవని కొణ్డాయ్!, - పడి నిన్ఱ
నీరోత మేని నెడుమాలే!, నిన్నడియై
యారోతవల్లా రఱిన్దు

పడి నిన్ఱ = భూమిలో అవతరించి ఉండే, నీర్ ఓదమ్ మేని నెడు మాలే= సముద్రవర్ణుడవైన ఓ సర్వేశ్వరా!, అడి మూన్ఱు = మూడడుగుల నేలను, ఇరన్దు కొణ్డాయ్ = మహాబలివద్ద యాచించి పొందావు, అన్ఱు = ఆ కాలంలో, ఇ ఉలకమ్ = ఈ లోకాన్ని, అడి మూన్ఱిల్ అళన్దాయ్ పోలుమ్ =మూడు పాదాలతో కొలిచావా! (లేదే), నిన్ అడియై = నీ శ్రీపాదాన్ని, అఱిన్దు = బాగా తెలిసికొని, ఓదవల్లార్ ఆర్ = పలుకగలవారెవరు ? (ఎవరూ లేరు)

5. పెరియ వ్యాఖ్య : అవ : ఐన్దామ్బాట్టు : (అడి మూన్ఱిల్) అవనుడైయ ఉత్కర్షమ్ శిఱితు అఱియుమత్తనై యల్లతు, సౌలభ్య మెరు వరు మఱివారిల్లై ఎన్గిఱతు.

వ్యాఖ్య : (అడి మూన్ఱిలిత్యాది) మూన్ఱడియిల్ ఇరణ్డడియాలే లోకత్తై

అళన్దాయ్. (అడి యిత్యాది) అళక్కైక్కడియాక మూన్రడియై ఇరన్దు భూమియై క్కొణ్డాయ్. (పడి నిన్ర) భూమియిలే స్వాభావికమాక నిన్ర- ఎన్రుమామ్. (నీరోత మిత్యాది) కడలోతమ్బోలే యిరున్దుళ్ళ తిరమేనియై యుడైయనాయ్ వళర్న్దవనే! వ్యామోహత్తై యుడైయవన్ -ఎన్రుమామ్.

(నిన్రడియై యిత్యాది) ఉన్నుడైయ సౌలభ్యత్తై యటిన్దు శిలరాలే ఆశ్రయిక్కప్పోమో?

అరు : ఐన్దామ్బాట్టు : పడినిన్ర - ఆళక్కిఅపోతు భూమియిలే నిన్ర.

అప్పిళ్ళై అళ్ళామ్బాట్టు : అవ :- "ఆళ్వీర్. "నీర్ నమ్మై ప్పణిన్దీరో" ఎన్న, "ఒన్రై చ్చొన్నే నిత్తనైపోక్కి, ఏవమ్విధనాన ఉన్ నీరైమ్ యెరువరాల్ పరిచ్చేదిక్కప్పోమో?" ఎన్గిఱార్.

ఉరై : శాల దూరదర్శియాయ్ క్కొణ్డు ఇరణ్డడియాలే అళన్దు ఓరడిక్కు చ్చిఱైయిట్టువై ప్పాయాక మహాబలిపక్కలిలే మున్దుఱ చ్చెన్ర, మూన్రడి- మూన్రడియై, ఇరన్దు- అర్థిత్తు, అవని- భూమియై, కొణ్డాయ్ - అళన్దుకొణ్డాయ్, అన్ర - అళన్దుక్కొళ్ళుకిఱ అక్కాలత్తిలే, ఇరణ్డడియాలే యుళన్దుకొణ్డాతు ఇత్తనైపోక్కి, మూన్రడియిల్ - మూన్రడియాలే, ఇన్ద- ఉలకమ్ - లోకఙ్గళై, అళన్దాయ్పోలుమ్ - అళన్దుకొణ్డాయో తాన్, పడి - భూమియిలే, నిన్ర - రక్షకనాయ్క్కొణ్డు శెవ్వే వన్దవతరిత్తు నిన్ర, నీర్ - నీరైమైయై యుడైయైయాయ్, ఓతమ్ - జలసమృద్ధియై యుడైత్తాన కడల్పోలే శ్రమహరమాన, మేని-వడివై యుడైయైయాయ్, నెడు- సర్వాధికనాన, మాలే సర్వేశ్వరనే, నిన్ - ఇప్పడి నీరైమైయే వడివాన ఉన్నుడైయ అడియై- తిరువడికళై, ఎన్నైపోలే అటియుకెట్టార్ పేశిప్పేశు మిత్తనై పోక్కి, అటిన్దు- నేర్కొడు నేరే ఇవ్వళవెన్ర అళవిట్టటిన్దు, ఓతవల్లార్ - పేశవల్లార్, ఆర్- ఆర్?

5. అవ : "నన్గుణర్న్దు పేర్ శాఱ్ఱినాల్" (2) అని, "పాదమ్ పురివార్ పుకప్పెఱువర్" (3) అని, "అడి పణిన్దేన్" (4) అని మీరు అంటున్నారే ! అయితే మీరు నన్ను బాగా గ్రహించి, ఆశ్రయించారా? అంటే, నిన్ను పూర్తిగా గ్రహించడానికి ఎవరికైనా సాధ్యమా? నీ పరత్వాన్ని ఏదో కొంచెం గ్రహించినా, నీ సౌలభ్యాన్ని అయితే ఎవరు తెలియలేరు కదా !- అని ఇందులో పల్కుతున్నారు.

వ్యాఖ్య : (అడి మూన్రిరన్దు అవని కొణ్డాయ్!) - చాలా దీర్ఘదర్శివై, తరువాత సంభవింపబోయేదానిని బాగా తెలిసికొని, మూడు అడుగుల నేలను మహాబలి దగ్గర యాచించి, భూమిని కొలిచి, నీ స్వాధీనం చేసికొన్నావు- అని అర్థం. లేక, "కొలిచినవాడా!"- అని సంబోధన కూడా కావచ్చు.

(అన్ర)- కొలిచే ఆ కాలంలో- అని అర్థం.

(అడిమూన్రిల్ ఇవ్వులకమ్ అళన్దాయ్ పోలుమ్)- రెండు పాదాలతో లోకాన్ని అంతటిని కొలిచావే తప్ప, మూడు పాదాలతో దానిని కొలిచావా ? నీ దీర్ఘదర్శనం ఏమయినది? మహాబలిని పాతాళంలో చెఱలో పెట్టడం కోసమే మూడవ అడుగును యాచించావు -అని అర్థం. అపుడు ఇది నిందాస్తుతి.

(పడినిన్ర నెడుమాలే !)- ఆ విధంగా కొలిచేటపుడు, అన్యదేవతలవలె ఈ లోకం స్వభావాన్ని చూచి, నేలపై కాలు మోపలేకుండా ఉండడం కాకుండా, దేవాధిదేవుడైన ఇతడు తన సొత్తు అయిన దీనిపట్ల ఉండే అధిక వ్యామోహంచేత, దీని స్వభావాన్ని గమనించకుండా, "ఇదే ఇతని సహజమైన వాసస్థానం కాబోలు" అని చూచేవారు భావించేటట్లు కాళ్ళను నేలపై మోపి స్థిరంగా నిలచినందున, ఆళ్వార్లు అభినివేశాన్ని పొందుతున్నారు.

(పడి నిన్ర నీర్)- భూమిలో రక్షకుడై, నేరుగా వచ్చి అవతరించిన సౌలభ్యాన్ని కలవాడు- అని కూడా అర్థం. "నీరోదమ్" అనిపైకి అన్వయిస్తే, "నీర్ నిఱైన్ద కడల్" అనే అర్థం వస్తుంది.

(ఓదమేని నెడుమాలే !)- నీరు నిండిన సముద్రంవలె చూచేవారి శ్రమను తీర్చే తిరుమేనిని కల సర్వాధికుడవైన సర్వేశ్వరా ! అని అర్థం.

(నిన్ అడియై ఆరోదవల్లార్ అటిన్దు)- ఈ విధంగా సౌలభ్యమే రూపమైన నీ శ్రీచరణాల మహిమను అజ్ఞానులు (జ్ఞానంలో కలత చెందినవారు) పలుకవచ్చు తప్ప, ఆ జ్ఞానంలో కలతను, దోషాన్ని- లేనివారికి నీ శ్రీచరణాల అతిశయం "ఇంతటిది" అని పరిచ్ఛేదించి పల్కడం సాధ్యమా? అని అంటున్నారు.

(అడి మూన్ట్రిల్ అళన్దాయ్ పోలుమ్ నిన్ అడియై ఆరోదవల్లార్ అటిన్దు)- "ద్వే ఇదస్య క్రమణే స్వర్దృశోభిఖ్యాయ మర్త్యోభురణ్యతి, తృతీయస్య న కిరో దధర్షతి వ్యచ్చన పతయంతః పతత్రిణః" (ఋగ్వేద-అష్టకమ్- 2-2-25) (పరమపదాన్ని చూచేవాడైన విష్ణువుయొక్క రెండు పాదన్యాసాలను మాత్రమే మానవుడు చక్కగా తెలిసి భజిస్తున్నాడు. ఆ విష్ణువుయొక్క మూడవ పాదన్యాసాన్ని ఏనాడూ తెలియగల్గినవాడు కాడు. అంతటా వీచే వాయువులు, ఎగిరే పక్షులు కూడా తెలియలేవు) అని, **"పరో మాత్రయా తన్వా పృథాన న తే మహిత్వ మన్వశ్నువంతి, ఉభే తే విద్మ రజసే పృథివ్యాః విష్ణో ! దేవ ! త్వం పరమస్య విత్సే"** (ఋగ్వేద - అష్టకమ్- 5-24) (చాలా గొప్ప తిరుమేనితో వృద్ధి చెందిన దేవుడవైన ఓ విష్ణుదేవా ! నీవు చాలా గొప్పవాడవు. నీ గొప్పతనాన్ని పరిచ్ఛేదించి తెలియగల్గినవారు (అనుభవించగల్గినవారు) ఎవరూ లేరు. భూమిలో నుండి ఆరంభించిన నీ రెండు పాదస్థానాలను తెలిసికొంటున్నాము. దానికి మించిన మూడవ పాదన్యాసాన్ని నీవే తెలియగలవు) అనే శ్రుతిచ్ఛాయలో మూడవ పాదన్యాసాన్ని ఎవరూ తెలియలేరు- అని అంటున్నారని కూడా ఇక్కడ అర్థం.

6. అటిన్దైన్దు ముళ్ళడక్కి అయ్మలర్ కొణ్డు, ఆర్వమ్
శెటిన్ద మనత్తరాయ్ చ్చెవ్వే,- అటిన్దవట్టన్
పేరోది యేత్తుమ్ పెరున్దవత్తోర్ కాణ్బరే,
కారోత వణ్ణన్ కழల్

అటిన్దు = (భగవానుని గొప్పతనాన్ని, లౌకికవిషయాల నైచ్యాన్ని చక్కగా) తెలిసికొని, ఐన్దుమ్ = పంచేంద్రియాలను, ఉళ్ అడక్కి = (అన్యవిషయాలో ఆసక్తిని కల్గి ఉండని రీతిలో బాగా నియంత్రించి) భగవద్విషయంలో ఊనికను కల్గి ఉండేటట్లుగా నియమించి, ఆయ్ మలర్ కొణ్డు = (భగవానునకు తగిన రీతిలో) పరిశీలించి, పూలను సమర్పిస్తూ, శెవ్వే అటిన్దు = (భగవానునకు, తమకు మధ్య ఉండే శేషశేషిభావసంబంధాన్ని) ఋజువుగా తెలిసికొని, అవన్తన్ పేర్= ఆ స్వామి తిరునామాలను, ఓది = నిరంతరం అనుసంధిస్తూ, ఏత్తుమ్ = స్తుతించే, పెరుమ్ తవత్తోర్ = మహాభాగ్యశాలురు, కార్ ఓదమ్ కణ్ణన్ కழల్= నల్లని సముద్రవర్ణంవంటి వర్ణాన్ని కల ఆ భగవానుని శ్రీచరణాలను, కాణ్బర్= దర్శించి, అనుభవించగలరు.

6. పెరియ వ్యాఖ్య : అవ : ఆళామ్బాట్టు : (అటిన్దు) జ్ఞానత్తుక్క విషయమన్టాకిల్ శూన్యమాకిఱతో? ఎన్నిల్; అభినివేశత్తై యుడైయరాయ్, ఆశ్రయిక్కవల్ల భాగ్యనాన్గళ్ అటివర్ -ఎన్గిఱతు.

వ్యాఖ్య : (అటిన్దు) శబ్దాదికళ్ త్యాజ్య మెట్టటిన్దు, (ఐన్దు ముళ్ళడక్కి) విషయఙ్గళిల్ నిన్ఱుమ్ ఇన్ద్రియఙ్గళై మీట్టు ప్రత్యక్కాక్కి. (ఆయ్ మలర్ కొణ్డు) శెవ్విప్పూ క్కొణ్డు. (ఆర్వమిత్యాది) అభినివేశమ్ నెరుఙ్గినమనత్తై యుడైయరాయ్ (శెవ్వే యటిన్దు) "నామ్ శేషమ్, అవన్ స్వామి" యెన్ను మిడత్తై యటిన్దు (అవన్ తన్ పేరోతి యేత్తుమ్ పెరున్తవత్తోర్) అవనుడైయ తిరునామఙ్గళై చ్చొల్లి ఏత్తుకిఱ భాగ్యనాన్గళ్. (కాణ్బర్) నిశ్చితమ్. (కారోతవణ్ణన్ కழల్) కడల్ ఉదాహరణమాన వడివై యుడైయ తిరువడికళై.

అప్పిళ్ళై ఆళామ్బాట్టు : అవ : ఆనాల్, ఇప్పడి యారు మటియాతే ఇழన్దు పోమిత్తనైయో? ఎన్నిల్, అతు వేణ్డా, ఇతరవిషయసఙ్గమ[illegible] అవన్తిరునామఙ్గళై

చ్చొల్లి పుకழ్గుమవర్కళ్ అవన్ తిరువడికళై పెఱువర్- ఎన్గిఱార్.

ఉరై : అఱిన్దు -భగవద్విలక్షణ్యత్తైయుమ్, ఇతర విషయదోషఙ్గళైయుమ్ నన్నాక అఱిన్దు, హేయవిషయఙ్గళిల్ పోకాతపడి, ఐన్దుమ్- శ్రోత్రాదికళాన ఇంద్రియఙ్గళైన్దైయుమ్, ఉళ్ - ప్రత్యక్కాన భగవద్విషయత్తిలే, అడక్కి - ప్రవణమామ్బడి నియమిత్తు. ఆయ్- అఙ్గుత్తైక్కు సదృశమామ్బడి కన్దలఱ అయప్పట్ట, మలర్ -శెవ్విప్పూక్కళై, కొణ్డు- సమ్పాదిత్తుక్కొణ్డు, ఆర్వమ్ - అభినివేశమ్, శెఱిన్ద- మిక్క మనత్తరాయ్- మనస్సైయుడైయరాయ్, శెవ్వే- "అవన్ శేషి, నామ్ శేషభూతర్" ఎన్నుమ్ ముఱైయై నన్నాక, అఱిన్దు- అఱిన్దు, అనన్తన్పేర్- గుణచేష్టితాదికళుక్కు వాచకమాన అవన్తిరునామఙ్గళై, ఓతి- ఇడైవిడామల్ శొల్లిక్కొణ్డు, ఏత్తుమ్-ప్రీతిప్రకర్షత్తాలే స్తోత్రమ్ పణ్ణుమ్, పెరుమ్- పెరియ, తవత్తోర్- భాగ్యాధికర్కళానవర్కళ్, కార్- కఱుత్త, ఓతమ్ - కడల్పోలే శ్రమహరమాన, వణ్ణన్ - వడివై యుడైయనానవన్, కழల్ - తిరువడికళై కాణ్బర్-కణ్డు అనుభవిక్కప్పెఱువర్కళ్.

6. అవ : ఎవరూ అతనిని తెలియలేకపోతే, భగవానుడనే విషయమే శూన్యం కావలసి వస్తుంది కదా ! ఆవిధంగా కాకపోయినా, అందఱు దానిని కోల్పోవలసి వస్తుంది కనుక ప్రయోజనశూన్యమవుతుంది కదా!- అనే ప్రశ్న రాగా, "ఆవిధంగా కాబోదు. ఇతర విషయాలలో సంగం వీడి, అతని పట్ల గొప్ప ప్రేమతో అతని తిరునామాలలో పల్కి కీర్తించే భాగ్యశాలురు అతనిని పొందుతారు'' అని ఇందులో పల్కుతున్నారు. గడచిన పాశురంలో "అతనిని ఎవ్వరూ తెలియలేరు'' అనేది - "ఎంత జ్ఞానం కలవానికైనా అతనిని ఇదమిత్థంగా పరిచ్ఛేదించి తెలియడం సాధ్యంకాదని'' చెప్పబడింది. ఇందులో "ప్రేమతో (భక్తితో) అతనిని ఆశ్రయించేవారికి తానే స్వయంగా తనను దర్శింపజేస్తాడు'' అని చెప్పబడుతున్నది. అందువల్ల ఏ విరోధమూ అర్థంలో లేదు.

వ్యాఖ్య : **(అఱిన్దు)** భగవంతుని గొప్పతనాన్ని, మిగిలిన విషయాల

నైచ్యాన్ని చక్కగా తెలిసికొని,

(ఐన్దుమ్ ఉళ్ళడక్కి) -త్వక్కు, జిహ్వా, కన్ను, ముక్కు, చెవి- అనే అయిదు ఇంద్రియాలను బాహ్యాలైన శబ్దాది విషయాలలో ప్రవర్తించకుండా ఉండేటట్లు నిరోధించి, ఆంతరమైన భగవద్విషయంలో ఆసక్తమయేటట్లు చేసి- అని అర్థం. **'కడైయఱ ప్పాశఙ్గళ్ విట్టపిన్నై యన్ఱి అవనవై కాణ్కొడానే"** (తిరువాయ్-8-2-8) (సంసారబంధం సవాసనగా తొలగితేకాని, సర్వేశ్వరుడు వానిని చూడనివ్వడు) అని నమ్మాழ్వార్లు కూడా అన్నారు.

(ఉళ్ళడక్కి)- శబ్దాదివిషయాలు ఇతరులకే ప్రకాశించే పరాక్ విషయాలు కనుక, బాహ్యావిషయాలని, భగవద్విషయం తనకు తానే ప్రకాశించే ప్రత్యక్‌విషయమైనందున ఆంతర విషయమని చెప్పబడుతున్నది.

(ఆయ్ మలర్‌కొణ్డు) - "పురివదువుమ్ పుకై పూవే" (తిరువాయ్-1-6-1) (సమర్పింపవలసినది ధూపం, పుష్పమే), **"కళ్ళార్ తుழాయుమ్ కణ వలరుమ్ మావిళైయుమ్ ముళ్ళార్ ముళరియుమ్ ఆమ్బలుమ్"** (పెరియ తిరు-11-7-6) (మకరందం స్రవించే తులసి, బిల్వం, ముళ్ళు కల తామర, కలువ) అని లోకంలో అతని పూజకు పనికిరాని పూవు అనేది ఏదీ లేకపోయినా, అతని పట్ల ఉండే ప్రీత్యతిశయం చేత, ఇతడు అసారమైన పూవులను త్యజించి, అతని సుకుమారదేహానికి తగిన, అపుడే పూచిన పుష్పాలను గమనించి గ్రహించి ఆశ్రయిస్తున్నారు. ఈ విధంగా ఆశ్రయించేటపుడు, "ఇది మనకు విహితం'' అని విహితమనే బుద్ధితో ఆశ్రయిస్తున్నారా ? అని అంటే, లేదని అంటున్నారు.

(ఆర్వమ్ శెఱిన్ద మనత్తరాయ్) - "దీనికంటే భోగ్యమైనది లేదు'' అనే భావంతో, గొప్ప భక్తి (ప్రేమ) నిండిన మనస్సుతో ఆశ్రయిస్తున్నారు. ఇందులో ఉపాయబుద్ధి ఉన్నదా ? అని అంటే,

(శెవ్వే అఱిన్దు) "అతడు మనకు స్వామియై ఉన్నాడు; అతనికి

శేషభూతులం మనం. అందుచేత మన కార్యాన్ని చేసేవాడతడే''- అనే స్వరూపాన్ని యథాతథంగా తెలిసికొని, ఉపాయబుద్ధిని కొంచెం కూడా కల్గి ఉండకుండా, ఆశ్రయిస్తున్నాడు. ఆశ్రయించే రీతి ఏమి? అంటే,

(పేరోది ఏత్తుమ్ పెరుమ్ తవత్తోర్)- అతని గుణచేష్టితాదులను తెలిపే తిరునామాలను స్వయం ప్రయోజనంగా పల్కి కీర్తించి, అతనిని శరణు పొందే భాగ్యవంతులు- అని అర్థం. **"న్యాస మేషాం తపసా మతిరిక్త మాహుః"** (వీటిలో వ్యాసమే గొప్ప తపస్సు అని అంటారు) అని తపస్సులలో గొప్పతపస్సు అయిన శరణాగతిని చేసినవారు ఇక్కడ **"పెరుమ్ తవత్తోర్"** అనబడుతున్నారు.

(కాణ్బరే)- అటువంటి భాగ్యశాలురు తప్పక దర్శిస్తారు. ఇది నిశ్చయం. దేనిని దర్శిస్తారు? అంటే,

(కారోదవణ్ణన్కழల్)- నల్లని సముద్రంవలె దర్శించినవారి శ్రమను అంతటిని తీర్చే రూపాన్ని కల్గినవాని శ్రీచరణాలను దర్శించి, ఆనందించగలరు. అతని శ్రీచరణాలను ఉపాయంగా ఆశ్రయించి, ఆ పాదాలనే పొందుతారు- అని పల్కుతున్నారు.

7. కழలెడుత్త వాయ్ మడిత్త కణ్ శుழన్ఱ, మాన్ఱార్
అళలెడుత్త శిన్దైయరాయఞ్ఞ,- తழలెడుత్త
పోరాழి యేన్దినాన్ పొన్ మలర్ చ్చేవడియే,
ఓరాழి నెఞ్జే! యుకన్దు

ఆழి నెఞ్జే = సముద్రంవలె గంభీరం అయిన ఓ మనసా!, (పూర్వం స్వామి త్రివిక్రమావతారాన్ని ఎత్తినపుడు) కழల్ ఎడుత్త = తన శ్రీపాదాలను ఉన్నతంగా ఎత్తిన వాడుగాను, మాన్ఱార్ = తనను ఎదిర్చిన నముచి మొదలైన వారు, అழల్ ఎడుత్త శిన్దైయర్ ఆయ్ అఞ్ఞ = భయాగ్ని ప్రజ్వలించే మనస్సును కలవారై, భయపడేటట్లుగా, వాయ్ మడుత్తు = దవుడలను మడిచి, కణ్ శుழన్ఱు=

(చూచే చూపులోనే ఆ శత్రువులు పడిపోయేటట్లుగా) కన్నులను గుండ్రంగా తిప్పుతూ, తழల్ ఎడుత్త పోర్ ఆழి = నిప్పును ఉమిసే, పోరును చేయగల సుదర్శనుని, ఏన్దినాన్ = ధరించేవాడై ఉండే భగవానుని, పొన్ మలర్ శే అడియే= అందమైన పూవువంటి శ్రీపాదాలనే, ఉకన్దు ఓర్ =ఆశపడి అనుసంధించు.

పెరియ వ్యాఖ్య : అవ : ఏழామ్బాట్టు : **(కడల్ ఎడుత్తు)** అవనై ఉకన్దార్ కాణ్బరాన పిన్బు నీయు మవనైయే ఉకన్దాశ్రయి-ఎన్ఱు తిరువుళ్ళత్తై ప్పార్త్తు చ్చొల్లుకిఱార్. ప్రతిబన్దక ముణ్డాకిల్ శెయ్వతెన్? ఎన్నిల్, నముచి పట్టతు పడు మత్తనై.

వ్యాఖ్య : **(కழలిత్యాది)** అఞ్ఞ క్కழలెడుత్తు వాయ్ మడిత్తు చ్చుழలానిన్ఱ కణ్గళై యుడైయ నముచిప్రభృతికళ్ హృదయత్తిలే కొళుత్తిన భయాగ్నియై యుడైయరాయ్, అఞ్ఞప్పడి తిరువడియై యెడుత్తు. **(వాయ్ మడిత్తు క్కణ్ శుழన్ఱు) "కణ్ శుழన్ఱు"** ఎన్ఱు ఈశ్వరవిశేషణమాక్కువుమామ్. **(తழలిత్యాది)** అగ్నియై ఉమిழానిన్ఱ తిరువాழియై క్కైయిలేన్దినవనుడైయ. స్పృహణీయమాన తిరువడికళైయే. **(ఆழినెఞ్జే యుకన్దోర్)** అళవుడైయ నెఞ్జే! ఉకన్దు ఆశ్రయి.

అరు : ఏழామ్బాట్టు : తిరుమేని= ఎన్ఱుతల్, వన్దేఱి యన్ఱియే స్వాభావికమాక నిన్ఱ నిఱత్తైయుడైయ తిరుమేని- ఎన్ఱుతల్.

అప్పిళ్ళై ఏழామ్బాట్టు : అవ : ఇప్పడి భాగ్యోత్తర్ అడఙ్గలు మాశ్రయిత్తు వాழుకిఱ విషయత్తై ప్రీతిపూర్వకమాక "నెఞ్జే నీయు"మనుసన్ధిక్క ప్పార్" - ఎన్గిఱార్.

ఉరై : కழల్ -ఆశ్రితర్ వాழుమ్బడి తిరువడికళై, ఎడుత్త- వళర్త్తు, మాన్ఱార్- శత్రుక్కళాన నముచిప్రభృతికల్, అழలెడుత్త- నెరుప్పు క్కొళిత్తిన, శిన్దైయరాయ్- హృదయత్తై యుడైయరాయ్క్కొణ్డు, వాయ్

మడిత్తు- పల్లియుకి నా మడిక్కొణ్డు, కణ్పార్వైయిలే పట్టువిళ్ళుమ్బడి శుడప్పార్క్కిన్ఱ కణ్, శుళ్ళన్ఱు- పరిభ్రమిత్తు, అఞ్ఞ- నడుఙ్గుమ్బడియాక, తళ్ళలెడుత్త- ఎతిరికళ్ మేలే నెరుప్పై ఉమిళ్ళుకిఱ, పోర్- యుద్ధోన్ముఖమాన, ఆళ్ది- తిరువాళ్ళియై, ఏన్దినాన్- ధరిత్త సర్వేశ్వరనుడైయ, పొన్ మలర్- పొన్పోలేయుమ్ పూప్పోలేయుమ్, స్పృహణీయమాయ్, అతిసుకుమారమాన, శే-శివన్ద, అడియే- తిరువడికళైయే, ఆళ్ది- అళవుడైయ, నెఞ్జే- నెఞ్జే, ఉకన్దు- తేవైయాక, అన్టిక్కే, ప్రీతియోడే కూడిక్కొణ్డు, ఓర్- అనుసన్ధి. "వాయ్ మడిత్తు క్కణ్ శుళ్ళన్ఱు కొణ్డు మాఱ్ఱారళ్ళలెడుత్త శిన్దైయరామ్బడి తళ్ళలెడుత్త పోరాళ్ది-ఎన్నవుమామ్.

7. అవ : "ఈ విధంగా భాగ్యవంతులందఱు ఆనందించి, ఆశ్రయించి ఉజ్జీవించే విషయాన్ని నీవు కూడా ఆనందించి, ఆశ్రయించి ఉజ్జీవించు" అని తమ మనస్సును ఉద్దేశించి ఆళ్వార్లు ఇందులో ఉపదేశిస్తున్నారు. మనం చేసిన పాపాలు మొదలైన అవరోధాలు అతనిని (భగవంతుడు) ఆశ్రయించగానే నముచి పడిన పాట్లను పడతాయి"- అని తెలుపడంకోసం సముచి వృత్తాంతాన్ని పురస్కరించుకొని పల్కుతున్నారు.

వ్యాఖ్య : **(కళ్ళలెడుత్తు)** త్రివిక్రమస్వామిని అడ్డుకోవడంకోసం భక్తిని కలవారు భీతిల్లేటట్లు నముచి మొదలైనవారు తమ కాళ్ళను భూమి అదిరేటట్లు ఎత్తి పెట్టిన విషయాన్ని ఈ ప్రయోగం తెల్పుతున్నదని కూడా చెప్పవచ్చు. **"కళ్ళలెడుత్తు.. ఆళ్ది యేన్దినాన్"** అని అన్వయించి భక్తులు ఉజ్జీవించేటట్లు త్రివిక్రముడు తన శ్రీచరణాన్ని ఎత్తిన విషయాన్ని ఈ ప్రయోగం తెల్పుతున్నదని కూడా చెప్పవచ్చు.

(వాయ్ మడిత్తు క్కణ్ శుళ్ళన్ఱు మాఱ్ఱార్) - కోపంతో నోటిని మడచి, సుడులు తిరిగే కన్నులను కల నముచి మొదలైనవారు- అని అర్థం.

(వాయ్ మడిత్తు క్కణ్శుళ్ళన్ఱు తడలెడుత్త పేరాళ్ది)- అని అన్వయించి

శ్రీసుదర్శనం (లేక, త్రివిక్రముడు) తన కోపంతో చూచినవారు నశించేటట్లు నోటిని మడచి, కళ్ళను సుడులు తిరగగా, నిలచిన రీతిని తెల్పుతున్నదని కూడా చెప్పవచ్చు.

(మాఱ్ఱార్ అళ్ళలెడుత్త శిన్దైయరాయ్ వాయ్ మడిత్తు క్కణ్శుళ్ళన్ఱు అఞ్ఞ)- అని అన్వయించి, నముచిమొదలైన శత్రువులు భయాగ్ని జ్వలించే మనస్సును కలవారై, భయంతో పళ్ళుకొఱికి, నోటిని మడచి, కళ్ళు తిరిగి భయపడేటట్లు- అని కూడా అర్థం.

(తళ్ళలెడుత్త పేరాళ్ది యేన్దినాన్) - శత్రువులు భయపడేటట్లుగా వారిపైన నిప్పు కక్కే యుద్ధంలో సమర్థమైన శ్రీసుదర్శనుని పూవును ఎత్తి ధరించినట్లుగా ఎత్తి ధరించిన సర్వేశ్వరుని- అని భావం.

(పొన్మలర్ శేవడియే) బంగారంవలె, పూవువలె స్పృహణీయమైనది (ఆశపడతగినది) సౌకుమార్యం అతిశయించి ఉండే అతని ఎఱ్ఱని శ్రీచరణాలనే -అని అర్థం.

(ఆళ్ది నెఞ్జే!)- సముద్రం వలె గాంభీర్యాన్ని కల్గిన మనసా ! నీ గాంభీర్యాన్ని నేను కూడా తెలిసికోలేనందువల్ల కదా నీకు మాటిమాటికి నేను ఉపదేశించవలసి వస్తున్నది. ఏమి చేయాలి? అంటే,

(ఉకన్దు ఓర్) - "ఇది మన కర్తవ్యం" అని భావించకుండా, ప్రీతితో కూడా ఆ సర్వేశ్వరుని శ్రీచరణాలనే చింతించు.

(పొన్మలర్చ్చేవడియే ఉకన్దు ఓర్)- పాలను తాగడంకోసం పాదాలను పట్టుకోవాలా? చంటిబిడ్డకు తల్లిస్తన్యం వలె, శేషభూతునకు భోగ్యంగా ఉండే శ్రీచరణాన్నిగూర్చి పల్కి, నేను ఉపదేశించవలసి ఉన్నదా? నాకంటే ముందడుగు వేసే నీవే ఆనందించి ఆశ్రయించదగినవిషయం కదా, స్వామి శ్రీచరణం.

8. ఉకన్దున్నై వాఙ్గి ఒళినిఱఙ్గోళ్ కొఙ్గై,
అకమ్ కుళిర ఉణ్ణిన్ఱాళావి,- ఉకన్దు
ములై యుణ్బాయ్పోలే మునిన్దుణ్డాయ్, నీయుమ్
అలై పణ్బా లానమైయాలన్ఱు

ఉకన్దు = యశోదాదేవివలె ప్రేమను కల్గినదిగా అభినయించి, ఉన్నై వాఙ్గి= (నీవు నిద్రించేటపుడు వచ్చి) నిన్ను ఎత్తి తీసికొని, ఒళి నిఱమ్ కొళ్ కొఙ్గై = (పాలు ఉప్పొంగి రావడంవల్ల) వెలిగే సౌందర్యాన్ని కల తన స్తనాలను, అకమ్ కుళిర ఉణ్ ఎన్ఱాళ్ = (శిశువు) మనస్సు ఆనందించేటట్లుగా "తాగు" అని అన్నది, ఆనమైయాల్= అందువల్ల, అన్ఱు = ఆమె స్తన్యాన్ని ఇచ్చిన ఆ కాలంలో, నీయుమ్ = చిన్న బిడ్డవైన నీవుకూడా, అలై పణ్బాల్ = అలలు లేచే (అధికమైన) నీ శైశవంవల్ల, ములై ఉణ్డాయ్ పోల్ = వాస్తవంగానే పాలను తాగేవానివలె, ఉకన్దు = (అలభ్యలాభం పొందినవానివలె బయటకు) ఆనందాన్ని చూపిస్తూ, మునిన్దు= మనస్సులో చాలా కోపాన్ని పొంది, ఆవి= (ఆ పూతనయొక్క), ప్రాణాలను, ఉణ్డాయ్ = (పాలతో పాటు పీల్చి) ఆరగించావు.

8. పెరియ వ్యాఖ్య : అవ : ఎట్టామ్బాట్టు : (ఉకన్దు) పాయ్యుకప్పు బాధకమామ్బడి శొల్లుకిఱతు.

వ్యాఖ్య : (ఉకన్దు) యశోదైప్పిరాట్టి ఉకక్కుమాప్పోలే ఉకన్దు. (ఉన్నై వాఙ్గి) అవళో శళ్గక్కాక ఎడుక్కుమాప్పోలే ఎడుత్తు. (ఒళినిఱఙ్గోళ్ కొఙ్గై) ములై ప్పాలాలే నెఱిత్తు అత్తలే ఉకరుడైత్తాన కొఙ్గై. (అకఙ్కుళిర విత్యాది) ఉణ్డల్లతు నిఱ్కప్పోకాతపడి హృదయమ్ కుళిరుమ్బడి క్కీడాకచ్చొన్నవళుడైయ ప్రాణనై. (ఉకన్దిత్యాది) అవళ్ పాయ్యే యుకన్దు ముడిక్క నినైత్తాళ్పోలే, నీయుమ్ పాయ్యే ఉకన్దు ములై యుణ్డుమాప్పోలే మునిన్దు ముడిక్క నినైత్తాయ్. (అలై యిత్యాది) అవళ్ పాయ్యే నినైన్దు ముడిక్క నినైత్తాళ్పోలే, నీయుమ్ పాయ్యే యుకన్దతు మిక్క నీర్మై యుడైయైయాకైయాలన్ఱు. ఉనక్కు మిత్రభావముమ్ అమైన్దిరుక్కచ్చెయ్తే అవళై ముడిత్తు ఉన్నై త్తన్దతు ఆశ్రితర్ పక్కలుణ్డాన ఓరమిత్తే.

అప్పిళ్ళై : ఎట్టామ్బాట్టు. అవ : ఇవ్వడి ఆశ్రయిక్కుమిడత్తిల్ ప్రతిబన్ధకముణ్డానాలో? ఎన్నిల్, పూతనైయై ముడిత్తాళ్పోలే అవన్ తానే అవన్నిన్ఱ ప్పోక్కుమ్ ఎన్గిఱార్.

ఉరై : ఉకన్దు - పూతనైయానవళ్ యశోతైప్పిరాట్టి స్నేహిక్కుమాపోలే స్నేహిత్తుపరివు తోన్ఱిన ఓశళ్గక్కాక, ఉన్నై- ఉన్నై, వాఙ్గి- ఉఱక్కత్తిలే, తూక్కి ఎడుత్తు, ఒళి- పాల్ నిమ్మి యొళి విడుకిఱ, నిఱఙ్గోళ్ - పుకరై యుడైత్తాన, కొఙ్గై- ములైయై, అకమ్- హృదయమ్, కుళిర- కుళిరుమ్బడి, ఉణ్ణిన్ఱాళ్ - ఉణ్డెన్ఱు సాదరమాక ములై తన్దాళ్, ఆనమైయాల్- ఆకైయాలే, నీయుమ్- నీయుమ్, అన్ఱు- అవళ్ ములై తన్ద అన్ఱు, అలై- అలై ఎఱికిఱ, పణ్బాల్- గుణత్తాలే, ఉకన్దు- పెఱూప్పేఱు పెన్ఱాళ్పోలే ఉకన్దుకొణ్డు, ఉణ్బాయ్పోలే- మెయ్యే ములై ఉణ్బారైప్పోలే, మునిన్దు- శీఱి, ఆవియుణ్డాయ్- ఉణ్డు అవ్ ప్రాణనై ముడిత్తు ప్పుకట్టాయ్, అలై పణ్బాలెన్ఱు- అళిన్ద నీర్మైయై యుడైయవళ్ ఎన్ఱు అవళ్ మేలే ఏఱిడవుమామ్; ఉకన్దున్నై వాఙ్గి ఒళి నిఱఙ్గోళ్ కొఙ్గై అకఙ్కుళిఱ ఉణ్డెన్ఱాళ్, ఆనమైయాల్ నీయు మన్ఱలై పణ్బాలుకన్దు ములైయుణ్బాయ్ పోలే మునిన్దు ఆవి యుణ్డాయ్- ఎన్ఱన్వయమ్.

8. అవ : "ఈ విధంగా అతని శ్రీచరణాలను ఆశ్రయించేటపుడు అవరోధాలు (అడ్డంకులు) కల్గితే ఏమి చేయాలి?" అని అనగా, పూతనను వధించినట్లుగా అతడే ఆ అడ్డంకులను అన్నిటిని పోగొడతాడు- అని తెలుపడంకోసం పూతనావృత్తాంతాన్ని ఇందులో అనుసంధిస్తున్నారు. ఆశపడి, ఆనందంతో అతని శ్రీచరణాలను ఆశ్రయించేటపుడు పూతనవలె వంచనాత్మకమైన ఆశతో అతని దరికి చేరితే చివరకు నాశమే సిద్ధిస్తుంది. అందువల్ల యథార్థమైన ప్రీతితో ఆశ్రయించాలి- అని తెలుపడంకోసం

పుతనావృత్తాంతాన్ని ప్రస్తావిస్తున్నారని కూడా చెప్పవచ్చు.

వ్యాఖ్య : (ఉకన్దు) - తల్లి యశోదాదేవి శ్రీకృష్ణునకు పాలను ఇచ్చేటపుడు ప్రీతి పడినట్లుగా, పూతన తాను కూడా ప్రీతిని నటిస్తూ అతని దరి చేరింది.

(ఉన్నై వాఙ్గి)- ప్రీతి, ఆదరం తోచేటట్లు యశోద శ్రీకృష్ణుని ఎత్తుకొన్నట్లుగా, పూతనకూడా నిద్రించే నిన్ను నీ తిరుమేని నలగని రీతిలో ప్రీతి స్ఫురించేటట్లు నటిస్తూ ఎత్తుకొన్నది.

(ఒళి తిఴఙ్గళ్ కొఙ్గై) - బిడ్డ పట్ల గల ప్రేమాతిశయంచేత పాలు వృద్ధి చెంది, ఆ యశోదాదేవి స్తనాలు కాంతులు వెలవరించినట్లుగా, ఈమె స్తనాలు కూడా వెలుగు వెలువరిస్తున్నవై ప్రకాశించాయి.

(అకమ్ కుళిర "ఉణ్" ఎన్నాళ్) ఆ యశోద, శ్రీకృష్ణుని మనస్సు చల్లపబడేటట్లు తన ప్రాప్యంగా "స్తన్యాన్ని తాగు" అని అంటుంది. ఆ విధంగానే ఈమె కూడా బిడ్డ తన దగ్గర పాలు తాగితే తప్ప నిలువలేనిదానివలె "పాలు తాగు" అని మనస్సు చల్లబడే మాటను పల్కి స్తన్యాన్ని ఇచ్చింది.

(ఆనమైయాల్)- ఆమె బాహ్యావేషంగా అభినయిస్తూ ప్రీతిని ప్రదర్శించి లోపల చెడ్డ భావన దాచుకొని ఉన్నందువల్ల- అని అర్థం.

(అన్ఱు) - ఆమె ఆ విధంగా స్తన్యం ఇచ్చిన అపుడు, ఆనాడు.

(నీయుమ్ అలైపణ్బాల్ ఉకన్దు ముళై యుణ్బాయ్ పోలే ఆవి మునిన్దు ఉణ్డాయ్) - నీవు కూడా అలలు ఎగసిపడే మాతృస్నేహం వల్ల (ప్రేమవల్ల) అలభ్యలాభాన్ని పొందినట్లుగా తల్లివద్ద పాలను తాగే వానివలె బాహ్యావేషాన్ని నటిస్తూ, లోపల దాచుకొన్న కోపంతో ఆమె పాలతో పాటు ప్రాణాలను కూడా చేర్చి భుజించావు కదా!

(అలైపణ్బాల్ ఉణ్ ఎన్దాళ్) - అని అన్వయించి, చెడ్డభావాన్ని కల్గినదై,

బిడ్డను చంపాలని తలచి, విషం కలసిన పాలను **"ఉణ్"** అని అన్నది -అనికూడా గ్రహించవచ్చు.

(అలైపణ్బాల్ ఆనమైయాల్)- భక్తులపట్ల ఉండే, అలలు ఎగసిపడే (విజృంభించిన) పక్షపాతంతో -అని కూడా అర్థాన్ని గ్రహించవచ్చు. **"మిత్రభావేన సంప్రాప్తం న త్యజేయమ్"** (మిత్రభావంతో దరిచేరినవానిని నేను ఏ విధంగాను విడువను) అనేరీతిలో బయట నటించే ప్రీతితో వచ్చినవారికి కూడా కార్యాన్ని సఫలం చేసేవాడవు, నీవు. అందువల్ల బాహ్యావేషమైన ప్రీతిని కల్గినదై వచ్చిన పూతనకు కూడా కార్యసిద్ధిని కల్గించదలచి నిన్ను నీవే అంతం చేసికొని ఉండేవాడవు. ఆవిధంగా చేయకుండా ఆమెను వధించి, నిన్ను అనుగ్రహించడం, నిన్ను విడిస్తే నిలువలేని భక్తులపట్ల నీకు ఉండే చాలా గాఢమైన పక్షపాతం వల్ల కదా ! -అని పల్కుతున్నారు.

9. అన్ఱతు కణ్ణిఴాత ఆయ్చ్చి యునక్కిరఙ్గి,
నిన్ఱ ముళై తన్న ఇన్నీర్మైక్కు,- అన్ఱు
వరన్ ముఱైయాల్ నీ యళన్ద మాకడల్శూழ్ ఞాలమ్,
పెరు ముఱైయాలెయ్దుమో పేర్త్తు?

అన్ఱు = (పూతన చచ్చి శవంగా పడేటట్లుగా నీవు ఆమె స్తన్యాన్ని తాగి, ఆమెను వధించిన) ఆ కాలంలో, అతు కణ్డు = స్తన్యాన్ని ఇచ్చి ఆమె చచ్చిపడిన భయంకర దృశ్యాన్ని కళ్ళతో చూచి, అఞ్ఞాద = 'స్తన్యాన్ని ఇచ్చే నేనుకూడా చచ్చిపోతానో ఏమో!" అని భయపడని, ఆయ్చ్చి = యశోదాదేవి, నిన్ఱు = ధరించి నిలచి, (ఆ పూతన విషానికి మాఱుగా), ఉనక్కు ఇరఙ్గి ముళై తన్న = నీ విషయంలో ప్రేమను కల్గి, స్తన్యాన్ని ఇచ్చిన, ఇ నీర్మైక్కు = ఈ మహా గుణానికి, అన్ఱు నీ వరన్ ముఱైయాల్ అళన్ద మా కడల్ శూழ్ ఞాలమ్= పూర్వం నీవు గొప్ప దైన స్వస్వామిరూపసంబంధాన్ని పురస్కరించుకొని కొలిచిన, గొప్ప సముద్రంచే చుట్టబడి ఉండే ఈ భూలోకం, పెరు ముఱైయాల్

ఎయ్దుమో = ఇది పెద్దది అని చూచే క్రమంలో సాటివస్తుందా! (ఈ భూమి సమస్తం కూడా యశోదాదేవి మహాగుణానికి సాటిరాదు).

పెరియ వ్యాఖ్య : అవ : ఒన్బతామ్బాట్టు : (అన్టతు) యశోదైప్పిరాట్టియుడైయ స్నేహత్తుక్కుపమాన ముణ్డో? ఎన్గిఱతు.

వ్యాఖ్య : (అన్టతు కణ్డఞ్ఞాత వాయ్చ్చి) అప్పెరియ వ్యసనత్తై క్కణ్డు భయప్పడాత తాయార్. (ఉనక్కిరఙ్గి) ఉన్బక్కలిలే శిథిలైయాయ్. (నిన్ఱిత్యాది) తరైయిలే కాల్పావి ముళై తన్ద స్వభావత్తుక్కు. (వరన్ ముఱైయాల్) ఈశ్వరనాన ప్రాప్తియాలే (నీ యళన్ద ఇత్యాది) నీ యళన్ద పెరియ కడల్ శూழ్న్ద పెరియభూమియానతు పెరుముఱైయాల్ ఎయ్తుమో? అవళుడైయ స్వభావత్తుక్కు ఇన్ద భూమియానతు తిరియట్టు ఇతు పెరియతు, ఇతు పెరియతెన్నుమ్ ముఱైయాలే ఎతిర్క్కుమో? అవళుడైయ స్వభావత్తుక్కు నీ పెరితాక చ్చెయ్తతువుమ్ ఒప్పస్టు- ఎన్గిఱతు.

అరు : ఒన్బతామ్బాట్టు : ఎయ్తుమో- నీర్మైక్కు భూమి సదృశమో ? ఎన్ఱతల్; ఉన్నుడైయ అళన్ద వ్యాపారన్దాన్ ఒక్కుమో?- ఎన్ఱతల్.

ఒన్బతామ్బాట్టు : అప్పిళ్ళై : అవ : పూతనైపడియై అనుసన్ధిత్త నెఞ్ఞుల్ తీర ఇవ్విషయత్తిల్ నిలైనిన్ఱ ప్రేమముడైయ యశోతైప్పిరాట్టియు మొరుత్తియే ! ఎన్ఱ అవళ్ స్నేహత్తై క్కొణ్డాడుకిఱార్.

ఉరై : అన్ఱ - అవళ్ పిణమాయ్ విழుమ్బడి నీ ముళై యుణ్డు ముడిత్త అన్ఱు. అతు- ముళై శూழ్కొడుత్తవళ్ పట్టతు, కణ్డు- నాముమ్ ముడివిల్ శెయ్వదెన్? ఎన్ఱు, అఞ్ఞాత- భయప్పడాత, యశోతైప్పిరాట్టియానవళ్, ఉనక్కు ఎతు విళైయ త్తేడిநీ நிற்றோ? ఎన్నుమ్ వయితెతిచ్చాలే యునక్కు, ఇరఙ్గి- పరిన్దు, నిన్ఱు - తళరాతే తఱైయిలే కాల్ పావుమ్బడి తరిత్తు, ముళై తన్ద- ముళై తన్ద, ఇన్నైక్కు- ఇమ్మహాస్వభావత్తుక్కు, అన్ఱు మహాబలి నీర్ వార్త్తు త్తన్ద అన్ఱు,

పరన్- నీ యుడైయవమ్, ఇవై యుడైమైయుమాకిఱ శ్రేష్ఠమాన, మాల్ - ఉఱువాలే, నీ - రక్షకనాన నీ, అళన్ద - అన్యాభిమానత్తాల్ వన్ద అழల్ మాఱుమ్బడి కుళిర త్తిరువడికళాలే స్పర్శిత్తు అళన్దుకొణ్డ, మా- పెరియ, కడల్ - కడలాలే శూழ్ప్పట్ట, శాలమ్ - భూమి యానతు, పేర్త్తు- మఱుత్తు ప్పార్క్కుమిడత్తిల్, ఇతిల్ ఇతు పెరియ తెన్ఱ పెరుక్క ప్పార్క్కుమ్, ముఱైయాల్- శ్రమత్తాల్, ఎయ్దు - అతుపుమ్ పెరియ శెయల్, ఇతుపుమ్ పెరియ శెయల్, అన్ద స్వభావత్తుక్కతు ఒప్పాక ప్పోరుమో? ఎన్టపడి.

9. అవ : పూతనకు గల, మోసంతో కూడిన ప్రేమను (భక్తిని) గూర్చి తలచిన తమకు కల్గిన మానసిక క్లేశం తీరేటట్లు, ఆழ్వార్లు, శ్రీకృష్ణునిపట్ల స్థిరమైన, యథార్థమైన ప్రేమను కల యశోదాదేవికి సాటి ఉన్నారా?- అని పల్కి, ఆమె ప్రేమను ఇందులో ఆழ్వార్లు శ్లాఘిస్తున్నారు.

వ్యాఖ్య : (అన్ఱు) - నీవు పాలను తాగిన వెంటనే ఆ పూతన శవమై పడిన ఆ సమయంలో-

(అదు కణ్డు) స్తన్యాన్ని ఇచ్చిన ఒకతె (ఒకస్త్రీ పూతన) శవమై పడిన ఆశ్చర్యాన్ని కల్గించే లీలను చూచినా,

(అఞ్ఞాద ఆయ్చ్చి)- "మనం కూడా స్తన్యాన్ని ఇస్తే చనిపోతామేమో? అని భయపడని యశోదాదేవి- అని అర్థం. "ఆమె తన కోసం భయపడకపోవడం మాత్రమేనా ? నీ కోసం భయపడింది కూడా''- అని అంటున్నారు. ఇకపై.

(ఉనక్కు ఇరఙ్గి)- "రక్కసి విషాన్ని ఇచ్చిందే ! కుట్టవానికి ఏమి కీడు వస్తుందో?'' అని భయశంకవల్ల విషానికి పరిహారంగా తన స్తన్యక్షీరాన్ని నీకు ఇచ్చింది.

(నిన్ఱ ముళై తన్ద ఇన్నీర్మైక్కు) - తనకోసం భయపడకుండా, క్లేశపడకుండా, నీకోసం ప్రీతిపడి, స్థిరంగా ఉండి, స్తన్యాన్ని ఇచ్చిన ఆ

మహాగుణానికి నీవు కొలిచిన భూమిని అంతా అయినా సాటి వస్తుందా? సరిపోతుందా ?- అని ఇకపై అన్వయం.

(అన్ను) - ఇతరులకు ఇచ్చి వర్ధిల్లిన చేతిని కల్గిన నీవు వేఱొకని వద్ద నీ వస్తువును (భూమిని) పొందడంకోసం పొట్టి మరుగుజ్జువై నిలచిన అపుడు- అని అర్థం. ఇతరులకు దానజలం పోసి అలవాటు పడిన నీవు, మహాబలి పోసిన దానజలాన్ని ప్రయోజనంగా గ్రహించి నిలచిన ఆ నాడు- అని కూడా అర్థం. నిన్ను ప్రయోజనంగా కోరకుండా, ప్రయోజనాంతరాన్ని కోరిన ఇంద్రుని కోసం నీవు నీ స్వరూపాన్ని కూర్చుకొన్న అపుడు- అని కూడా అర్థం. సహజంగానే ప్రాకృతగుణాలను లేని వాడవై, కల్యాణగుణ సముద్రుడవైన నీయొక్క ఈ మహాగుణం కూడా, ప్రకృతి సంబంధాన్ని కల ఆ తల్లి గుణానికి సాటి రాదు- అని ప్రకృతభావం.

(పరన్ ముత్తైయాల్) - నీవు సొత్తుదారుడవుగా, లోకం సొత్తుగా ఉండే గొప్ప సంబంధంతో- అని అర్థం. యాచించినట్లు అభినయించినా, నీవు చేసిన ఈ కార్యం నీ సంబంధానికి తగినదిగానే ఉన్నది సుమా!- అని పల్కుతున్నారు.

(నీ అళన్ద) - సర్వరక్షకుడవైన నీవు ఇంద్రుడు, మహాబలి తమ సొత్తు అని అభిమానించినందున దీనికి ఏర్పడిన తాపం తీరేటట్లుగా, నీ చల్లని శ్రీచరణంతో తడవి కొలిచిన గ్రహించిన- అని హార్దమైన? అర్థం. "ఇతరులు తమది- అని అభిమానించడం అసత్యం. వాస్తవానికి ఇది నీదే"- అని నీవు నిరూపించావు- అని భావం.

(మాకడల్ శూళ్ శాలమ్) - మహాసముద్రం చేత పరివేష్ఠింపబడిన భూమి- అని అర్థం. మిగిలినవారి అభిమానాగ్నిచే (ఇది నా సొత్తు- అనే దురభిమానాగ్నిచే) తపింపబడి, వాడిన భూమి. స్వామి (సొత్తు దారుని) చల్లని శ్రీచరణస్పర్శ పొందిన తరువాత మాత్రమే చల్లబడి వికసించి, విస్తరించి

"మాకడల్ శూళ్ శాలమ్" అయినది కాబోలు.

(పేర్న్దు పెరు ముత్తైయాల్) - మళ్ళీ మళ్ళీ "ఇది గొప్పదా? లేక, ఇది గొప్పదా ?" అనే క్రమంలో గమనించినా,

(ఎయ్దుమో) - విస్తరించి ఉండే ఈ లోకం అంతా యశోదాదేవి యొక్క ఈ ఒక్క మహాగుణానికి సాటి వస్తుందా ? **"మాకడల్ శూళ్ శాలమ్ అళన్ద ఎయ్దుమో?"** అని అన్వయించి, ఆమె ఆదశలో స్తన్యాన్ని ఇచ్చిన సౌలభ్యానికి, నీవు లోకాన్ని అంతటినీ చల్లగా స్పృశించి, కొలిచిన గొప్పతనం సైతం సాటి వస్తుందా?- అని కూడా అర్థాన్ని చెప్పవచ్చు. నీవు లోకాన్ని కొలిచిన లీల (చేష్టితం) గొప్పదే అయినా, ఈ తల్లి చేసిన ఈ గొప్పపనికి అది కూడా సాటిరాదు- అని భావం. ఇందువల్ల యశోదాదేవికి శ్రీకృష్ణుని పట్ల ఉండే ప్రేమాతిశయాన్ని గూర్చి ఆళ్వార్లు పల్కిన వారయ్యారు.

10. పేర్త్తనై మాశకడమ్ పిళ్ళైయాయ్, మణ్ ఇరన్దు
కాత్తనై పల్లురుమ్ కావలనే!, - ఏత్తియ
నావుడైయేన్ పూవుడైయేన్ నిన్నుళ్ళి నిన్దైయాల్,
కా వడియేన్ పట్ట కడై

కావలనే = సర్వరక్షకా!, పిళ్ళై ఆయ్ = చిన్న బిడ్డవై ఉండి, మా శకడమ్ = అసురావేశాన్ని కల పెద్ద బండిని, పేర్త్తనై = విఱిగి కూలిపోయేటట్లుగా తన్ని తోశావు, మణ్ = భూమిని, (మహాబలిదగ్గరనుండి) యాచించి పొంది, (శ్రీపాదంతో చల్లగా తడవి), పల్ ఉయిరుమ్ = అన్ని ఆత్మలను, కాత్తనై = రక్షించావు, నిన్ = ఈవిధంగా రక్షకుడవైన, నిన్ను, ఉళ్ళి నిన్దైయాల్ = (రక్షకుడు) తలచినందువల్ల, ఏత్తియ నా ఉడైయేన్ = నిన్ను స్తుతించడమే స్వభావంగా కల జిహ్వను కల్గినవాడనై ఉన్నాను, పూ ఉడైయేన్ = (అర్చించడానికి తగిన) పూలను కలవాడనై ఉన్నాను. (అందువల్ల), అడియేన్ = నీకు దాసుడనై ఉండే గొప్ప పదవిని పొందిన నేను, పట్ట = (చాలా కాలంగా మిగిలిన

దైవాలనుగూర్చి) ఆశ్రయించి పొందిన, కడై = నైచ్యాలను, కా = పోగొట్టాలి.

10. పెరియ వ్యాఖ్య : పత్తామ్బాట్టు : (పేర్త్తనై ఇత్యాది) పిళ్ళైయాయిరున్ద పెరియశకడత్తై యుతైత్తాయ్. (మణ్డిరన్దిత్యాది) మహాబలియాలే నోవు పడామే భూమియై యిరున్ద రక్షిత్తాయ్. ఇప్పడి రక్షిక్కైక్కడి ఎన్? ఎన్దాల్? (కావలనే) ఎల్లావ*ణ్ణ*ైయు ముడైయనాకై. (నిన్నుళ్ళి నిన్దమైయాల్ ఏత్తియ నావుడైయేన్ పూవుడైయేన్) ఉన్నై సమాశ్రయణీయనాక ఉడైయేనాకైయాలే ఆశ్రయిక్కుమ్ ద్రవ్యఙ్గళైయుమ్, ఇన్ద్రియఙ్గళైయుమ్ పుష్కలమాక ఉడైయేనావేన్. (అడియేన్ పట్టకడై) ఉన్నుడైయేనా యిరున్దవైత్తు, నాన్ మున్బు దేవతాన్తరఙ్గళై అనువర్తిత్తుప్పట్ట పొల్లాఙ్గు ఇని పడాతపడి కాత్తరుళవేణుమ్.

అప్పిళ్ళై పత్తామ్బాట్టు : అవ : అవనై ప్పోలే ఎనక్కున్బక్కల్ అతిమాత్రప్రావణ్య మిల్లైయే యాకిలుమ్, ప్రావణ్యలేశన్దానాకిలు ముణ్డే! అతువే ప*ణ్ణ*ాశాక అడియే పిడిత్తు, క్కుణ్డ కణ్ణ దేవర్ కాట్చ్చి*య్*ై తలైమడుత్తప్పట్ట ఎన్ తన్మైయిప్పోక్కి రక్షిక్కవేణుమ్ - ఎన్గిఱార్.

ఉరై : పిళ్ళైయాయ్- వళర్త్తిన తొట్టిలిలే కిడక్కుమ్బడియాన శిఱు పిళ్ళైయాయ్ క్కొణ్డు- పెరియ-శకడమ్ - శకడత్తై, పేర్త్తనై - కట్టు*య్*ియుమ్బడి తళ్ళి పుకట్టాయ్, కావలనే ! - సర్వరక్షకనానవనే !, అన్ద రక్ష్యరక్షక సమ్బన్ధత్తై పురస్కరిత్తుక్కొణ్డు వన్దవనాన ఇన్ద ని*య్*ైవై, పరిహరిక్కైక్కాక, మణ్- భూమియై, ఇరున్దు- అర్థిత్తు వాఙ్గిక్కొణ్డు, తిరువడికళాలే, కుళిర స్పర్శిత్తు, పల్లుయిరుమ్ - సకలాత్మాక్కళైయుమ్, కాత్త - రక్షిత్తరుళినాయ్, నిన్- ఇప్పడి రక్షకనాన ఉన్నై, ఉళ్ళి - సర్వసమాశ్రయణీయనుమాయ్ అనుసన్ధిత్తు, నిన్దమైయాల్ - నిత్రైయాలే, ఏత్తియ- తనక్కు త్తానే ఏత్తుకైయాన, నావై, ఉడైయేన్ - ఉడైయేనానేన్, పూ - కాయికమాన అడిమై శెయ్కైక్కు ఉపకరణమాన పుష్పఙ్గళై, ఉడైయేన్ - ఉడైయేనానేన్, అడియేన్ - ఉనక్కు శేషభూతనాకైయాలే వన్ద రాజకులత్తై యుడైయనానవన్, పట్ట - అనాదిలమ్ ఆర్వాచీనమాన దేవతైకళిన్

కాట్చ్చి*య్*ై తలై మడుత్తు ప్పట్ట, కడై- తణ్ణ్మైయై, ఇని వారాతపడి దేవర్ కాత్తరుళవేణుమ్.

10. అవ : ఆ యశోదవలె నీపట్ల నాకు మిక్కిలి ప్రీతి లేకపోయినా, కొంచమయినా ప్రీతి ఉన్నది కదా ! దానినే కారణంగా గ్రహించి నేను పలు జన్మలలో కన్పించిన దైవాల అందఱి కాళ్ళపైపడి శిరసు తాకించిన నీచకృత్యాలను పోగొట్టి, నన్ను రక్షించాలి- అని పల్కుతున్నారు.

వ్యాఖ్య : **(కావలనే!)** నీవు సర్వరక్షకుడవు- అనే విషయాన్ని నీ ఒక్కొక్క చేష్టితం నిరూపిస్తున్నది కదా ! దానిని మఱుగుపరచడం నీవల్ల కాదుకదా !

(పిళ్ళైయాయ్) - నిన్ను నీవు మఱుగుపరచుకొని, పరుండిన తొట్టిలోనే శయనించి ఉండే రీతిలోని చిన్న బాలుడవుగా అయినావు. అపుడు కూడా నీచే నీ సర్వరక్షకత్వాన్ని మఱుగుపరచుకోవడం సాధ్యమైనదా?

(పేర్త్తనై మాశకడమ్) - "స్తన్యాన్ని ఇవ్వడం- అంటే- పాలను ఇవ్వడం- ఆలస్యమైనది" అని కోపించిన నీవు కాలితో తన్నిన తావుతో మహాబలాన్ని కల శకటాసురుడు సంధిబంధాలన్నీ వీడి కింద పడ్డాడు.

(కావలనే !) - దీనికి కారణం - సహజంగానే నీ రక్షకత్వాన్నే స్వరూపం కలవాడవై ఉండడం కదా ! ఈ ఒక్క చేష్టితమేనా, నీవు చేసినది?

(మణ్ణిరన్దు) -ఎటువంటి కార్యాన్ని చేశావు? నీదైన భూమిని కదా, నీవు యాచించి పొందావు. ఎందుకోసం ఈ విధంగా చేశావు? అని అంటే,

(కాత్తనై వల్లుయిరుమ్) - అందఱు ప్రాణులు నీచే రక్షింపబడవసినవారుగా, నీవు వారిని రక్షించేవాడవుగా అయినందువల్ల కదా, నీవు ఈ చేష్టితాన్ని చేశావు. తాను కోల్పోయిన భూమిని తిరిగి పొందడంకోసం ఇంద్రుడు నిన్ను అర్థించాడు. మహాబలి కూడా నీవద్ద భక్తిని కలవాడై ఉన్నాడు. అందుచేత, ఈ ఇద్దఱికి హాని కలుగని రీతిలో రక్షించాలని తలచి, సకల ఫల

ప్రదుడవైన నీ స్వరూపాన్నిసైతం నీవు మార్చుకొని, మహాబలిదగ్గర నీకే చెందిన భూమిని భిక్షగా గ్రహించి, అందఱిని రక్షించావు కదా !

(కాత్తై పల్లుయిరుమ్) - అసురుడైన మహాబలిచే బాధను పొందకుండా ఉండే రీతిలో ప్రాణులను రక్షించావు - అని కూడా భావం.

(పల్లుయిరుమ్ కాత్తై) - ఈ నెపంతో, నిద్రించే బిడ్డను దగ్గరకు చేర్చుకొనే తల్లివలె, నీవు జీవులనందఱిని నీ చరణంతో చల్లగా స్పృశించి రక్షించావు కదా !

(కావలనే!) దీనినంతటిని చేయడానికి కారణం నీవు సర్వరక్షకుడవై ఉండడమే కదా !

(నిన్ ఉళ్ళి నిన్రైయాల్) - ఈ విధంగా అందఱిని రక్షించే నీవే అందఱిచే పొందబడదగిన వాడవు- అని అనుసంధించినందున,

(ఏత్తియ నావుడైయేన్) - నాకంటే ముందడుగు వేసి, తానే నిన్ను స్తుతించే జిహ్వాను కలవాడను అయ్యాను, నేను.

(పూవుడైయేన్) - కాయమనబడే దేహంతో కైంకర్యం (దాస్యం) చేయదగిన రీతిలో పూలు మొదలైన సాధనద్రవ్యాలను కలవాడనయ్యాను. **"ఉళ్ళి", "ఏత్తియనా", "పూవుడైయేన్"** అని అన్నందున మనోవాక్కాయాలు మూడు భగవద్విషయంలో ఆసక్తం కావడం తెలుపబడింది.

(అడియేన్ పట్ట కడై కా) - దాసుడనైన నేను చిరకాలంగా నైచ్యాలనుండి నన్ను రక్షించాలి.

(అడియేన్) - నీకు శేషమై ఉండడం అనే గొప్పతనాన్ని కల్గిన నేను.

(పట్ట కడై) - అనాదికాలంగా నీకంటే తక్కువవారైన దైవాల పాదాలపై నా శిరస్సును మోపి, నమస్కరించి, నేను పడిన దుర్గతిని, నైచ్యాన్ని- అని

అర్థం. **"కడై"** అనే పదం నైచ్యాన్ని తెల్పుతుంది. తరువాత పాశురంలో **"అమరర్ కళల్ తొళుదు నాళుమ్ ఇడైనిట్ట ఇన్బత్తురావర్"** అనే దేవతాంతరభజనంలోని నైచ్యాన్ని అనుసంధించినందున ఇక్కడ ఆ నైచ్యం **"కడై"** అని చెప్పబడుతున్నది- అని గ్రహించడమే యుక్తం.

(కా) - చక్రవర్తిని ఆశ్రయించినవాడు అతని సేవకునకు నమస్కరించాలా? అదే విధంగా, నీకు శేషమైన రాజకులమాహాత్మ్యాన్ని కల నేను, నీ సేవకులనదగిన అన్యదైవాలను ముందు జన్మలలో కొలిచి పడిన నైచ్యాలన్నిటినీ ఇంకా నేను పడని రీతిలో సర్వరక్షకుడవైన నీవే కాపాడాలి.

11. కడైనిట్టమరర్ కళల్ తొళుతు, నాళుమ్
ఇడైనిట్ట విన్బత్తురావర్-, పుడై నిట్ట
నీరోత మేని నెడుమాలే!, నిన్నడియై
యారోతవల్లావర్

(సంపారులు) అమరర్ కడై నిట్ట = అన్యదేవతల వాకిళ్ళను ఆశ్రయించి ఉండి, నాళుమ్ = ప్రతిదినం, కళల్ తొళుదు = వారి కాలిలో పడి (గొప్ప ఆనందాన్ని పొందకుండా), ఇడై నిట్ట ఇన్బత్తర్ అవర్ = మధ్యలో లభించే (స్వర్గాన్ని) సుఖాన్ని పొంది తృప్తిపడతారు, పుడై నిట్ట నీర్ ఓద మేని నెడు మాలే = (ఈలోకాన్ని) చుట్టి ఉండే సముద్రంవంటి తిరుమేనిని కల సర్వేశ్వరా!, నిన్ అడియై = నీ శ్రీచరణాలను, ఓద వల్లార్ అవర్ ఆర్ = భావించగల గొప్పతనాన్ని కలవారు ఎవరైనా ఉన్నారా!, (ఎవరూ లేరు)

11. పెరియ వ్యాఖ్య : అవ : పతినోరామ్బాట్టు : (కడైనిట్టమరర్) దేవతాన్తరజ్ఞళై అనువర్తిత్తు ప్పట్ట అనర్థత్తై ప్పరిహరి- ఎన్న; ఇప్పడి శెయ్వారుణ్డో ? ఎన్నిల్; అవరిప్పడి శెయ్తన్తో అనర్థప్పడుకిఱార్.

వ్యాఖ్య : (కడై ఇత్యాది) దేవతాన్తరజ్ఞళ్ వాశలిలే నిన్ఱు, అవర్కళై నాళ్

తోఱుమ్ తొళుతు మధ్యమపురుషార్థమాన సుఖత్తై పెఱువర్. (పుడై నిన్ఱ ఇత్యాది) ఎఱుగుమ్ పుక్కునిన్ఱ నీరై యుడైత్తాన కడలిన్ నిఱత్తై యుడైయ సర్వేశ్వరనే ! ప్రాప్యమాన ఉన్నుడైయ తిరువడికళై అఱిన్దాశ్రయిక్క వల్లార్ ఆర్?

అరు : పతినోరామ్బాట్టు : (కడై)- కా- కాత్తరుళవేణుమ్.

అప్పిళ్ళై పతినోరామ్బాట్టు : అవ : నాట్టిలుళ్ళార్ క్షుద్రదేవతైకళై ఆశ్రయిత్తు, క్షుద్రఫలత్తై పెఱ్ఱుప్పోమతొళియ, సర్వాధికనాన ఉన్నై అఱిన్దు ఆశ్రయిక్కవల్లార్ ఆర్? ఎన్గిఱార్.

ఉరై : కడై నిన్ఱ - అవ్వోపదేవతైకళిన్ వాశఱ్కళై ప్పఱ్ఱినిన్ఱ, అమరర్ - నమ్మిఱ్కాట్టిల్ శాకక్కడవ బ్రహ్మాదిదేవర్కళుడైయ, కళ్ - కాల్కళై, దురారాధ్యనానవర్కళ్ ఇరజ్గి కార్యమ్ శెయ్యుమళవుమ్, నాళుమ్ - నెడుజ్గాలమ్, తొళుతు- ఆశ్రయిత్తు, అజ్గే వన్దు ఉన్నై అనుభవిత్తల్, ఇజ్గే ఇరున్దున్నై ఆశ్రయిత్తల్ శెయ్కైక్కు యోగ్యతై ఇల్లాతపడి, ఇడై - నడువే, నిన్ఱ - మిడఱు పిడియాయ్నిన్ఱ, ఇన్బత్తరార్- స్వర్గాదిసుఖత్తై పెఱ్ఱనుభవిక్క పెఱువర్, పుడై నిన్ఱ - శుఱ్ఱుమ్ శూళ్న్దు నీర్ - జలసమృద్ధియై యుడైయ, ఓతమ్ - కడల్పోలే శ్రమహారమాన, మేని- తిరుమేని యుడైయ, నెడుమాలే! - అపరిచ్ఛేద్యవైభవనానవనే !, నిన్ - ఇప్పడి సర్వాధికనాన ఉన్నుడైయ, అడియై- తిరుడికళై, ఓతవల్లారవర్ - స్తోత్రాదికళైప్పణ్ణి యాక్కవల్లవర్, ఆర్?- ఆర్తాన్, అన్తిక్కే, దేవతాన్తరజ్గళిన్ వాశలిలే నిన్ఱు, తిరువడికళై త్తొళుదు ఉన్నై ప్రయోజనమాక క్కొళ్ళాతే, ప్రయోజనాన్తరజ్గళై క్కైణ్డుపోవర్- ఎన్ఱుమామ్.

11. అవ : అనాదికాలంగానేను దేవతాంతరాలను ఆశ్రయించి పడిన నైచ్యాన్ని ఇకపై పడని రీతిలో కాపాడాలి - అని ఆళ్వార్లు గడచిన పాశురంలో అనగానే, "చక్రవర్తి అయిన నేనుండగా, నా దాసులను (సేవకులను) ఆశ్రయించి అనర్థాన్ని పొందేవారుంటారా?" అని భగవంతుడు భావించగా, "లోకంలో పలువురు

క్షుద్రదైవాలను ఆశ్రయించి, క్షుద్ర ఫలాలను పొందుతున్నారే తప్ప, నీ శ్రీచరణాలనే ప్రాప్యంగా గ్రహించి, నిన్ను ఆశ్రయించేవారు చాలా కొద్దిమందే కదా" - అని పల్కుతున్నారు.

వ్యాఖ్య : **(కడై నిన్ఱ)**- ఆ యా దైవాలు నివసించే గృహాల వాకిళ్ళలో నిలచి- అని అర్థం. కడై- వాకిలి

(అమరర్) - మనకంటే కొన్ని దినాలు అధికంగా జీవించే వారైనందున **"అమరర్"** మరణం లేని వారు- అనే పేరును పొందారు, వీరు. **"న బ్రహ్మా నేశానః"** (సృష్టి ఆరంభంలో బ్రహ్మ లేడు, ఈశ్వరుడు లేడు) అని వారుకూడా ఒక సమయంలో నశించేవారే- అని శ్రుతి పల్కినదానిని తెలియలేక, "వీరు ఎప్పటికీ చావకుండా నిలచి ఉండే వారు" అని భావిస్తున్నాడు, ఇతడు.

(అమరర్కళ్ తొళుదు) - ఆ దేవతలలో ఒకరిని తరువాత ఇంకొక దేవతను వరుసగా కొలుస్తూ తిరుగుతున్నాడు, ఇతడు. సర్వేశ్వరునివలె సకలఫలప్రదులా ? (కాదుకదా) అందుచేత ఒక్కొక్కరి దగ్గరి ఒక్కొక్క క్షుద్రఫలాన్ని పొందడంకోసం కన్పించిన దైవాలను అందఱిని కొలిచి తిరుగుతున్నాడు, ఇతడు.

(నాళుమ్ తొళుదు) ఆ దైవాలు కూడా "నీ పుత్రుని చంపి పెట్టు, మేకను చంపి పెట్టు", "కోడిని చంపి పెట్టు" అని అనేవారై, ఆరాధనకు దుర్లభులుగా ఉంటారు. అందువల్ల వారు దయ చూపి అనుగ్రహించే వరకు చిరకాలం ఇతడు వారిని కాళ్ళకు కొలుస్తూ తిరుగుతాడు. **"పత్రం పుష్పం ఫలం తోయమ్"** (గీత-9-26) అనే రీతిలో ఒక పత్రాన్ని కాని, పూవును కాని, పండును కాని, జలాన్ని కాని సమర్పించినా చాలు- అని అనే సర్వేశ్వరునివంటివారు- కారు! ఈ విధంగా పడరాని పాట్లను పడి, పొందబోయే ఫలాలు ఎటువంటివి? అని అంటే,

(ఇడైనిన్ర ఇన్బత్తురావర్) - ఇక్కడా లేకుండా, అక్కడా లేకుండా, త్రిశంకుస్వర్గం వలె కాళ్ళను బంధంలా ఉండే మధ్యలో కలిగే అత్యల్ప సుఖాన్ని పొందుతారు. నిత్యముక్తులవలె పరమపదానికి వచ్చి నిన్ను అనుభవించబోయేది కూడా లేదు. మావంటివారివలె ఇక్కడే ఉండి, నిన్ను ఆశ్రయించి, శీఘ్రంగా మోక్షసుఖాన్ని పొందబోయే స్థితిలోను లేదు. అహంకారులు కూడి ఉండే చోటు అయినందున, చిరకాలం నిలచి ఉండే చోటు అయినందున **"కడిక్కమల త్తుళ్ళిరున్దుమ్ కాణ్కిలాన్ కణ్ణణ్ అడి క్కమలన్దన్నై అయన్"** (పరిమళ భరితమైన నాభీపద్మంలో ఉండే బ్రహ్మకూడా భగవంతుని శ్రీచరణాలను దర్శించలేడు) (ముదల్ తిరు- 55), "బ్రహ్మయై కోల్పోవడమో" అనే విధంగా నిన్ను ఆశ్రయించి ఉజ్జీవించడానికి మార్గం లేని రీతిలో కంఠంలో గడ్డ (అవరోధం)గా ఉండే స్వర్గం మొదలైన మధ్యమసుఖాన్ని పొంది అనుభవిస్తున్నారు. ఇదేమి అజ్ఞానం !

ఇటువంటి జ్ఞానం లేని కార్యాన్ని చేస్తారు. ఎందుకు? అని అంటే, నీ గొప్పతనాన్ని తెలియలేకపోవడమే- అని ఇకపై పల్కుతున్నారు.

(పుడై నిన్ర నీరోదమేని) -(భూమిని) చుట్టి ఉండే నీటి ప్రవాహాన్ని కల సముద్రం వలె, దర్శించేవారి శ్రమను తీర్చే తిరుమేనిని కలవాడు- అని భగవానుని దివ్యమంగళవిగ్రహ వైభవాన్ని ఇది తెల్పుతున్నది. విగ్రహవైభవం మాత్రమేనా ? అంటే,

(నెడుమాలే!)- పరిచ్ఛేదించడానికి సాధ్యం కాని వైభవాన్ని కల దివ్యాత్మస్వరూపాన్ని కలవాడా !

(నిన్ అడిమై ఓదవల్లార్ ఆర్?) - ఈ విధంగా అందఱి కంటే గొప్ప(పెద్ద) వాడవైన నీ శ్రీచరణాలనే పరమప్రాప్యంగా తెలిసి, స్తుతి మొదలైనవానిని చేసి, ఆశ్రయించగల్గిన గొప్పతనాన్ని కలవారు ఈ లోకంలో ఎవరున్నారు? లోకంలో

ఇంచు మించుగా అన్యదైవాలను ఆశ్రయించి, నీచఫలాలను పొందేవారే మిక్కిలిగా ఉన్నారు. భగవానుని ఆశ్రయించేవారిలోకూడా చాలామంది అతనిని ఉపాయంగా, ఉపేయంగా భావించడం లేదు. అతనినే ఉపాయంగా ఆశ్రయించి, అతని శ్రీచరణాలలో కైంకర్యం చేయగోరేవారు చాలా కొద్దిమందే- అని భావం. **"వాసుదేవ స్సర్వ మితి స మహాత్మా సుదుర్లభః"** (గీత-7-19) **"ఉణ్ణుమ్ శోఱు పరుకు నీర్ తిన్నుమ్ వెన్ఱ్ఱిలైయు మెల్లామ్ కణ్ణన్"** -(భుజించే ఆహారం, తాగే నీరు, ఆస్వాదించే భోగ్యపదార్థాలు అన్నీ శ్రీకృష్ణుడే- అని తలచేవాడే మహాత్ముడు. అతడు దుర్లభుడు.) అని అన్నాడు కదా, సర్వేశ్వరుడు.

ఈ పాశురంలో ముందు రెండు పాదాలకు వేఱు రీతిలో కూడా అర్థాన్ని గ్రహించవచ్చు.

(అమరర్) - బ్రహ్మ, రుద్రుడు మొదలైన దేవతలు.

(కడై నిన్ఱు) - నీ కోవెల వాకిళ్ళను ఆశ్రయించి ఉండి,

(కళల్ తొళుదు) - నీ శ్రీచరణాలను కొలిచి,

(నాళుమ్ ఇడైనిన్ర ఇన్బత్తురావర్) - నిన్నే ప్రయోజనంగా గ్రహించకుండా, ఎల్లప్పుడు బ్రహ్మపదవి, రుద్రపదవి, ఇంద్రపదవి మొదలైన మధ్యమపురుషార్థాలనే పొంది, తిరిగి వెళ్ళి పోతున్నారు. కల్పవృక్షం దగ్గర కోపీనాన్ని బిచ్చమెత్తినట్టు ఇదేమి అజ్ఞానకార్యం ! - అని గర్హిస్తున్నారు. **"నిన్నై విణ్ణోర్ తాళ్నిలమ్ తోయ్న్దు తొళువర్ నిన్ మూర్త్తి పల్ కూన్ఱిల్ ఒన్ఱుమ్ కాణలుమ్ ఆఙ్గే ఎన్ఱే వైకల్ మాలైయుమ్ కాలైయుమే"** (తిరువిరు-92) అని అన్నారుకదా, నమ్మాళ్వార్లు. **"నిన్నడియై యారోదవల్లార్?"** అనేది **"నిన్ మూర్త్తి వల్కూన్ఱిల్ ఒన్ఱుమ్ కాణలుమ్ ఆఙ్గే ఎన్ఱే"** అని వివరించారు.

12. **అవరివరెన్ఱిల్లై అరవణైయాన్ పాతమ్,**
ఎవర్ వణఙ్గి యేత్తాతా రెణ్ణిల్-, పవరుమ్

శెళ్ళుజ్గతిరో నొణ్మలరోన్ కణ్ణుతలో నన్దే,
తొళ్ళుస్దకైయార్ నాళుమ్ తొడర్స్దు

ఎణ్ణిల్ = (భగవానుని సేవించి, ఉజ్జీవించేవారు ఎవరు? అని) లెక్కించినపుడు, అవర్ అవర్ ఎస్ట ఇల్లై = వీరే ఆశ్రయించేవారు, వీరు ఆశ్రయించనివారు- అనే భేదం లేదు, అరవు అణైయాన్ పాదమ్ = ఆదిశేషశయనుడైన ఆ స్వామి శ్రీపాదాలను, వణజ్గి = నమస్కరించి, ఏత్తాదార్ = స్తుతించనివారు, ఎవర్ = ఎవరు? (ఎవరూ లేరు), పవరుమ్ శెళ్ళుమ్ కతిరోన్ = విస్తరించిన, అందమైన వేయి కిరణాలను కల సూర్యుడు, ఒణ్ మలరోన్ = అందమైన తిరునాభీకమలాన్ని జన్మస్థానంగా కల బ్రహ్మ, కణ్ నుదలోన్ = ఫాలనేత్రుడైన రుద్రుడు- అనే దేవతలంతా, నాళుమ్= ప్రతిదినం, తొడర్స్దు తొళ్ళుమ్ తకైయార్ అన్దే = ఆ స్వామి వేంచేసి ఉండే స్థానాన్ని వెదకి, అతనిని నమస్కరించే స్వభావాన్ని కలవారుకదా!

పెరియ వ్యాఖ్య : అవ : పన్నిరణ్డామ్బాట్టు : (అవరివర్) శిఱియార్ పెరియార్ ఎన్నాతే సర్వేశ్వరన్ తిరువడికళై ఆశ్రయియాతార్ ఎవర్.

వ్యాఖ్య : (అవరిత్యాది) ఎల్లారుమ్ అవనైయే ఆశ్రయిక్కిఱతో? ఎన్నిల్, ప్రసిద్ధరాన బ్రహ్మాదికళుమ్ అవనై తొళ్ళుమ్ స్వభారాయన్ఱో, ఇరుక్కిఱతు. (ఎణ్ణిలిత్యాది) పరస్దు అళ్ళకియతాన కిరణజ్గళై యుడైయ ఆదిత్యనుమ్, బ్రహ్మావుమ్, లలాటనేత్రనుమ్. (నాళుమ్ తొడర్స్దు తొళ్ళుస్తకైయార్) తొళ్ళుమ్ స్వభావత్తై యుడైయరావర్.

అరు : పన్నిరణ్డామ్బాట్టు : శఱ్ఱై పణ్ణుకైక్కాక పదోపాదానమ్ పణ్ణుకిఱార్ (అవరిత్యాది). ఇతిన్ మేలే శఱ్ఱైక్కు ఉత్తరమాయ్ మేలుక్కు అవతారికైయుమాక అరుళిచ్చెయ్కిఱార్ (ప్రసిద్ధరాన ఇత్యాది).

అప్పిళ్ళై పన్నిరణ్డామ్బాట్టు : అవ : అనాల్ అన్దదేవతైకళై ఆశ్రయిక్కవొణ్ణాతో!,

అవర్కళై క్షేమఅతెన్? ఎన్నిల్, అవర్కళ్ తాజ్గళుమ్ తన్దామ్ అభిమతమ్ పెరుకైక్కు అవనై ఆశ్రయియానిన్ఱ పిన్బు, నమక్కు మవనై ఆశ్రయిక్కైయున్ఱో, వడుప్పతు- ఎన్గిఱార్.

ఉరై : అవర్ - ఆశ్రయణీయరాన అన్ద దేవర్కళ్, ఇవర్ - అవర్కళై ఆశ్రయిక్కిఱ మనుష్యర్కళ్, ఎస్ట -ఎస్టు, ఇల్లై -ఒరు వాశి యిల్లై, అరవు - తిరువనన్దాళ్వానై అణైయాన్ - పడుక్కైయాక ఉడైయ సర్వాధికనుడైయ, పాశమ్ - తిరువడి, వణజ్గి - తలైయాలే వణజ్గి, ఏత్తాతార్ ఎవర్ - వాయాలే యేత్తి ఎవర్తాన్ ఆశ్రయియాతవర్కళ్, ఎణ్ణిల్ - ఆరాయ్స్దు పార్క్కుమళవిల్, పవరుమ్ - పరమ్బిన, శెళ్ళుమ్ -శెయ్య, (అళ్ళకియ) రోన్ - కిరణజ్గళై యుడైయనాన ఆదిత్యనుమ్, ఒణ్ -అళ్ళకియ, నుణ్ - తిరునాభీకమలత్తై ఇరుప్పిడమాక ఉడైయ బ్రహ్మావుమ్, కణ్ణుతలోన్ అన్దే- లలాటనేత్రనాన రుద్రనుమాకిఱ, నాట్టుక్కు ఆశ్రయణీయరాక ప్రసిద్ధరాన ఇవర్కళన్ఱో, నాళుమ్ - దినన్దోఱుమ్, తొళ్ళుమ్ - అవన్ పుక్కవిడమ్ పుక్కు పిన్బు నిన్ఱు ఆశ్రయిక్కైయే, యార్ - స్వభావమాక ఉడైయరాయిరుక్కిఱార్కళ్.

12. అవ : అన్యదైవాలను ఆశ్రయించేవారు. అజ్ఞానులు- అని గడచిన పాశురంలో అన్నారు. దీనికేమి కారణం? అంటే, వీరిచే ఆశ్రయింపబడే ఆ దైవాలు కూడా తమ అభీష్టాలను పొందడానికి సర్వేశ్వరునే ఆశ్రయించినందున, మేము కూడా ఆ స్వామిని ఆశ్రయించడమే కదా తగినది- అని ఈ పాశురంలో బదులు పల్కుతున్నారు.

వ్యాఖ్య : (అవరివర్ ఎణ్ణిలై) - ఉన్నతులు, అధములు- అనే తేడా ఏమీ లేదు. ఇతరులచే ఆశ్రయింపబడడమనే ఔన్నత్యాన్ని కల దేవతలుకూడా ఇతనిని ఆశ్రయిస్తున్నారు.

(అరవణైయాన్ పాదమ్ ఎవర్ వణజ్గి ఏత్తాదార్) - ఆదిశేషుని పర్యంకంగా కల్గిన సర్వేశ్వరుని శ్రీచరణాలను శిరస్సుతో నమస్కరించి, నోటితో స్తుతించి,

అతనిని ఆశ్రయించనివారు ఎవరున్నారు? దేవతలకు నాయకులు- అని ప్రసిద్ధులైన బ్రహ్మరుద్రాదులు కూడా ఇతనిని ఆశ్రయించేవారే- అని చూపడం ద్వారా పూర్వం పల్కినదానిని ఇకపై వివరిస్తున్నారు.

(ఎణ్ణిల్) అ ఇతనిని కొలిచే ఉన్నతులు ఎవరు ? అని లెక్కించి చూస్తే,

(పలరుమ్ శెల్వుఞ్చుతిరోన్) - అంతటా వ్యాపించి ఉండే అందమైన కిరణాలను కలవాడైన ఆదిత్యుడు కూడా -అని భావం. సూర్యనమస్కారాదులలో పలువురి నమస్కారానికి విషయమై ఉండేవాడు కదా, ఇతడు (భగవంతుడు) **"ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్"** అని ఆరోగ్యాన్ని కోరేవాడు ఇతనిని నమస్కరించాలి- అని శాస్త్రవిధి కూడా ఉన్నదికదా !

(ఒణ్మలరోన్) సర్వేశ్వరుని తిరునాభీకమలంనుండి నేరుగా జన్మించినవాడైనందున, రుద్రుడు మొదలైనమిగిలినవారిని అందటిని సృష్టించేవాడైనందున, తనకంటే ఉన్నతమైన దేవతాంతరం లేదనే గొప్పతనం కల్గిన చతుర్ముఖుడుకూడా ఇతనినే కదా కొలుస్తున్నాడు.

(కణ్ణుదలోన్) - చతుర్ముఖునిచే జన్మింపజేయబడిన వాడైనందున, (బ్రహ్మనుండి పుట్టినవాడైనందున) అతని శిరస్సును కూడా కోయగల్గిన శక్తినికలవాడై, పలువురిచే పరమపురుషుని కీర్తింపబడేవాడై, తన భార్య, పిల్లలు మొదలైనవారుకూడా పరమపురుషుడు -అని పామరులచే కీర్తింపబడే గొప్పతనాన్ని కలవాడైన ఫాలాక్షుడైన రుద్రుడు కూడా కొలువడం ఇతనినే కదా ! వీరు ఎపుడైనా ఒకసారి కొలుస్తారా ? అంటే,

(నాళుమ్ తొడర్న్దు తొళుమ్ తకైయార్ అన్రే !)- ఎల్లప్పుడు సర్వేశ్వరుడైన నారాయణుడు ప్రవేశించిన చోట అంతా తాము కూడా వెంబడించి వెళ్ళి, అతనిని ఆశ్రయించడమే సహజంగా కలవారు కదా ! అవతారాలు అన్నిటిలో వీరు అతనిని (భగవంతుని) కొలువడం ఇతిహాస పురాణాదులలోని వేలాది

సందర్భాలలో గమనిస్తాము కదా!

గడచిన పాశురంలో **"నెడుమాలే ! నిన్నడియై యార్ ఓదవల్లార్ అవర్"** అపి పల్కి, ఈ పాశురంలో- **"అరవణైయాన్ పాదమ్ ఎవర్ వణఙ్గి ఏత్తాదార్"** అని పల్కడం పరస్పర విరుద్ధం కదా ! అంటే కాదు. గడచిన పాశురంలో పరమపురుషుని శ్రీచరణాలనే ప్రాప్యంగా గ్రహించి, అతనిని స్తుతించేవారు దుర్లభులు- అని అన్నారు. ఈ పాశురంలో- ఇతర ప్రయోజనాలకోసం బ్రహ్మాది దేవతలతో, మానవులతో తేడా లేకుండా అందఱు అతనిని స్తుతించేవారే- అని అంటున్నారు. అందువల్ల ఏ విరోధం లేదు.

13. తొడరెడుత్త మాల్యానై శూழ్కయముక్కఞ్జి,
పడరెడుత్త పైఙ్గమలమ్ కొణ్డు,- అణ్టిడరడుక్క
ఆழియాన్ పాతమ్ పణిన్దన్టే, వానవర్ కోన్
పాழి త్తానెయ్తి నీ్ఱు ప్పణ్డు

తొడర్ ఎడుత్త మాల్ యానై = కాలి సంకెళ్ళను ఛేదించుకొని తొండంతో పట్టుకొని తిరిగే స్వభావాన్ని కల మదపుటేనుగు, శూழ్ కయమ్ పుక్కు = విశాలంగా ఉండే కొలనులో దిగి, ప్రవేశించి, పడర్ ఎడుత్త పై కమలమ్ కొణ్డు= వికసించి, ఉన్నతంగా ఉండే అందమైన తామరపూలను (భగవానుని శ్రీచరణాలలో సమర్పించడం కోసం) చేతిలో ధరించి, అణ్టి ఇడర్ అడుక్క = ఆ స్థితిలో (మొసలినోటిలో చిక్కుకొని తనను విడిపించుకోలేని) గొప్ప దుఃఖం కలుగగా, అఞ్జి = (వాడిపోవడానికి ముందే ఆ పూలను భగవానుని శ్రీచరణాలలో సమర్పించలేకపోతానో! ఏమో! అని) మనస్సులో భయపడి, ఆழియాన్ పాదమ్ = మొసలిని ఖండించే సాధనం అయిన శ్రీసుదర్శనాన్ని శ్రీహస్తంలో ధరించిన భగవానుని శ్రీచరణాలను, పణిన్దు అన్టే= (శరణు పొంది) నమస్కరించి నందువల్లనే కదా!, తాన్ = ఆ గజేంద్రుడు, పణ్డు = పూర్వకాలంలో, వానవర్ కోన్ పాழి = నిత్యసూరినాథుని వాసస్థానం అయిన పరమపదాన్ని, ఎయ్

తిన్ఱు= పొందింది.

13. పెరియ వ్యాఖ్య : అవ : పతిన్ మూన్తామ్బాట్టు : **(తొడరెడుత్త మాల్)** విలక్షణాధికారమాకిల్ కిడైయాతో? ఎన్నిల్, ఓర్ యానైక్కన్ఱో ఎళితాయ్ త్తోన్ఱుకిఱతు.

వ్యాఖ్య : **(తొడరిత్యాది)** వల్లియై ముఱిత్తు క్కైయిల్కొణ్ణ అనై, మతిత్తిరున్దుళ్ళ ఆనై. **(శూழ్కయమ్బుక్కు)** పరన్ద పొయ్కైయిలే పుక్కు. **(ఇడరడుక్క అఞ్జి)** ముతలైయాల్ వన్ద ఇడరుక్కు భయప్పట్టు. **(పడరెడుత్త పైఙ్గమలఙ్కొణ్డు)** పడర్ న్దోజ్గి క్కుళిర్న్ద తామరైప్పూవై క్కొణ్డు. **(ఆழ్ది యానిత్యాది)** సర్వేశ్వరనుడైయ తిరువడికళిలే విழున్దన్ఱో, నిత్యసూరికళోడే కూడి యిరుక్కిఱవనుడైయ పడుక్కైయిలే ఏఱుపెన్ఱిరున్తతు.

అరు : పతిన్ మూన్తామ్బాట్టు - పుళ్ళూర్న్దు. తోన్ఱిన్ఱు ఎన్ఱపడి. వల్లి- విలఙ్గు. పాழ్ది- పడుక్కై- "ఇడరడుక్క" ఎన్ఱపోతు ఇడర్ కిట్ట- ఎన్ఱపడి.

అప్పిళ్ళై పతిమూన్తామ్బాట్టు : అవ : ఇప్పడి పెరియార్ ఆశ్రయిక్కిఱవళవన్దిక్కే జన్మవృత్తాదికళై నిన్ఱవర్కళుక్కుమ్ కూచ్చమఱ చ్చెన్ఱు ఆశ్రయిత్తు ఉజ్జీవిక్కలామ్- ఎన్గిఱార్.

ఉరై : తొడర్ - ఇట్ట విలఙ్గై, ఎడుత్త - ఒడిత్తుక్కైయిలే కొణ్డు ప్పైరమాక త్తిరికిఱ, యానై - మత్తగజమానతు, శూழ్- తన్నాల్ కరైకాణ వొణ్ణాత పరప్పై యుడైత్తాన, కయమ్ -పొయ్క్కైయిలే, పుక్కు - అత్యభినివిష్టమాయ్ చ్చెన్ఱు పుక్కు, పడర్ - వికసితమాయ్, ఎడుత్త- ఓజ్గి యిరున్దుళ్ళ, పై -అழகియ, కమలమ్ - తామరైప్పూవై, సాదరమాక ప్పిడిత్తుక్కొణ్డు, అన్ఱు - అద్దశైయిలే, ఇడర్ - ముతలైయిన్ వాయ్ అకప్పట్టు, త్తన్నాలుమ్, పిఱరాలుమ్ పరిహరిక్కవొణ్ణాత పడియాన దుఃఖమ్, అనై - ప్రస్తుతమాక, అఞ్జి - పతటి, పూచ్చెవ్వి అழివతుక్కు మున్నే తిరువడికళిలే పరిమాఱ పెఱుకిఱిలోమ్-

ఎన్ఱ భయప్పట్టు, అழியాన్ - ముతలైయై త్తుణిక్కైక్కు పరికరమాన తిరువాழியై యుడైయనాన సర్వేశ్వరనుడైయ, పాతమ్ - తిరువడికళై, పడి - ఆశ్రయిత్తన్ఱో, పణ్డు - మున్బెరునాళిలే, వానవర్కోన్ - "అయర్వఱుమమరర్ కతిపతి" యానవనుడైయ, పాழ்ది తాన్ - పరమపదమాకిఱ స్థానమ్ తన్నై, ఎయ్తిన్ఱిరున్ద - ఎయ్త్తతు, ఆనపిన్బు, అవనై ఆశ్రయిక్కుమిడత్తిల్, ఇన్ఱ ఆర్ ఆవర్, ఇన్ఱ ఆర్ ఆకార్ ఎన్ఱుమ్ నియతియిలై- యెన్ఱ కరుత్తు.

13. అవ : జ్ఞానశక్తులలో గొప్పవారైన బ్రహ్మరుద్రాదులకే మాత్రమే ఇతనిని ఆశ్రయించడం సాధ్యమా? అంటే, ఆ విధంగా కాదు. జన్మం, వృత్తం, జ్ఞానం మొదలైనవానిలో కొఱత కల తిరుక్కులు సైతం ఏ సందేహం లేకుండా వెళ్ళి ఇతనిని ఆశ్రయించవచ్చు. వారికి కూడా ఇతడు సులభుడై ఉన్నాడు- అని పల్కుతున్నారు.

వ్యాఖ్య : **(తొడరెడుత్త యానై)** - కాలికి వేసిన సంకెళ్ళను తెంచుకొని, చేతిలో (తొండంతో) పట్టుకొని తిరిగే స్వభావాన్ని కల ఏనుగు- అని తెలుపడంద్వారా దీని (గజేంద్రుని) అణకువలోని లోపం తెలుపబడింది.

(మాల్యానై) - మదం ఎక్కి మోహాన్ని పొందిన ఏనుగు-అని అర్థం. **"మాల్"** - వ్యామోహమని అర్థం. దీనిద్వారా ఈ ఏనుగుకు ఉండే జ్ఞానలోపం తెలుపబడింది. ఏనుగుకు ఈ రెండు స్వభావం కనుక ప్రస్తావిస్తున్నారు.

(శూழ்కయమ్ పుక్కు) - తనకు చూడడానికి సాధ్యం కాని విస్తృతిని కల్గిన సరస్సులో, చాలా ఆశతో ప్రవేశించి (దిగి)- అని అర్థం. ఆశ దేనికోసం ? అంటే,

(పడర్ ఎడుత్త పైఙ్గమలమ్ కొణ్డు) - వికసించి, ఎత్తుగా ఉండే చల్లని అందమైన తామరపూలను కోయడంకోనమే- అని దీనిద్వారా తెలుపబడుతున్నది. పూర్వజన్మలో భగవద్భక్తిని మిక్కిలిగా కల్గి ఉండి, శాప

వశం చేత సహజంగా మారిన ప్రభువు కదా, ఇతడు. ఈ జన్మలో కూడా విష్ణుభక్తి అనువర్తించినందున పరమపురుషునకు పూలను కోసి సమర్పించాలని కదా ఇతడు (ఏనుగు) ఈ సరస్సులో దిగాడు.

(కొణ్డు) - సర్వేశ్వరుని ఆరాధనకోసం కోసినవి కనుక చాలా ప్రేమతో తొండంతో ఆ తామరపూవులను గ్రహించి నిలచింది.

(అన్ద)- "గజ ఆకర్షతే తీరే. గ్రహ ఆకర్షతే జలే" (ఏనుగు తీరానికి లాగుతున్నది. మొసలి నోటిలోకి లాగుతున్నది) (విష్ణుధర్మమ్- 69-46) అని గజం తీరం వైపు, మొసలి నీటివైపు చిరకాలం లాగుతున్నందున, మొసలికి నీరు తన స్థానం అయినందున, గజానికి స్వస్థానం కానందున తాను ఆశించినది (కైంకర్యం) లభించనందున, ఆహారం లేనందున, గజేంద్రుడు తన బలం అంతా పోగొట్టుకొన్న ఆ సమయంలో- అని భావం.

(ఇడర్ అడుక్క అఞ్జి) - తాను మొసలి నోటిలో చిక్కుకొని, **"పరమాపదమ్"** (విష్ణుధర్మమ్) అనే రీతిలో తనకు ఇతరులకు తీర్చుకోవడానికి సాధ్యం కాని క్లేశం ఏర్పడగా ఆక్రందించి.

(అఞ్జి) -"తన ప్రాణం పోతున్నదే !" అని భయపడలేదు. "ఈ తామరపూవు వాడిపోవడానికి ముందే స్వామి శ్రీచరణాలలో సమర్పించ లేకపోతానో ఏమో !- అని కదా భయపడ్డాడు. **"నాహం కళేబరస్యాస్య త్రాణార్థం మధుసూదన !, కరస్థకమలానేవ పాదయో ర్నిపతుం తవ"** (మధుసూదనా!) ఈ శరీరాన్ని కాపాడుకోవడంకోసం నేను ప్రార్థించడం లేదు. కేవలం, నాచేతిలోని తామరపూలను నీ శ్రీచరణాలలో సమర్పించడంకోసమే ఆక్రందిస్తున్నాను) అని అన్నాడు కదా ! ఆ దుఃఖం తీరడంకోసం చేసిన కృత్యం ఇకపై తెలుపబడుతున్నది.

(ఆళ్వియాన్ పాదమ్ పణిన్దన్దే) -భక్తుల దుఃఖాలను తీర్చడంకోసమే సదా,

చేతిలో పరిభ్రమించే సుదర్శనాన్ని కలవాడై ఉండే సర్వేశ్వరుని శ్రీచరణాలలో శరణుపొంది కదా, గజం తన దుఃఖాన్ని తీర్చుకొన్నది. కేవలం క్లేశం తీరడంవరకేనా ! అంటే, చాలా గొప్ప ప్రాప్యాన్ని కూడా పొందింది- అని ఇకపై పల్కుతున్నారు.

(పణ్డు వానవర్ కోన్ పాళ్వియాన్ ఎయ్దినిర్రు) - పూర్వం ఒకానొక సమయంలో నిత్యసూరినాథుడైన నారాయణుని అప్రాకృత స్థానమైన పరమపదాన్ని పొందిందికదా ! తిర్యక్కుగా జన్మించినది కదా, భ్రమ విప్రలంభాది దోషరహితమైన జ్ఞానాన్ని కల నిత్యసూరులతో కూడిన సర్వేశ్వరుని శయనంలో పాదాన్ని మోపి అధిరోహించ గల్గింది. అందువల్ల, అతనిని ఆశ్రయించడానికి వీరే యోగ్యులు, వీరు కారు- అనే నియమం ఏమీ లేదు- అని భావం. **"అధికారినియమమ్ ఇన్దిక్కే యెళ్ళిన్ద పడి ఎన్? ఎన్నిల్, ధర్మపుత్రాదికళుమ్, ద్రౌపదియుమ్, కాకముమ్, కాళియనుమ్, శ్రీగజేంద్రాళ్వానుమ్, శ్రీవిభీషణాళ్వానుమ్, పెరుమాళుమ్ తొడక్కమానవర్కళ్ శరణమ్ పుకురుకైయాలే అధికారి నియమమిల్లై"**- (అధికారినియమం లేకుండా ఉండడమేమి? అని అంటే, ధర్మపుత్రాదులు, ద్రౌపది, కాకాసురుడు, కాళియుడు, శ్రీగజేంద్రళ్వాన్, శ్రీవిభీషణాళ్వాన్, శ్రీరాముడు మొదలైనవారు శరణుపొందేటపుడు అధికానియమం లేదు.) అని శరణాగతికి అధికారినియమం లేకపోవడాన్నిగూర్చి తెలిపే శ్రీవచనభూషణ గ్రంథంలోని 32వ సూత్రం, దాని వ్యాఖ్యానం ఇక్కడ అనుసంధేయం.

14. పణ్డి పెరుమ్బుతియై యాక్కి, పళ్ళి పావమ్
కొణ్డిఱ్ఱు వాళ్వారై క్కూఱుతే,- ఎణ్డిశైయుమ్
పేర్త్తకర నాన్గుడైయాన్ పేరోతి పేయ్తైకాళ్!,
తీర్త్తకరరామిన్ తిరిన్దు

పణ్డి = కడుపును, పెరుమ్ పది ఆక్కి = పెద్ద ఊరువలె కన్పించినదానితో

అంతటితో నింపి, పెంచి, పழి పావమ్ కొణ్డు = తెలియక చేసే తప్పులను, తెలిసి చేసే పాపాలను ఇంకా ఇంకా వృద్ధి చేసికొంటూ, ఇఙ్గు = ఈ లోకంలో, వాழ్వారై = బ్రతికే సంసారులను, కూఱాదే = పొగడకుండా, ఎణ్ తిశైయుమ్ పేర్త్త కరమ్ నాన్గు ఉడైయాన్= (లోకాలను కొలిచిన కాలంలో) ఎనిమిది దిక్కులలో అంతటా వ్యాపించేటట్లు వృద్ధి అయిన నాల్గు బాహువులను కలవాడైన త్రివిక్రముని, పేర్ = తిరునామాలను, ఓది = ఏ ప్రయోజనాన్ని ఆశించకుండా అనుసంధించి, తిరిన్దు = లోకంలో అంతటా సంచరించి, తీర్త్తకరర్ ఆమిన్= (మీ సంబంధంలో) లోకాలను అన్నిటినీ పావనం చేయండి.

14. పెరియ వ్యాఖ్య : అవ : పతినాలామ్బాట్టు : (పణ్ణి) అవన్ పడి ఇతువాన పిన్బు సంసారికళై యేత్తి త్తిరియాతే అవన్ తిరువడికళిలే పణిన్దు తిరునామఙ్గళై చ్చొల్లి ఉఙ్గళుడైయ స్పర్శత్తాలే లోకత్తై శుద్ధమాకి క్కొళ్ళుఙ్గోళ్ -ఎన్గిఱార్.

వ్యాఖ్య : (పణ్ణి పెరుమ్బతియై యాక్కి) అన్టిక్కే, పయిఱాకిఱ పెరుమ్పతియై యుణ్డాక్కి -ఎన్టమామ్. (పழి పావ మిత్యాది) అడియుణ్డాయుమ్ అడియిన్టిక్కేయుమాన పాపమే వాழ్వాక ఇరుప్పారై ప్పేశాతే, ఎట్టు దిక్కుమ్ విమ్మి వళర్న్ద నాలు తోళ్కళై యుడైయనానవనుడైయ తిరునామఙ్గళై చ్చొల్లి.

అప్పిళ్ళై పతినాలామ్బాట్టు : అవ : ఇప్పడి అవన్ సర్వసమాశ్రయణీయనాన పిన్బు, సంసారపరనాన క్షుద్రరై స్తోత్రమ్ ప్పణ్ణాతే, ఎమ్బెరుమానై ఆశ్రయిత్తు, నాట్టైయు ముఙ్గళ్ సత్తాలే పరిశుద్ధమామ్బడి పణ్ణుఙ్గోళ్ -ఎన్గిఱార్.

14. పణ్డి - వయి*నీర్*ై, పెరుమ్- పెరియ, పతి - ఊర్పోలే, ఆక్కి - కణ్డ అన్నలుమ్ తన్నలుమాకవిట్టు వళర్తు, పழి- అతుక్కు ఉఱుప్పాక త్తానటియాతే, పిఱరటిన్దు ఏటిడుమ్బడి బుద్ధిపూర్వకమాక చ్చెయ్యప్పడుమ్ పழియుమ్, పావమ్ - బుద్ధిపూర్వకమాక త్తాననుష్ఠిత్తు ప్పోరుమ్ నిషిద్ధాచరణమాకిఱ పాపత్తైయుమ్, కొణ్డు - ఉత్తరోత్తరమ్ వళర్త్తుక్కొణ్డు ఇఙ్గు - ఇహలోకత్తిలే,

వాழ్వారై - పరలోకసుఖమ్ కనాక్కాణ్డు అటియాతవర్ కళియాలే ఇత్తై ప్పెరియ వాழ్వాక నినైత్తు క్కళిత్తు త్తిరియుమ్ హేయరాన సంసారికళై కూఱాతే- ఉనక్కార్కు వழియుణ్డో ? పావముణ్డో? ఎన్టు పుకழాతే, పేతైకాళ్ - కణ్డటియాత అటివుకేడర్కాళ్, ఎణ్డిశైయుమ్- తిరువులకలన్దరుళినపోతు ఎట్టుదిక్కుక్కళైయుమ్, పేర్త్త - పేర్త్తు ప్పాకడుమ్బడి విమ్మి వళర్న్ద, నాన్గు- నాలు, కరమ్- తిరుత్తోళ్కళ్కళై, ఉడైయాన్ - ఉడైయనాన సర్వేశ్వరనుడైయ, పేర్ - గుణాదికళుక్కు వాచకమాన తిరునామఙ్గళై, ఓది- ఇడైవిడామల్ శొల్లిక్కొణ్డు. తిరిన్దు- తీదిల్ నన్నెటి కాట్టి యెఙ్గుమ్" సఞ్చరిత్తు, తీర్త్తకరరామిన్ - ఉఙ్గళ్ సఞ్చారత్తాలే నాట్టై యిరున్దతే కుడియాక పరిశుద్ధరామ్బడి పణ్ణుఙ్గోళ్, "పణ్ణి పెరుమ్బతి" ఎన్టు- మున్బు ఇన్ద సంసారత్తై వర్ధిప్పిత్తు -ఎన్నుతల్, పழైయతాన సంసారత్తై చ్చేర్త్తు -ఎన్నవుమామ్.

*అరు : పతినాలామ్బాట్టు : పెరుమ్బతియై యాక్కి. మున్బు ఇన్ద లోకత్తై యుణ్డాక్కి అతుక్కు ఆపత్తు వర. "ఎణ్డిశైయుమ్ పేర్త్త కర నాన్గుడైయాన్" ఎన్టు అవనుక్కు విశేషణమాతల్, పణ్డియాకిఱ వయి*నీర్*ై పెరుమ్పతి పెరుక్క ప్పణ్ణి ఎన్టు- సంసారిక్కు విశేషణమాతల్, అడి యుళ్ళతు పழి, ము*నీర్*ైయతు పాపమ్, తిరిన్దు తీర్తకరరామిన్ -ఉఙ్గళ్ సఞ్చారత్తాలే పావనరాక్కుఙ్గోళ్.*

14. అవ : ఈ విధంగా సర్వేశ్వరుని పొందడానికి అయోగ్యులు అనే వారెవ్వరూ లేరు. (అందఱు అర్హులే) అయినపుడు, సంసారాన్ని వృద్ధి పొందించుకోవడానికే పనికి వచ్చే అధములైన సంసారులను స్తుతిస్తూ తిరుగకుండా, సర్వేశ్వరుని శ్రీచరణాలను సేవించి, అతని తిరునామాలను పల్కి, మీసంబంధంతో లోకాన్ని పవిత్రీకరించండి- అని లోకులను ఉద్దేశించి పల్కుతున్నారు.

వ్యాఖ్య : (పణ్డి పెరుమ్ పదియై యాక్కి)- "పణ్డి"- అంటే - కడుపు. కడుపును పెద్ద ఊరుగా చేసి -కడుపులో పెద్ద ఊరువలె కన్పించిన వస్తువులను

అన్నిటినీ వేసి, పెంచి- అని అర్థం. **"పణ్డు ఇ పెరుమ్ పదియై ఆక్కి"** అని విడదీసి "అనాదికాలంగా ఈ పెద్ద సంసారాన్ని పెంచి" అనే అర్థాన్ని కూడా చెప్పవచ్చు. పూర్వకాలంలో ఈ పెద్ద సంసారాన్ని సృష్టించి- అనే అర్థాన్ని గ్రహించి, **"పేర్త్త కరమ్ నాన్గుడైయాన్"** అనే పదాలతో అన్వయించవచ్చు. కడుపు నింపుకోవడంకోసం ఈ జీవుడు చేసే పాపాలనుగూర్చి ఇకపై చూపుతున్నారు.

(పళ్ళిపావమ్ కొణ్డు) - తాను తెలియకుండా, యమభటులు మొదలైనవారు తెలిసి దండించే రీతిలో అబుద్ధి పూర్వకంగా చేయబడే దుష్కార్యాలు ఇక్కడ **"పళ్ళి"** అని అనబడుతున్నాయి. తానే తెలిసి బుద్ధిపూర్వకంగా చేసే పాపాలు **"పావమ్"**అని, అనబడుతున్నాయి. లేక, ఏ కారణం లేకుండా లోకులచే ఆరోపింపబడే అపవాదాలు **"పళ్ళి"** అని, ఏదో ఒక కారణంతో నిరూపింపబడే చెడ్డ పేరు **"పావమ్"** అని చెప్పబడుతున్నదని కూడా చెప్పవచ్చు.

(పళ్ళి పావమ్ కొణ్డు) - దినాలు గడచేకొద్దీ వీటిని ఇంకా ఇంకా వృద్ధి చేసికొంటున్నాడు కదా, ఇతడు.

(ఇఙ్గు వాళ్వారై)- ఈ లోకంలో ఉంటూ, మోక్షానందాన్ని కలలో కూడా చూడనివారైనందున, దీనినే గొప్ప ఉజ్జీవనంగా తలచి, ఆనందిస్తూ తిరిగే అధములైన సంసారులను,

(కూఱాదే)- అటువంటి నైచ్యాన్ని కలవారిని "నీకొక **("పళ్ళి")** (అపవాదు) ఉన్నదా ? పాపమున్నదా" అనే రీతిలో నైచ్యాన్నే లేనివారుగా పల్కడంతో పాటు నిలువకుండా, సమస్తకల్యాణ గుణాత్మకునిగూర్చి చెప్పదగిన పొగడ్తలను ఈ సంసారులనుగూర్చి పలికే రీతిలోకదా, ఈ లోకంస్వభావం ఉన్నది. ఈ విధంగా పొగడకుండా- అని అర్థం. ఈ విధంగా పొగడడానికి ఏమి కారణం? అంటే,

(ఎణ్డిశైయుమ్- పేర్త్తకరమ్ నాన్గుడైయాన్ పేరోది)- త్రివిక్రముడై లోకాలను కొలిచినపుడు ఎనిమిది దిక్కులలోని పదార్థాలను అన్నిటిని **(పేర్త్తు పోడుమ్బుడి)** వ్యాపించిన విజృంభించి పెరిగిన నాల్గు భుజాలను కల సర్వేశ్వరుని తిరునామాలను పల్కండి- అని అర్థం. **"ఎణ్తిశై"** అని ఎనిమిది దిక్కులలోని వస్తువులు తెలుపబడుతున్నాయి.

(పేర్ ఓది) -అతని గుణరూపలీలమహిమలను తెలిపే తిరునామాలను పల్కండి.

(కూఱాదే పేరోది) - అతని గొప్పతనాలను దొంగిలించి, ఇతరులకు ఆరోపించి పొగడి పల్కడం కాకుండా, ఎంతగా గొప్పతనాన్ని పల్కినా పొసగి ఉండే అతని మహిమలను తెలిపే నామాలను పల్కండి.

(పేర్ ఓది) - **"ఓది"** అని అన్నందున ఆ నామాలను దేనికీ ఉపాయంగా భావించకుండా, స్వయంప్రయోజనంగా అనుసంధించండి- అని అంటున్నారు. స్వయంప్రయోజనంగా తిరునామాలను పల్కినందున ఇతనిని (భక్తునకు) కలిగే అతిశయాన్ని గూర్చి ఇక పల్కుతున్నారు.

(తీర్త్తకరరామిన్ తిరిన్దు) -ఈ విధంగా దోషం లేని సన్మార్గాన్ని తెల్పుతూ, లోకంలో అంతటా సంచరించి మీ స్పర్శ, కటాక్షం మొదలైనవానితో సంబంధాన్ని పొందిన పదార్థాలను అన్నిటిని పరిశుద్ధం చేయండి. ఆ విధంగా కాకుండా, కడుపును పెద్ద ఊరుగా చేసి, తెలిసి, తెలియకుండా పలు పాపాలను చేసి, ఒక్కడ ఈ లోకంలో జీవించే సంసారులను కీర్తిస్తే, మీకు దారికి **"పళ్ళి, పావమ్"** (తెలియక చేసిన తప్పులు, తెలిసి చేసిన పాపాలు) పెరిగిపోతాయి. ఎనిమిది దిక్కులలో వ్యాపించిన బాహువులను కలవాని నామాలను కీర్తిస్తే, మీ **"పళ్ళి పాపా"**లను తీర్చి, వారినికూడా పరిశుద్ధులను చేసే **"తీర్థంకరులు"** (పవిత్రం చేసేవారు) కాగలరు- అని భావం. తీర్థమంటే పరిశుద్ధం. **"తీర్థం**

కరోతీతి తీర్థంకరః" అనే వ్యుత్పత్తిద్వారా ఇతరులను పరిశుద్ధం చేసేవాడు తీర్థకరుడనబడతాడు.. **"అతిపాతకయుక్తోపి ధ్యాయన్ నిమిష మచ్యుతమ్, భూయ స్తపస్యే భవతి పంక్తిపావనపావనః"** (మహాపాపాలను చేసినవాడైనా, అచ్యుతుని ఒక నిమిషం ధ్యానిస్తే చాలు, మహా తపస్సును చేసినవాడై, తన సంబంధంతో ఒక పంక్తిని (వరుసను) పరిశుద్ధం చేసే పంక్తిపావనులను కూడా పరిశుద్ధం చేసేవాడు కాగలడు) అని, **"జ్ఞానతోఽజ్ఞానతో వాపి వాసుదేవస్య కీర్తనాత్, తత్ సర్వం విలయం యాతి తోయస్థం లవణం యథా"** (తెలిసికాని, లేక తెలియక కాని వాసుదేవుని సంకీర్తనం చేయడంద్వారా, మానవుని పాపం అంతా, నీటిలో ఉండే ఉప్పువలె, కఱిగి మాయమై పోతుంది) అని, **"యన్నామకీర్తనం భక్త్యా విలాయన మమత్తమమ్, మైత్రేయాశేషపాపానాం ధాతూనామివ పావకః"** (మైత్రేయా ! ఎవని నామాన్ని ప్రేమతో కీర్తనం చేయడం నశింపజేసేదై ఉన్నదో....) అని **"శమాయాలం జలం వహ్నే స్తమసో భాస్కరోదయః, శాంతిః కలే రఘూఘుస్య నామసంకీర్తనం హరేః"** (నిప్పును ఆర్పడానికి నీరు, చీకటిని పారదోలడానికి సూర్యోదయం సరిపోయేటట్లు, కలికాలంలోని పాపకూటాలను అన్నిటిని పోగొట్టడానికి హరినామసంకీర్తనం చాలు) అని శాస్త్రాలలో ఘోషింపబడుతున్నది కదా !

15. తిరిన్దతు వెఞ్చమత్తు త్తేర్ కడవి, అన్ఱు
పిరిన్దతు శీతైయై మాన్పిన్ పోయ్,- పురిన్దతువుమ్
కణ్ పళ్ళికొళ్ళ అళ్ళకియతే?, నాకత్తిన్
తణ్ పళ్ళికొళ్వాన్తనక్కు

వెమ్ శమత్తు = (శ్రీకృష్ణుడై అవతరించినపుడు జరిగిన) భయంకరమైన భారతయుద్ధంలో, తేర్ కడవి = (పార్థసారథియై) రథాన్ని నడిపి, తిరిన్దతుమ్= పరిభ్రమించడం, అన్ఱు = శ్రీరాముడుగా అవతరించినపుడు, మాన్ పిన్ పోయ్= మారీచుడనే మాయామృగం వెంట పోయి, శీతైయై పిరిన్దదుమ్ = సీతాదేవిని

విశ్లేషించి, బాధపడడం, కణ్ =భూమిపై, పళ్ళికొళ్ళ = పరుండడంకోసం, పురిన్దదుమ్ = కోరడం- అనే ఈ లీలలు అన్నీ, నాకత్తిన్ తణ్ పళ్ళికొళ్వాన్ తనక్కు = ఆదిశేషుడనే చల్లని పడుకపై పరుండి ఉండే భగవానునకు, అళ్ళకియదే = తగినవా! (కావు).

15. పెరియ వ్యాఖ్య : అవ : పతినైన్దామ్బాట్టు : **(తిరిన్దతు)** తిరువులకళన్దరుళిన పడి ప్రస్తుతమాకైయాలే అల్లాత అవతారఙ్గళిలుమ్ ఆశ్రితార్థమాక మికప్పట్ట ఇఱుక్కుక్కళై నినైత్తు వెఱుక్కిఱార్.

వ్యాఖ్య : **(**వెఞ్చమత్తు త్తేర్ కడవి త్తిరిన్దతు**)** యుద్ధత్తిలే ఉడమ్బుక్కు ఈడిడాతే యున్నై అళ్ళియమాఱి ప్పుడై పొరుతు తేర్ కడవి త్తిరిన్దతు, **(**అన్ఱు మాన్ పిన్పోయ్ ప్పిరిన్దతు శీతైయై**)** రక్షిక్కిఱ ఇడత్తిల్ ఇరువరుఙ్కూడ ఇరున్దు రక్షిక్కప్పెఱ్ఱోమో. **(**పురిన్దతువుమ్ కణ్బళ్ళికొళ్ళ**)** తరైయిలే పళ్ళిక్కొళ్ళక్కఱ్ఱతు. **(**నాకత్తిన్ తణ్పళ్ళికొళ్వాన్ తనక్కు ఆళ్ళకియతే?**)** తిరువనన్దాళ్వాన్మేలే కణ్వళర్న్దరుళప్పెఱ్ఱ సౌకుమార్యత్తై యుడైయ నానవనుక్కు జగద్రక్షణమ్ శాల అళ్ళకితాయిరన్దతు.

అరు : పతినైన్దామ్బాట్టు. పురిన్దతువుమ్. తిరువయోధ్యైయై క్రైకేయిక్కు కొడుత్తతుమ్, కాట్టిలే తరైయిలే కిడక్కైక్కు.

అప్పిళ్ళై పతినైన్దామ్ పాట్టు : అవ : ఇవర్కళ్ ఇప్పడి తఙ్గళుడమ్మై ప్పేణి, ప్పేయ్కళాయ్, త్తిరియ, ఇవర్కళుక్కాక కృష్ణనావతు, రామనావతాయ్క్కొణ్డు, అతిసుకుమారమాన తిరుమేనియోడే అవన్ పట్ట మిఱుక్కుక్కళై నినైత్తు వెఱుక్కిఱార్.

ఉరై : వెమ్ - కొడితాన, శమత్తు- యుద్ధత్తిలే, ఎతిరికళ్ విడుకిఱ అమ్బుకళ్ తన్మేలే పడుమ్బడి ఉడమ్బుక్కు ఈడిడామల్ సారథియాయ్క్కొణ్డు, అర్జునన్ శొన్నవిడత్తిలే, తేర్-తేరై, కడవి-నడత్తిక్కొణ్డు, తిరిన్దతువుమ్ -

తిరుమేని యలశుమ్బడి ఇతస్తత స్సఞ్చరిత్తతువుమ్, అస్టు - వనవాసో మహోదయః" ఎస్టు శొల్లుమ్బడి ఉకప్పుడనే కాట్టిలే సఞ్చరిత్తు త్తిరికిఱ అస్టు, మాన్ - మాయామృగత్తిన్, పిన్ -పిన్నే, పోయ్ -పోయ్, శీతైయై - నిత్యం ప్రాణసమైయాన పిరాట్టియై, పిరిన్దతువుమ్ - పిరిన్దు అలైచ్చుఱ్ఱతువుమ్, కణ్- అతికఠినమాన భూమియిడత్తిలే, పళ్ళికొళ్ళ- పళ్ళికొణ్డరుళ, పురిన్దతువుమ్ -ఆదరిత్తతువుమాన ఇవ్వోశెయల్ కళిల్లామ్, నాకత్తిన్ - మెన్మై, కుళిర్త్తి, నా**న్ఱ**ఱ్ఱై ప్రకృతియాక ఉడైయ తిరువనన్దా**ళ్వా**న్మేలే, తణ్పళ్ళికొళ్వాస్టనక్కు- కుళిర ప్పళ్ళికొణ్డరుళి క్కడవ అతిసుకుమారనాన తనక్కు, అ**ళ్వ**కియ-శాల అ**ళ్వ**కియతాయిరున్దన- ఎస్టు వయిఱు పిడిక్కిఱార్, కణ్బళ్ళికొళ్ళ ఎన్నతు, కణ్ ఎస్టు - ఇడమాయ్, తళై క్కిడైక్కిడక్క- ఎన్నపడి.

15. అవ : త్రివిక్రముడై అరణ్యాన్ని, మిట్టను, పూవుకంటే సుకుమారమైన తన శ్రీచరణాలతో కొలిచి స్వామి పడిన శ్రమ గడచిన పాశురంలో స్మరణకు రాగానే, ఈ పాశురంలో అవతారాలలో భక్తులకోసం పడిన పాట్లను భావించి ఖేదపడుతున్నారు. **("వెఱుక్కిఱార్")** లేక, గడచిన పాశురంలో పల్కినట్లు కడుపును పెద్ద ఊరుగా చేసి, తెలిసి, తెలియక పాపాలను చేస్తూ జీవించే పిశాచాలవంటి ఈ సంసారులకోసం అతడు రామకృష్ణాద్యవతారాలను ఎత్తి, ఎంతో సుకుమారమైన శ్రీచరణాలతో పడిన పాట్లను తలచి గర్హిస్తున్నారు. (అయ్యో ! అని బాధపడుతున్నారు) -అనికూడా చెప్పవచ్చు.

వ్యాఖ్య : **(తిరిన్దు)** - సర్వేశ్వరుడై ఉన్నా, సంసారి అయినవారు ఈ సంసారంలో తిరిగిన దానికంటే ఎక్కువగా తిరిగాడు. ఆ సంచారం కూడా ఉద్యానవనాది ప్రదేశాలలో చేశాడా ? అంటే,

(వెఞ్చమత్తు)- శత్రువుల బాణాలు తిరుమేనిలో నాటుకొని, గాయాలు అయేటట్లుగా క్రౌర్యాన్ని కల యుద్ధభూమిలో కదా, తిరుమేని శ్రమపడేటట్లు సంచరించాడు. అదికూడా కవచాన్ని ధరించి పోరాడే వీరునిగానా ? అంటే,

(తేర్ కడవి) - శరీరానికి ఏ కవచాన్ని తొడుగుకోకుండా సారథియై, పార్థుని తీరును నడపి తిరిగాడు కదా !

(తేర్ కడవి) - "ఆత్మానం రథినం విద్ధి శరీరం రథమేవ చ, బుద్ధిం తు సారథిం విద్ధి మనః ప్రగ్రహమేవ చ, ఇంద్రియాణి హయాన్యాహుః విషయాంస్తేషు గోచరాన్" (కఠ-1-3-34) (ఆత్మను రథిగా, శరీరాన్ని రథంగా, బుద్ధిని సారథిగా, మనస్సును పగ్గాలుగా గ్రహించు. ఇంద్రియాలను అశ్వాలుగా, శబ్దాది విషయాలను ఆ గుఱ్ఱాలు సంచరించే మార్గంగా పల్కుతారు)- అని సంసారమండలంలో ఉండే సారథి, రథి మొదలైన అందఱిని నడపేవాడు ఒక రథికి (పార్థునకు) లొంగి ఉండి ఒక రథాన్ని, కొన్ని గుఱ్ఱాలను మాత్రం నడపే సారథి అయినాడుకదా ! ఆ శ్రీకృష్ణావతారంలో అయినా సుఖపడ్డాడా ? అంటే,

(అస్టు) - "మా చ లక్ష్మణ ! సంతాపం కార్షీః లక్ష్మ్యా విపర్యయే, రాజ్యం వా వనవాసో వా వనవాసో మహోదయః" (రామా-ఆరణ్య-22-29) (లక్ష్మణా! రాజ్యం కోల్పోయామని విచారించకు, రాజ్యమైనా, వనవాసమైనా ఒకటే. వాస్తవానికి వనవాసమే రాజ్యం కంటే గొప్పది) అని తానే పల్కినట్లు "సీతాదేవి, తాను ఏకాంతంగా అనుభవించి ఉండవచ్చు. భక్తులు పలువురితో కలసి ఆనందించి ఉండవచ్చు'' అనే ఆశపడి అరణ్యాలకు వెళ్ళి, ఆనందంగా అరణ్యంలో తిరిగే సమయంలో -అని అర్థం. ఆ ఆనందం కూడా కొనసాగలేదే- అని నొచ్చుకుంటున్నారు, ఇకపై.

(పిరిన్దదు శీతైయై) - "రాజ్యాత్ భ్రంశో వనే వాసః సీతా నష్టా హతో ద్విజః, ఈదృశీయం మమాలక్ష్మీః నిర్దహేదపి పావకమ్" (రామా-ఆరణ్య-67-24) (రాజ్యాన్ని కోల్పోవడం, వనవాసం, సీతావిశ్లేషం, జటాయుమరణం- అని ఈవిధంగా నాకు కల్గిన ఈ దుఃఖాలన్నీ నిప్పును సైతం నిశ్శేషంగా మండిస్తాయి) అనేవిధంగా మహోదయంగా తలచిన వనవాసమే మహాదుఃఖం అయేటుట్ల సదా తన ప్రాణం కంటే ప్రియమైన సీతను కూడా కోల్పోయాడు.

ఆమెకు సహాయపడిన జటాయువుకూడా మరణించాడే !

(పిరిన్దదు శీతైమై) - ఆశ్రితరక్షణార్థం వనానికి వెళ్ళినపుడు కూడా, ఇద్దఱు కలసి రక్షించలేకపోయాడుకదా ! సీతను విశ్లేషించడం ఏ రీతిలో? అంటే,

(మాన్బిన్ పోయ్) - ఒక ఆడదాని మాట విని మాయామృగం వెంట పోయి, అనర్థాన్ని పొందారు- అని పామరులుకూడా అపవాదులను పలికేటట్లుగాకదా, విశ్లేషించాడు- ఈ క్లేశాలవల్ల కల్గిన ఆయాసం అంతా తీరేటట్లు శయనించిన చోటు ఎటువంటిది? అంటే,

(పురిన్దదదుపుమ్ కణ్పళ్ళికొళ్ళ) - కోరినది కూడా (ఆశపడినదికూడా) కేవలం భూమిపై శయనించడమే కదా ! రాళ్ళు, ముళ్ళు నిండిన అరణ్యభూమిపై కదా, శయనించాడు. దీనివల్ల ఆయాసం (శ్రమ) అధికంగాకదా పెరుగుతుంది. **"పురిన్దదు"** -కోరినది, **"కణ్"**- భూమి- అని అర్థాలు.

(అళ్గకియతే) - ఇతడు జగద్రక్షణ చేసే రీతి చాలా అందంగా ఉన్నదే! అని కడుపు పట్టుకొంటున్నారు. (క్లేశపడుతున్నారు)- ఎటువంటి తిరుమేనితో ఈ దుర్లభమైన పనిని చేశాడు?

(నాకత్తిన్ తణ్పళ్ళికొళ్వాన్ తనక్కు) - ఆదిశేషుడనే మిక్కిలి చల్లగా ఉండే శయనంపై శయినించి ఉండడమే స్వభావంగా కల అతిసుకుమారమైన తిరుమేనితో కదా, ఈ పాట్లు పడ్డాడు.

(నాకత్తిన్ తణ్పళ్ళికొళ్వాన్ తనక్కు కణ్ పళ్ళికొళ్ళ పురిన్దదుపుమ్ అళ్గకియదే) - మెత్తదనం, చల్లదనం, సుగంధం, ధావళ్యం మొదలైన ఉత్తమ శయ్యాగుణాలను సహజంగా కల్గిన ఆదిశేషునిపై పరుండి ఉండేవాడు. రాళ్ళు, ముళ్ళు నిండి ఉండే అరణ్యప్రనదేశంలో శయనించాలని ఆశపడడం అందమా?

(నాకత్తిన్... వెఞ్చమత్తు త్తేర్ కడవి త్తిరిన్దదు అళ్గకియదే?) ఇటువంటివాడు

భయంకరమైన యుద్ధభూమిలో కవచాన్ని ధరించకుండా రథాన్ని తోలడం అందమా !

(నాకత్తిన్.. మాన్ పిన్పోయ్ చ్చిత్తైమై ప్పిరిన్దదు అళ్గకియదే?) - లక్ష్మీదేవి తాను కలసి మిక్కిలి చల్లని ఆదిశేషశయనంపై చల్లగా శయనించి ఉండేవాడు, ఒక మాయామృగం వెంటపోయి తిరిగి సీతాదేవిని విశ్లేషించడం అందమా? **"పుష్పహాసః"** అనే నామాన్ని కల్గినది, లక్ష్మీదేవి కరస్పర్శ సోకగానే కంది పోయే సొకుమార్యాన్ని కల తిరుమేనికి, ఈ లీలలను ఏమి పొందిక ఉన్నది, "కడుపును ఒక పెద్ద ఊరుగా చేసి, తెలిసి కొన్ని పాపాలు, తెలియక కొన్ని తప్పులు చేసే సంసారులు కదా, ఈ కృత్యాలను చేయదగినవారు- అని హార్దభావం.

16. తనక్కడిమై పట్టతు తానటియానేలుమ్,
మనత్తడైయ వైప్పతామ్ మాలై,- వనత్తిడరై
ఏరియామ్ వణ్ణమ్ ఇయన్ఱ్రు మితువల్లాల్,
మారి యార్ పెయ్కిఱ్పార్ మన్ఱ్రు?

తనక్కు = చేతనుడైన తనకు, అడిమై =శేషత్వమనేది, పట్టదు= పొసగి ఉన్నది అనే విషయాన్ని, తాన్ అటియాన్ ఏలుమ్ = తాను తెలిసికోలేనివాడై ఉన్నా, (భగవానుడే స్వయంగా), మనత్తు = మనస్సులోకి, అడైయ = వచ్చి చేరగానే, మాలై= ఆ స్వామిని, వైప్పదు = అవకాశం ఇచ్చి నిలుపుకోవడం అనేది, ఆమ్ = యుక్తం, (ఇతనికి ఇంత మాత్రం రుచి అయినా కల్గితే విరోధులను పోగొట్టి, తనను తానే స్వామి అనుగ్రహిస్తాడు. అది ఏవిధంగా? అని అంటే), వనమ్ తిడరై = అడవిగా మాఱిన మెట్టప్రాంతాన్ని, ఏరి ఆమ్ వణ్ణమ్ ఇయన్ఱ్రుమ్ ఇదు అల్లాల్ = కురిసే వర్షపు నీరు ఆవలివైపుకు పోకుండా అడ్డుకొని, లోపలకు వచ్చి చేరేటట్లుగా చెఱువు తవ్వడం తప్ప, మన్ఱ్రు = మఱి ఇంకా, మారి = వర్షాన్ని, పెయ్కిఱ్పార్ = కురిసేటట్లుగా చేయగల్గినవారు, యార్? = ఎవరున్నారు? (వర్షం కురవడం అన్నది భగవత్సంకల్పంవల్లనే కదా

సంభవిస్తుంది !)

16. పెరియ వ్యాఖ్య : పతినాఱామ్బాట్టు : (తనక్కడివై ఇత్యాది) 'స్వత్వమాత్మని సఞ్జాతం స్వామిత్వం బ్రహ్మణిస్థితమ్" ఎన్నుమ్బడియే విశదమాక అఱియానాకిలుమ్ (మనత్తిత్యాది) "యద్యదాచరతి శ్రేష్ఠః" ఎన్నుమ్బడియాకిలుమ్ హృదయత్తిలే వైప్పతు, (వనత్తిడరిత్యాది) కాట్టిల్ తిడరై క్కల్లి క్కుళమాక్కుమతొళ్గియ, వర్షత్తై ఇవనాలే పెయ్విక్కప్పోమో? ఇత్తాల్ - రుచిమాత్రమ్ ఇవన్ తలైయిలే యుణ్డా మిత్తనై యొళ్గియ ప్రాప్తి ఇవనాలే ఉణ్డాక్కిక్కొళ్ళప్పోవమో? ఎన్ఱతాయి**న్ఱ్ఱు**. అన్ఱిక్కే, ఏరియామ్ పణ్ణ మియ**న్ఱ్ఱు**మితు, మ**న్ఱ్ఱు** నర్పిప్పిక్కుమతు. ఇరణ్డుమ్ శెయ్యప్పోమో?- ఎన్నవుమామ్. రుచ్యుత్పాదకనుమ్ తానే, ప్రాప్తియై ప్పణ్ణిక్కొడుప్పానుమ్ తానే- ఎన్నవుమామ్.

అరు : పతినాఱామ్బాట్టు : అఱియానాకిలుమ్, తనక్కు శేషత్వముణ్డెన్ఱు చేతనన్ అఱియానాకిలుమ్. ఇరణ్డు మవనైయల్లాల్ వేఱు ఆర్ శేయ్వార్? ఒరుత్తర్క్కు పోఱాతు- ఎన్ఱపడి. ఇన్ద అర్థత్తుక్కు "మనత్తడైయ వైప్పతామ్" ఎన్ఱు క్షేపమ్. వైక్కమాట్టార్- ఎన్ఱపడి. మున్దిన అర్థత్తుక్కు "వైప్పతామ్" - వైక్కలామ్ ఎన్ఱపడి. ఇరణ్డా మర్థత్తై దార్ష్టాన్తికత్తిలే ఏఱిడుకిఱార్. రుచ్యుత్పాదకను మిత్యాది.

అప్పిళ్ళై పతినాఱామ్బాట్టు - అవ : ఇప్పడి నమ్మై ప్పెఱుకైక్కు ఎమ్పెరుమాన్ తానే కైతొడనాయ్ ఉతిత్తు కృషి పణ్ణినిఱ్ఱు, చేతననాన వాశిక్కు అవనై ప్పెఱవేణుమెన్నుమ్ రుచిమాత్ర మొళ్గియ, నామ్ పే**న్ఱ్ఱు**క్కు యత్నమ్ పణ్ణవేణు మెన్బతొన్ఱుణ్డో? -ఎన్గిఱార్.

ఉరై : "ఆత్మదాస్యం హరే స్వామ్యం స్వభావశ్చ సదా స్మర" ఎన్ఱు ఎమ్పెరుమానుక్కు శేషిత్వమ్ కూఱుపట్టాఱ్పోలే, తనక్కు- తనక్కు, అడిమై- శేషత్వమ్, పట్టతు- కూఱుపట్టతు- ఎన్నుమిడత్తై. ప్రమాణప్రసిద్ధియాలుమ్, ఆచార్యసేనైయాలుమ్, తాన్-తాన్, అఱియానేలుమ్- ఉళ్ళపడి

అఱియమాట్టాతవనాయ్ ఇరున్దానే యాకిలుమ్, మాలై- "నమ్ముడైమైయై నామ్ పెఱవేణుమ్" ఎన్ఱు మేల్విళుకిఱ వ్యాముగ్ధనానవనై, తిరువాళ్మొయిట్టు, పుకాతపడి తడుక్కై యట్టిక్కే, మనత్తు- మనస్సిలే, అడైయ- వన్ద శేరత్తక్కతాక, వైప్పతు- తాన్ పొరున్ది ఇడఱ్గొడుత్తు వైత్తుక్కొళ్ళువతు; ఇత్తలైయిలే ఇవ్వళవు రుచిమాత్ర ముణ్డానాల్, మనమ్- కాడె**ళ్గి**న్ద కిడక్కిఱ, తిడరై- అతికఠినమాన తిడరై, వరుకిఱ వర్షజలమ్ పుఱమ్బు పోకాతే తడైయఱ వన్ద పుకురుమ్బుడి, ఏరియామ్ వణ్ణమ్- ఏరియామ్ ప్రకారమ్, ఇయ**న్ఱ్ఱు**మ్- యత్నిత్తు వెట్టు విక్కుమ్, ఇతు- ఇత్తనై, అల్లాల్- ఒ**ళ్గి**య, పిన్నై మారి- వర్షత్తై, పెయ్కిఱ్పార్- పెయ్విప్పార్, ఆర్? -ఆర్? అతుక్కు క్కడవనాన పర్జన్యనన్ఱో, ఏరివర్షత్తై యుణ్డాక్కిక్కొళ్ళుమన్ఱన్ఱో, ప్రాప్తి యివనాల్ ఇణ్డాక్కిక్కొళ్ళలావతు, ఆనపిన్బు, ఇత్తలైయిల్ విలక్కామైయే ప**న్ఱ్ఱ**శాక త్తానే విరోధియైప్పోక్కి, ప్రాప్తియైయుమ్ పణ్ణి త్తరుమ్- ఎన్ఱపడి, అఞ్ఞనన్ఱిక్కే, మనత్తడైయ వైప్పతామ్మాలై- అవన్ శేషి, తాన్ శేషమ్- ఎన్నుమిడత్తై చేతనర్ తానఱియమాట్టానేయాకిలుమ్, "యద్యదాచరతి శ్రేష్ఠః" ఎన్గిఱవడియే తనక్కు రుచి యన్ఱిక్కే యిరుక్కచ్చెయ్తేయుమ్, శెయ్వార్ శెయ్యు ముఱై పాడు కణ్డాకిలుమ్ సర్వేశ్వరనై హృదయత్తిలే వైత్తుక్కొళ్వతు, ఇవ్వళవు కొణ్డే యవన్తానే విరోధియైయుమ్ పోక్కి, ప్రాప్తియైయుమ్ పణ్ణిక్కొడుక్కు మతుక్కు దృష్టాన్తశొల్లుకిఱతు. (వనత్తిడరిత్యాది)- కాట్టుత్తిడరై ఏరియామ్బుడి కల్లుకై ఒ**ళ్గి**య మ**న్ఱ్ఱు**మ్ మలైపెయ్విప్పార్ ఆరెన్ఱు యోజిక్కవుమామ్. అఞ్ఞనుమన్ఱిక్కే, మాలై మనత్తడైయ వైప్పతామ్- సర్వేశ్వరనై హృదయత్తిలే కొణ్డువన్దు సర్వశక్తివైయానో ! ఎన్ఱు క్షేపమ్. (వనత్తిడరై ఇత్యాది-) మనుష్యరై ప్రేరిత్తు క్కల్లువిప్పానుమ్, ఇష్టనై యిడువిత్తు మలై పెయ్విప్పాను మవన్తానే యన్ఱో ! ఎన్గిఱార్. అప్పడియే, వనత్తిడరిల్ - అవిద్యాకర్మవాసనాదికళై పోక్కి, రుచి యుణ్డాక్కువానుమ్, తన్ కల్యాణగుణఙ్గళై వర్షిప్పాను మవనేయన్ఱో ! ఎన్నవుమామ్, ముఱ్ఱుట్ట యోజనై తిరుమలైనమ్బియతు; ఇరణ్డామ్ యోజనై

అభ్యానతు.

16. అవ : ఈవిధంగా మనలను పొందడానికి భగవంతుడు తానే వచ్చి అవతరించి, సాక్షాత్తుగా నిలచి ప్రయత్నం చేస్తూ ఉండగా, అతడు అత్యంతాభినివేశంతో అనుగ్రహించేటపుడు అడ్డుకోకుండా తాను జ్ఞానాన్ని కలవాడై ఉండడానికి తగిన రీతిలో "అతనిని పొందాలి" అనే రుచిని కలవాడై ఉండడం తప్ప, "మనం మన ప్రాప్యానికి ప్రయత్నించాలి" అనేది ఒకటి ఉన్నదా? అని ఇందులో పల్కుతున్నారు. పరగతస్వీకారనిష్ఠ వైలక్షణ్యాన్ని తెలిపే గొప్ప పాశురం ఇది.

వ్యాఖ్య : **(తనక్కు అడిమైప్పట్టదు) - "స్వత్వ మాత్మని సంజాతమ్, స్వామిత్వం బ్రహ్మణి స్థితమ్ ఆత్మదాస్యం హరేః స్వామ్యం స్వభావం చ సదా స్మర"** (సొత్తుగా ఉండడమనేది జీవునిలో ఉన్నది, స్వామియై ఉండడమనేది పరమాత్మలో ఉన్నది. ఆత్మయొక్క దాసత్వాన్ని, హరియొక్క స్వామ్యాన్ని సహజమైనవిగా సదా స్మరించు) అనేవిధంగా భగవంతుని శేషత్వం సహజమై ఉండడంవలె, జీవుడైన తనశేషత్వం సహజమై ఉండడంవలె, జీవుడైన తనశేషత్వం సహజమై ఉండేదని స్పష్టంగా తెలియనివాడై ఉన్నా,

(తాన్ అటియానేలుమ్) - ప్రమాణప్రసిద్ధివల్ల, సదాచార్య సేవవల్ల తాను యథార్థంగా తెలియనివాడు కాకపోయినా- అని అర్థం. గొప్పజ్ఞానులకు కూడా అనుష్ఠానపర్యంతంగా ఈ జ్ఞానం లభించదు కదా !

(మాలై) - "మన సొత్తును మనం పొందాలి" అని అత్యంతాభినివేశం చూపే విధంగా ఆశ్రితవ్యామోహాన్ని కలవానిని - అని అర్థం. **"మాల్"**- భక్తులపట్ల వ్యామోహం కలవాడు.

(మనత్తు అడైయ)- ఈ విధంగా వ్యామోహం కలవాడు జీవుని మనస్సునే విశాలమైన నగరంగా చేసికొని ఉండాలని కోరి వచ్చి ఆశ్రయించేటపుడు,

(వైప్పదు ఆమ్) - అతనిని రావద్దని శపథాన్ని చేసి, అడ్డుకోకుండా, తన మనస్సులో పొందికగా వేంచేసి ఉండేటట్లు చోటును ఇచ్చి, నిలుపుకోవడం తగినది- అని భావం. ఈ విధంగా కాకుండా,

(తానటియానేలుమ్ మనత్తడైయ వైప్పదామ్ మాలై) - అనే ఈభాగానికి ఇంకొక రీతిలో కూడా అర్థాన్ని చెప్పవచ్చు.

(తానటియానేలుమ్....) తన శేషత్వాన్ని గూర్చి, సర్వేశ్వరుని శేషిత్వాన్ని గూర్చి రుచి, జ్ఞానం కొఱత (తక్కువ)గా ఉండే తాను తెలియలేకపోయినా, **"యద్యదాచరతి శ్రేష్ఠః తత్తదేవేతరో జనః"** (గీత-3-21) (గొప్పవాడు దేనిని ఆచరిస్తాడో, ఇతరుడు కూడా దానిని దానినే ఆచరిస్తాడు) అనే రీతిలో రుచిలో, జ్ఞానంలో గొప్పవారి అనుష్ఠానాన్ని చూచి అయినా తాను అనుష్ఠించవచ్చుకదా! అనుష్ఠానం ఎటువంటిదై ఉంటుంది? అంటే,

(మాలై మనత్తు అడైయవైప్పదు ఆమ్) - వారి అనుష్ఠానానుగుణంగా సర్వేశ్వరుని మనస్సులో నిలుపుకోవడం తగినది.

ఈ చేతనుని వద్ద ఇంత రుచి కల్గినా, తావన్మాత్రాన్నే గొప్పగా గ్రహించి భగవంతుడు విరోధులను తొలగించి, తనను కూడా అనుగ్రహిస్తాడు- అనే విషయానికి ఒక దృష్టాంతాన్ని ఇకపై తెల్పుతున్నారు.

(వనత్తిడరై) - అడవిపెరిగి విస్తరించిన అతికఠినమైన మిట్టగా ఉండే చోటును,

(ఏరియామ్ వణ్ణమ్ ఇయఱ్ఱుమ్ ఇదువల్లాల్) - కురిసే వర్షజలం బయటకు పోనివ్వకుండా, చేరి నిలచేటట్లుగా ఒక చెఱువుగా తవ్వడం వరకే చేయవచ్చుతప్ప,

(మారి పెయ్కిఱ్పార్ ఆర్?)- వర్షాన్ని కురిపించి, ఆ చెఱువు నిండేటట్లు చేయడం మానవులకు సాధ్యమా? వర్షాధిదేవత అయిన వరుణుడు, అతనికి

అంతర్యామియైన భగవంతుడు సంకల్పిస్తే తప్ప, ఆ చెఱువువల్ల ప్రయోజనం సిద్ధిస్తుందా ? చెఱువు తానే స్వయంగా వర్షాన్ని కురిపించగల్గినపుడు కదా, ఈ జీవుడు భగవత్ప్రాప్తిని స్వయంగా కల్గించుకోగలడు. అడవిలోని మిట్ట అయిన చోటును చెఱువుగా మార్చినట్లే, ఈజీవుడు కూడా రుచితో తనను సంస్కరించుకోగలడు తప్ప, ప్రాప్యాన్ని పొందించుకోగల్గడం అతనికి సాధ్యం కాదని భావం. ఇతని దగ్గర ఉండే అప్రతిషేధాన్ని, రుచిని మాత్రం చూచి విరోధినిరసనాన్ని చేసి, తనను అనుగ్రహించేవాడు, సర్వేశ్వరుడే -అని భావం. ఇందువల్ల ఈచేతనుని వద్ద ఉండే ఏది అయినా, యోగ్యతను కల్గించే అధికారి విశేషణమై ఉంటుందే తప్ప, భగవత్ప్రాప్తికి ఉపాయం కాబోదు - అని, అతడే అతనిని పొందడంలో ఉపాయమవుతున్నాడని తెలియడమే జ్ఞానులకు తగినది- అని ఇక్కడ తెలుపబడినట్లయింది.

చేతనులవద్ద ఉండే రుచిని మాత్రం అయినా చూచి, పరమచేతనుడైన సర్వేశ్వరుడు తనను అనుగ్రహిస్తాడు - అనే ఈ అర్థనిర్వాహం తిరుమల నంబి చేసినది. ఇక, ఆ రుచిని కల్గించేవాడు కూడా అతడే'' అనే కూరేశుల నిర్వాహం వివరింపబడుతున్నది.

(తనక్కు అడిమై పట్టదు తానతియానేలుమ్) తన (జీవ) స్వరూపం శేషత్వమే అనే విషయాన్ని తానే తెలియలేకపోయినా, తనకు ఏది సాధ్యం? ఏది అసాధ్యం -అనే విషయాన్ని అయినా (జీవుడు) తెలియవద్దా ?

(మనత్తు అడైయవైప్పదామ్ మాలై?) - సర్వేశ్వరుని అతిబలహీనుడైన ఇతడు తన మనస్సులో గ్రహించి చక్కగా నిలుపుకొనగలడా ? **"మాల్"**- అంటే (ఇక్కడ) చాలా గొప్పవాడు- అని అర్థం. అన్నీ ఆ భగవంతునివల్ల కలగాలితప్ప, ఇతడు చేయగల్గినది ఏదీ లేదు- అనేదానికి ఒకదృష్టాంతం తెలుపబడుతున్నది.

(వనత్తిడరై ఏరియామ్ వణ్ణమ్ ఇయన్ఱుమ్ ఇదు, అల్లాల్ మన్ఱు

మారి పెయ్కిఱ్పార్ ఆర్?) - మానవులను ప్రేరేపించి, అరణ్యంలోని మిట్టను చెఱువుగా తవ్వించడం, ఆ పిమ్మట ఇంద్రుడు, వరుణుడు మొదలైనవారిని ప్రేరేపించి, వర్షాన్ని కురింపించడం-అనేది సర్వేశ్వరునకు తప్ప వేఱెవరు చేయగలరు? బయటకు, ఎవరో అన్యులు కొందఱు చెఱువును తవ్వుతున్నారు; ఇంద్రుడు మొదలైనవారు వర్షాన్ని కురిపిస్తున్నారు- అని తోచినా, వీరిని అందఱిని ఈ విధంగా ప్రేరేపించి చెఱువును తవ్వించడం, వర్షాన్ని కురింపించడం అనేవాటిని చేసేవాడు సర్వేశ్వరుడే. ఆ విధంగానే, ఈ చేతనుడు తనకు రుచిని కల్గించుకొన్నట్లు, ఆ పరమచేతనుడు కృపావర్షాన్ని కురిపిస్తున్నట్లు తోచినా, నిజానికి ఈ చేతనుని మనస్సు అనే అడవిలో ఉండే మిట్ట అనే అవిద్యను, కర్మవాసనాదులనే ముళ్ళపొదలను తొలగించి, రుచి అనే విత్తును విత్తి, అది మొలకెత్తి, వృద్ధి కావడం కోసం తన కల్యాణగుణాలనే వర్షాన్ని కురిసేవాడు, ఆ పరమపురుషుడే కదా- అని తాత్పర్యం. **"విత్తుమ్ ఇడవేణ్డుమ్ కోలో విరై యుడర్త్త పత్తియుళ్ళవన్ పళ్ళమ్ పునత్తు"** (నాన్ముకన్ తిరు-23) (ఏడు ఎద్దులను అణచిన భక్తి కృషీవలుని సంసారమనే అనాది అయిన క్షేత్రంలో స్వప్రయత్నమనే విత్తనాన్ని చల్లాలా?) అని అన్నారుకదా తిరుమళిశైయాళ్వార్లు కూడా.

అన్నీ ఆ భగవంతుని వల్లనే అయితే, ఇక ఈ జీవుడు చేయవలసినది ఏదీ లేదా? అంటే, ఇతడు చేతనుడైనందుకు అప్రతిషేధాన్ని రుచి కల్గి ఉండవలసినవాడే. అనాదికాలంగా తానుండే స్థితిని, ఎన్నెన్నో జాతులలో జన్మలలో జనించి, అతడు పడే పాట్లను గమనించినపుడు ఈ అప్రతిషేధం, రుచి కూడా ఆ పరమపురుషుని వల్లనే కల్గినవి- అని భావించాలి- అని తాత్పర్యం. అందువల్లనే, తిరుమలనంబి నిర్వాహానికి, కూరేశుల నిర్వాహానికి అన్వయక్రమంలో భేదమే తప్ప, అర్థంలో విరోధం లేదు. కర్మజ్ఞానాది ఉపాయాంతరాలకు ఫలకారణత్వం ఉన్నది -అని శాస్త్రాలలో చెప్పబడుతూ ఉండగా, ఈజీవునకు ఏబాధ్యత లేదు; చేయగల్గినది ఏదీ లేదు- అని

నిషేధించవచ్చునా? అంటే, పరమపురుషుని ఉపాయంగా స్వీకరించిన ప్రపన్నుని అనుసంధానక్రమాన్ని ఈ పాశురం తెల్పుతున్నందున ఏ లోటు లేదు. ఉపాయాంతర నిష్ఠలు భక్తి మొదలైన ఉపాయాంతరాలలో అవి ఉపాయాలనే భావనను కల్గి ఉన్నందున సర్వేశ్వరుడు కూడా వాటికి ఫలకారణత్వాన్ని అంగీకరించి, తాను ఫలప్రదుడుగా మాత్రం ఉంటాడు. అందువల్ల వాటికి ఉండే ఫలకారణత్వం సోపాధికమని చెప్పాలి. ప్రపన్నుల విషయంలో పరమపురుషునకు ఉండే ఫలకారణత్వం నిరూపాధికం. (సహజమైనది) అందువల్లనే శ్రీపరాశరభట్టర్ కదా. **"ఉపాయోపేయత్వే తదిహ తవ తత్త్వం న తు గుణౌ"** (ఉపాయంగా, ఉపేయంగా ఉండడమనేది నీ సహజతత్త్వం, అప్రధానం కాదు) (శ్రీరంగరాజస్తవ-2-87) (ఉపాయత్వం, ఉపేయత్వం అనేవి నీకు స్వరూపనిరూపకాలు. నీ కొన్ని గుణాలవలె నిరూపిత స్వరూపవిశేషణాలు-కావు) అని అన్నారు. ఇంతేకాక, మోక్షఫలం యొక్క గొప్పతనాన్ని చూచినపుడు భక్తి మొదలైనవి కూడా వ్యాజం అనే చెప్పదగినవి. అందుచేత, ప్రపన్నుడైన ముముక్షువు విషయంలో- కర్తవ్యాంశం ఏదీ లేదని, అన్నీ ఆ భగవంతునిదే- అని అనుసంధించడం ఏ రీతిలో అయినా పొసగినదే- అని తెలియాలి.

17. మ॒న్నా॒రియలావార్ వానవర్కోన్ మామలరోన్,
శు॒న్నమ్ వణఙ్గుమ్ తొॻిలానై, -ఒ॒న్నై
ప్పిఱై యిరున్ద శెఞ్జడైయాన్ పిన్ శెన్ఱు, మాలై
క్కుఱై యిరన్దు తాన్ ముడిత్తాన్ కొణ్డు

వానవర్ కోన్ = దేవతలకు ప్రభువైన ఇంద్రుడు, మా మలరోన్ = (భగవానుని) గొప్ప తిరునాభీకమలాన్ని వాసస్థానంగా కల బ్రహ్మ, శు॒న్నమ్ వణఙ్గుమ్ తొॻిలానై= పార్శ్వభాగాలలో చుట్టుకొని ఉండి, ఆశ్రయించడానికి తగిన సౌలభ్యసౌందర్యాది గుణాలను, తత్ప్రయుక్తాలైన చేష్టలను కలవాడైన, మాలై = భగవానుని, కొణ్డు = మనస్సులో నిలుపుకొని, ఒ॒న్నై పిఱై ఇరున్ద

శెమ్ శడైయాన్ = ఒక కళమాత్రం మిగిలి ఉండే చంద్రవంకను ధరించిన, ఎఱ్ఱని జటలను కల రుద్రుడు, పిన్ శెన్ఱు = వెంబడించి నిలచి, ఇరన్దు = ప్రార్థించగా, కుఱై = (బ్రహ్మహత్యాదోషం అనే) అతని కొఱతను, తాన్ ముడిత్తాన్ = తాను తీర్చాడు, (కనుక), ఇయల్ ఆవార్ = ఆశ్రయించేటట్లుగా యోగ్యతను కలవారు, మ॒న్నా॒ ఆర్ = ఆ సర్వేశ్వరుడు తప్ప వేఱు ఎవరున్నారు? (ఎవరూ లేరు)

పెరియ వ్యాఖ్య : అవ : పతినేॻామ్బాట్టు : **(మ॒న్నా॒రియలావార్)** ఇవనే ఆశ్రయణీయన్ ఎన్బాన్ ఎన్? ఎన్నిల్, వేఱొరువరిల్లామై ఎన్గిఱతు.

వ్యాఖ్య : **(మ॒న్నా॒రియలావార్)- మ॒న్నా॒శ్రయణీయర్ ఆవార్ ఆర్? (వానవరిత్యాది)** లోకత్తిల్ ప్రధాననాన ఇన్ద్రనోడు కూడిన బ్రహ్మాదికళితే. అవర్కళు మవనై ఆశ్రయిత్తితే తన్దాముడైయ అభిమతఙ్గళ్ పెఱుకిఱతు. ఇన్ద్రన్, బ్రహ్మా, నేర్కొడునేర్ ఆశ్రయిక్క పోకాతే పాడే పక్కలే శెన్ఱు వణఙ్గుమ్ ఆశ్రయణప్రకారఙ్గళై యుడైయనానవనై. ఈశ్వరనుడైయ చేష్టితఙ్గళై అవర్కళ్ శు॒న్నా॒ వణఙ్గువార్ -ఎన్నవుమామ్. **(ఒ॒న్నా॒ప్పిఱైయిత్యాది)** శడైయిలే పిఱైయై ధరిత్తానాయ్ సుఖప్రదాననుమాన రుద్రన్, (పిన్ శెన్ఱు) అనుసరిత్తు. **(మాలై)** సర్వేశ్వరనై. **(కొణ్డు)** హృదయత్తిలే కొణ్డు. **(కుఱై యిరన్దు)** తన్నుడైయ కుఱైకళై యిరన్దు **(తాన్ ముడిత్తాన్)** తన్నుడైయ అపేక్షితఙ్గళై ప్పె॒న్నా॒న్.

అప్పిళ్ళై పతినేॻామ్బాట్టు : అవ : ఇప్పడి యిరుక్కిఱ ఇవనై యొॻియ మ॒న్నా॒ ఆశ్రయణీయరిల్లై -ఎన్గిఱార్.

ఉరై : వానవర్ - ముప్పత్తుముక్కోడి దేవర్కళుక్కెల్లామ్, కోన్-నిర్వాహకనాన ఇన్ద్రనుమ్, మా-శ్లాఘ్యమాన, మలరోన్ - తిరునాభీకమలత్తై వాసస్థానమాక ఉడైయ బ్రహ్మావుమ్, శు॒న్నా॒మ్ - నేర్కొడు నేరే శెన్ఱు కిట్టమాట్టామల్ పాడే పక్కే నిన్ఱు, వణఙ్గుమ్-తిరువడికళిలే భిన్నాభిమానరాయ్ విళున్దు, ఆశ్రయిక్కైక్కు ఉఱుప్పాన, తొॻిలానై- సౌన్దర్యశీలాదిగుణ

చేష్టితజ్ఞాకిఱ ప్రకారజ్ఞై యుడైయనాయ్, మాలై- సర్వాధికనానవనై, ఒన్ఱై- కలామాత్రమాన, పిఱై- చన్ద్రనై, ఇరున్ద- ధరిత్తిరుక్కి; శెమ్ - శివన్ద, శడైయాన్- జటైయై యుడైయనాన రుద్రన్ తన్ హృదయత్తిలే అనుసంధిత్తు క్కొణ్డిరున్ద దుర్మానత్తై విట్టు పిన్ప్ప**ఱ్ఱి** అనువర్తిత్తు, ఆనన్తరమ్, ఇరున్ద- పల్కాట్టి అర్థిత్తు, కుఱై- తన్నుడైయ కుఱైయై, తాన్ ముడిత్తాన్ - త్తాన్ తలైక్కట్టిక్కొణ్డాన్, ఆనపిన్ప, మ**ఱ్ఱార్**- అవనై యొళ్ళియ వేఱార్తాన్, ఇయలావార్ ఆర్- సదృశమాశ్రయణీయరా యిరుప్పార్ ఆర్?

17. అవ : ఈవిధంగా నిరపేక్షోపాయంగా ఉండే ఆ భగవానుని తప్ప, ఆశ్రయణీయులెవరున్నారు? -అని పల్కుతున్నారు.

వ్యాఖ్య : **(మ**ఱ్ఱార్ ఇయల్ ఆవార్?) - వేఱెవ్వరూ ఇతని (భగవంతుని) వలె ఆశ్రయించదగినవారున్నారా? విశేషమైన జ్ఞానశక్తులను కల బ్రహ్మరుద్రాదులు ఆశ్రయణీయులు కావచ్చుకదా? అని అంటే, వారుకూడా ఇతనిని నమస్కరించి, యాచించి, తమ మనోరథాలను పొందుతున్నారు కదా- అని ఇకపై పల్కుతున్నారు.

(వానవర్కోన్) - ముప్పై మూడు కోట్లమంది దేవతలకు కూడా స్వామి అని ప్రసిద్ధిని పొందిన ఇంద్రుడు కదా, ఆ సర్వేశ్వరుని ఆశ్రయించాడు.

(మామలరోన్) - సర్వేశ్వరుని నాభీకమలంనుండి జన్మించిన వైలక్షణ్యాన్ని కల నాభీపద్మాన్ని వాసస్థానంగా కల్గిన బ్రహ్మకదా, ఇతనిని ఆశ్రయించాడు. దేవతలలో ఇతనికి మించిన వారు లేరుకదా! వీరు ఆశ్రయించడం ఏ విధంగా? అంటే,

(శుఱ్ఱుమ్ వణఙ్గుమ్ తొళిలాయై) -అంతరంగులకు కూడా **"అభితః పావకోపమః"** (రామా - యుద్ధ-99-26) (చుట్టూ అగ్నివలె దరి చేరడానికి వీలు కానివాడు) అనేవిధంగా సమీపించడానికి శక్యం కాకుండా ఉండేవానిని-

అని అర్థం. **"కడిక్కమలత్తుళ్ ఇరున్దుమ్ కాణ్గిలన్ కణ్ణన్ అడిక్కమలఙ్గళై అయన్"** (సుగంధప్రచురమైన తిరునాభీపద్మంలో ఉన్నవాడైనా, బ్రహ్మ, భగవంతుని శ్రీచరణపద్మాన్ని దర్శించలేడు) (ముదల్ తిరు-56) అనబడే వీరిచే దరిచేరడానికి సాధ్యం కానందువల్ల పరిసరంలో ఉండి, **"ఈశ్వరోహమ్"** అనే తమ దురభిమానం తీరి, శ్రీచరణాలలో వాలి, ఆశ్రయించదగినట్లుండే, సౌందర్యసౌశీల్యాదులనే గుణాలను, వాటివల్ల ఏర్పడే దివ్యచేష్టితాలను పల్కడం- వాటికి మూలమైన గుణాలకు కూడా ఉపలక్షణం.

(మాలై) - గుణచేష్టితాల మహిమను దర్శిస్తే, "ఇతడే సర్వేశ్వరుడు" అని అహంకారులు కూడా నిశ్చయించవలసినట్లు ఉంటుంది.

ఇక, **"పేశనిన్ఱ శివన్"** (పరతత్త్వంగా చెప్పబడే శివుడు) అని కీర్తింపబడే శివునిచే కూడా ఆశ్రయించబడేవాడితడే- అని తెల్పుతున్నారు.

(ఒన్ఱై పిఱై యిరున్ద శెఞ్జడైయాన్) - దక్షుని శాపంతో కళలను కోల్పోయి వచ్చి ఆశ్రయించిన చంద్రునకు వరం ఇచ్చి రక్షించినవాడు, ఎఱ్ఱని జటలలో పెట్టుకొని తాను కొందటికి ఆశ్రయించదగినవాడు- అని లోకానికి చూపినవాడు- అని అర్థం. భోగంకోసం ఎల్లప్పుడు చల్లని చంద్రుని అలంకరించుకొన్నవాడు- అని కూడా అర్థం.

(పిఱై యిరున్ద శెఞ్జడైయాన్) - ఇతడు కొందటిచే ఆశ్రయింపబడేవాడైనా, ఇతడు స్వయంగా వేఱొకనిని ఉద్దేశించి తపస్సు చేసేవాడు- అనే విషయాన్ని ఇతని జటలే వివేకం కలవారికి తెల్పుతున్నాయి- అని భావం. ఈ విధంగా కొందటికి ఆశ్రయణీయుడై ఉండేవాడు తనకు ఏదయినా దుఃఖం కల్గితే ఆశ్రయించేది తిరుమలనే - అని ఇక తెల్పుతున్నారు.

(పిన్ శెన్ఱు) - తండ్రి శిరస్సును గిల్లివేసి, తాత ముఖాన్ని చూడలేక పోయినందున వెనుకగా నడుస్తున్నాడు, కాబోలు.

(పిన్ శెన్ఱు) -మనస్సులో ఉండే దురహంకారాన్ని వీడి, వెనుక వెళ్ళి అనువర్తించి అని కూడా భావం.

(మాలై క్కొణ్డు) -సర్వేశ్వరుడైన అతనిని మనస్సులో నిలుపుకొని,

(ఇరన్దు) బ్రహ్మహత్యాశాపం తీరాలి- అని అతనివద్ద యాచించి (పళ్ళను చూపి) పొంది

(తాన్ కుఱై ముడిత్తాన్) - బ్రహ్మహత్యాశాపమనే తన కొఱతను తాను తీర్చుకొన్నాడు.

(కుఱై యిరన్దు) - ఆయా కాలాలో ఏర్పడిన భస్మాసుర భయమోచనం, కపాలమోక్షం మొదలైన తన అపేక్షితాలను యాచించి,

(తాన్ ముడిత్తాన్) - ఆయా అపేక్షితాలను నెరవేర్చుకొన్నాడు- అని కూడా అర్థం. ఈవిధంగా భస్మాసురాదులకు కూడా ఇతడు ఆశ్రయణీయుడై ఉండేటపుడు,

(మన్ఱార్ ఇయలావార్?) - ఇతనివలె ఆశ్రయించదగినవారు వేఱెవ్వరున్నారు? అని పాశురంలో గడచిన భాగంతో కలిపి అర్థాన్ని గ్రహించాలి.

18. కొణ్డతులకమ్ కుఱళురువాయ్ క్కోళరియాయ్,
ఒణ్ తిఱలోన్ మార్వత్తుకిర్ వైత్తతు,- ఉణ్డతువుమ్
తాన్ కడన్ద వేళ్వులకే తామరైక్కణ్ మాలొరునాళ్,
వాన్ కడన్దాన్ శెయ్ద వళ్ళక్కు

కుఱళ్ ఉరు ఆయ్ = వామన రూపియై (మహాబలి దగ్గరకు పోయి యాచించి), ఉలకమ్ = భూమి మొదలైన లోకాలను, కొణ్డదు = ఆక్రమించడం, కోళ్ అరి ఆయ్= గొప్ప బలాన్ని కల నరసింహమూర్తియై, ఒణ్ తిఱలోన్ మార్వత్తు = మహాబలశాలి అయిన హిరణ్యకశిపుని వక్షఃస్థలంలో, ఉకిర్ వైత్తదు=

తన గోళ్ళను గుచ్చి చీల్చి చంపడం, ఒరు నాళ్ = ఒకానొక కాలంలో, తాన్ కడన్ద = తాను కొలిచిన, ఏళ్ ఉలకే = అన్ని (ఏడు) లోకాలను, ఉణ్డదువుమ్= (ప్రళయం మింగకుండా), తన కడుపులో పెట్టుకోవడం- (అనే ఈ లీలలు), వాన్ కడన్దాన్ = విస్తృతమైన ఆకాశాన్ని పరిచ్ఛేదించినా, ఇదమిత్థంగా లెక్కకట్టడానికి వీలు లేని రీతిలో ఉండే గొప్పతనాన్ని కలవాడు, తామరై కణ్= ఎఱ్ఱ తామరలవంటి కన్నులను కలవాడైన, మాల్ =ఆశ్రిత వ్యామోహాన్ని కల స్వామి, శెయ్ద=చేసిన, వళక్కు = న్యాయమైన, సహజమైన లీలలు.

18. పెరియ వ్యాఖ్య : అవ : పతినెట్టామ్బాట్టు : (కొణ్డతు) అతావతు- ఇవన్ జగద్రక్షణమ్ పణ్ణుమ్బడి శొల్లుకిఱతు.

వ్యాఖ్య : (కుఱుగురువాయ్ క్కొణ్డతులకమ్) - శ్రీవామననాయ్ లోక మళన్దు కొణ్డతు. **(కోళరి ఇత్యాది)** కైతొట్టు ఆశ్రితవిరోధికళై ప్పొక్కుమ్బడి. **(తాన్ కడన్ద ఏళ్వులకై ఉణ్డతువుమ్)** తన్ తిరువడికళిలే అడఙ్గిన లోకఙ్గళైయే తిరువయి**ఱ్ఱి**లే వైత్తతువుమ్. **(తామరైక్కణ్మాల్)** పుణ్డరీకాక్షనాన ఈశ్వరన్. **(ఒరు నాళ్ వాన్ కడన్దాన్)** నిత్యసూరికళుక్కువ్వరుకానవన్. స్వర్గత్తై అళన్దవన్- ఎన్ఱుమామ్. **(శెయ్త వళక్కు)** తన్నుడైమైయై రక్షిక్కప్రాప్తమిఱే.

అప్పిళ్ళై పతినెట్టామ్బాట్టు : అవ : ఇప్పడి సమాశ్రయణీయనాయ్ సర్వాధికనాయిరున్దు వైత్తు, త్తన్నై యళ్ళియమాఱియు మాశ్రితరై నోక్కుమ్ స్వభావన్ -ఎన్గిఱార్.

ఉరై : వాన్ కడన్దాన్ - ఆకాశత్తై అళవిడిలుమ్ అళవిడవొణ్ణాత పెరుమైయై యుడైయనాయ్, తామరై- ఇవనే సర్వస్మాత్పర నెన్నుమిడత్తై క్కోట్చ్చొల్లి త్తరుకిఱ, తామరైపోన్ఱ, కణ్- కణ్ణళ్వై యుడైయనాన, మాల్- సర్వేశ్వరన్, నమ్ముడైమైయై నామే నమ్మై అళ్ళియమాఱి రక్షిక్కై నమక్కు స్వరూపప్రాప్తమన్ఱో ! ఎన్ఱు, వళక్కు- న్యాయమాక చ్చెయ్ద శెయల్కళ్- ఎన్ఱపడి. కుఱళురువాయ్ - శ్రీవామననాయ్ తన్నై అళియమాఱి అర్థిత్తు ఉలకమ్

భూమి ముదలాన లోకత్తై కొణ్డు- వాఙ్గి క్కొణ్డుమ్, కోళ్- మిడుక్కైయుడైత్తాన అరియాయ్- నరసింహరూపియాయ్ క్కొణ్డు ఒణ్-అழகియ, తిఱలోన్- మిడుక్కైయుడైయనాన హిరణ్యనుడైయ, మార్వత్తు-మార్విలే, ఉకిర్-ఉకిరై, వైత్తదు- నాట్టి ప్పిళన్దు ప్పొకట్టుదుమ్, ఒరునాళ్- ఒరునాళిలే, తాన్ కణ్డన్ద- తాన్ అళన్దుకొణ్డ, ఏలులకు- సప్తలోకఙ్గళై, ఉణ్డదు- తరతమవిభాగమ్ పారాతే తిరువநீ**ழிలే ఎడుత్తువైత్తు. నోక్కియుమ్, శెయ్ద శెయల్ ఇవైకళ్కిడీర్, వ**ழ**క్కు- న్యాయమ్, ప్రాప్తమెన్టపడి. పిఱర్క్కొరుకార్యమ్ శెయ్దానా యన్టిక్కే తనక్కుడైత్త కార్యమ్ శెయ్తానా యిరుక్కై. ఉడైయవన్ ఉడైమైయై రక్షిక్క ప్రాప్తమిదే.**

18. **అవ :** ఈ విధంగా బ్రహ్మరుద్రాదులు కూడా ఆశ్రయించదగినవాడై, వారికికూడా ఈశ్వరుడై ఉన్నా, తనను మార్చుకొని అయిన భక్తులను రక్షించే స్వభావాన్ని కలవాడై ఉన్నాడు-అని ఇందులో పల్కుతున్నారు.

వ్యాఖ్య: (కొణ్డదులకమ్ కుఱళురువాయ్) - తనకు తగని వామనరూపాన్ని పరిగ్రహించి, సకలఫలప్రదుడైన తన స్వరూపాన్ని మార్చుకొని, తనకే చెందినదైన భూమి మొదలైనలోకాలను తానే యాచించి పొందాడు కదా!

(కోళరియాయ్ ఒణ్తిఱలోన్ మార్వత్తు ఉకిర్ వైత్తదు) -సర్వేశ్వరుడైన తన స్థితికి తగినట్లుగా, తాను ఉన్న చోటనే ఉండి ఇతనిని హిరణ్యుని తన సంకల్పంతో నిరసించవలసి ఉండగా, బ్రహ్మాదులు అతనికి ఇచ్చిన వరం వ్యర్థం కాకూడదు''- అనే పక్షపాతంతో, గొప్పబలాన్ని కల హిరణ్యుని నిరసించడం కోసం, అతని బలం కంటే ఎక్కువ బలాన్ని కల అతని వక్షస్సులో నఖాలను (గోళ్ళను) అదిమి పట్టి గుచ్చి వధించాడు కదా ! ప్రహ్లాదునిపట్ల చేసిన అపరాధాలవల్ల చాలా కోపాన్ని పొంది తన చేతితో తాకి, అదిమిపెట్టి వధించాడని కూడా అర్థం. తన స్వరూపాన్ని మార్చుకొని, క్రిమికీటాదులవంటి వీరిని స్పృశించి, నశింపజేయడమా !- అని పల్కుతున్నారు.

(ఒరునాళ్ నాన్ కడన్ద ఏழுలకే ఉణ్డదు) ఒకనాడు తానే కొలిచిన ఏడు లోకాలు ప్రళయజలంతో బాధపడిన ఆ సమయంలో వాటి తారతమ్యాలను హెచ్చుదగ్గులను గమనించకుండా తన ఉదరంలో పెట్టుకొని రక్షించాడుకదా! అని అంటున్నారు. తన సొత్తు పట్ల ఉండే పక్షపాతంచేత తాను అడుగుపెట్టినదానిని (భూమిని) కూడా మింగుతున్నాడు- అని భావం. ఈ విధంగా చేయడానికి కారణమేమో ఇకపై తెలుపబడుతున్నది.

(తామరైక్కణ్మాల్) -తన ఆశ్రిత పక్షపాతాన్ని, సర్వస్వామిత్వాన్ని ప్రకటించే పుండరీక నేత్రాలను కలవాడు కదా ! ఇతడు.

(వాన్ కడన్దాన్) - అపరిచ్ఛేద్యమైన ఆకాశాన్ని పరిచ్ఛేదించినా, అతని స్వభావాలను పరిచ్ఛేదించి పల్కడం ఎవరికైనా సాధ్యమా? అని పల్కుతున్నారు. **"వాన్"** - అంటే ఆకాశం. **"వాన్"** అనేది నిత్యవిభూతిని తెల్పుతున్నదై, అక్కడ ఉండే నిత్యసూరులకు కూడా పరిచ్ఛేదించడానికి సాధ్యం కానిది- అనే అర్థాన్ని గ్రహించవచ్చు.

(ఒరు నాళ్ వాన్ కడన్దాన్) - అని సమన్వయించి, పూర్వం ఒకానొక సమయంలో స్వర్గం మొదలైన పైలోకాలను ఒక అడుగుతో కొలిచినవాడు- అనే అర్థాన్ని చెప్పవచ్చు.

(శెయ్ద వழ**క్కు)** - **"వ**ழ**క్కు"**- న్యాయం, తగినది- అని అర్థం. "మన సొత్తును మనమే మనలను తగ్గించుకొని, మార్చుకొని రక్షించడం మనకు తగినదికదా'' అనే భావనతో సర్వరక్షకుడైన ఇతడు న్యాయంగా చేసిన కృత్యాలు ఇవి. అన్నీ దాసుల కార్యాలైనా, వారి కార్యం చేశానని భావించకుండా తన కార్యం చేసినట్లే ఆనందిస్తాడు- అని భావం. **"అభిలషిచ్య చ లంకాయాం రాక్షసేంద్రం విభీషణమ్, కృతకృత్య స్తదా రామో విజ్వరః ప్రముమోద హ"** (రామా-బాల- 1-85) (లంకలో విభీషణునకు పట్టాభిషేకం చేసిన తరువాత శ్రీరాముడు, తన కార్యం నెరవేర్చినట్లు సంతోషించాడు) అని అన్నాడు కదా,

వాల్మీకి మహర్షి. సొత్తును రక్షించడం సొత్తుదారుని బాధ్యత కదా!

19. వళ్ళక్కున్ఱ కణ్డాయ్! వలిశకడమ్ శెన్ఱ్ఱాయ్,
వళ్ళక్కెన్ఱ నీ మతిక్కవేణ్డా,- కుళ్ళక్కున్ఱ
తీ వినైవిన్ కాయ్క్కెఱిన్ద తీమై తిరుమాలే!,
పార్ వినళ్ఞ చ్చెయ్తాయ్ పళ్ళి

తిరు మాలే = శ్రియఃపతీ, నీ = శ్రీకృష్ణుడవై అవతరించినపుడు, నీవు, వలి శకడమ్ = బలిష్ఠమైన శకటాన్ని, శెన్ఱ్ఱాయ్ = తన్ని, విఱిచి, కూలదోశావు, వళ్ళక్కు అన్ఱు కణ్డాయ్ = ఇది నీకు తగినది కాదు సుమా!, వళ్ళక్కు ఎన్ఱు నీ మదిక్క వేణ్డా = "ఇది నాకు తగినదే" అని నీవు భావించకు, ఈ సాహస కార్యాన్ని చేయడమేకాకుండా, కుళ్ళ కన్ఱు = అసురావిష్టమైన లేగదూడను, తీ వినైవిన్ కాయ్క్కు ఎఱిన్ద = అసురావేశాన్ని కల్గి ఉన్నందున చెడ్డదైన వెలగకాయను రూపుమాపడంకోసం విసరిన, తీమై = ఈ తగని కార్యాన్ని, పార్ ఇళఞ్ఞ = భూమిలో ప్రకాశించేటట్లుగా, పళ్ళి శెయ్దాయ్ = తప్పు చేశావు.

19. పెరియ వ్యాఖ్య : అవ : పత్తొన్బతామ్బాట్టు : (వళ్ళక్కున్ఱు) నీ జగద్రక్షణమ్ పణ్ణు కిఱతు పళ్ళియాయ్ విట్టతు.

వ్యాఖ్య : (వలిశకడమ్ శెన్ఱ్ఱాయ్ వళ్ళక్కున్ఱు కణ్డాయ్) పిళ్ళైయా యిరున్దు పెరియ శకడత్తై ముఱిత్తతువుమ్ వళ్ళక్కున్ఱు. అతు శెయ్తోమిటే- ఎన్నిల్; ఇతిటే నానుమ్ వేణ్డా ఎన్గిఱతు. (వళ్ళక్కెన్ఱు నీ మతిక్కవేణ్డా) ఇతు వళ్ళక్కెన్ఱు నీ బుద్ధిపణ్ణి యిరుక్కవేణ్డా. (కుళ్ళక్కన్ఱిత్యాది) అసురనాన కన్ఱుమ్, విళావాన అసురనుమ్ తన్నిలే యొత్తు ఉళ్ళఱిన్ద ఉన్నై నలిన్దతాకిల్ శెయ్వతెన్? ఎన్నెన్ఱు భయప్పడుకిఱార్. (తిరుమాలే!) ఇరువరుమ్ కూడ ఇరుక్కవన్తో తకువతు. (పారిత్యాది) భూమి యడఞ్గలుమ్ ప్రకాశిక్కుమ్బడి పళ్ళి శెయ్తాయ్. విభూతియిల్ ఏకదేశత్తై రక్షిక్క ప్పుక్కు, అవ్విభూతియైయుమ్ అళ్ళిక్క ప్పార్త్తాయ్.

అరు : పత్తొన్బతామ్బాట్టు : మేలిల్ పదత్తుక్కు అవతారికై (అతు శెయ్తోమిటే ఇత్యాది) తనక్కొరుహాని వన్దాల్ అవ్విభూతియు ముళ్ళియు మెట్టపడి. ఇతు అవన్ శెయ్త పళ్ళియావతు.

అప్పిళ్ళై పత్తొన్బమ్బాట్టు : అవ : నమ్మై యుళ్ళియమాఱియుమ్ నమ్ముడైమైయై నో క్కుకై నమ క్కు ప్రాప్తమెన్ఱు అవన్నినైత్తిరుక్క, ఇవరవనుడైయసౌకుమార్యత్తైయనుసన్ధిత్తు ఇతు అప్రాప్తమెన్ఱు వయిఱెనికిఱార్

ఉరై : తిరుమాలే ! - పెరియపిరాట్టియారెన్ఱు కురుకిఱతో వెన్ఱు వయిఱెరిన్దు "మఞ్ఞాన్యభిదుధ్యుషీ" ఎన్ఱుమఞ్ఞాశాసన మ్బణ్ణినోక్క వేణ్డుమ్బడి నిరతిశయ సుకుమారనానవనే ! ఇప్పడియిరుక్కిఱనీ, శిఱుపిళ్ళైయాయ్క్కొణ్డు అతిసుకుమార మాన తిరువడికళాలే, వలి - అతిప్రబలమాన, శకడమ్ - శకటత్తై శెన్ఱ్ఱాయ్- ఉతైత్తు ముఱిత్తువిళ్ళ విట్టాయ్, వళ్ళక్కు - పిరానే యితు ప్రాప్తమ్, అన్ఱు కణ్డాయ్ - అన్ఱు కిడాయ్, వళ్ళక్కెన్ఱు - రక్షకనాననమక్కు విరోధికళై ప్పోక్కి నోక్కుకై ప్రాప్తమన్ఱోవెన్ఱు, నీ - ఇన్ద సాహసప్రవృత్తియి లనుతాపముఱ్ఱాడ అన్ఱ్ఱిరుక్కిఱ నీ, మతిక్కవేణ్డా - బుద్ధి పణ్ణవేణ్డా, అతుక్కుమేలే, కుళ్ళక్కున్ఱు- అసురనాన క్కుళ్ళక్కన్ఱై క్కొణ్డు, తీ - అసురవడివాయ్ త్తీతాన, వినైవిన్ -వినావిన్, కాయక్కెఱిన్ద - కాయక్కెఱిన్ద, తీమై - ఇన్ద త్తీమ్బాన శెయలానతు, పార్ భూమియిలే, విళఞ్ఞ - ప్రకాశిక్కుమ్బడి, పళ్ళి - తపాక, శెయతాయ్ - శెయ్తాయ్ అవన్ పుకళ్ఞ్ఞిరుక్క, ఇవర పళ్ళియెన్ఱు వయిఱు పిడిక్కిఱార్, విభూతియిల్ ఏకదేశత్తై నోక్కప్పుక్కు, ఉభయవిభూతియైయు ముళ్ళిక్కప్పార్తాయెన్ఱు ఇన్నాతాకిఱార్.

19. అవ : "మన స్వరూపం మాఱి నా మన సొత్తు" రక్షించడం మన బాధ్యత" అని సర్వేశ్వరుడు భావిస్తాడు- అనే విషయం గడచిన పాశురంలో ప్రస్తుతమైనందున, అతని తిరుమేని సౌకుమార్యాన్ని తలచి, "నీ జగద్రక్షణ కార్యాలు నీ సౌకుమార్యానికి తగినవా?" అని అంటూ క్లేశపడుతున్నారు.

వ్యాఖ్య : (వళక్కట్టు కణ్డాయ్!) - స్వామీ ! న్యాయం కాదుసుమా! అని అర్థం. ఏది న్యాయం కాదు? అని అంటే,

(వలిశకడమ్ శెన్ఱాయ్) - "పిఱన్ద ఏళు తిఙ్గళిల్", "శేడన్" (ఏడు నెలల పసిగుడ్డు) - (పెరియ తిరు-10-7-9) (**శేడన్** అంటే- చిన్న శిశువు) అనే విధంగా చాలా చిన్నవయస్సులో శత్రువులున్నారనే జ్ఞానం కూడా లేకుండా, ఆయుధాన్ని ధరించడం చేతకాని లేలేత శిశువై, చాలా సుకుమారమైన పాదాలతో, **'మలైపోల్ ఓడుమ్ శకడత్తై"** (పెరియ తిరు-10-7-9) (పర్వతం వలె పరుగెత్తే శకటాన్ని) అనే విధంగా పర్వతం వలె మిక్కిలి **"ఉఱుతి"** (?)ని, బలాన్ని కల్గినదై, వేగాన్ని కల్గినదై, **'కళ్ళచ్చడకమ్"** అనేటట్లు మాయాశకటమై వచ్చిన శకటాసురుని తన్ని భగ్నం చేసి, నశింపజేశాడు కదా !

(తిరుమాలే !) - ఎపుడూ విశ్లేషించని అలర్‌మేల్‌మఙ్గైకూడా, ఈ శకటాసుర భంజన లీలను చూచి అస్థానే భయశంకతో **"మంగళాన్యభిదధ్యుషీ"** (రామా-అయో-16-21) (మంగళాశాసనం చేస్తున్నదై) అనేవిధంగా మంగళాశాసనం చేస్తున్నది. **"శేడన్ తిరుమఱుమాఱ్పన్ కిడన్ద తిరువడియాల్ మలైపోల్ ఓడుమ్ శకడత్తై శాడియ"** (పెరియ తిరు-10-7-9) (చాలా చిన్నపిల్లవాడై, లక్ష్మిని, శ్రీవత్సమనే పుట్టుమచ్చను వక్షస్సులో కల ఇతడు శయనించి పాదంతో పర్వతం వలె మీదకు వచ్చే బండిని భగ్నంచేసిన) అని ఈ లీలను అనుసంధించేటపుడు లక్ష్మీసంబంధాన్ని తిరుమంగైమన్నన్ కూడా సూచించారు కదా ! **"తలైనీర్‌పాడు"** లో ఉండి, సర్వేశ్వరుని మహిమను అంతటిని గ్రహించే లక్ష్మీదేవియే అస్థానే భయశంకతో మంగళాశాసనం చేస్తున్నపుడు, ఇక, ఆళ్వార్లు అస్థాన భీతిని పొందడంలో ఏమి ఆశ్చర్యమున్నది?

(తిరుమాలే !) - దివ్యదంపతుల చేరికకు మంగళాశాసనం చేస్తున్నారని కూడా చెప్పవచ్చు.

"సర్వరక్షకుడనైన నేను జగద్రక్షణకోసం కదా ఆ లీలలను చేశాను. దానిని "తగని పని" అని అనడం ఏవిధంగా?" అని భగవానుని అభిప్రాయమని తలచి, ఆళ్వార్లు ఇక పల్కుతున్నారు.

(వళక్కట్టు నీ మదిక్కవేణ్డా)- "రక్షకుడనైన నాకు ఆశ్రిత విరోధులను పోగొట్టి రక్షించడం కర్తవ్యం కదా !" అని నీవు భావించవద్దు.

(నీ మదిక్కవేణ్డా) - సాహసాన్ని చేసి, సాహసం చేశామే- అనే పశ్చాత్తాపం లేని నీవు ఈ లీలను న్యాయం కాదని భావించడం సరికాదు. నీ ఐశ్వర్యంలో ఒక్క కణాన్ని (అత్యల్పభాగాన్ని) రక్షించుకోవడం కోసం కదా, అందఱికి ప్రాణస్థానమైన నీవే కదా గొప్ప ఆపదను నీకు కల్గించుకోవాలని చూచావు. "ఇది ఏవిధంగా న్యాయమవుతుంది?" అని భావం.

చిన్నబాలుడై ఉండేటపుడు ఈ లీలను చేసినందున, ఈ లీల- (శకటాసురవధ) తల్లి స్తన్యక్షీరాన్ని ఇవ్వడంలో ఆలస్యం చేసినందున కాళ్ళతో తన్నడం జరిగింది కాబోలు- అని సరిపెట్టుకోవచ్చు. వయస్సు ఎదిగిన తరువాత నీవు చేసిన సాహసకృత్యం లోకంలో ఎవరికి చేయడానికి సాధ్యం కానిదిగా ఉన్నది కదా - అని ఇకపై పల్కుతున్నారు.

(కుళక్కట్టు తీవినైవిన్ కాయ్‌క్కు ఎటిన్ద తీమై) - లేగదూడ రూపంలో ఉండే వత్సాసురుని గిరగిర తిప్పి విసరి, అసురుడైనందున వెలగపండులో ఆవేశించిన కపిత్థాసురుని విసరిన లీల ఎటువంటిది? శకటాసురుని నిరసించిన లీలవంటిది కాదు కదా, ఇది నిరసనం చేసిన లీలకదా, ఇది. అక్కడ ఒక అసురుడు మాత్రమే ఇక్కడ అయితే ఇద్దఱు అసురులు మఱుగున ఉన్నారు. ఒక్కొక్కరిని ఒక్కొక్కసారి ప్రత్యేకంగా వధించి ఉండకూడదా? ఒకరిని ఇంకొకరిపై విసరివేస్తే, ఇద్దఱు కలసి బాలుడైన శ్రీకృష్ణునిపై పడితే ఏం చేయాలి?- అని ఆనాడు జరిగిన లీలకు ఇప్పుడు ఆళ్వార్లు అత్యంతాభినివేశంతో అస్థానే అతిశంక పొంది భయాన్ని పొందుతున్నారు. **"పొట్టచ్చకడముదైత్తాయ్ పుకళ్**

పోన్ఱిరి" (శకటాసురాన్ని భగ్నంచేసిన కీర్తికి మంగళం) అనే రీతిలో శకటాసురనిరసనానికి మంగళాశాసనం చేసిన తరువాత, అంతకంటే ఎక్కువ సాహసాన్ని చేసిన లీల అయిన కపిత్థవత్సాసుర భంజనాన్ని తలచి, **"కన్ను కుణిలా ఎఱిన్దాయ్ కழల్ పోన్ఱిరి"** (లేగదూడను దండంగా విసరిన పాదానికి మంగళం) అని మంగళాశాసనం చేశారు కదా, గోదాదేవి.

(తీమై పార్ విళఙ్గ ప్పழిశెయ్దాయ్) - ఈ చిలిపి చేష్ట లోకంలోని అందఱు సాహసకృత్యమని భీతిల్లేటట్లున్నది. తమ స్వభావం (మంగళాశాసనస్వభావం - అస్థానే భయ శంకను పొందే స్వభావం) లోకంలో అందఱికి ఉన్నదని ఆழ్వార్లు భావిస్తున్నారు.

(పழి) గోదాదేవి పొగడ్త **(పుకழ్)** అని భావించడం- భయశంకచేత. ఈ ఆழ్వార్లు **"పழి"** (నింద) అని కడుపు మోదుకుంటున్నారు. నీ ఐశ్వర్యంలో అతిస్వల్ప భాగమైన గోవులను రక్షించడంకోసం ఉభయవిభూతి నశింపజేయాలని చూచావు కదా ! అని అంటున్నారు.

(తిరుమాలే ! పార్ విళఙ్గ చ్చెయ్దాయ్ పழి) - వక్షఃస్థలంలో ఉండే లక్ష్మీదేవితో పాటు, భూమిలో ఉండేవారితో పాటు, అందఱితో పాటు **"పழి కేడన్"** అని పలికే రీతిలో కదా, చేసిన ఈచిలిపితనం ఉన్నది- అని తిరుప్పావైలోని 25వ పాశురానికి గల ఆఱూయిరప్పడి వ్యాఖ్యలో అழగియ మణవాళప్పెరుమాళ్ నాయనార్ తెలిపారు. వేఱొక అవతార లీలను దేనినీ ప్రస్తావించకుండా శకటాసుర నిరసనం, కపిత్థాసుర భంజనం- అని శ్రీకృష్ణుడు చేసిన ఈ రెండు లీలలను ప్రస్తావించి, అస్థానే భయశంకను పొందడంలో ఏమి కారణం? అంటే, శ్రీకృష్ణావతారంలో తల్లితండ్రులు సాధువులైన గొల్లలు. ఊరు రేపల్లె. కంసాదులు విరోధులు, శ్రీబృందావనంలో మొలిచి పెరిగే **"పూణ్డుకళ్"** (వృక్షాలు) అన్నీ అసురులై, అన్న ఒకక్షణం తామసిస్తేచాలు తాను సర్పం (కాళియుని) నోటిలో పడే చిలిపివాడు, పూతనాదులవల్ల కల్గిన

అపాయాలకు ఒక అవధి లేనందున, శ్రీకృష్ణావతారంలో మంగళాశాసనం తప్ప రక్షణ ఏదీ లేనందున ఆழ్వార్లు శ్రీకృష్ణునకు మంగళాశాసనం చేయడంలో నిమగ్నులయ్యారు- అని భట్టర్ పలికే సరస సూక్తి స్మరణీయం.

20. పழి పావమ్ కైయకత్తి ప్పల్ కాలుమ్ నిన్నై,
వழి వాழ్వార్ వాழ్వరామ్ మాతో,- వழువిన్ఱి
నారణన్తన్ నామఙ్గళ్ నన్గుణర్న్దు నన్గేత్తుమ్,
కారణఙ్గళ్ తాముడైయార్ తామ్

పழి = అపకీర్తిని, పావమ్ = తెలిసి చేసే పాపకృత్యాలను, కై అకత్తి = పోగొట్టే, పల్ కాలుమ్ = సదా, నిన్నై = నిన్ను, వழి తొழువార్ = శాస్త్రవిధిలో ఆశ్రయించేవారు కూడా, నారణన్తన్ = శ్రీమన్నారాయణుడవైన నీయొక్క, నామఙ్గళ్= తిరునామాలు, నన్గు ఉణర్న్దు = చక్కగా గ్రహించి, వழువు ఇన్ఱి = దోషాలు ఏమీ లేకుండా ఉండేటట్లు, నన్గు ఏత్తుమ్ కారణఙ్గళ్ తామ్ ఉడైయార్తామ్ = అందంగా స్తుతించడానికి తగిన కారణపరంపరలను కలవారు- అనే ఈ రెండు విధాలైన అధికారులు, వాழ్వరామ్ = నిన్ను యాచించి, ఉజ్జీవిస్తారు. మాతో = ఇదేమి ఆశ్చర్యం!

20. పెరియ వ్యాఖ్య : అవ : ఇరుపతామ్బాట్టు : **(పழి పావమ్)** జగద్రక్షణత్తై అనుసన్ధిత్తు అవనై ఆశ్రయిత్తవర్కళన్ఱో వాల్వార్కళెన్గిఱతు.

వ్యాఖ్య : **(పழి పావ జ్గ్రెయకన్ఱిరి)** అడి యుణ్డాయుమ్, అడియిన్ఱిత్తోయు ముళ్ళ విరోధఙ్గళై ప్పోక్కి. **(పల్ కాలు మిత్యాది)** ఎన్ఱు మునై ఆశ్రయిత్తు వాழ్వార్ వాழ్న్దేపోవర్. "న సుఖాల్లభ్యతే సుఖమ్" ఎన్గిఱతు ఇవనై యాకాతే. మాతో ఎన్బతు ఇడైచ్చొల్. **(వழువు** విత్యాది) వழువిన్ఱిక్కే యిరుక్కిఱ నారాయణనుడైయ తిరునామఙ్గళై భక్తియాలే ఉణర్న్దు, నన్టాక ఏత్తుమ్. **(కారణఙ్గళ్ తాముడైయార్తామ్) కారణఙ్గళ్** - హేతుక్కళ్. ఏత్తుకైక్కుడియాన భక్తి-రుచి అనుకూల భగవత్కటాక్షమ్- సుకృతమ్. "తారణఙ్గళ్ తాముడైయార్"

ఎన్నపోతు తారణ మెన్ను ధృతియుడైయార్- ఎన్నపడి.

అరు : ఇరుపతామ్బాట్టు : సుఖత్తుక్కు అనన్తరమ్ దుఃఖత మెన్గిఱ న్యాయమిఙ్గిల్లై యాకాతే -ఎన్గిఱతు. ముడియు వాళ్వే యాయిరుక్కుమ్ భగవత్సమాశ్రయణ మెన్నపడి. ఇడైచ్చొల్- పాదపూరణమాయ్, అవ్యయమెన్నపడి.

అప్పిళ్ళై ఇరుపతామ్బాట్టు : అవ : భగవత్సమాశ్రయణత్తిల్ ముతలడి ఇట్టారోడు, ముడియ త్తలైక్కట్ట పెరుమాళోడు వాశియఱి కృత్యకృత్యర్- ఎన్గిఱార్.

ఉరై : పళి- తాఙ్గళఱియాతిరుక్క ప్పిఱర్ అఱిన్దేఱిడుమ్ అపకీర్తియైయుమ్, పావమ్- అఱిన్దు అనుష్ఠిక్కప్పట్ట పరహింసాదిరూపమాన పాపత్తైయుమ్, కై అకన్రిరి- కైకళియ విట్టు, పల్ కాలుమ్ - సర్వకాలముమ్, నిన్నై- ఉన్నై, వళి-శాస్త్రఙ్గళిల్ శొల్లుకిఱ కట్టళైయిలే వళిప్పట్టు నిన్ఱు, వాళ్వార్ - భోగరూపమాక ఆశ్రయిక్కుమవర్కళుమ్, నారణన్ట్ - నారాయణశబ్దవాచ్య నాకైయాలే సర్వరక్షకనాయిరుక్కిఱ ఉన్నుడైయ, నామఙ్గళ్ - తిరునామఙ్గళై, వళుు- విచ్చేదమ్, ఇన్ఱి- ఇల్లాతపడి, ప్రేమయుక్తరాయ్క్కొణ్డు, నన్గు- అళకితాక, ఉణర్న్దు- అఱిన్దు, ప్రేమపరవశరాయ్ క్కొణ్డు తద్ధేతువాన ఉద్భజనమ్, తన్నిదానమాన రుచి, తన్నిదానమాన సుకృతమ్, వాళ్వారుమ్- సుఖోత్తరరాయ్ వాళపెఱువర్కళ్. మాతో- ఎన్గిఱ ఇతువో రవ్యయమాయ్, ఇతోరాశ్చర్య మిరున్ద పడి ఎన్? ఎన్నుమ్ పొరుళ్ పెరుమాళ్కిడక్కిఱతు.

20. అవ : పరమపురుషుని పరిపూర్ణంగా ఆశ్రయించగల్గిన వారితో పాటు, ఆ స్వామిని ఆశ్రయించడం ఆరంభించిన వారితో పాటు తేడా లేకుండా అందఱు ఉజ్జీవనాన్ని పొందుతారు.

వ్యాఖ్య : మొదట, అతనిని పరిపూర్ణంగా ఆశ్రయించ గల్గినవారు ఉజ్జీవనాన్ని పొందడాన్ని ప్రస్తావిస్తున్నారు.

(పళి పావమ్ కైయకన్రిరి) - "పళి" అంటే- వాస్తవానికి తాము ఏ

పాపం చేయకపోయినా, ఇతరులు తమలో పాపం ఉన్నదని తలచి ఆరోపించిన అపకీర్తి. పాపమంటే- తానే తెలిసి చేసిన పరహింస మొదలైన దుశ్చర్యలు. ఈ రెండిటిని గుర్తుంచుకొని వాటిని లేకుండా చేసికొన్నవారు ఈ అధికారులు. తాము తెలిసి ఏ దుష్కార్యాన్ని చేయకుండా, ఇతరులు కూడా తమపై ఏనిందను ఆరోపణ చేయడానికి వీలులేనట్లుగా పరిశుద్ధమైన జీవనాన్ని గడపేవారు- అని భావం.

(పల్కాలుమ్ నిన్నై వళి వాళ్వార్) - అన్ని కాలాలలో నిన్ను శాస్త్రాలలో చెప్పబడిన కర్మజ్ఞాన భక్తియోగాలనే క్రమంలో ఆశ్రయించి ఉజ్జీవనాన్ని పొందేవారు.

(వళి వాళ్వార్) - **"సుసుఖం కర్తు మవ్యయమ్"** (గీత-9-2) (భక్తియోగం అనుష్ఠించడానికి సుఖమైనది. సాధ్యం చేజిక్కిన తరువాత కూడా నశించనిది) అనే విధంగా తీయని పాలే ఔషధమైనట్లు, సాధనదశలోకూడా చాలా భోగ్యమై ఉంటుంది.

(వాళ్వారాయ్) - ఉజ్జీవనాన్ని తప్పక పొందుతారు. ఈలోకంలో **"నల్లపదత్తాల్ మనై వాళ్వర్ కొణ్డపెణ్డిర్ మక్కళే"** (తిరువాయ్-8-10-11) (మంచి మార్గంలో గృహస్థాశ్రమంలో దారాపుత్రాదులతో సుఖంగా జీవిస్తారు.) అనే విధంగా ఉజ్జీవనాన్ని పొంది, ఆ లోకంలో కూడా మహానందానుభవాన్ని పొందుతారు. **"న సుఖాల్లభ్యతే సుఖమ్"** (ఎపుడైనా ఒక ఆనందానికి పిమ్మట కూడా ఆనందమే కల్గుతుందనే నిశ్చయం లేదు; దుఃఖం కూడా కలుగవచ్చు) అనే న్యాయం భగవద్విషయంలో అన్వయించదు- అని తాత్పర్యం.

(మాదో!)- లోకన్యాయం ఇక్కడ వర్తించదు- అనే ఆశ్చర్యాన్ని సూచించే పదం ఇది. లేక, అర్థరహితమైన అవ్యయం కూడా కావచ్చు.

ఆ ఆశ్చర్యం ఏమి? అంటే, సర్వకాలం నిన్ను ఆశ్రయించేవారు పొందే

ప్రాప్యం, నిన్ను ఆశ్రయించడం ఆరంభించినవారు కూడా పొందేటట్లు ఉన్నదే!, అది (ఆశ్చర్యం)- అని పల్కుతున్నారు, ఇకపై.

(నారణన్ తన్ నామఙ్గళ్ వాళ్ త్తివిట్టి నన్గుణర్త్తు నన్గేత్తుమ్ కారణఙ్గళ్ తాముడైయార్ తామ్ వాళ్ త్తివారామ్ మాదో!)- నారాయణుడనే ప్రత్యేకమైన నామాన్ని కల్గినవాడవైనందున సర్వరక్షకుడవైన నీయొక్క **"ఓరాయిరమాయ్ ఉలకేళుమ్ అళిక్కుమ్ పేరాయిరమ్"** (లోకాలను రక్షించే నామసహస్రాన్ని నిరంతరంగా (లేక, దోషం లేకుండా) ప్రేమతో ఉండి, అర్థపర్యంతంగా అందంగా తెలిసికొని, భక్తి (అన్బు), దానికి కారణమైన, భగవంతుని గూర్చిన మిక్కిలిగా భజనం చేయడం, దానికి కారణమైన రుచి, దానికి కారణమైన పుణ్యం, దానికి కారణమై నీ జాయమాన కటాక్షం- అనే ఈ విధంగా చెప్పబడే కారణపరంపరలను ఆశ్రయించేవారు కూడా ముందు ప్రస్తావించిన అధికారులవలె ఉజ్జీవనాన్ని తప్పక పొందుతారు.

(మాదో!)- నిన్ను పరిపూర్ణంగా ఆశ్రయించగల్గినవారు ఉజ్జీవనాన్ని పొందడం నిశ్చయంగా ఉండేటట్లే, నిన్ను ఆశ్రయించడానికి తగిన కారణాలను కలవారు. ఉజ్జీవనాన్ని పొందడం నిశ్చయమై ఉండడం ఒక ఆశ్చర్యం కదా - అని పల్కుతున్నారు. ఆశ్రయించడానికి తగిన రుచి మొదలైన కారణపరంపరలను కలవారికి కూడా, ఆ కారణపరంపరలు భక్తిలో గాని, ప్రపత్తిలో గాని అంతర్భవించడం నిశ్చయం కనుక, పరిపూర్ణంగా ఆశ్రయించిన వారివలె వీరుకూడా ప్రాప్యాన్ని పొందడం నిశ్చయమని తాత్పర్యం. **"నేహాభిక్రమనాశోఽస్తి"** (గీత-2-40) అని భగవద్విషయంలో ఆరంభించిన దానికి ఏనాడు నాశం లేదు- అని శ్రీకృష్ణుడు స్వయంగా పలికాడు కదా ! ఇక్కడ కారణాలు- అని కారణ పరంపరలు తెలుపబడ్డాయి. **"తారణఙ్గళ్ తాముడైయార్ తామ్"** అని ప్రాసానుగుణంగా పాఠాన్ని గ్రహించినపుడు **"తారణమ్" ("ధారణమ్")** అనేది సంస్కృతపదం. ధృతి అనబడే

మనోనిబ్బరాన్ని కలవారు భగవంతుని పొందడం నిశ్చయం- అని భావం. **"నాయమాత్మా బలహీనేన లభ్యః"** (బలం లేనివాడు ఈ పరమాత్మను పొందలేడు) - అని వేదం వ్యతిరేక క్రమంలో పల్కినది. **"తారణఙ్గళ్ తాముడైయార్ తామ్ వాళ్ త్తివారామ్"** అని వీరు అన్వయముఖంలో పల్కుతున్నారు.

21. తాముళరే తమ్మళ్ళ ముళ్ళుళతే, తామరైయిన్
పూవుళతే యేత్తుమ్ పాళ్ తుణ్డే,- వామన్
తిరుమరువు తాళ్ మరువు శెన్నియరే, శెవ్వే
అరు నరకమ్ శేర్వదరిదు

తామ్ ఉళరే = (భగవానుని సేవించడానికి తగిన దేహేంద్రియాలను కల) చేతనులు తాము ఉండనే ఉన్నారుకదా!, తమ్ ఉళ్ళమ్ ఉళ్ ఉళదే = భగవానుని చింతించడంకోసం తమ మనస్సుకూడా (బయటకు పోయి వెదకవలసిన అవసరం లేకుండా) తమలోనే ఉన్నదికదా!, తామరైయిన్ పూ ఉళదే = (భగవానుని శ్రీచరణాలో సమర్పించదగిన) తామరపూలు జలాశయాలు అన్నిటిలోను నిండుగా ఉన్నాయికదా!, ఏత్తుమ్ పాళుదు ఉణ్డే = అతనిని నోరు తెఱచి స్తుతించడానికి తగిన ఆయుఃకాలం పూర్ణంగా ఉన్నదికదా!, వామన్ = అందఱి తలలపై పాదాన్ని పెట్టిన, వామనమూర్తి అయిన సర్వేశ్వరుని, తిరు మరువు తాళ్ = అందమైన శ్రీపాదాలను, మరువు = సేవించడానికి యోగ్యమైన, శెన్నియరే = తలలను కలవారై ఉన్నారు కదా! (అయినా, ఏ కొఱత లేకపోయినా, ఈలోకంలోనివారు), శెవ్వే = నేరుగా, అరు నరకమ్ = క్రూర నరకాన్ని, శేర్ వదు= చేరడమన్నది, అరిదు = అరుదైన కార్యంగా తోస్తున్నది.

21. పెరియ వ్యాఖ్య : అవ : ఇరుపత్తోరామ్బాట్టు : (తాముళరే) ఏత్తు మ్బొతు తానుణ్డాక వేణుమే? ఎన్నిల్;

వ్యాఖ్య : (తాముళరే) ఇవన్ తాన్ తన్నై యుణ్డాక్కవేణ్డి యిరున్దతో ?

"పూర్వమేవ కృతా బ్రహ్మన్ ! హస్తపాదాదిసంయుతా, విచిత్రా దేహసంపత్తి రీశ్వరాయ నివేదితుమ్" అన్నో. (తమ్ముళ్ళ ముళ్ళుళతే) తనక్కు పుఱమ్బట్టే హృదయమ్. (తామరైయిన్ పూవుళతే) ఇవనుడైయ విభూతిక్కు పుఱమేబ్బె తేడి ప్పోకవేణ్డావే పూ. (ఏత్తుమ్ పొఱ్ఱుతుణ్డే) ఏత్తుకైక్కు క్కాలమ్ ఈశ్వరనే యుణ్డాక్కినానే! (వామనిత్యాది) ఎల్లార్ తలైయిలుమ్ కాలై వైత్తవనాయ్ త్తనుడైమైయై పెఱుకైక్కు అర్థియు మాయిరున్దవనుడైయ ఐశ్వర్యమ్ పొరున్దిన తిరువడికళై వైక్కవిలక్కాతతు ఒరుతలైయు ముడైయరే. (శెవ్వే అరునరకమ్ శేర్వతరితు) ఇప్పడి ఉపకరణఙ్గళ్ కుఱైవ**ఱ్ఱి**రుక్కచ్చెయ్తే నరకత్తుక్కు నేర్వ**ఴి** కిడైయాతు.

ఇరుపత్తోరామ్బాట్టు : ఎమ్బెరుమానై భజిక్కైక్కీడాన కరణసమ్పత్తిల్ క్కుఱైవ**ఱ్ఱి**రుక్కచ్చెయ్తేయుమ్, సంసారికళ్ విలక్కడి తేడిక్కొణ్డుపోయ్ ప్పడుకిఱపడి ఎఙ్గనే ! ఎన్ఱ విస్మయప్పడుకిఱార్.

21. తామ్ - ఆశ్రయణోపకరణమాన కరణకళేబరవిశిష్టరాన తాఙ్గళ్, ఉళరే- మున్దుఱ మున్నమ్ ఉళరాయిరున్దార్కళే, తమ్- అనుసన్ధాన పరికరమాన తన్దాముడైయ, ఉళ్ళమ్ - మనస్సు, ఉళ్ళుళతే- పుఱమ్బే తేడవేణ్డాతపడి ఉణ్డాయిరున్దతే, తామరైయిన్ పూ -తిరువడికళిలే పడిమాఱుకైక్కుఱుప్పాన కైక్కెట్టిన తామరైప్పూ, ఉళతే- ఉణ్డాయిరున్దతే; ఏత్తుమ్- వాయ్విట్టు ప్పుక**ఴ్**కైక్కీడాన, పొ**ఴ్**ఱుదు- కాలమ్, ఉణ్డే- ఉణ్డాయిరున్దతే, నామన్ - తన్నుడైయ పెఱుకైక్కు తన్నై యిరప్పాళనాక్కుమ్ నీర్మైయై యుడైయనాన సర్వేశ్వరనుడైయ, తిరుమరువు- ఐశ్వర్యప్రకాశకమాయ్ ధ్వజారవిన్దార విజ్ఞాతమాన, తాళ్-తిరువడికళిలే, మరువు- శేషత్వానురూపమాక చ్చేరుకైక్కు అనురూపమాన, శెన్నియిలే- తలైయై యుడైయ రాయిరున్దార్కళే; ఇప్పడి యిరుక్క, శెవ్వే -నేర్కొడు నేరే, అరు- కొడితాన, నరకమ్ - సంసారత్తై, శేర్వతు- శెన్ఱుకిట్టుకై, అరితు- అరితు ఇజ్జనే యిరున్దపిన్బు ఇవర్కళ్ విలక్కడి తేడిక్కొణ్డు

తిరికిఱపడి ఎఙ్గనేయో? -ఎన్ఱ ఆశ్చర్యప్పడుకిఱార్.

21. అవ : భగవద్విషయంలో మొదటి దశలో ఉండేవారు కూడా ఉజ్జీవనాన్ని పొందే ఆశ్చర్యాన్నిగూర్చి గడచిన పాశురంలో పలికారు. సర్వేశ్వరుని పట్ల భక్తిని కల్గి ఉండడానికి కావలసిన ఉపకరణాలన్నీ నిండుగా ఉన్నా, సంసారులు చెడ్డ మార్గాలలో పయనించి సంసారంలో పడే మహాశ్చర్యాన్ని చూచి, ఆశ్చర్యపడుతున్నారు, ఈ పాశురంలో. **"నా వాయిలుణ్డే"** (ముదల్-95) అనే పొయ్కై ఆళ్వార్ల పాశురాన్ని అనుసరించి దీనిని పల్కుతున్నారు.

వ్యాఖ్య : **(తామ్ ఉళరే)** - తమను తాము సృష్టించుకోవలసిన అక్కరలేదు కదా ! తమను తాము అన్వేషించుకోనక్కరలేదుకదా ! **"విచిత్రా దేహసంపత్తి రీశ్వరాయ నివేదితుమ్, పూర్వమేవ కృతా బ్రహ్మన్ ! హస్తపాదాదిసంయుతా"** (విష్ణుతత్త్వమ్-6) (ఓ బ్రాహ్మణా! చేతులు, కాళ్ళు మొదలైనవానితో కూడిన, విచిత్రమైన దేహమనే సంపద ఈశ్వరునకు సమర్పించడంకోసమే సృష్టింపబడింది) అనేవిధంగా భగవంతుని ఆశ్రయించడానికి సాధనమైన దేహేంద్రియాలతో కూడిన తాము మొట్టమొదటి ఉన్నారుకదా !

(తమ్ ఉళ్ళమ్ ఉళ్ళుళదే) -"నాకు కొంచెం సేపు భగవద్విషయాన్ని భావించడానికి మనస్సు కావాలి" అని ఇంకొకరి దగ్గరకు వెళ్ళి అప్పు తీసికోనక్కరలేదు కదా ! తాము ఉంటే, ఉన్నదై, పరమపురుషుని భావించడానికి సాధనమై ఉండే మనస్సు కోసం బయటకు ఎక్కడా అన్వేషించనక్కరలేనట్లు తమ లోపలే ఉన్నది కదా!

(తమ్ ఉళ్ళమ్ ఉళ్ళుళదే) ఇది **"నావాయిలుణ్డే"** (ముదల్-95) అనే **"నా"** (నాలుక) మొదలైన మిగిలిన ఇంద్రియాలకు, హస్తపాదాది అవయవాలకు ఉపలక్షణం.

(తామరైయిన్ పూవుళదే)- సర్వేశ్వరుని శ్రీచరణాలలో

సమర్పించదగినట్లుగా తామరపూవును ఈ లోకానికి బయటికి పోయి అన్వేషించనక్కరలేనట్లుగా అరుదైనది కాదు కదా ! కన్పించిన సరస్సులలో అంతట చేతికి అందేటట్లుగా ఉన్నది కదా ! ఇక్కడ **"తామరైయిన్‌పూ"** అనేది **"కళ్ళార్ తుళాయుమ్ కణవలరుమ్ కూవిళైయుమ్ ముళ్ళార్ ముళరియుమ్ ఆమ్బలుమ్"** (పెరియతిరు-11-7-6) (మకరందం స్రవించే తులసి, బిల్వం, ముళ్ళు కలతామర కలువ), **"శెణ్బక మల్లికైయోడు శెఙ్కళునీర్ ఇరువాట్చి ఎణ్‌పకర్ పూవుమ్"** (పెరియాళ్వార్ తిరు- 2-7-10) (సంపెంగ, మల్లిక, ఎఱ్ఱతామర, ఇరువాట్చి మొదలైన ఎనిమిది విధాలైన పూలు) అనే పూవులకన్నిటికి ఉపలక్షణం. **"పత్రం పుష్పమ్"** (గీత-9-26), **"పురివదువుమ్ పుకైపూవే"** (తిరువాయ్-1-6-1) (సమర్పించేది ధూపం పుష్పం) అనే క్రమంలో **"న కంటకారికాపుష్పం దైవాయ వినివేదయేత్"** అని- ముళ్ళను కల కంటకారి (ముళ్ళగోరింట) పూవును భగవంతునకు సమర్పించరాదు- అని శాస్త్రాలు నిషేధించడం ఎందుకు? అంటే, ఆ పూవులను కోసేటపుడు భక్తుని చేతిలో ముళ్ళుగుచ్చుకుంటాయేమో ! అనే భావనతోనే- అని భట్టర్ పలికారట. భగవానుని పుష్పహాస సుకుమారమైనా తిరుమేనికి ముళ్ళతో కూడిన ఈ పూవు తగదు అనే- ఇతనిని (జీవుని)భావనతో నిషేధింపబడింది.

(ఏత్తుమ్ పాళ్గుడుణ్డే) - నోరు తెరచి నోరార పల్కడానికి అవకాశం ఇచ్చే కాలాన్ని -ఎక్కడా అప్పుతీసుకోనక్కరలేదు కదా ! సర్వేశ్వరుడే యథేష్టంగా సృష్టించి ఇచ్చాడు కదా !

(తామరైయిన్ పూవుళదే ఏత్తుమ్ పాళ్గుడుణ్డే) - ఇవి **"నారాయణేతి శబ్దోస్తి వాగస్తి వశవర్తినీ"** (నారాయణ అనే నామం ఉన్నది, మనవశంలో వాక్కుకూడా ఉన్నది) **"నమో నారాయణా వెన్ఱు ఓవాదురైక్కుమ్ ఉరై యుణ్డే"** (ముదల్ తిరు-95) మొదలైన మిగిలిన ఆశ్రయణోపకరణాలకు ఇది ఉపలక్షణం.

(వామన్) - ఇవి అన్నీ కావలసినది - అతడు తన అవధిలో ఉన్నపుడు

కదా ! తన సొత్తును పొందడంకోసం తానే యాచకుడై వెళ్ళి, నిద్రించే బిడ్డదగ్గరకు తల్లి తానే వెళ్ళి, దగ్గరకు తీసికొన్నట్లుగా, ఎవరి అపేక్ష లేకపోయినా, దానికోసం ఎదురు చూడకుండా అందఱిని తన **"తేనే మలరుమ్ తిరుప్పాదమ్"** (మకరందం స్రవించే శ్రీచరణం) తో తానే వెళ్ళి స్పృశించినవాడు కదా, అతడు.

(తిరుమరుపుతాళ్)- "వడివిణై యిల్లా మలర్‌మకళ్ మన్నిన్ఱ నిలమకళ్ పిడిక్కుమ్ మెల్లడి" (సాటి లేని అందాన్ని కల లక్ష్మీదేవి, భూదేవి సంహవాహనం చేసి మృదుపాదం) (తిరువాయ్-9-2-10) అనేవిధంగా లక్ష్మీదేవి సంవాహనం చేసే శ్రీచరణం పురుషకారస్వరూపిణి అయిన లక్ష్మీదేవి కూడా సమీపంలోనే ఉన్నదని తాత్పర్యం. లేక, **"తిరు"** - అంటే సంపద. ఉభయవిభూతి సంపదను కల సర్వలోకచక్రవర్తి ఇతడే అని తెలిపే శ్రీచరణాలు- అని కూడా తాత్పర్యం. **"శంఖరథాంగకల్పకధ్వజారవిందాంకుశవజ్రలాంఛనమ్, త్రివిక్రమ ! త్వచ్చరణాంబుజద్వయమ్"** (స్తోత్రరత్నం-31) (త్రివిక్రమా ! శంక, చక్రం, కల్పకం, ధ్వజం, తామరపూవు, అంకుశం, వజ్రం- అనే ఈ గుర్తులను కల నీ శ్రీచరణపద్మయుగం) అనే విధంగా ఐశ్వర్యాన్ని చూపే గుర్తులు అన్నిటిని కల్గినది కదా, ఇతని శ్రీచరణద్వయి.

(వామన్ తిరుమరుపు తాళ్) - **"అమరర్‌శెన్నిప్పూ"** (నిత్యసూరుల శీర్షాలలోని కుసుమం) అయిన శ్రీచరణాలను నిత్యసంసారుల తలలపై పెట్టినవాడు కదా !

(తాళ్ మరుపు శెన్నియరే) - తన శేషిత్వాన్ని, ఇతని (జీవుని) శేషత్వాన్ని ప్రకాశించేటట్లు చేయడానికి భగవంతుడు ఇతని (జీవుని) తలపై తన శ్రీపాదాన్ని మోపాలని రాగా, దానిని అడ్డగించడం తెలియని తలను కల్గినవారలారా ! దీనిని కూడా (తలను కూడా) అన్వేషించనక్కరలేని రీతిలో అతడే సృష్టించి ఇచ్చాడు కదా !

(శెవ్వే అరునరకమ్ శేర్వదు అరిదు) - ఈ విధంగా భగవంతుని ఆశ్రయించడానికి కావలసిన ఉపకరణాలను అన్నీ ఏ లోటు లేకుండా ఉండేటపుడు క్రూరనరకమైన సంసారంలో నేరుగా ప్రవేశించి, ఈ సంసారులు క్లేశపడడం చాలా అరుదైన విషయం. దారి కాని దారిని అన్వేషించి వెళ్ళినందువల్లనే ఈ సంసారులు ఇంకా సంసార నరకంలో మునిగి పడి ఉన్నారు. ఏ విధంగా వీరు (సంసారులు) ఈ అరుదైన కార్యాన్ని చేశారో కదా! అని ఆశ్చర్యపడుతున్నారు.

"నారాయణేతి శబ్దోస్తి వాగస్తి వశవర్తినీ, తథాపి నరకే ఘోరే పతంతీతి కిమద్భుతమ్?" (నారాయణ అనే నామం ఉన్నది. వాక్కువశంలో ఉన్నది. అయినా, ఘోరమైన సంసారనరకంలో నరులు పడడమనేది ఏమి ఆశ్చర్యం !) **"నావాయిలుణ్డే నమో నారణావెన్ఱు, ఓవాదురైక్కు మురై యుణ్డే, మూవాద మూక్కదిక్కుణ్ శెల్లుమ్ వకై యుణ్డే ఎన్ఱొరువర్ తీక్కదిక్కుణ్ శెల్లుమ్ తిఱమ్"** (ముదల్ తిరు-95) (నోటిలో నాలుక ఉన్నది, నమో నారాయణాయ అని పలికే మాట ఉన్నది పునరావృత్తిలేని మోక్షమార్గంలో పోయే ఉపాయం ఉన్నదే- అయినా చెడ్డమార్గంలో లోకం వెళ్ళేరీతి ఏమి ఆశ్చర్యం?) అని మిగిలిన జ్ఞానులు కూడా దీనిని చూచి ఆశ్చర్యపడ్డారు కదా !

(అరునరకమ్) - రౌరవాది నరకాలు తలచినపుడే అసహ్యంగా ఉంటాయి కనుక, వానిని ఎవడు కోరి పొందడు. వాటిని చేరినవాడు వాటినుండి బయటకు రావాలనే భావిస్తాడు. ఈ సంసారం అయితే, ఎంతటి ఎన్ని క్లేశాలు కల్గినా సంసారుల చేత ఆశింపబడుతున్నది. దీనినుండి విడుదలను పొందాలనే కోరికను కల్గనీయకుండా ఇది అడ్డుకుంటుంది. అందుచేత ఇది అన్నినరకాల కంటే క్రూరమైనది-**"అరునరకమ్"** అనదగినది.

(శెవ్వే శేర్వదు అరిదు) -భగవానుని పొందడం కోసం ఏర్పడిన

ఉపకరణాలనే, అతని వద్దనుండి తొలగిపోవడానికి తగినట్లు ఉపయోగించడం చూచి ఆళ్వార్లు ఆశ్చర్యపడుతున్నారు.

22. అరియ తెళితాకుమ్ ఆ*న్ఱ్ఱా*లాల్ మా*న్ఱ్ఱి*,
పెరుక ముయల్వారై పె*ఱ్ఱా*ల్,- కరియతోర్
వెణ్కోట్టు మాల్యానై వెట్టి ముడిత్తాల్,
తణ్ కోట్టు మామలరాల్ తా*ళ్*న్దు

ఆ*న్ఱ్ఱా*లాల్ = తనశక్తితో, మా*న్ఱ్ఱి* = (చేతనుడు చేసే ప్రయత్నం-అనే) ఆటంకాన్ని తొలగించి చేతనునకు హితం అయిన సకలకార్యాలను తానే చేసే టట్లుగా సకలభారాన్ని తానే వహించి, పెరుక ముయల్వారై = గొప్ప ప్రయత్నం చేసే మహానుభావుడైన భగవానుని, పె*ఱ్ఱా*ల్ = పొందగల్గితే, అరియదు = పొందడానికి అరుదైన మోక్షం, ఎళిదు ఆకుమ్ = సులభం అవుతుంది. (ఈ విషయాన్ని ఎక్కడ చూచాము? అని అంటే), వెణ్ కోడు = తెల్లని వర్ణాన్ని కల దంతాలను కల్గిన, మాల్ = పెద్ద, కరియదు ఓర్ యానై = నల్లని వర్ణాన్ని కల, సాటి లేని ఏనుగు అయిన గజేంద్రుడు, వెట్టి ముడిత్తు = మొసలిని జయించి, వధించి, తణ్ = చల్లని, కోడు = సరస్సుతీరంలో, మా = గొప్ప, మలరాల్= తామరపూవులతో, తా*ళ్*న్దు అన్టే = భగవానుని నమస్కరించి, కైంకర్యం చేయగల్గిందికదా!

22. పెరియ అవ : ఇరుపత్తిరణ్డామ్బాట్టు : (అరియతు) సత్తైయే పిడిత్తు నోక్కిక్కొణ్డు పోరువాన్ ఒరు సమాశ్రయణీయనై పె*ఱ్ఱా*ల్ ఎల్లామ్ సులభమిఱే ఎన్గిఱతు.

వ్యాఖ్య : (అరియతు ఎళితాకుమ్) అరితావతు- భగవల్లాభముమ్, భగవద్భజనముమ్, ఇవై యిరణ్డు మొళితాకుమ్. (ఆ*న్ఱ్ఱా*లాలిత్యాది) "ఇవన్ తలైయిలే ఒరు తేవై యిడుకిఱతెన్? ఎల్లామ్ నామే ఏఱిట్టుక్కొణ్డు శెయ్వోమ్" ఎన్బానొరు సర్వశక్తియై పె*ఱ్ఱా*ల్. "సుఖలాభమ్ సమ్మతాన పిన్బు

ఎల్లావ**న్**ఱైయుమ్ ఈశ్వరన్బక్కలిలే విడుకిఱతెన్? నామే భజిప్పోమ్" ఎన్బానొరు అధికారియై పెఱ్ఱాల్-ఎన్ఱుమామ్. మేల్ ఇతుక్కు దృష్టాన్తమ్. (కరియతోరిత్యాది) కఱుత్తవడివైయుమ్, వెళుత్త కొమ్బైయు ముడైత్తాన పెరియ అనై. (తణ్ కోట్టిత్యాది) కోట్టైన్ఱు కరైయిలే ఎన్గిఱతు. "తణ్తోట్ట మామలర్" ఎన్ఱు పాఠమానపోతు ఇతలై యుడైత్తాన పెరియపుష్పత్తాలే -ఎన్గిఱతు. (మామలరాల్ తా**ళ్**న్ద వెన్ఱి ముడిత్తట్టే) పుష్పత్తై క్కొణ్డు తిరువడికళిలే పణిన్దట్టే ఆనై వెన్ఱియై ముడిత్తతు, విజయత్తై పెఱ్ఱతు అవన్ ప్రసాదత్తాలే యన్ఱో ! ఎన్గిఱతు.

అరు : ఇరుపత్తిరణ్డామ్బాట్టు : ఆ**న్**ఱాల్ మా**న్**ఱి పెరుక ముయల్వారై పెఱ్ఱాల్. తన్మిడుక్కాలే చేతననిడత్తిలే యుణ్డాకవేణ్డుమ్ అద్వేషమ్ ముతలాన ప్రయత్నఙ్గళై యెల్లామ్ మా**న్**ఱి ఇవైయెల్లామ్ తానే ఏఱిట్టుక్కొణ్డు, పెరుక-మికవుమ్ యత్నమ్బణ్డుమీశ్వరనై పెఱ్ఱాల్ -ఎన్ఱుతల్; తన్మిడుక్కాలే ఈశ్వరయత్నత్తై మా**న్**ఱి మికవుమ్ స్వయత్నమ్ పణ్ణుమ్ చేతనై పెఱ్ఱాల్-ఎన్ఱుతల్. ఇత్తాల్ భక్తిప్రపత్తికళై చ్చొల్లుకిఱతు. (తా**ళ్**న్దట్టే) తా**ళ్**విలై యెన్ఱు ప్రపత్తిపరమ్, తా**ళ్**న్దట్టో ఎన్ఱు భక్తిపరమ్, కరైయిలే మడువిన్ కరైయిలే.

22. అప్పిళ్ళై ఇరుప్పత్తిరణ్డామ్బాట్టు : అవ : తఙ్గళుక్కొరు పరికరసమ్ప**న్**ఱి య**న్**ఱిరున్దతే యాకిలుమ్, అవన్బక్కలిలే న్యస్తభరరాయిరుప్పార్క్కు ఎళితాక ఆశ్రయిక్కలామ్బడియన్ఱో అవన్ నీర్మైయి నే**న్**ఱ మిరుప్పతు- ఎన్గిఱార్.

ఉరై : ఆ**న్**ఱలాల్ - వస్తువై స్వతన్త్ర మాక్కవల్ల శక్తియోగత్తాలే, మా**న్**ఱి-ఉన్ పే**న్**ఱుక్కుఱుప్పాక నీ ఒన్ఱుమ్ యత్నిత్తు చ్చెయ్యవేణ్డా -ఎన్ఱు స్వరక్షణార్థమాక ఇవన్ పణ్ణుమ్ ప్రవృత్తికళై యుడైయ మా**న్**ఱి, జ్ఞానమ్ ప్రేమమ్ ముతలాక కైఙ్కర్యపర్యన్తమాక ఇవనుక్కు చ్చెయ్యవేణ్డుమ్ సర్వకార్యముమ్ తన్ తలైయిలే ఏఱిట్టు క్కొణ్డు ఇవనుక్కు ఫలత్తిలే అన్వయమామ్బడి తన్ పేఱాక సర్వరక్షైకళైయుమ్ పణ్ణుమైయిలే, పెరుక-మికవుమ్, ముయల్వారై

పెఱ్ఱాల్- ఉత్సాహియానిఱ్ఱుమ్ మహాపురుషరై పెఱ్ఱాల్, అరియతు- పెఱుతఱ్ఱు అరితాన భగవల్లాభముమ్, ఎళితాకుమ్ - ఎళితాకా నిఱ్ఱుమ్, అదు ఎఙ్గే కణ్డోమెన్ఱిల్, కరియతు- కఱుత్త నిఱత్తైయుమ్, వెణ్- వెకుత్త, కోడు- కొమ్బైయుమ్, మాల్- పెరియ వడివైయు ముడైత్తానే, యానై- ఆనైయానతు, వెన్ఱు- అడిమైక్కుక్కాఱ్ఱాన ముతలైమై జయిత్తు, ముడిత్తట్టే- అళియచ్చెయ్తట్టే, తణ్- కుళిర్న్ద, కోడు- పాయ్కైక్కరైయిలే, మా-శ్లాఘ్యమాన, మలరాల్ - తామరైప్పూక్కళై క్కొణ్డు, అరై కురైయ త్తలై కురైయ వన్ద తోట్టి విరోధిమై ప్పోక్కి రక్షిత్తరుళిన అవన్ తిరువడికళిలే, తా**ళ్**న్ఱు-తా**ళ్**న్ద అడిమైశెయ్యు పెఱ్ఱతు. తా**ళ్**న్ద- తా**ళ్**న్దతు- ఎట్టపడి. కోడెన్ఱు-కరైక్కుప్పేర్. తట్టమ్ - కుళిర్తి. కుళిర్న్ద పాయ్కై క్కరైయిలే -ఎట్టపడి. "తణ్తోట్టుమామలర్" ఎన్ఱు పాఠమానపోతు కుళిర్న్ద ఇతళ్లై యుడైత్తాన పెరియపుష్పత్తాలే- ఎన్ఱు పొరుళాక క్కడవతు.

22. అవ : తమకు భగవంతుని పొందడానికి తగిన ఉపకరణాలు ఏమీ లేకపోయినా, అతని వద్ద తమ భారాన్ని ఉంచి, శరణు పొందినవారికి అతనిని ఆశ్రయించడంతోపాటు, అతనిని పొందడంతో పాటు తేడా లేకుండా అన్నీ సులభమై ఉంటాయి- అనే విషయాన్ని ఒక దృష్టాంతాన్ని చూచి వివరించి, అతని సౌలభ్యంయొక్క గొప్పతనాన్ని గూర్చి ఇందులో ఆళ్వార్లు పల్కుతున్నారు. ప్రపత్తిపరమైన ఈ నిర్వాహానికి పిమ్మట భక్తిపరమైన ఇంకొక నిర్వాహం ఈ పాశురానికి వివరింపబడుతుంది.

వ్యాఖ్య : (అరియదు ఎళిదాకుమ్) - భగవానుని పొందడమనే అరుదైన ప్రాప్యం సులభంగా పొందదగినది అవుతుంది. ఎపుడు ? అంటే,

(ఆ*న్*ఱలాల్ మా*న్*ఱిపెరుక ముయల్వారై పెఱ్ఱాల్)- తన శక్తితో ఆటంకాలను తీర్చి గొప్ప ప్రయత్నాన్ని చేసేవాడైన ఒకనిని (భగవంతుని) ఆశ్రయిస్తే అరుదైనది కూడా సులభం అవుతుంది.

(ఆనిన్రనాల్) - ఒక వస్తువును వేఱొక వస్తువుగా చేయగల్గిన భగవంతుని అఘటిత ఘటనాశక్తిని భావిస్తున్నారు.

(మానిన్రి)- ఆటంకాలను తీర్చి- అని అర్థం. ఇక్కడ ఆటంకం అంటే- భగవానుడు చేసే రక్షణప్రయత్నానికి అడ్డుగా ఉండే చేతనుని ప్రయత్నమే **"భగవత్ప్రవృత్తివిరోధిస్వప్రవృత్తినివృత్తిः ప్రపత్తిः"** (భగవంతుడు చేసే ప్రయత్నానికి విరోధి అయిన తన ప్రయత్నం నుండి విరమించడమే ప్రపత్తి అనబడుతుంది) అని కదా ప్రపత్తి లక్షణం చెప్పబడింది. తన ప్రయత్నమై ఉండే ఉపాయాంతరాలలో ప్రవేశిస్తే, ప్రపత్తినిష్ఠ జారిపోతుంది -అని శాస్త్రాలు కూడా తెలియజేశాయి కదా ! **"నెఱి కాట్టి నీక్కుదియో !"** (పెరియతిరువన్దాది-6) అని నమ్మాళ్వార్లు కూడా అన్నారుకదా ! అందువల్ల చేతనుని ప్రయత్నాన్ని ప్రపన్నుడు భగవానుని పొందడానికి ఆటంకం అని అనడంలో అడ్డులేదు.

(మానిన్రి)- **"న హి కశ్చిత్ క్షణమపి జాతు తిష్ఠత్యకర్మకృత్"** (గీత-2-5) (ఎవడూ ఒక్కక్షణం అయినా ఏ పనిని చేయకుండా ఉండలేడు) అనే విధంగా ప్రపన్నుడు తన ప్రయత్నం నుండి విరమించడం- చేసే కార్యంలో ఉపాయబుద్ధిని కలిగి ఉండకపోవడం ఈ చేతనులకు సాధించడానికి సాధ్యం కాని కార్యమైనందున, అది కూడా ఆ సర్వేశ్వరుడు స్వయంగా సాధించి ఇవ్వాలి- అని తాత్పర్యం. **"సర్వధర్మాన్"** ఇత్యాది గీతాచరమశ్లోకంలో "నీవు నన్ను పొందడానికి తగిన ఏ ప్రయత్నాన్ని చేయనక్కరలేదు. నేనే అన్ని ప్రయత్నాలను చేస్తాను" అని అన్నాడు కదా!, గీతాచార్యుడు.

"పెరుకముయల్వారై పెన్రనాల్" - జ్ఞానం, భక్తి మొదలు కైంకర్యంపర్యంతం ఈ ప్రపన్నునకు కలుగవలసిన అన్ని స్వభావాలను తన కార్యాలుగా స్వీకరించి, ఇతనిని (ప్రపన్నునకు) ఫలంలో మాత్రం అన్వయం ఉండేటట్లు, తన ప్రయోజనంగా అన్నివిధాలైన రక్షణ ప్రయత్నాలను చేయడంలో గొప్ప ప్రయత్నాన్ని చేసే మహాపురుషుని ఉపాయంగా పొందితే

అరుదైన కార్యంకూడా సులభమవుతుంది. ఫలప్రదుడై ఉండే సర్వేశ్వరునే ఫలకారణంగా కూడా కావాలి- అని శరణు పొందితే, అరుదైన మోక్షఫలం కూడా చాలా సులభం అవుతుంది- అని భావం.

ఈ రీతిలో దీనిని ఎక్కడ గమనించాలి? అని అంటే, గజేంద్రాళ్వాన్ విషయంలో గమనించాము- అని ఒక దృష్టాంతాన్ని చూపుతున్నారు, ఇకపై.

(కరియదోర్ వెణ్ కోట్టు మాల్యానై.... తాళ్న్దు) - నల్లని రంగును, సాటి లేని తెల్లని దంతాన్ని, గొప్ప శరీరాన్ని కల్గినదైన గజేంద్రాళ్వాన్, తాను వరమపురుషుని శ్రీచరణాలలో తామరపూలను సమర్పించి, కైంకర్యంచేయడంలో అడ్డుగా ఉండే మొసలిని జయించి, నశింపజేసి, చల్లని తీరంలో పూలను సమర్పించి, అతని శ్రీచరణాలలో నమస్కరించి కైంకర్యం చేయగలిగాడు కదా. **"కరియదు"** శరీరంలోని నల్లదనం, **ఓర్-** భక్తిలో సాటిలేనిదై ఉండడం, **వెణ్కోట్టు** - దంతం తెల్లగా ఉండడం, **మాల్యానై** - శరీరంలో పెద్దదిగా ఉండే ఏనుగు.

(వెట్టి ముడిత్తు) - అత్యంత సంభ్రమంతో **(అరై కుళైయ తలై కుళైయ)** వేగంగా వచ్చి నిలచిన ఆ భగవానుని వల్లనే గజేంద్రుడు అనిష్టనివృత్తిని పొందాడు.

(తన్కోట్టు మామలరాల్ తాళ్న్దట్టే) - అందమైన తీరంలో గొప్పపూలను సమర్పించి కైంకర్యంచేయగల్గడమనే ఇష్టప్రాప్తిని కూడా ఆ భగవానుని వల్లనే పొందింది. **"తాళ్న్దు" - తాళ్న్దదు** (దాస్యం చేయగల్గింది) - అని అర్థం. **"కోడు"** అని ఇక్కడ తీరానికి పేరు. **"తణ్కోడు"** అంటే- జలప్రదేశంలోని చల్లని తీరం.

(తణ్తోట్టుమామలర్) - అనే పాఠం అయినపుడు చల్లని రేకులను కల గొప్ప పుష్పంతో- అని అర్థం. **"తోడు"** పూరేకు.

"పరమాపద మాపన్నో మనసాఽ చింతయద్ధరిమ్, స తు నాగవరః శ్రీమాన్ నారాయణపరాయణః" (విష్ణుధర్మమ్-68) (గొప్ప ఆపదను పొందినదై, అనన్యోపాయత్వమనే సంపదను కల ఆ గజేంద్రుడు నారాయణునే గొప్ప ఉపాయంగా గ్రహించి ఆ హరినే మనస్సులో ధ్యానించింది.) అనే రీతిలో అతనినే ఉపాయంగా భావించినందున పొందడానికి అరుదైన ఇష్టప్రాప్తిని, అనిష్టనివృత్తిని కూడా పొందిన గజేంద్రుని వలె భగవానునే ఉపాయంగా పొందితే అరుదైన ఫలమైన భగవత్ప్రాప్తి కూడా సులభమవుతుంది- అని తెలుపబడినట్లయినది. **"తాళ్ందట్టే వెట్టి ముడిత్తు"** -అని అన్వయించి, భగవానుని తాను సేవించినందువల్ల నా జయాన్ని పొందింది? అతని నిర్హేతుక కృపవల్లనే జయాన్ని పొందింది- అనే అర్థాన్ని గ్రహించవచ్చు. ఈవిధంగా, ఇంతవరకు ప్రపత్తిపరమైన నిర్వాహం వివరింపబడింది ఇక, భక్తిపరమైన నిర్వాహం వివరింపబడుతున్నది.

అవ : జన్మాంతరాలలో భగవద్భక్తుడై ఉండే ఒక ప్రభువు శాపవిశేషం వల్ల గజేంద్రుడై పుట్టి, పూర్వజన్మ స్మృతిని కల్గినవాడై, భగవానుని ప్రతిదినం పూలను సమర్పించి, ఆరాధిస్తూ వచ్చాడు. ఆవిధంగా ఒకనాడు ఒక సరస్సులోని తామరపూవును కోయాలని గజేంద్రుడు సరస్సులో దిగగా, అతని కాలును ఆ సరస్సులో ఉండే మొసలి గట్టిగా పట్టుకొన్నది. ఆ ఆటంకాన్ని గజేంద్రుడు భగవంతుని శరణు వేడి, తన భక్తిని పూర్తిచేసికొని, మోక్షాన్ని పొందాడు- అనేది పౌరాణిక వృత్తాంతం కనుక, తదనుగుణంగా **"తాళ్ందు వెట్టి ముడిత్తట్టే"** అనే శబ్దస్వారస్యాన్ని బట్టి, భక్తి పరంగాకూడా ఈ పాశురానికి ఒక నిర్వాహమున్నది. అది ఒక వివరింపబడుతున్నది.

వ్యాఖ్య : (అరియదు ఎళిదాకుమ్)- దుర్లభమైనది కూడా చాలా సులభమవుతుంది. ఎపుడు? అంటే,

(ఆన్ఱలాల్ మాన్ఱి పెరుక ముయల్వారై పెఱ్ఱాల్**)** - ప్రాప్యం

పొందేవారం మనం అయినపుడు, అన్ని ప్రయత్నాలను ఈశ్వరుడే చేయనీ'' అని విడువవచ్చునా? మనం కూడా ప్రయత్నించి భక్తియోగాన్ని ఆచరిద్దాం'' అని తలచి, తన శక్తితో ఆటంకాలను తీర్చుకొని, చాలా పెద్ద ప్రయత్నాన్ని చేసేవాడైన ఒక అధికారిని పొందితే, అరుదైన భగవద్భక్తి కూడా సులభమవుతుంది- అని తాత్పర్యం. దీనిని ఎక్కడ చూచాము? అంటే,

(కరియదోర్ వెణ్కోట్టు మాల్యానై... మామలరాల్ తాళ్ందు వెన్ముడిత్తనై) - నల్లనిదై, తెల్లని దంతాలను కల్గినదైన పెద్ద ఏనుగు, గొప్ప పుష్పాలతో చిరకాలం సర్వేశ్వరుని సేవించి కదా తన కార్యాన్ని సాధించుకొన్నది. చిరకాలం భగవంతుని సేవించిన దానికి ఫలంగానే భగవానుని శరణుపొంది, మొసలి వల్ల కల్గిన అడ్డును తీర్చుకొని, తాను భక్తిసిద్ధిని పొందింది- అని భావం. మొదటి నిర్వాహంలో- శరణాగతి వల్లనే భగవత్ప్రాప్తికి విరోధి అయిన మొసలిని నశింపజేసి, భగవానుని కూడా పొందింది- అని చెప్పాలి. ఇక, రెండవ నిర్వాహంలో చిరకాలం ఈ గజేంద్రుడు అనుష్ఠిస్తూ వచ్చిన భగద్భక్తి అనే ప్రయత్నాన్ని శరణాగతిలో అన్వయింపజేసి, ఆటంకాలను తొలగించి, భక్తియోగాన్ని కూడా పరిపూర్ణమయేటట్లు చేసి, భగవత్ప్రాప్తిని కల్గించింది- అనే అర్థాన్ని గ్రహించాలి. మొదటి నిర్వాహంలో స్వతంత్రప్రవృత్తివల్ల ఇష్టప్రాప్తి అనిష్టనివృత్తిని గజేంద్రుడు పొందాడు- అని చెప్పబడింది. రెండవ నిర్వాహంలో అంగప్రపత్తివల్ల మొసలివల్ల కల్గిన ఆపదను తీర్చుకొని, భక్తితో భగవత్ప్రాప్తిని పొందాడు- గజేంద్రుడు- అని చెప్పబడింది. ఈవిధంగా రెండు నిర్వాహాలున్నా, **"నారాయణ పరాయణః"** అనే ఋషివచనానికి, **"పిడి శేర్ కళిఱకళిత్త పేరాళా!"** (ముదల్-తిరు-9) అని గజేంద్రుడు భక్త్యంగమైన వైరాగ్యాన్ని కల్గి ఉండలేదు- అని ముదలాళ్వార్లు పల్కిన సూక్తికి చాలా పొసగుతున్నందున మొదటి నిర్వాహమే ఆచార్యులచే మిక్కిలిగా ఆదరింపబడుతున్నది.

23. తాళ్ందు వరఙ్గొణ్డు తక్క వకైకళాల్,

వాళ్న్దు కళివారై వాళ్విక్కుమ్,- తాళ్న్ద
విళజ్గనిక్కు క్కట్టెఱిన్దు వేన్ఱరువాయ్, ఞాలమ్
అళన్దడిక్కీళ్ క్కొణ్డవవన్

తాళ్న్దు = (పండ్ల బరువువల్ల గెలలు) కిందకు వంగి ఉండే, విళా = వెలగచెట్టుయొక్క, కనిక్కు = పండ్లను రాలగొట్టడంకోసం, కట్టు ఎఱిన్దు = లేగదూడను (విసరికొట్టే కర్రగా గ్రహించి) విసరి కొట్టినవాడు, వేఱు ఉరు ఆయ్= (దానం ఇచ్చి, ఇచ్చి పాడుగైన చేతిని కల తనకు) తగని, యాచకుడైన వామనరూపాన్ని పొందినవాడై, ఞాలమ్ = భూమిని, అళన్దు = కొలిచి, అడి కొళ్ =తన శ్రీచరణాల కింద, కొణ్డ = అడగి ఉండేటట్లు గ్రహించినవాడైన, అవన్ = ఆ స్వామి, తాళ్న్ద = తన శ్రీపాదాలలో నమస్కరించి, వరమ్ కొణ్డు= తన కృపను పొంది, తక్క వకైకళాల్ = (తమ తమ స్థితికి) తగిన విధంలో, వాళ్న్దు= ఐశ్వరాన్ని కాని, కైవల్యాన్ని కాని, భగవత్ప్రాప్తిని కాని పొంది, కళివారై= ఇంకా ఇంకా సుఖాన్ని మిక్కిలిగా పొందాలని ఉండే ఆయా అధికారులను, వాళ్విక్కుమ్ = ఉజ్జీవింపచేస్తాడు.

23. పెరియ : అవ : ఇరుపత్తు మూన్ఱామ్బాట్టు : (తాళ్న్దు) తన్నై ఆశ్రయిప్పార్క్కు ప్రతిబన్ధకత్తైయుమ్ పోక్కి, త్తానుమ్ సులభనా మెన్గిఱతు.

వ్యాఖ్య : (తాళ్న్దిత్యాది) వరజ్గొణ్డు- అవన్ ప్రసాదత్తై క్కొణ్డు, శాస్త్రజ్గళిల్ శొల్లుకిఱవై కళాలే, తాళ్న్దు- ఆశ్రయిత్తు, అతుతానే వాళ్వాక క్కాలత్తై ప్పోక్కువారై రక్షిక్కుమ్. ప్రతిబన్ధకమ్ శెయ్వతెన్? ఎన్నిల్, తాళ్న్ద విళజ్గని పట్టతు పడుమత్తాల్. (తాళ్న్ద విత్యాది) "వేన్ఱరువాయ్" ఎన్గిఱతు శిఱుకాలై క్కాట్టి పెరియవడివై క్కొణ్డళన్దతు; శ్రియఃపతియానవన్ అర్థియాయ్ నిన్తతు- ఎన్నుమామ్. భూమియై యళన్దు తన్ తిరువడికళిలే యిట్టుక్కొణ్డవన్ వాళ్విక్కుమ్.

అప్పిళ్ళై : ఇరుపత్తు మూన్ఱామ్బాట్టు: అవ :తన్నై ఆశ్రయిత్తార్కళుడైయ

విరోధికళై ప్పోక్కి, అభిమతసిద్ధియైయుమ్ వణ్ణిక్కొడుత్తు, తత్తదధికారానుగుణమాక రక్షిక్కుమ్ - ఎన్గిఱార్.

ఉరై : తాళ్న్ద- కనియ ప్పళుత్తుక్కిడక్కైయాలే కరైయళవుమ్ వరత్తాళ్త్తు కిడక్కిఱ, విళమ్- అసురమయమాన విళావినుడైయ, కనిక్కు- పళుజ్గనిక్కు, కట్టు - అసురమయమాన కట్టై, ఎఱిన్దు- ఎఱికోలాక ఎడుత్తెఱిన్దు, వేన్ఱరువాయ్- శ్రీరజ్గపతియాన తన్నురువై విట్టు, అర్థియాన వామనరూపత్తై యుడైయనాయ్క్కొణ్డు, ఞాలమ్ - భూమియై, అళన్దు - అళన్దు, అడిక్కీళ్- తన్ కాల్క్కీళే, కొణ్డ- ఇట్టుక్కొణ్డ, అవన్ - అన్ద సర్వేశ్వరన్, తాళ్న్దు - న నమేయమ్" ఎన్గిఱ స్వాతన్త్రత్తై ప్పుకట్టు, త్తన్నిరువడికళిలే వణజ్జి, ఎజ్గళభిమతమ్ నీయే పణ్ణిత్తరవేణుమెన్ఱు, వరమ్ - తన్ ప్రసాదత్తై, కొణ్డు- కైతొడు మానమాక ప్పిడిత్తుక్కొణ్డు, తక్క- తన్దాముడై అవధికాతజ్గళుక్కు త్తకుతియా యిరున్ద, వకైకళాల్- ప్రకారజ్గళాలే, వాళ్న్దు- ఐశ్వర్యమ్, ఆత్మలాభమ్ - స్వప్రాప్తియాకిఱ సస్వాభిమతజ్గళై ప్పెఱ్ఱు, కళివారై- సుఖోత్తడరాయ్ తలైక్కట్ట వేణుమెన్ఱు యిరుక్కు మవ్వధికారికళైయుమ్, వాళ్విక్కుమ్ - అవర్కళ్ రుచిక్కుమ్, ఉపాసనత్తుక్కు మీడాక తత్తత్ఫలజ్గళై క్కొడుత్తు రక్షియానిక్కుమ్.

23. అవ : తనను ఆశ్రయించేవారు ప్రపన్నులు కావచ్చు; ఉపాయాంతర నిష్ఠులు కావచ్చు; అనన్యప్రయోజనులు కావచ్చు (భగవత్కైంకర్యం తప్ప వేఱొక ప్రయోజనాన్ని కోరని వారు కావచ్చు.) వారికి తానే సులభుడై, విరోధులను పోగొట్టి, ఇష్టప్రాప్తిని కల్గించి, వారి అభీష్టానికి తగినట్లు ఆ యా భక్తులను రక్షిస్తాడు- అని పల్కుతున్నారు.

వ్యాఖ్య : (తాళ్న్దు) - "ద్విధా భజ్యేయ మప్యేవం న నమేయం హి కస్యచిత్, ఏష మే సహజో దోషః స్వభావో దురతిక్రమః" (రామా-యుద్ధ-36-11) (రెండుగా నన్ను చీల్చినా, నేను ఎవరికీ నమస్కరించను, ఇది నా సహజమైన దోషం. స్వభావం అనేది దాటరానిది) అనే స్వాతంత్ర్యాన్ని విడచి, శాస్త్రాలలో

చెప్పబడిన రీతిలో భక్త్యాది ఉపాయాంతరాలను కాని, ప్రపత్తిని కాని ఆశ్రయించి, భగవంతుని నమస్కరించి,

(వరఞ్జ్ఞెణ్డు) -అతని కృప అనే గొప్ప ఫలాన్ని పొందిన- అని అర్థం. **వరమ్**- గొప్పది- అని అర్థం. ఇందువల్ల ఉపాయాంతనిష్ఠులనే ప్రపన్నులతో పాటు భేదం లేకుండా అతని కృపవల్లనే ప్రయోజనాన్ని పొందుతున్నారు- అని తెలుపబడింది.

(వరఞ్జ్ఞెణ్డు తాళ్ఞ్ఞ్ది) - అని అన్వయించి అతని కరుణనే ఆలంబనంగా గ్రహించి, నమస్కరించి- అనే అర్థాన్ని గ్రహించవచ్చు.

(తక్క వకైకళాల్ వాళ్ఞ్ఞ్ది) - తమతమ అధికారానికి తగినట్లు తాము కోరే ఐశ్వర్యకైంకర్య భగవత్ప్రాప్తులలో ఒక ప్రయోజనాన్ని పొంది, దానినే గొప్ప ఉజ్జీవనంగా గ్రహించి,

(కళ్ఞివారై)- కాలాన్ని గడచేవారిని- అని అర్థం. **"కళ్ఞిదల్"** అంటే- మిక్కిలి అని అర్థం కనుక, ఈ విధంగా ఉజ్జీవించి, మహానందాన్ని పొందాలని తలచి ఉండే వారిని" అని కూడా ఇక్కడ అర్థం.

(వాళ్ఞ్ఞివిక్కుమ్) - ఆ యా అధికారులను వారు వారు అనుష్ఠించే ఉపాయానికి, వారి వారి రుచికి తగినట్లు వారు వారు కోరే ఫలాన్ని ఇచ్చి, ఉజ్జీవింపజేస్తాడు. "వీరి ఉజ్జీవనానికి ఆటంకం కల్గితే ఏమి చేయాలి" అని అంటే, అవి వెలగపండు పడిన పాటును, మహాబలి అభిమానం పడిన పాటును పొందుతాయి- అని పల్కుతున్నారు. ఇకపై.

(తాళ్ఞ్ఞ్ది విళఙ్కనిక్కు కట్టెఱిన్దదు)- తీయని, పండిన పండ్లు నిండి ఉన్నందున భూమి వరకు వంగి ఉండే, అసురావేశాన్ని కల వెలగచెట్టు పండ్లను రాలగొట్టడానికి, అసురావేశాన్ని కల లేగదూడను విసనకర్రగా చేసికొని ఎత్తి, విసరినవాడై- అని అర్థం. ఇక,

తన సొత్తును రక్షించి నిలుపుకొన్న లీలను పల్కుతున్నారు.

(వేఙ్గడముఱువాయ్) - శ్రియఃపతియై, సకలఫలప్రదుడైన తన స్వరూపానికి తగని యాచకరూపాన్ని గ్రహించి- అని భావం. చిన్న రూపాన్ని చూపి, దానం పొంది, పెద్ద రూపంతో కొలిచినది చెప్పబడినదని అనవచ్చు.

(ఞాలమ్ అళన్ద అడిక్కీళ్ కొణ్ డ అవన్)- తనకు చెందిన భూమిని తానే కొలిచి, తన శ్రీచరణాల కిందకు తెచ్చుకొన్న ఆ సర్వేశ్వరుడు ఉజ్జీవింపజేస్తాడు- అని గడచిన భాగంతో అన్వయం.

24. అవన్ కణ్డాయ్ నన్నెఞ్జే! ఆరరుళుమ్ కేడుమ్,
అవన్ కణ్డాయ్ ఐమ్బులనాయ్ నిన్ఱాన్,- అవన్ కణ్డాయ్
కాఱ్ఱు తీనీర్వాన్ కరువరై మణ్,- కారోత
చ్చిఱ్ఱత్తియావానుమ్ శెన్ఱు

నల్ నెఞ్జే = ఓ మంచి మనసా!, ఆర్ అరుళుమ్ = భగవానుని పరిపూర్ణ కృపతో కలుగవలసిన మోక్షం!, కేడుమ్ = భగవానుని నిగ్రహంతో కలుగదగిన సంసారం, (అనే ఈ రెండింటికి నిర్వాహకుడు), అవన్ కణ్డాయ్ = ఆ భగవానుడే కాగలడు, ఐమ్బులన్ = పంచేంద్రియాలు, కాఱ్ఱు తీ నీర్ వాన్ మణ్ ఆయ్ నిన్ఱాన్ అవన్ కణ్డాయ్ = పంచభూతాలు మొదలైనవానితో ఏర్పడే శరీరమై ఉండేవాడుకూడా సర్వేశ్వరుడే, కరు వరై = నల్లని పర్వతాలు, (అతడే సుమా), శెన్ఱు = (ఈ ప్రపంచాన్ని లయం చేయాలనే భావన) ప్రసరించి, కార్ ఓదమ్ శిఱ్ఱమ్ తీ ఆవానుమ్ = నల్లని సముద్రాన్ని వేడితో ఇంకించగల బడబాముఖాగ్ని అయినవాడు, అవన్ కణ్డాయ్ = ఆ స్వామే సుమా!

పెరియ వ్యాఖ్య : ఇరుపత్తు నాలామ్బాట్టు : (అవనిత్యాది) సంసారప్రవర్తకనుమవనే ఎన్గిఱతు. "మామేవ యే ప్రపద్యన్తే మాయా మేతాం తరన్తి తే" ఎన్గిఱపడియే అవనై ప్పఱ్ఱి సంసారబన్ధ మఱుక్క వేణుమెన్గిఱతు.

"కారోత చ్చిన్ఱ తీ" ఎన్ఱు బడబైయై చ్చొల్లుకిఱతు.

అరు : ఇరుపత్తు నాలామ్బాట్టు : (అరుళుమ్) "ఘటయితుమ్ దయమానమనాః" ఎన్గిఱపడియే *భోగమోక్షశూన్యరా* యిరుక్కిఱ చేతనరై *క్కరణకళేబరజ్గళై క్కొడుత్తు భోగమోక్షభాగికళాక్కుగై ఆరరుళ్; కేడు-మహాప్రళయమ్. ఇవై ఇత్తనైక్కుమ్ నిర్వాహకనాగైయాలే శెన్ఱు అవనై క్కిట్టి. ఉజ్జీవి-* ఎన్ఱు క్రియై అధ్యాహారమ్.

అప్పిళ్ళై ఇరుపత్తు నాలామ్బాట్టు. అవ : ఇవనుణ్డాన అన్ఱు ఇవనపేక్షితమ్ కొడుత్తు రక్షిత్తాన్ ఎన్నుమితోరే**న్ఱ**మో? అడియే తుడజ్గి ఇవనుడైయ సత్తైయై నోక్కిక్కొణ్డు పోరుకిఱవనుక్కు- ఎన్గిఱార్.

ఉరై : నల్ -భగవద్వైభవమ్ కేట్టాల్ ఉకక్కుమ్ నల్ల, నెఞ్జే !- నెఞ్జే!, ఆర్-పరిపూర్ణమాన కృపైయాలై యుణ్డాకక్కడవ, అరుళుమ్ - మోక్షముమ్, కేడుమ్-నిగ్రహకార్యమాయ్ వరక్కడవ సంసారమాకిఱ మహానర్థము మాకిఱవ**న్ఱు**క్కు, అవన్ కణ్డాయ్- నిర్వాహకనవన్ కిడాయ్, ఇరణ్డుక్కుమ్ పొతువాన శరీరత్తుక్కు మారంభకమాన, కా**న్ఱు**- వాయు, తీ-అగ్ని, నీర్ - జలమ్, వాన్- ఆకాశమ్, మణ్- భూమికళాకిఱ భూతపఞ్చకమ్, కరు-తత్కార్యమాన పెరియ, వరై- పర్వతజ్గళాకిఱ ఇవ**న్ఱై** అడియిలే ఉణ్డాక్కువానుమ్; అవన్ కణ్డాయ్- అవన్ కిడాయ్, శెన్ఱ - సంహారకాలత్తిలే ఇవ**న్ఱై** అழిక్క వొరుప్పట్టు త్తిరువుళ్ళమ్ శెన్ఱ అతుక్కు ఉపకరణమాయ్, కార్- కఱుత్త, ఓతమ్- కడలై, శీ**న్ఱ**మ్ - శీఱి చ్చుడక్కడవ, తీయావానుమ్ - బడబాముఖాగ్నిక్కు నిర్వాహకనాయిరుప్పానుమ్, అవన్ కణ్డాయ్ - అవన్ కిడాయ్, ఆక, త్యాజ్యోపాదేయజ్గళిరణ్డుక్కుమ్ నిర్వాహకన్ -ఎన్ఱపడి. అరరుళెన్ఱ- అరుళిన్ కార్యమాన మోక్షత్తై లక్షిక్కిఱతు. అన్ఱిక్కే, అనుగ్రహహేతువాన పుణ్యత్తైయుమ్, నిగ్రహహేతువాయ్, అనర్థకమాన పాపత్తైయుమ్ శొల్లవుమామ్.

24. అవ : ఈజీవుడు జన్మించిన తరువాత, అతని అభీష్టాలను ఇచ్చి రక్షిస్తాడు- అనే విషయం గొప్పది కాదు, ఇతని సత్తకు కూడా కారణమై, మొదటినుండి అన్నిటిని ఇతనికి అనుగ్రహిస్తున్నాడు కదా, ఆ సర్వేశ్వరుడు- అని పల్కుతున్నారు.

వ్యాఖ్య : **(నల్ నెఞ్జే !)** భగవానుని గొప్పతనాన్నిగూర్చి పల్కితే వినలేక కడుపునుండే పాపులు నిండిఉండే ఈ భూమిలో, అతని గొప్పతనాన్ని పల్కితే సంతోషించే స్వభావాన్ని కల్గిన మనసా!

(అవన్ కణ్డాయ్ ఆరరుళుమ్ కేడుమ్) - సర్వేశ్వరుని పరిపూర్ణమైన కృపతో ఏర్పడే మోక్షం కూడా ఈ చేతనునకు స్వరూపనాశమనే గొప్పకీడును కల్గించే సంసారం ఈ సర్వేశ్వరుని చేత ఏర్పడుతుంది సుమా!

వ్యాఖ్య : **(వకైయాల్ అవని ఇరన్దు అళన్దాయ్)** - హిరణ్యకశిపుడు, రావణాదులను వలె మహాబలిని కూడా సంహరించవలసి ఉన్నా, అతనిలో కొన్న సద్గుణాలున్నందున ఉపాయంతో ఈభూమిని అతని దగ్గరనుండి యాచించి పొంది కొలిచిన నీ ప్రకారం ఏమి ?అంటే- రావణాదుల వద్ద లేని ఔదార్యమనే గుణం మహాబలి దగ్గర ఉన్నది. అందువల్ల అతడు తనది కాని భూమిని తనది -అని భావించి ఇస్తాడు. నేను కూడా నా భూమిని అతని సొత్తుగానే అంగీకరించి, అతని దగ్గర యాచించి పొందుతాను. నన్ను ఆశ్రయించిన ఇంద్రుడు కూడా తన నివాసాన్ని తిరిగి పొందినవాడవుతాడు. ఈ రీతులలో నేను కార్యం పూర్తిచేస్తే అందఱికి మంచిది అవుతుంది- అని తలచి యాచించాడు- అని భావం. లేక, సముద్రాన్ని గోష్పాదంలో ఇమిడ్చినట్లుగా ఉండే అందం, **"కొళ్వన్ నాన్ మూవలి ! మూవడి తా"** (మహాబలీ! నేను మూడడుగుల నేలను స్వీకరిస్తాను. దానమియ్యి) అనే రీతిలోని బాలవాక్కులు, యజ్ఞవాటికలో వేదాన్ని అనుసంధానం చేస్తూ నడచి రావడం- ఈ మొదలైన బలి మనస్సును లోబరచుకొనే దివ్యచేష్టితాలు- మొదలైన రీతులలో మహాబలిని అభినివేశం పొందినవానినిగా చేసి, **"తిరువుక్కుమ్ తిరు"** (లక్ష్మికి కూడా లక్ష్మి) అయిన తన గొప్పతనానికి తగని రీతిలో తనదైన భూమిని

అతని దగ్గరనుండి యాచించి కొలిచిన నీ తలపు- అని కూడా తాత్పర్యం. ఎపుడు ఈ లీలను చేశాడు? అంటే,

(మున్నే) - దాసుడైన ఇంద్రుడు శ్రీచరణాలలో వాలి, "మహాబలి అపహరించిన నా నివాసాన్ని నాకు తిరిగి సంపాదించి ఇవ్వాలి" అని అర్థించిన పూర్వకాలంలో -అని అర్థం. లేక,

(మున్నే)- అని నీ సన్నిధిలో- అనికూడా భావం.

(పాదమ్ పుకైయాల్ నఱుమలరాల్ మున్నే ఏన్ది)- నీ శ్రీచరణాలను ధూపంతో, వికాసం మాఱనందున పరిమళాన్ని నిండుగా కల్గిన పూలతో నీ ముందే స్తుతించి- అని అర్థం. "ఇక్కడ ధూపాన్ని, సువాసన గల పుష్పాలను పల్కడం- తీర్థం, దీపం మొదలైన మిగిలిన ఆరాధనోపకరణాలకు ఉపలక్షణం.

(మిక వాయ్న్ద అన్బాక్కి ఏత్తి అడిమైపట్టేన్ ఉనక్కు) - మిక్కిలి దట్టమైన భక్తిని కలవాడై, నిన్ను స్తుతించి, నీవు ప్రాప్తశేషివి అయినందున, నీ అందానికి జితుడనై, నీకు శేషమయ్యాను. "ఈ విధంగా దాసుడు కావడం ఎన్నాళ్ళుగా?" అని అంటే,

(ఇని) - ఇకపై ఉండే కాలం అంతా దాసుడనయ్యాను. ఈ విధంగా దాసుడు అయినందుకు మీ పట్ల (వద్ద) ఏదయినా సాధనం ఉన్నదా? అంటే, నీవిశేష కటాక్షమనే భాగ్యమే సాధనమని పల్కుతున్నారు.

(ఎన్పాక్కియత్తాల్)- నీ నిర్హేతుకకృప నాపట్ల ప్రవహించడమనే అదృష్టవశం చేత- అని భావం. లేక,

(ఎన్పాక్కియత్తాల్) - అని నా అప్రతిషేధం (అడ్డు పెట్టక పోవడం), ఆనుకూల్యం (అనుకూలంగా ఉండడం) అనే పుణ్యంతో- అని కూడా భావం. ఈ పుణ్యానికి కూడా మూలకారణం నీవు అవతారాదుల ద్వారా పడినపాట్లే అనేది **"వైకైయాల్ అవని ఇరన్దళన్దాయ్"** అనే సంబోధనద్వారా తెల్పుతున్నది.

35. ఇనిదెన్బర్ కామమ్ అతనిలు మా*ఱ్ఱు*,
ఇనితెన్బర్ తణ్ణీరు మెన్దాయ్!,- ఇని తెన్ను
కామనీర్ వేళాతు నిన్ పెరుమై వేట్పరేల్,
శేమ నీరాకుమ్ శిఱితు

ఎన్దాయ్! = నాకు స్వామి అయినవాడా! (పామరులు), కామమ్ = అల్ప విషయాలను, ఇనిదు ఎన్బర్ = భోగ్యం అని అంటారు (గ్రహిస్తారు), (విరక్తులు కూడ) తణ్ణీర్ అతనిలుమ్ ఆ*ఱ్ఱు* ఇనితు ఎన్బర్ = ఆ శబ్దాదివిషయాలకంటే చల్లని నీరు చాలా భోగ్యమని అంటారు, కామమ్ నీర్= (పూర్వం చెప్పబడ్డ) శబ్దాది విషయాలలోని కామాలు, చల్లని నీరు, ఇనిదు ఎన్ను వేళాదు = భోగ్యాలుగా తలచి, వాని విషయంలో ఆశను పొందకుండా, నిన్ పెరుమై శిఱిదు వేట్పర్ ఏల్ = నీ భోగ్యతనే కొంచెం అయినా అభిలషించేవారైతే, (అది), శేమమ్ నీర్ ఆకుమ్ = (అన్ని స్థితులలోను) రక్షకం అయిన స్వభావాన్ని కల్గినది అవుతుంది.

35. పెరియ : అవ : ముప్పత్తైన్దామ్బాట్టు : (ఇనితెన్బర్) ఇవ్విషయఙ్కిడక్క, శబ్దాది విషయఙ్గళ్ ఇనితెన్ఱిరుప్పతే !- ఎన్ను వెఱుక్కిఱార్.

**వ్యాఖ్య : (కామ మినితెన్బర్) కామత్తైయు మ*ఱ్ఱు*కియతెన్బర్. "ఎన్బర్" ఎన్గిఱత్తాలే. తమక్కిదిల్ అన్వయమిన్ఱిక్కే యిరుక్కిఱతు. కామతన్త్రమ్పోమవర్కళ్. (అతనిలు మిత్యాది) కామత్తిలుమ్ మిక ఇనితు తణ్ణీర్ -ఎన్ను శొల్లా నిఱ్పర్కళ్. విరక్తర్క్కుమ్ వేణుమితే తణ్ణీర్. "ఆప ఏవ హి సుమనసః" ఎన్గిఱపడియే విరక్తరోడు, అవిరక్తరోడు వాశియఱ తణ్ణీరిల్ వన్దాల్ ఎల్లారుమ్ సుమనస్సుక్కళాయిరుప్పర్కళ్. (ఎన్దాయ్) ఇవరుడైయ తణ్ణీరుమ్, కామముమ్ "వాసుదేవ స్పర్వమ్", "ఉణ్ణుమ్ శోఱు" ఇత్యాదివత్. (ఇనితెన్ను కామనీర్ వేళాతు శిఱితు నిన్ పెరుమై వేట్పరేల్ శేమ నీరాకుమ్) భాగ్యహీనియడియాకవిఱే అతస్మిన్ తద్బుద్ధిపణ్ణి, శబ్దాదివిషయఙ్గళిలే రుచి పిఱప్పతు. స్వభావతః

ఇనిమైయిన్టిక్కే యిరుక్కిలుమ్ కామత్తిలుమ్, తణ్ణీరిలుమ్ ఆశైప్పడాత ఉన్నుడైయ గుణజ్ఞళిలే అల్ప మాశైప్పడువరాకిల్ రక్షియే స్వభావమామ్. "బుద్ధినాశాత్ప్రణశ్యతి" ఎన్గిఱపడియే శబ్దాదికళిన్ ఆశై వినాశత్తై ఫలిప్పిక్కుమ్. "మిత్రభావేన" ఎన్ఱ భగవద్విషయత్తిలే పోలియాన ఆశై యుణ్డాకిల్ "న త్యజేయం కథఞ్చన" ఎన్ఱిరుక్కుమవన్. ఎల్లా ఆశైయుణ్డాకిలుమ్ కిడైయాతు శబ్దాదికళ్. ఓరడివర నిఱ్కిల్ అవనతేయామ్ భగవద్విషయమ్.

అప్పిళ్ళై ముప్పత్తఞ్జామ్బాట్టు : అవ : ఇప్పడి అల్పానుకూల్యమ్ ప**ర్ణ్ణా**కత్తానే మేల్విళుందు, సర్వరక్షైకళైయుమ్ పణ్ణు మున్నై విట్టు, చేతనర్ శబ్దాదివిషయజ్ఞళిలే మణ్డి అన్దరప్పడువతే !- ఎన్ఱ వెఱుక్కిఱార్.

ఉరై : ఎన్దాయ్ - "ఎల్లామ్ కణ్ణన్" ఎన్గిఱపడియే ధారకపోషక భోగ్యజ్ఞళెల్లామ్ నీయే యామ్బడి ఎన్నై ప్పుకుర నిఱుత్తి ఎన్ స్వామియానవనే ! కామమ్ - అల్పమాయ్, అస్థిరమాయ్, అభోగ్యమాన శబ్దాదివిషయజ్ఞళై భోగ్యజ్ఞళాక భ్రమిత్తు ఇనితు- ఇనై యినితాయిరున్దతు- ఎన్ఱు, ఎన్బర్ - విషయానుభవత్తుక్కు చ్చిరమమ్ శెయ్తిరుక్కుమ్ నాట్టార్ శొల్లుకిన్ఱార్కళ్, విరక్తరోడు, అవిరక్తరోడు వాశియఱ సర్వరుమ్ విరుమ్బుమ్బడి యిరుక్కైయాలే, ఆతనిలుమ్- అన్ద విషయజ్ఞళై క్కాట్టిలుమ్, ఆ**ర్ణ్ణా**-మికవుమ్, ఇనితు ఎన్బర్ తణ్ణీర్ - ఇనితు ఎన్ఱు తణ్ణీరై చ్చొల్లానిన్ఱార్కళ్, కామమ్- పరీక్షకర్ హేయమాకవే అఱుతియిట్టిరుక్కిఱ విషయజ్ఞళైయుమ్, నీర్ - తణ్ణీరైయుమ్, ఇనితెన్ఱు- అతిన్మేలస్తద్బుద్ధియాలే భోగ్యమెన్ఱు బుద్ధిపణ్ణి, పేశాతు- అవ**ర్ణ్ణా**ల్ వేల్విళుందాశైప్పడాతే, నిన్- నమస్తకల్యాణగుణాత్మకనాయ్, నిరతిశయభోగ్యభూతనాన ఉన్నుడైయ, పెరుమై- భోగ్యతాప్రకర్షత్తై, శిఱితు- ఏకదేశమ్, వేట్పరేల్ - ఆశైప్పడువార్కళాయాకిల్, అతు, శేమమ్ - సర్వదశైయిలుమ్ రక్షకమాన, నీరాకుమ్ - స్వభావత్తై యుడైత్తాకానిఱ్కుమ్.

35. అవ : ఈ విధంగా అప్రతిషేధమే ఆలంబనంగా గ్రహించి, నీవే

ముందడుగు వేసి సర్వరక్షణాలను చేసే నిన్ను విడచి చేతనులు శబ్దాది బాహ్యవిషయాలలో అభినివిష్టులై అనర్థాన్ని పొందుతున్నారే ! అయ్యో !- అని ఇందులో పరితపిస్తున్నారు.

వ్యాఖ్య : **(కామమ్ ఇనిదు ఎన్బర్)** - స్త్రీపురుషులు- ఇరువురు ఒకరిపై ఇంకొకరు పొందే ఆశను చాలా మధురమైనది- అని కామంలో ఈడుపడిన పామరజనులు అంటారు. **"కామమ్"** అని శబ్దతః స్పర్శరూప రసగంధాలనే విషయాలను గాని, లేక, వాటిలో అవివేకులకు కలిగే అభినివేశాన్ని గాని సూచిస్తుంది- అని చెప్పవచ్చు. **"ఎన్బర్"** అని అన్నందున తమకు ఇందులో అన్వయం లేదని, అల్పమై, అస్థిరమైన దీనిని కూడా కొందఱు భోగ్యమైనదని అంటున్నారే ! అనే వెగటు కూడా తోస్తున్నది.

(అదనిలుమ్ ఆ*ర్ణ్ణా* ఇనిదు ఎన్బర్ తణ్ణీరుమ్) - వైరాగ్యాన్ని కలవారు కూడా అభినివేశాన్ని పొందుతున్నందున అందఱు ఆ కామం కంటే మిక్కిలి భోగ్యమైనది. చల్లని నీరు- అని అంటారు. **"ఆప ఏవ హి సుమనసః"** అని శాస్త్రం కూడా చల్లని నీటిలో అందఱు అపేక్షను కలవారై ఉంటారని పల్కింది కదా ! మీకు నీరు అక్కరలేదా ?అని అంటే,

(ఎన్దాయ్) - నాకు **"ఉణ్ణుమ్ శోఱు పరుకు నీర్ తిణ్ణుమ్ వె*ర్ణ్ణి*లై"** (భుజించే అన్నం, తాగేనీరు, ఆస్వాదించే తాంబూలం) అనే ధారకపోషక భోగ్యపదార్థాలన్నీ నీవే కదా !- అని తాత్పర్యం. **"వాసుదేవ సర్వమితి న మహాత్మా సుదుర్లభః"** (గీత-7-19) (వాసుదేవుడే ధారకపోషక భోగ్యాలన్నీ - అని తలచే ఆ మహాత్ముడు దొరకడం చాలా అరుదు) - అని అన్నాడు కదా, భగవంతుడు కూడా.

(ఇని దెన్ఱు)- వాస్తవానికి భోగ్యం కాని కామాన్ని, వీటిని భోగ్యాలని భావించి, అని భావం. గమనించి చూస్తే భోగ్యత వీటికి సహజంగా లేదుకదా ! **"తదేవ ప్రీతయే భూత్వా పునర్దుఃఖాయ జాయతే, తదేవ కోపాయ యతః ప్రసాదాయ**

చ జాయతే, తస్మాద్దుఃఖాత్మకం నాస్తి న చ కించిత్ సుఖాత్మకమ్" (ఒకే విషయం ఒక సమయంలో ఆనందాన్ని కల్గించి, వేఱొక సమయంలో దుఃఖాన్ని కల్గిస్తుంది. ఆనందాన్ని ఒకసారి కోపానికి, మఱి ఒకసారి ప్రశాంతతను కారణమవుతుంది. అందువల్ల ఈ లోకంలో ఏ వస్తువు దుఃఖాత్మకం కాదు, సుఖాత్మకమూ కాదు) అని కదా శాస్త్రం పల్కుతున్నది. **"ఆత్మ నస్తు కామాయ సర్వం ప్రియం భవతి"** (బృహ-6-5-6) అని భగవత్సంకల్పంతో వీటికి ఆయా సమయాలలో ఏర్పడే భోగ్యత, అల్పత్వం, అస్థిరత్వం ఉన్నందున, జ్ఞానులు వీటిని చాలా అల్పాలుగా కదా నిశ్చయించుకుంటారు. భోగ్యం కాని ఈ విషయాలను భోగ్యమని ఈ జీవుడు మోహించడానికి కారణం ఈజీవుని పాపమే కదా !

(కామనీర్ వేళాదు)- ఈ విధంగా సహజంగా భోగ్యత లేనివై, అల్పమైనవి అయిన ఈ కామంలో, చన్నీరులో ఆశను పొందకుండా

(నిన్ పెరుమై శిఱిదు వేట్పరేల్) - అన్ని కల్యాణగుణాలు నిండిన వాడవు, అంతు లేని భోగ్యతను సహజంగా కలవాడవైన నీ భోగ్యతాతిశయంలో ఏ కొంచెం అయినా అభినివేశాన్ని కలవారైతే,

(కామనీర్- నిన్‌పెరుమై) - విషానికి- అమృతానికి, బొగ్గుముక్కకు- రత్నానికి, (కళ్ళి) జిల్లేడు పాలుకు- తల్లిపాలుకు మధ్య ఉండే తేడా కదా కామానికి, నీటికి- నీ మహిమకు మధ్యఉన్నది.

(శిఱిదు వేట్పరేల్) - వాటిలో కల్గి ఉండే ఆశతో ఏ కొంచెం అయినా నీ విషయంలో కల్గి ఉన్నా చాలు కదా ! **"యా ప్రీతి రవివేకానాం విషయేష్వనపాయినీ, తామనుస్మరతః సా మే హృదయాన్నాపసర్పతు"** (విష్ణుపుర-1-20-19) (అవివేకులు విషయంలో ఎంత ఆశున్నదో, అంతటి ఆశ నిన్ను భావించేటపుడు నా మనస్సులో విడువకుండా ఉండాలి) అనే శ్రీప్రహ్లాదాళ్వాన్ వలె అంతటి ఆశను కల్గి ఉండకపోయినా, ఏ కొంచెం అయినా కల్గి ఉండవచ్చు కదా !

(నిన్ పెరుమై శిఱిదు వేట్పరేల్ శేమనీరాకుమ్) - నీ స్వరూపరూ గుణవిభూతల మహిమలో ఏ కొంచెం ఆశ కల్గి ఉన్నా, ఆ ఆశ సర్వదేశ సర్వకాల సర్వావస్థలలోను ఇతనిని రక్షించడంలోనే సహజంగా కల్గినదై ఉంటుంది. **"ధ్యాయతో విషయాన్ పుంసః సంగ స్తేషూపజాయతే, సంగాత్ సంజాయతే కామః కామాత్ క్రోధోభిజాయతే, క్రోధాద్భవతి సమ్మోహః సమ్మోహాత్ స్మృతివిభ్రమః, స్మృతిభ్రంశాత్ బుద్ధినాశో బుద్ధినాశాత్ ప్రణశ్యతి"** (గీత-2-62, 63) (శబ్దాది మొదలైన అయిదు ఇంద్రియాల విషయాలనే అనాది వాసనవల్ల చింతించేవాడైన జీవునకు ఆ విషయాలపట్ల సంగం కలిగి అధికమవుతుంది. ఆ సంగం వల్ల ధ్యానించిన ఆ విషయాలను పొందితే తప్ప ధరించలేనివాడవుతాడు. అపుడు కామం అధికంగా కల్గుతుంది. ఆ కామం వల్ల కోపం, అధికంగా కల్గుతుంది. ఆ క్రోధం వల్ల సమ్మోహం, ఆ మోహం వల్ల బుద్ధినాశం కల్గుతుంది. బుద్ధినాశంవల్ల జీవుడు పూర్తిగా నశిస్తాడు) అనేవిధంగా శబ్దాది విషయాలలో ఆశ కల్గి ఉంటే నాశమే సిద్ధిస్తుంది. **"మిత్రభావేన సంప్రాప్తం న త్యజేయం కథంచన"** (రామా-యుద్ధ-18-3) (మిత్రుని వేషంతో వచ్చినవానిని కూడా నేను ఏనాడూ విడవను) అనేవిధంగా భగవద్విషయంలో అసత్యమైన ఆశను కల్గి ఉన్నా, (ఆశను నటించినా) సర్వదా క్షేమమే కల్గుతుంది. అన్ని ఆశలను కల్గి ఉన్నా, శబ్దాదివిషయాలు జీవుడు ఆశించినంత పరిమితిలో లభించవు. అల్పమైన ఆశ ఉన్నా చాలు ఇతనికి అధీనుడై ఉంటాడు. పరమాత్మ- అనే పలు అరుదైన అర్థాలను ఈ పాశురం తెల్పుతున్నది.

36. శిఱియార్ పెరుమై శిఱితిన్గణెయ్తుమ్,
అఱియారుమ్ తామఱియారావర్,- అఱియామై
మణ్ కొణ్డు మణ్ణుణ్డు మణ్ణుమిళ్న్ద మాయనెన్ఱు,

ఎణ్ కొణ్డెన్నెఞ్జే! యిరు

శిఱియార్ = (సహజమైన గొప్పతనం కొంచెంకూడా లేని) అల్పులైన సంసారులయొక్క, పెరుమై = (నాకు సాటి వచ్చేవారు లేరు- అని అహంకరించడం వల్ల వచ్చే)పరత్వం, శిఱిదిన్ కణ్ ఎయ్దుమ్ = ఇంకా ఇంకా అధమత్వాన్నే కల్గిస్తుంది, అఱియారుమ్=మంచి చెడ్డలను వివేకించి తెలియలేని అవివేకులుకూడా (తమను సర్వజ్ఞులుగా తలచేవారైనా) తామ్ అఱియార్ ఆవర్= తాము మఱింత అజ్ఞులుగానే అయిపోతారు, ఎన్ నెఞ్జే = నా మనసా!, అఱియామై = ఇతరులు తెలియని రీతిలో, మణ్ కొణ్డు = ఆ భూమిని (ప్రళయంలో) ఉదరంలో పెట్టుకొన్నవాడు, మణ్ ఉమిழ్న్ద = తరువాత ఆ భూమిని వ్యక్తం చేసిన, మాయన్ ఎన్ఱు = ఆశ్చర్యభూతుడైన స్వామి అని, ఎణ్ కొణ్డు = నిరంతరం అనుసంధించి, ఇరు =(అతనిని ఆశ్రయించిన మనకు ఏ కొఱత లేదు అని) నిర్భయంగా ఉండు.

36. పెరియ : అవ : ముప్పత్తాఱామ్బాట్టు : (శిఱియార్) భ్రమిప్పార్. భ్రమిక్కిఱార్. నీ ఇవ్వర్థత్తై బుద్ధిపణ్ణి యిరు-ఎన్గిఱార్.

వ్యాఖ్య : (శిఱియారిత్యాది) తాజ్గళే శిఱియరా యిరున్ద వైత్తుత్తజ్గళై చ్చొల్లుమ్ పెరుమై స్వరూపత్తిలే నిఱ్కుమ్. (అఱియారిత్యాది) అవ్విడత్తిలే తమక్కు మిడై యిల్లై. (అఱియామై యిత్యాది) నెఞ్జే ! నీ పెరియార్కోటియిలే యిరు. "పేరాళన్ పేరోతుమ్ పెరియోరై" ఎన్నుమ్బడి యొరువనో? ఎన్గిఱతు. "మా శుచః" ఎన్నుమ్బడియే.

అరు : ముప్పత్తాఱామ్బాట్టు : భ్రమిక్కై. విషయజ్గళిలుమ్, దేవతాన్తరజ్గళిలుమ్. ఇరణ్డుక్కు మునుగుణమాక అరుళిచ్చెయ్కిఱార్ (తాజ్గళే యిత్యాది) దేవతాన్తరమాన బ్రహ్మాదికళ్ అహఙ్కారత్తాలే పార్ప్పారైప్పోలే, పెరుక్క నినైత్తిరున్దాలుమ్, క్షేత్రజ్ఞరుమాయ్ అత ఏవ కర్మవశ్యరుమాన తజ్గళ్ స్వరూపత్తిలే నిఱ్కుమెన్ఱపడి. విషయజ్గళానపోతు దేహాత్మాభిమానికళాయ్, తజ్గళైయుమ్

విషయజ్గళైయుమ్ పోరప్పాలియ పెరుక్క నినైత్తిరున్దార్కళే యాకిలుమ్, అల్పమాయస్థిరమా యిరుక్కిఱ తజ్గళుడైయవుమ్ విషయజ్గళుడైయవుమ్ స్వరూపత్తిలే నిఱ్కు మెన్ఱవడి. (అఱియారుమ్ తామఱియార్) ఇవర్ నీర్మైప్పడ్ నీర్మైయుమవర్కళ్ అజ్గరామిడత్తిల్ అరుమై యిల్లై. అజ్గరే ఎన్ఱపడి. తమక్కు మిడైయిల్లై. తజ్గళుడైయ అజ్ఞతైక్కు అరుమైయిల్లై. అఱియామై మణ్. మహాబలి యఱియాల్ పిన్నిల్ ప్పావా.

అప్పిళ్ళై ముప్పత్తాఱామ్బాట్టు : అవ : నాట్టార్ శెయ్తపడి శెయ్కిఱార్కళ్, నెఞ్జే ! నీ మున్దుఱ మున్నమ్ అవనుడైయ వ్యాపారజ్గళై అనుసన్ధిత్తుక్కొణ్డు సుఖమే యిరుక్క ప్పార్ -ఎన్గిఱార్.

ఉరై : శిఱియార్ - స్వతః ఉత్కర్షగన్ధమిల్లాక్కై, అతిక్షుద్రరాయిరుక్కిఱ సంసారికళుడైయ, పెరుమై- "ఈశ్వరోహమ్" ఎన్ఱిరుక్కుమ్ దుర్మానత్తాల్ వన్ద పెరుమైయానతు, శిఱితిన్ కణ్- స్వతఃప్రాప్తమాన పழైయ క్షుద్రతైయిలే, ఎయ్తుమ్ - శెన్ఱ పర్యవసిత్తువిడుమ్, అఱియాతుమ్ - స్వతః కృత్యాకృత్య వివేకమ్ పణ్ణ క్షమరన్దిక్కై యిరుక్కిఱ అఱివుకేడరానవర్కళుమ్, తామ్- తజ్గళ్ నినైవాల్ సర్వజ్ఞనాక అభిమానిత్తిరున్దార్కళాకిలుమ్, అఱియారావర్ - పழైయ అఱివుకేట్టైయుడైయరాయే విడువర్కళ్, ఎన్నెఞ్జే !- నాన్ అవస్బడికళై చ్చొన్నాల్ ఉఱిశైక్కు ప్రాణ్డాన ఎన్ మనస్సే ! నీ యఱివుకేడరాన నాట్టార్ పడియై క్కైవిట్టు, అఱియామై - శ్రియఃపతి ఇప్పడి ఇరప్పాళనాయ్ - వన్దానెన్ఱు ఒరువరు మఱియాతపడి, మణ్- భూమియై, కొణ్డు - ఇరన్దు అళన్దుకొణ్డు, ప్రళయత్తిల్ అழிయాతపడి, మణ్ - అన్దభూమియై, ఉణ్డు - తిరువయి నీర్ నిలే వైత్తునోక్కి, అనన్తరమ్, మణ్- ఉళ్ళుక్కిడన్దు తళరాతపడి అన్ద భూమియై, ఉమిழ్న్ద - వెళినాడు కాణ ప్పుఱప్పడవిట్టవనాయ్, ఇవ్వళవన్టిక్కై, మాయనెన్ఱు ఆశ్రితవిషయత్తిలుణ్ణుమ్ రక్షణత్తుక్కు ఎల్లై కాణవొణ్ణాత ఆశ్చర్యభూతనుమా యిరుప్పానొరుత్తనెన్ఱు, ఎణ్ణికొణ్డు- అనవరత మనుసన్ధిత్తుక్కొణ్డు, ఇరు - అవనై

ప్పన్ఱిన నమక్కిని ఒరు కుఱై **యుణ్ణో** -ఎన్న నిర్భరమాయిరు.

36. అవ : **"నిన్ పెరుమై శిఱిదు వేట్పరేల్ శేమనీరాకుమ్"** అని గడచిన పాశురంలో అనుసంధించగానే, లోకులు పరమపురుషుని వద్ద కొంచెం కూడా అభినివేశాన్ని పొందకుండా విషయాంతరాలను, వాటిని పొందడంకోసం దేవతాంతరాలను ఆశ్రయించి ఉండడాన్ని, భావించి, "లోకులు ఏ విధంగా పోయినా పోనీ ! ఓ మనసా ! నీవు మాత్రం మును ముందు భగవంతుని దివ్యచేష్టితాలను అనుసంధించి ఆనందించు" అని పల్కుతున్నారు.

వ్యాఖ్య : **(శిఱియార్ పెరుమై శిఱిదిన్కణ్ ఎయ్దుమ్)** సహజంగా కొంచెం కూడా గొప్పతనం లేనివారై, విషయాంతరదేవతాంతరపరులైన అల్పులు, తమకు సాటి ఎవరూ లేరని తమకు తామే అభిమానించడం, వారికి సహజంగా ఉండే ప్రాచీనమైన అల్పత్వంలోకే చేరుతుంది.

(శిఱియన్ పెరుమై)- తమ తక్కువదనానికి తగిన విషయాంతరాలలో, దేవతాంతరాలలో అభినివేశాన్ని పొంది, ఇహలౌకిక సంపదలను పొంది, **"ఈశ్వరోఽహ మహం భోగీ సిద్ధోహం బలవాన్ సుఖీ, ఆఢ్యోఽభిజనవానస్మి కోఽన్యోస్తి సదృశో మయా"** (గీత-16-14,15) (నేనే అందఱిని నియమించేవాడను. సహజభోగాన్ని కలవాడను, సిద్ధిని పొందినవాడను, బలాన్ని కలవాడను, సుఖాన్ని కలవాడను, సంపదలను నిండుగా కలవాడను, సత్కులంలో పుట్టినవాడను. నాకు సాటి ఎవరున్నారు?) అనే విధంగా తకు సాటి లేరని తలచి తమను అభిమానించి ఉండడం.

(శిఱిదిన్ కణ్ ఎయ్దుమ్) - ఈ అభిమానం నరకం మొదలైన లోకాలలోను, సంసారంలోను ఇతడు పరిభ్రమించేటట్లు చేస్తుంది.

(శిఱియార్పెరుమై... ఎయ్దుమ్) - బ్రహ్మరుద్రాది క్షుద్రదైవాల గొప్పతనం చిన్నవిషయాలను ఇవ్వడంతో నిలచి పోతుంది- అని చెప్పవచ్చు.

(అఱియారుమ్ తామ్ అఱియారావర్) - మంచి చెడ్డలను వివేకించి తెలియలేని తమ అజ్ఞానంవల్ల ఈ విషయాంతరాలను, దేవతాంతరాలను ఆశ్రయించేవారు, తమను తామే అన్నిటిని తెలిసిన సర్వజ్ఞులుగా అభిమానించేవారైనా, ఇంకా ఇంకా అజ్ఞానాన్ని పొందుతారు.

(అఱియారుమ్)- విషయాంతరాలు, దేవతాంతరాలు ఆశ్రయించదగనివి; భగవద్విషయమే ఆశ్రయించదగినది- అని తెలియకుండా ఉండేవారు- అని భావం. **"బ్రహ్మాణం శితికంఠం చ యా శ్చాన్యా దేవతా స్మృతాః, ప్రతిబుద్ధా న సేవంతే యస్మాత్ పరిమితం ఫలమ్"** (భారతమ్-శాంతి-350-36) (బ్రహ్మను, శివుని మిగిలిన దేవతలను జ్ఞానులు సేవించరు. ఎందుకంటే, వారిచ్చే ఫలం పరిమితమైనది) అని భారతంలో కూడా దేవతాంతరాలను, వారిచే అల్పాస్థిరవిషయాలను జ్ఞానులు కోరరు- అని చెప్పబడింది కదా !

(తామ్) - వీరు తామే అన్ని తెలిసినవారుగా, భావించినా,

(అఱియారావర్)- ఈ దేవతాంతర విషయాంతర సంబంధం చేత ఇంకా ఇంకా అజ్ఞానాన్ని పొందినవారే కాగలరు. ఇకపై, ఆల్వార్లు, తమ మనస్సును చూచి సంబోధిస్తూ, "నీవు ఈవిధంగా చిన్నవారు, అల్పుల కోటిలోకి చేరకుండా, గొప్పవారి, జ్ఞానుల కోటిలోనికే చేరు- అని పల్కుతున్నారు.

(ఎన్ నెఞ్జే !)- వారివలె దేవతాంతరస్పర్శను, విషయాంతరస్పర్శను లేని ఓ నా మనసా ! నేను భగవద్విషయంలో అభినివేశం పొందాలని ప్రయత్నిస్తే, నీవు విషయాంతరాలలో, దేవతాంతరాలలో చిక్కుకొని పోవాలని ప్రయత్నించకుండా, నాకు వశమై నిలిచిన ఓ మనసా! అని ఈ స్థితి నిలకడగా నిలచి ఉండాలంటే చేయవలసిన దానిని గూర్చి పల్కుతున్నారు.

(అఱియామై మణ్ కొణ్డు) - **"తిరువుక్కుమ్ తిరు"** (లక్ష్మికి కూడా

లక్ష్మి) అయినవాడు ఈ విధంగా యాచకుడై వచ్చాడు"- అని లోకులు తెలియని రీతిలో వామన బ్రహ్మచారి వేషాన్ని పరిగ్రహించి వచ్చి, మహాబలి దగ్గరకు వచ్చి తన సొత్తు అయిన భూమిని తానే యాచించి పొంది, కొలిచి,

(మణ్ణుణ్డు) - ప్రళయకాలంలో ఈ లోకంలో నశించని రీతిలో దీనిని తల్లివలె తన కడుపులో పెట్టుకొని, ఉజ్జీవింపజేసి,

(మణ్ణుమిழ్న్ద మాయన్) - చిరకాలం చేతనాలతో, అచేతనాలతో తేడా లేకుండా లోపల పడి ఉండి బాధపడకుండా ఉండేటట్లు ఈ లోకాన్ని మళ్ళీ బయటకు వెవరించిన ఆశ్చర్యభూతుడు.

(మాయన్) - సాధారణమైన (అందఱికి చెందిన) పూర్వం పల్కిన లీలలను చేయడంతో పాటు, భక్తుల కోసం చేసే లీలలకు ఒక అవధి చూడడానికి సాధ్యం కాని ఆశ్చర్యకర లీలలను కలవాడు.

(మణ్ కొణ్డు మణ్ణుణ్డు మణ్ణుమిழ్న్ద మాయన్) - బ్రహ్మ శ్రీపాదాన్ని అభిషేకించగా, ఆ శ్రీపాదతీర్థాన్ని శివుడు తన శిరస్సులో ధరించగా, అందఱి శిరస్సులలో తన శ్రీపాదాన్ని పెట్టిన లీలతో, **"నళిర్మది చ్చడైయనుమ్ నాన్ముకక్కడవుళుమ్ తళిరొళి ఇన్దైయవర్ తలైవనుమ్ ముదలా"**- (చంద్రశేఖరుడు, చతుర్ముఖుడు, చిగురువంటి వర్ణాన్ని కల ఇంద్రుడు మొదలైన) దైవాలన్నిటిని గ్రసించి, వెలువరించినందున ఇతడే దేవాధిదేవుడైన పరమపురుషుడు- అని ప్రకాశిస్తున్నందున మిగిలిన దేవతలను, వారిచ్చే మిగిలిన విషయాలను- ఆశ్రయించే అవకాశం లేదు- అని భావం.

(ఎన్ను ఎణ్కొణ్డు ఇరు) - ఈ విషయాన్ని నీవు సదా స్మృతిలో పెట్టుకొన్నవాడవైతే, నీవు తక్కువవారి అజ్ఞానుల కోటిలో చేరకుండా, గొప్పవారి, జ్ఞానుల వరుసలో సదా చేరి ఉంటావు. **"పేరాళన్ పేరోదుమ్ పెరియోర్"** (పెరియ తిరు-7-5-4) (గొప్పవాడైన స్వామి తిరునామాలను పలికే మహనీయులు)

అని అన్నారు కదా, తిరుమంగైమన్నన్ కూడా.

(ఇరు) - ఇక మనకే కొఱత లేదు- అని భయం లేకుండా ఉండు. **"మా శుచః"** (గీతాచరమశ్లోకం) అని శ్రీకృష్ణుడు అర్జునుకు అభయం ఇచ్చినట్లే, వీరు తన మనస్సుకు భయం లేకుండా ఉజ్జీవించు- అని మార్గదర్శనం చేస్తున్నారు

37. ఇరున్దణ్ కమలత్తు ఇరుమలరినుళ్ళే,
తిరున్దు తిశైముకనై త్తన్దాయ్!, - పొరున్దియ నిన్
పాతఙ్గళేత్తి ప్పణియావేల్,- పల్ పిఱప్పుమ్
ఏతఙ్గళెల్లా మెమక్కు

ఇరు = పెద్ద, తణ్ = చల్లని, కమలత్తు = తిరునాభీకమలంలో, ఇరు మలరిన్ ఉళ్ళే = గొప్పతనాన్ని పొందికగా కల (తామర) పూవులో, తిరున్దు = సామర్థ్యాన్ని కల, తిశై ముకనై = చతుర్ముఖుని, తన్దాయ్ =(సృష్టించి) ఉపకరించిన స్వామీ!, పొరున్దియ = అందఱితో పొందికగా ఉండే, నిన్ = నీయొక్క, పాదఙ్గళ్ = శ్రీచరణాలను, ఏత్తి= నోరార స్తుతించి, పణియా ఏల్= శిరసా ప్రణమిల్లడానికి ఉపయోగపడకపోతే, ఎమక్కు = మాకు, పల్ పిఱప్పుమ్ ఎల్లామ్ = పలు రీతులలో జన్మిస్తున్న మా జన్మలన్నీ, ఏతఙ్గళ్ = వ్యర్థాలే.

37. పెరియ : అవ : ముప్పత్తేழామ్బట్టు : (ఇరున్దణ్) శరణ్యనై ప్పణిన్ద ఆశ్రయియావాకిల్ జన్మఙ్గళ్ ఎనక్కు దుఃఖమెన్గిఱార్.

వ్యాఖ్య : (ఇరున్దణిత్యాది) బ్రహ్మవుక్కిరుక్క ప్పరప్పు పోన్దు, కుళిర్న్దు విలక్షణమాన పూవినుళ్ళే సృష్టిక్కవుమ్ భ్రమిత్తుప్పోయ్ కేట్టు వరవేణ్డాతపడి, తానే సమర్థనాన బ్రహ్మవై సృష్టిత్తవన్ పొరున్దియ తిరువడికళై యేత్తి ప్పణియావాకిల్ (ఎమక్కుప్పల్ పిఱప్పెల్లామే తఙ్గళ్) పల జన్మఙ్గళైయుమ్ నీ పణ్ణికిఱతు ఒట్టల్లా వొన్ఱు భగవత్సమాశ్రయణత్తుక్కు ఉఱుప్పామెన్ఱు. "ఏతఙ్గళ్"

ఎన్గిఱతు- పురుషభేదజ్గళ్ తోఱుమ్ దుఃఖజ్గళుమ్ భేదిత్తిత్తే యిరుప్పతు. సృష్టిప్రయోజనమ్ నినైత్తపడి యన్టాకిల్ అప్పురుషర్కళుక్కెల్లా ముణ్డాన దుఃఖజ్గళినక్కొరువనుక్కు ముణ్డామ్. బ్రహ్మావై సృష్టిత్తాయ్- ఎన్గిఱ ఇత్తాలే శరణ్య నెన్గిఱతు. "యో బ్రహ్మాణం విదధాతి పూర్వమ్ ... ముముక్షుర్వై శరణ మహం ప్రపద్యే" ఎన్గిఱపడియే.

అరు : ముప్పత్తేళ్రామ్బాట్టు : ఏతమ్ - దుఃఖమ్, దుఃఖన్దాన్ జన్మానుగుణమాన దుఃఖమాకైయాలే దుఃఖభేదత్తాలే పురుషభేదముమ్ త్రోన్ఱుమ్ మెన్ఱపడి. ఇన్ద జన్మత్తిలే యాశ్రయయావిట్టాల్ మున్బుళ్ళ జన్మజ్గళుమ్ వ్యర్థమాకైయాలే అన్ద దుఃఖజ్గళెల్లా మిప్పోతే *త్రోన్ఱుమ్* మెన్ఱె. ఇప్పోతు ఆశ్రయముణ్డాకిల్ అన్ద జన్మజ్గళుమ్ సఫలమాయ్ *త్రోన్ఱుమ్* మెన్ఱపడి. అప్పురుషర్కళ్ - అన్దన్ద జన్మవిశిష్టరాన పురుషర్కళ్.

అప్పిళ్ళై ముప్పత్తేళ్రామ్బాట్టు : అవ : ఇప్పడిప్పట్ట సర్వేశ్వరనై ఆశ్రయియాత జనజ్గళెల్లామ్ వ్యర్థ మెన్గిఱార్.

37. ఇరుమ్ - పరన్దు, తణ్ - కుళిర్న్ద, కమలత్తు -తిరునాభీకమలత్తినుడైయ, ఇరు-విస్తీర్ణమాన, మలరినుళ్ళే - పూవినుళ్ళే, తిరున్దు - మఱుత్తు క్కేళ్విక్కొళ్ళాతే శొన్న కట్టళైయిలే జగత్తై సృష్టిక్కైక్కు సమర్థరాన, తిశై ముకనై - చతుర్ముఖనై, తన్దాయ్ - సృష్టిప్రయోజనమునక్కేయామ్బడి ఉపకరిత్తరుళినవనే, పొరున్దియ - అశేషలోకశరణ్యనాయ్ క్కొణ్డు, ఎల్లారోడుమ్ పొరున్ది యిరుక్కిఱ, నిన్ - ఉన్నుడైయ, పాతజ్గళై - తిరువడికళై, ఏత్తి - వాయాఱ ఎత్తి, పణియావేల్ - తలైయార వణఙ్గి ఆశ్రయిక్కైక్కుఱుప్పల్లవామాకిల్, ఎమక్కు- ఎఙ్గళుక్కు, పల్ పిఱప్పుమ్ - కర్మానుగుణమాక మేలేమేలే ఉణ్డాయ్ చ్చెల్లుకిఱ జన్మజ్గళడఙ్గిలుమ్, ఏతజ్గళ్ - వ్యర్థజ్గళ్, జన్మత్తుక్కు ప్రయోజనమ్ ఉన్నై ఆశ్రయిక్కైయిత్తే. అతుక్కుఱుప్పు అల్లాతపోతు, అనై యుడజ్గ

నిప్రయోజనమెన్ఱె.

37. అవ : ఈ విధంగా సర్వేశ్వరుడై, సర్వశరణ్యుడై ఉండేవానిని ఆశ్రయించని జన్మలన్నీ వ్యర్థమని అంటున్నారు.

వ్యాఖ్య : **(ఇరుమ్తణ్ కమలత్తిరుమలర్)** లోక ప్రష్ట అయిన చతుర్ముఖుడు ఉండ దగిన విస్తృతిని కల్గినదై, చల్లనిదై, గొప్పతనాన్ని కల్గినదైన నాభీకమలం.

(ఇరుమ్)- లోకం అంతా విస్తరించే కృత్యాన్ని చేయవలసిన చతుర్ముఖునకు తగిన వైశాల్యాన్ని కల్గి ఉన్నది.

(తణ్)- ప్రభువులు రాజకుమారుల సౌకుమార్యానికి తగినట్లు చల్లని తోటలలో ఉంచేటట్లే, చల్లని తామరపూవులో పెట్టి, తన కుమారుని భగవంతుడు రక్షించాడు.

(కమలత్తిరుమలర్) - "పుష్కరపర్ణే సమభవత్" (తామరరేకులో బ్రహ్మ పుట్టాడు) అని వేదం, కీర్తించే రీతిలోని గొప్పతనాన్ని కల తామరపూవు.

(మలరినుళ్ళే తిరున్దు తిశైముకనై త్తన్దాయ్) - ఆ నాభీకమలం లోపల సంస్కరింపబడిన జ్ఞానాన్ని కల చతుర్ముఖునకు ఉపకరించావు.

(తిరున్దు) - ఒకసారి భగవానుని సృష్టి కర్మను ఉపదేశిస్తే, తిరిగి వచ్చి సందేహం అడుగవలసిన అవసరం లేని రీతిలోని సంస్కరింపబడిన జ్ఞానాన్ని కలవాడు.

(తిశైముకన్) - నాల్గు వేదాలను అధ్యయనం చేయడానికి, నాల్గు దిక్కులలో వ్యాపించి తన కృత్యాన్ని చేయడానికి తగినట్లు నాల్గు ముఖాలను కలవాడు.

(తన్దాయ్) - చతుర్ముఖుని నాకే ఉపయోగించేటట్లు ఉపకరించినవాడా!

చతుర్ముఖుని భగవంతుడు సృష్టించడం ఇతడు సృష్టించే లోకులలో ఎవరైనా మనలను ఆశ్రయించకుండా ఉంటారా?'' అనే ప్రత్యశతో అయినందున, చతుర్ముఖుని తన కోసమే సృష్టించినట్లు (ఆళ్వార్లు) భావిస్తున్నారు.

(తిశైముకనై త్తన్దాయ్) - "యో బ్రహ్మాణం విదధాతి పూర్వం ముముక్షుర్వై శరణ మహం ప్రపద్యే" (శ్వేత-6-18) (ఎవడు బ్రహ్మను సృష్టిస్తున్నాడో... అతనిని, మోక్షార్థిని అయిన నేను శరణు పొందుతున్నాను) అని వేదాంతం పల్కినందున ఇతడే శరణు పొందదగినవాడని తెల్పుతున్నారు.

(పొరున్దియ)- ఆ చతుర్ముఖుడు ఆశ్రయించి ఉండే - అని భావం. లేక, ఈ విధంగా అందఱికి శరణుపొందదగినవాడైనందున జ్ఞానులు అందఱు ఆశ్రయించి పొందికగా ఉండే -అని కూడా భావం.

(నిన్ పాదజ్గళ్ ఏత్తి ప్పణియావేల్) - ఇటువంటి నీ శ్రీచరణాలను నోరార స్తుతించి, శిరస్సుతో నమస్కరించి, ఆశ్రయించడానికి కారణం కాకపోతే,

(పల్ పిఱప్పుమ్ ఎల్లామ్) - అనాది కాలంగా అనువర్తిస్తూ వచ్చే దేవమనుష్యతిర్యక్ స్థావరాలనే పలు విధాలైన అన్ని జన్మలు.

(ఎమక్కు ఏదజ్గళ్) - మావంటి జీవులకు వ్యర్థమే అవుతాయి. జన్మకు ఫలం సర్వేశ్వరుని ఆశ్రయించడమే కనుక, జన్మ దానికి కారణం కానపుడు వ్యర్థమే కదా కాగలదు.

(పల్పిఱప్పుమ్ ఎల్లామ్) - పలు జన్మలను భగవానుడు ఇవ్వడం కూడా ఏదైనా ఒక జన్మలో తనను ఆశ్రయించకుండా ఉంటారా? అనే ప్రత్యాశతో కదా !

(ఎమక్కు ఏదజ్గళ్) - నీవు ఈ విధంగా ఆశపడి ఈ చేతనులను సృష్టించడం కూడా, వారు నిన్ను ఆశ్రయించకుండా ఉండడం చూచి, వారంతా సంసారంలో పడే క్లేశాలను నేను ఒక్కడనే కరుణతో పడతాను- అని

అంటున్నారని కూడా భావం. పరదుఃఖదుఃఖిత్వం (ఇతరుల దుఃఖాన్ని చూచి దుఃఖపడే స్వభావం) కదా కరుణయొక్క పరమావధి.

38. ఎమక్కెన్ఱిరు నిధియమ్ ఏమాన్దిరాతే,
తమక్కెన్ఱుమ్ శార్వ మఱిన్దు,- నమక్కెన్ఱుమ్
మాతవనే! యెన్నుమ్ మనమ్బడైత్తు, మ॒ఱ్ఱవన్పేర్
ఓతువతే నావినా లోత్తు

ఇరు నిధియుమ్ = గొప్ప సంపదను, ఎమక్కు ఎన్ఱు = తమది (మాది) అని తలచి, ఏమాన్ద ఇరాదే = ఏమాఱిపోకుండా (భ్రాంతులు కాకుండా), తమక్కు ఎన్ఱుమ్ అఱిన్దు= తమకు ఎల్లప్పుడు రక్షకమై ఉండదగిన విషయాన్ని తెలిసికొని, నమక్కు ఎన్ఱుమ్ మాతవనే ఎన్నుమ్ మనమ్ పడైత్తు = మనకు అన్ని కాలాలలోను భగవానుడే అన్నీ- అని నిశ్చయించుకొన్న మనస్సును కలవారై, మ॒ఱ్ఱు = దానికి తరువాత, అవన్ పేర్= ఆ శ్రియఃపతి తిరునామాలను, ఓదువదే = సంకీర్తనం చేయడమే, నావినాల్ ఓత్తు = జిహ్వకు వేదంవలె అభ్యసించదగిన విషయం.

38. పెరియ : అవ : ముప్పత్తెట్టామ్బాట్టు : (ఎమక్కెన్ఱు) అర్థత్తై ప్పురుషార్థమాక బుద్ధిపణ్ణియిరాతే, శ్రియఃపతియై ఆశ్రయిత్తిరు -ఎన్గిఱార్.

వ్యాఖ్య : (ఎమక్కిత్యాది) క॒ఱ్ఱుఱ్ఱు పొన్నుణ్డు ఎన్ఱఱిన్దు సర్వేశ్వరనై ప్ప॒ఱ్ఱి నిర్భరరాయిరుప్పారై ప్పోలేయిరాతే. **(తమక్కిత్యాది)** తమక్కు నిత్యమాన ఆశ్రయమెన్ఱఱిన్దు. **(నమక్కిత్యాది)** "నమక్కెన్ఱుమ్ అనుభావ్యన్ శ్రియఃపతి యెన్నుమ్ నెఞ్జై ప్పడైత్తు, అమ్మిథునత్తుక్కు వాచకమాన శబ్దత్తై చ్చొల్లుగై వాగిన్ఱియత్తుక్కు ఓత్తావతు.

అప్పిళ్ళై ముప్పత్తెట్టామ్బాట్టు : అవ : అనర్థకమాన అర్థత్తై పురుషార్థ మెన్ఱిరాతే శ్రియఃపతియై నినైప్పతు, ఏత్తువతాయ్క్కొణ్డు ఆశ్రయిక్కైయే సర్వర్క్కుమ్

కర్తవ్య మెన్గిఱార్.

ఉరై : పిఱరిడమ్ పార్త్తు అఱిన్దు వినియోగమ్ కొళ్ళవేణుమెన్ఱు కరుతుమ్బుడి, ఇరునిలత్తియుమ్- తనక్కుమ్, పిఱర్క్కుమ్ పొతువాయిరుక్కిఱ మహాధనత్తై, ఎమక్కు- దుర్వాసనైయాలే నమక్కు వేణుమ్, ఎన్ఱ - ఎన్ఱ అభిమానిత్తుక్కొణ్డు, ఏమాన్ద - "న భిభేతి" ఎన్నుమ్ విషయత్తై ప్పఱ్ఱినాళ్పోలే అఱివు కెట్టు, ఇరాతే- నిర్భరనాయిరాతే, తమక్కు- తన్దాముక్కు, ఎన్ఱుమ్ - అఱిన్దపోతోడు, అఱియాతపోతోడు వాశియఱ సర్వకాలత్తిలుమ్, శార్వమ్- నిత్యమాన అపాశ్రయమొన్ఱు, అఱిన్దు- శాస్త్రాభ్యాసాదికళాలే అఱిన్దు, నమక్కు- ఇని నమక్కు, ఎన్ఱుమ్ - కాలతత్త్వ ముళ్ళతనైయుమ్, మాతవనే- శ్రియఃపతియానవనే, ఎన్నుమ్ - ఆశ్రయణీయనుమ్ ప్రాప్యనుమెన్ఱు తుణిన్దిరుక్కుమ్, మనమ్ పడైత్తు- మనస్సై యుడైయరాయ్, మఱ్ఱు -అతుక్కు మేలే, అవన్ - ఆన్ద శ్రియఃపతియానవనుడైయ, పేర్ - అచ్చేర్తిక్కు వాచకమాన తిరునామఙ్గళై, ఓతువతే- శొల్లుకైయే, నావినాల్ - వాగిన్ద్రియత్తాల్, ఓత్తు- ఉచ్చరిక్కప్పడుమ్.

38. అవ : అహంకారులకు నిప్పువలె హానిని కల్గించే సంపదను గొప్ప ఫలమని తలచి, **"ఇఱుమాప్పు"** (గర్వంతో) ఉండకుండా, శ్రీమన్నారాయణునిగూర్చి భావించడం, స్తుతించడం మొదలైన కృత్యాలను చేసి, అతనిని ఆశ్రయించడమే అందఱు చేయవలసినది- అని పల్కుతున్నారు.

వ్యాఖ్య : **(ఇరు నిదియమ్)** - గొప్ప సంపద- అని అర్థం. **"కొళ్ళిన్ఱ కిళర్ వైమ్మిన్ను పెరుమ్ శెల్వమ్ నెరుప్పాక"** (తిరువాయ్4-9-4) (నన్ను స్వీకరించు- అని పైకి విజృంభించి వచ్చే గొప్ప సంపద నిప్పుగా) అనే రీతిలో జ్ఞానుల గర్వాణకు (వద్దని విడచిపెట్టడానికి) విషయమై ఉండేది.

(ఎమక్కు ఎన్ఱ)- ఇతడు ఈ లోకంలో పుట్టినపుడు ఈ సంపదతో పాటు పుట్ట లేదు. వెళ్ళేటపుడు తన వెంట తీసికొనిపోవడం లేదు. మధ్యలో

కొంతకాలం ఉండే సంపదతో **"నాది, నాది"** అని ఇతడు అహంకరించడానికే పనికి వచ్చే (విషయమై ఉండే)ది, ఈ సంపద.

(ఎమక్కు ఎన్ఱ) - బతికి ఉండే కొంతకాలం కూడా ఇతనికే చెందినదిగా సంపద ఉండదు. సమయం చూచి ఇతరులచే పలు దారులలో తమ స్వాధీనం చేసికొనబడేటట్లుగా, ఇతనికి ఇతరులకు చెందినదిగా ఉంటుంది. ఆ విధంగా ఉండే సంపదను ఇతడు తనకే చెందినది- అని తలుస్తున్నాడు, అనాది పాపదాసనవల్ల. సన్మార్గంలో సంపదను వ్యయం చేసి, ఇహలోక పరలోకాలలో మంచి ఫలాలను పొంది అయినా, "ఇది మనకు సత్ఫలాలను కల్గించింది" అనే తృప్తిని పొందవచ్చు. అది కూడా లేకుండా, భూతంవలె ఈ సంపదను కాచుకొని రక్షిస్తూ "నాకు, నాకు" అని భావించడమే గొప్ప ప్రయోజనంగా ఇతడు భావిస్తున్నాడు. "నాకు" అని భావించడంతో నిలుస్తున్నాడా?,

(ఏమాన్దిరాదే) - **"న బిభేతి కుతశ్చ న"** (తైత్తి-ఆనంద-9) (దేనివల్ల భయపడడం లేదు) అనేవిధంగా పరమపురుషుని గూర్చి ఉండేవాడు దేనిని-చూచినా భయపడకుండా ఉండేటట్లుగా "ఈ సంపదను కల నాకు ఏ భయం లేదు, నాకు సాటిలేరు" అని గర్విస్తున్నాడు. ఈవిధంగా భావించి ఉండకండి- అని పల్కుతున్నారు, చేతనులకు హితాన్ని మాత్రమే కోరే ఆళ్వార్లు. విడువదగిన దానిని గూర్చి ఇంతవరకు ఆళ్వార్లు తెలిపారు. ఇక, గ్రహించదగిన దానినిగూర్చి పల్కుతున్నారు.

(తమక్కు ఎన్ఱుమ్ శార్వమ్ అఱిన్దు)- చేతనులకు అందఱికి తెలిసిన దశతో, తెలియని దశతో ఏ తేడా లేకుండా అన్ని సమయాలలో నిరంతరమైన పట్టుకొమ్మగా ఉండేవాడు పరమపురుషుడే- అని శాస్త్రాలలో వినడం, ఆచార్యోపదేశం మొదలైనవానిచే తెలిసికొని,

(తమక్కు ఎన్ఱుమ్ మాదవనే ఎన్ఱుమ్ మనమ్ పడైత్తు)- తెలిసినదానితో నిలువకుండా, ఇక మనకు అన్ని సమయాలలో శ్రీమన్నారాయణుడే ధారకపోషక

భోగ్యాలు, ఉపాయోపేయాలు అని తలచి ఉండేవాడు- అనే నిశ్చయాన్ని కల్గిన మనస్సును కల్గినవారు కావాలి.

(మన్ఱుం...)- "మనః పూర్వో వాగుత్తరః" (మనస్సు మొదట చింతిస్తుంది. తరువాత దానికి తగిన మాట వెలువడుతుంది.) అనే విధంగా ఈ నిశ్చయం మనస్సు పర్యంతగా నిలువనిది అయినందున జిహ్వాయొక్క క్రియను (పల్కడాన్ని) తెల్పుతున్నది.

(అవన్ పేర్ ఓదువదే నావినాల్ ఓత్తు) - దివ్యదంపతులిద్దరు కలసి ఉండే ఆ చేరికను గూర్చి పలికే శ్రీధరాది నామాలను పల్కడమే జిహ్వాకు, వేదంవలె ఉచ్చరించదగినది **'ఓత్తు'** -వేదం.

39. ఓత్తిన్ పొరుళ్ ముడివు మిత్తనైయే, ఉత్తమన్పేర్
ఏత్తుమ్ తిఱమఱివి నేళ్గైకాళ్!, - ఓత్తతనై
వల్లీరేల్ నట్టతనై మాట్టీరేల్, మాతవన్ పేర్
శొల్లువతే యొత్తిన్ శురుక్కు

ఉత్తమన్ పేర్ = పురుషోత్తముడైన భగవానునియొక్క తిరునామాలతో, ఏత్తుమ్ తిఱమ్ = స్తుతించే ప్రకారం, ఇత్తనైయే = ఇంత మాత్రమే, ఓత్తిన్ పొరుళ్ ముడివుమ్= వేదార్థనిశ్చయంకూడా, ఓత్తు అదనై వల్లీరేల్ = వేదార్థాన్ని తెలియగల్గినవారైతే, అఱిమిన్= తెలిసికొనండి, ఏళ్గైకాళ్ = జ్ఞానంలో అల్పులారా!, నట్టు అదనై మాట్టీరేల్ = చక్కగా ఆ అర్థాన్ని తెలియగల్గినవారు కాకపోతే, మాదవన్ పేర్ ఓదువదే = శ్రీమన్నారాయణుని తిరునామాలను ఉచ్చరించడమే, ఓత్తిన్ శురుక్కు = వేదార్థసంగ్రహం, అఱిమిన్ = దీనిని తెలిసికోండి.

పెరియ : అవ : ముప్పత్తొన్బతామ్బాట్టు : **(ఓత్తిన్ పొరుళ్)** ఇన్దాదికళైయు మాశ్రయణీయరాక చ్చొల్లానిఱ్ఱిచ్చెయ్తే నీరుమ్ ప్రామాణికరాయిరున్దు,

లక్ష్మీపతియైయే సమాశ్రయణీయనెన్ఱు శొల్లుకిఱపడి ఎఱ్ఱనే ? ఎన్నిల్, ఉఱ్ఱుళుక్కభిధానవృత్తియేయాయ్, తాత్పర్యజ్ఞానమిల్లామైయాలే శొల్లుకిఱికోళ్; తాత్పర్యజ్ఞానముణ్డాకిల్ అవర్కళై చ్చొల్లుకిఱతు విభూతిత్వేన; విభూతిమానాయ్ సమాశ్రయణీయనాయిరుప్పాన్ లక్ష్మీపతియే ఎన్ఱు ఇరుళ్గోళ్- ఎన్గిఱార్.

వ్యాఖ్య : **(ఓత్తిన్ పొరుళ్ముడివు మిత్తనైయే)** వేదార్థత్తినన్ ముడివు మితువే. అతేతు? ఎన్నిల్, **(ఉత్తమన్ పేరేత్తుమ్ తిఱమ్)** ఎల్లాత్తుక్కుమ్ ప్రకారియాయిరున్దుళ్ళవనుడైయ తిరునామత్తై యేత్తుకై. **(అఱిమినేళ్గైకాళ్ ! ఓత్తతనై వల్లీరేల్)** సాఙ్గాధ్యయనత్తై ప్పణ్ణి, "వేదైశ్చ సర్వై రహ మేవ వేద్యః" ఎన్గిఱపడియే వల్లీర్కళాకిల్ ఆఱియుఱ్గోళ్. **(నట్టతనై మాట్టీరేల్)** అప్పడి యఱియ మాట్టికోళాకిల్, **(మాతవనిత్యాది)** ఓత్తినుడైయ సఙ్గహమ్- లక్ష్మీపతియినుడైయ తిరునామత్తైచ్చొల్లుకై. అవన్ ప్రసాదమడియాక ప్పిఱన్ద జ్ఞాన ముడైయార్ శొన్నత్తై యర్థ మెన్ఱిరుఱ్గోళ్.

అప్పిళ్ళై ముప్పత్తొన్బతామ్బాట్టు : అవ : నావినాల్ ఓతుకయావతుతాన్ ఏతు? ఎన్న, సకలవేదసఙ్గహమాన తిరుమన్త్రత్తై ఉచ్చరిత్తుక్కొణ్డు వేదాన్తత్తిల్ శొల్లుకిఱ మర్యాదైయాలే భక్తిమార్గత్తిలే నిన్ఱు ఆశ్రయియుఱ్గోళ్ ఎన్ఱుమ్; అతు మాట్టాతార్ ద్వయత్తిల్ కట్టళైయిలే శ్రియఃపతియానవన్ఱిరునామత్తై చ్చొల్లి ఆశ్రయియుఱ్గోళ్- ఎన్ఱుమ్ ఇరణ్డు వకైయాక ఆశ్రయణత్తై అధికారానుగుణమ్ విధిక్కిఱార్.

ఉరై : **ఏళ్గైకాళ్!** - వకుత్త విషయత్తై ఇకళ్ఱ్ఱున్దు, ఇతరవిషయత్తిలే ప్రవణరాయ్ త్తిరికిఱ చపలర్కాళ్!, ఓత్తు- సాఙ్గవేదాధ్యయనమ్ పణ్ణి, అతనై- అతిల్ శొల్లుకిఱ అర్థఙ్గళైయు మఱిన్దు, వల్లీరేల్ - అఱిన్దపడియే సాక్షాత్కారరూపమాన భగవద్భక్తియై ప్పెఱ్ఱుక్కు ఉపాయమాక అనుష్ఠిక్కవల్లిగోళాకిల్, ఉత్తమన్ - సర్వవిధరక్షకనాయ్, సర్వప్రకారియాన పురుషోత్తమనుడైయ, పేర్- సర్వరక్షకత్వాదియాన సకలార్థఙ్గళుక్కుమ్

వాచకమాన తిరుమన్త్రమాకిఱ తిరునామత్తై, ఏత్తుమ్- శొల్లి స్తోత్రమ్ పణ్ణుమ్, **తిఱమ్-** ప్రకారమాన, **ఇత్తనైయే-** ఇత్తనైయే, **ఓత్తిన్-** అన్న వేదప్పరప్పెల్లామ**ఱ్ఱి**లుఙ్కార, **శురుక్కు-** సంక్షేపిత్తు త్తలైక్కట్టిన అర్థమ్; భగవత్ప్రసాదత్తాలే తెళియక్కణ్ణ నాన్ శొన్న వార్తైయాకైయాలే, **అటిమిన్ -**ఇత్తై త్తప్పాతెన్ఱు విశ్వసిత్తు అటియుఙ్గోళ్, ఇత్తై చ్చురుక్కెన్ఱైయాలే, **కీழ్** చ్చొన్నతు వేదత్తిల్ పరక్కచ్చొన్న పొరుళెన్ఱు తో**ఱ్ఱు**కిఱతు.

39. అవ : వేదాలలో ఇంద్రుడు మొదలైన ఇంకా పలువురు దేవతలను ఆశ్రయించదగినవారుగా చెప్పబడగా వైదికులైన మీరు, మాధవుడొక్కడే ఆశ్రయణీయుడని పల్కడం ఏవిధంగా తగును? - అనే ప్రశ్నరాగా, "ఈ విధంగా అడిగేవారు వేదంలో పైపైన తోచే అర్థాలనే చూచి, దాని అంతరార్థాన్ని తెలియకుండా క్లేశపడుతున్నారు. అన్యదైవాలను ప్రస్తావించడం , వారు అతని ఐశ్వర్యంలోకి చేరినందున వారిని ఐశ్వర్యంగా కలవాడై, ముముక్షువులచే ఆశ్రయింపదగినవాడై ఉండేవాడు. అతడొక్కడే- అనేది వేదంలోని అంతరార్థ- అని పల్కుతున్నారు.

వ్యాఖ్య : **(ఏழైకాళ్!)** - వేదార్థాన్ని తెలియలేని దరిద్రులారా !

(ఓత్తిన్ పొరుళ్ ముడివుమ్ ఇత్తనైయే) -వేదాంతనిష్కర్ష మనేది ఏతావత్పర్యంతమే. అది ఏది? అంటే,

(ఉత్తమన్ పేర్ ఏత్తుమ్ తిఱమ్)- అన్ని దైవాలను తనకు అంగాలుగా కల శ్రియఃపతియొక్క తిరునామాన్ని స్తుతించడమనేది అది. ఇంద్రుడు మొదలైన ఆయా వేదశబ్దాలన్నీ, నేరుగా, ఆయా దేవతలను ఇతడు అంతర్యామిగా ఉన్నందువల్లను ఇతనినే అవి నిర్దేశిస్తున్నాయి- అనేదే వేదాంతసారం. **"వేదాక్షరాణి యావంతి పఠితాని ద్విజాతిభిఃతావంతి హరినామాని కీర్తితాని న సంశయఃః"** (బ్రాహ్మణులచే ఎన్ని వేదాక్షరాలు పఠింపబడ్డాయో, అవి అన్నీ హరినామాలు కీర్తింపబడినవిగా అవుతున్నాయి. సందేహంలేదు) అని ఉపబృంహణాలలో

కూడా చెప్పబడుతున్నది కదా ! దీనిని తెలుపడం కోసమే కదా ద్విజులంతా వేదాన్ని ఆరంభించేటపుడు, ముగించేటపుడు **"హరిః ఓమ్"** అని పఠిస్తున్నారు.

(ఓత్తు అదనై వల్లీరేల్) - అంగాలతో కూడిన వేదాన్ని అధ్యయనం చేసి, మీమాంసాన్యాయాలతో, తర్కాలతో, ఉపబృంహణాలతో **"వేదైశ్చ సర్వై రహమేవ వేద్యఃః"** (గీత-15-15) (అన్ని వేదాలవల్ల నేనే తెలియదగినవాడను) అని శ్రీకృష్ణుడు చెప్పినదే వేదతాత్పర్యమని తెలియగల్గినవారైతే, తెలియండి.

(ఏழైకాళ్ ! నన్దనై మాట్టీరేల్) - అంతటి జ్ఞానవైరాగ్యాన్ని పొందని దరిద్రులై ఉన్నందున, అధికారరాహిత్యం చేత గొప్పదైన ఆవేదంలోని తాత్పర్యాన్ని తెలియలేనివారైతే,

(మాదవన్ పేర్ శొల్లువదే ఓత్తిన్ శురుక్కు అటిమిన్) - లక్ష్మీపతి నామాన్ని పల్కడమే వేదసారం- అని జ్ఞానులు పల్కడమనే దానిని తెలిసి అనుష్ఠించండి. మీకు జ్ఞానం లేనందున, అతని కృపవల్ల జ్ఞానాన్ని పొందినవారి సూక్తితో అయినా శ్రియఃపతి అయిన అతని పేరును పల్కడమే వేదసారమని తెలియండి.

ఇది పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యాన వివరణం. ఇక, అప్పిళ్ళై ఉరై అనుసారం ఈ పాశురార్థం వివరింపబడుతున్నది.

అవ : **"నావినాల్ ఓత్తు"** అని గడచిన పాశురంలో పల్కినది రెండు విధాలైనది- అని వివరించి చూపుతున్నారు. సకల వేదసంగ్రహమైన తిరుమంత్రాన్ని పల్కుతూ, వేదాలలో చెప్పబడే రీతిలో సాధనభక్తిని అనుష్ఠించి అతనివి పొందవచ్చు- అని, ఆ భక్తిని అనుష్ఠించలేనివారు, ద్వయంలో చెప్పబడిన క్రమంలో శ్రీమన్నారాయణుని నామాన్ని పల్కి, అతనిని శరణు పొందవచ్చు. అని రెండు విధాలైన అధికారులకు అనుగుణంగా **"నావినాల్ పేర్ ఓదువదై"** (జిహ్వతో నామోచ్చారణాన్ని చేయడం) రెండు విధాలుగా

వివరిస్తున్నారు.

వ్యాఖ్య : (ఏళ్గైకాళ్) - ఆశ్రయించదగిన భగవానుడనే విషయాన్ని వీడి, శబ్దాది లౌకిక విషయాలలో లగ్నమై ఉండే జ్ఞానహీనులారా!

(ఓత్తు అదనైవల్లీరేల్) - అంగాలతో కూడిన వేదాలను అధ్యయనంచేసి, వాటిలో చెప్పబడే అర్థాలను గ్రహించి, అందులో విస్తృతంగా చెప్పబడినదై, పరమపురుషుని నిరంతరంగా సాక్షాత్తు దర్శించడమనే సాధన భక్తిని అతనిని పొందే ఉపాయంగా అనుష్ఠించ గల్గినవారైతే- అని భావం. **"వల్లీరేల్"**అనే పదం వేదాధ్యయనాన్ని మాత్రమే కాక, ఆ వేదంలోని అర్థజ్ఞానాన్ని, ఆ అర్థాన్ని అనుష్ఠించడాన్ని లక్షిస్తుంది. అర్థజ్ఞానం, అనుష్ఠానం కల్గితే కదా, వేదాధ్యయనం ఫలవంతమై పూర్తి అవుతుంది.

(ఉత్తమన్‌పేర్ ఓత్తుమ్ తిఱమ్ అటిమిన్)- అందటిని అన్నివిధాలుగా రక్షించేవాడై, అన్నిటిని తనకు ప్రకారంగా కల్గినవాడై ఉన్నందున ఉత్తమపురుషుడని, పురుషోత్తముడని ఘోషింపబడే అతని సర్వరక్షకత్వం, సర్వశరీరత్వం మొదలైన గుణాలను తెలిపే తిరుమంత్రమనే తిరునామాన్ని అనుసంధించడమనే ఆ భక్తియోగాన్ని తెలిసి, అనుష్ఠించండి. భక్తికి అంగమైన అష్టాక్షరజపాన్ని చేయడం ద్వారా భక్తిని సూచిస్తున్నారు. **"కర్మజ్ఞానభక్తికళిలే ఇళిన్దవర్‌కళుక్కు విరోధియై ప్పోక్కి అవర్‌ఱ్ఱై త్తలైక్కట్టి క్కొడుక్కుమ్"** (సూత్రమ్-20) (కర్మజ్ఞాన భక్తులలో ప్రవేశించిన వారికి విరోధులను పోగొట్టి వాటిని సిద్ధించేటట్లు చేస్తుంది) అనే ముముక్షుప్పడిలో తిరుమంత్రమనేది భక్తికి అంగంగా ఉంటుంది. అనే దానిని తెలియజేశారు కదా, శ్రీపిళ్ళైలోకాచార్యులవారు.

(ఓత్తిన్ పొరుళ్ ముడివుమ్ ఇత్తనైయే)- ఇదే వేదంలో చెప్పబడే అన్ని అర్థాలోను సారంగా అనుష్ఠింపబడిన అర్థం.

(నఱ్పదనై మాట్టీరేల్) - మీ అజ్ఞాన- అశక్తులవల్లనో లేక, స్వరూపజ్ఞానంతో కాని, భక్తి పారవశ్యం వల్లకాని ఆ భక్తియోగమనేది మీకు మంచిది- అని మీరు భావించలేనివారైతే- అని అర్థం. "ఇందులో ప్రపత్తి చేసే అధికారులు ముగ్గురు. అజ్ఞులు, జ్ఞానాధికులు, భక్తి వివశులు, అజ్ఞానంవల్ల ప్రపన్నులు- అస్మదాదులు, జ్ఞానాధిక్యంతో ప్రపన్నులు- పూర్వాచార్యులు, భక్తిపారవశ్యంతో ప్రపన్నులు ఆళ్వార్లు. **"అవిద్యాతః"** అనే శ్లోకంలో ఈ ముగ్గురు చెప్పబడ్డారు. అజ్ఞానులకు **"శరణం"** (సూత్రం-41-50) అనే శ్రీవచనభూషణ సూత్రాలు, వాటి వ్యాఖ్యానం ఇక్కడ అనుసంధేయాలు.

(మాదవన్‌పేర్ శొల్లువదే ఓత్తిన్ శురుక్కు)- శ్రీమన్నారాయణుని గొప్పతనాన్ని తెలిపే ద్వయాన్ని అనుసంధించడమే వేదవిస్తృతి అంతటియొక్క సంగ్రహం.

(మాదవన్‌పేర్) -"మా-లక్ష్మి, మాధవుడంటే లక్ష్మీనాథుడు. **"మాదవన్ పేర్"** అని శ్రీమన్నారాయణ!" అని ఆరంభమయే ద్వయాన్ని సూచిస్తున్నారు.

(శొల్లువదే)- మానసప్రత్తియే ముఖ్యమైనా, వాక్కుతో పల్కినందులకు ఫలాన్ని ఇవ్వగల్గిన ఔదార్యాన్ని కలవాడు, పరమపురుషుడని సూచిస్తున్నారు.

(ఓత్తిన్ శురుక్కు)- వేదంలో అతిరహస్యంగా, సంగ్రహంగా చెప్పబడినది- అని అన్నందున పూర్వం తెల్పిన ధ్యానం, వేదనం, ఉపాసనం- అనబడే భక్తియోగం వేదంలో వివరంగా చెప్పబడ్డది- అని తెల్పుతున్నారు.

(ఓత్తిన్ పొరుళ్ ముడివు మిత్తనైయే)- ఇదే వేదంలో చెప్పబడే అన్ని అర్థాలలోను సారంగా నిష్కర్షింపబడ్డ అర్థం. **"తస్మాన్న్యాసమేషాం తపసా మతిరిక్త మాహుః"** (తైత్తి-నారా) (అందువల్ల, న్యాసమనబడే శరణాగతిని అన్ని ఉపాయాలలో ఉత్తమమని అంటారు) అని వేదాంతంలో శిరోభాగమైన నారాయణవల్లి కూడా నిశ్చయించి పల్కింది.

(అటిమిన్) - వేదవిస్తృతిలో అతిరహస్యంగా పొందికగా లభించే ఈ అర్థాన్ని దర్శించడం దుర్లభం. పరమపురుషుని కృపతో దీనిని స్పష్టంగా దర్శించిన నేను పల్కిన మాట అయినందున "ఇది ఏనాడూ అసత్యం కాదు" అనే నమ్మికతో దీనిని తెలియండి.

40. శురుక్కాక వాఙ్గి శులావినిన్ఱు, ఐయార్
నెరుక్కా మున్నీర్ నినైమిన్ కణ్డీర్,- తిరుప్పాలిన్ద
ఆకత్తాన్ పాత మటినిన్దుమ్,- అటియాత
పోకత్తాలిలై పొరుళ్

ఐయార్ = కఫం, శురుక్కాక వాఙ్గి = శరీరాన్ని కుంగదీసి, శులావి నిన్ఱు= శరీరం అంతా చుట్టుకొని ఉండి, నెరుక్కా మున్ = బాధించడానికి ముందే, తిరు ప్పాలిన్ద ఆకత్తాన్ పాదమ్ = లక్ష్మీదేవిచే ప్రకాశించే వక్షఃస్థలాన్ని కల గొప్పతనాన్ని కల్గినవాని శ్రీచరణాలను, నీర్ నినైమిన్ = మీరు భావించండి, అటినిన్దుమ్ = భగవద్విషయాన్ని తెలిసినవారై ఉండి కూడా, అటియాద = తెలియనివారినిగానే మిమ్ములను చేయగల, పోకత్తాల్ = శబ్దాదిలౌకికభోగాలను అనుభవించడంవల్ల, పొరుళ్ ఇల్లై = మీకు ఏ ప్రయోజనమూ లేదు. (విషయ సుఖాలు మంచివి కావని తెలిసినా, వాటిని విడువలేనట్లుగా ఉండే ఈ విషయ భోగాలవల్ల ఏ ప్రయోజనమూ లేదు - అని కూడా భావం. విషయభోగాలను విడచి త్రివిక్రముని శ్రీచరణాలను ఆశ్రయించండని ఉపదేశ సారం.)

పెరియ : అవ : నాల్పతామ్బాట్టు : (శురుక్కాక) నీఙ్గళ్ నిఱ్కిఱ నిలై పొల్లాతు; కడుక శ్రియఃపతియినుడైయ తిరువడికళై నినైయుఙ్గోళ్.

వ్యాఖ్య : (శురుక్కాక ఇత్యాది) పఞ్చధా ఆన శరీరత్తై చ్చురుఙ్గ వలిత్తు ఉడమ్బెఙ్గుమ్ తానేయామ్బడి వ్యాపిత్తు,శ్లేష్మావానతు నెరుక్కువతుక్కు మున్బే నినైయుఙ్గోళ్. అర్థసుఖమ్ సుఖమన్రో? ఎన్నిల్; ఉద్దేశ్యత్తై యటియాతపడి అనర్థత్తై ప్పణ్ణుమ్ (తిరుప్పాలిన్ద ఇత్యాది) సర్వేశ్వరనుడైయ తిరువడికళై

అటిన్దిరుక్కచ్చెయ్తే, అటిన్దతాక వొట్టాత భోగత్తాల్. (అటిన్దు మటియాత పోకత్తాలిలై పొరుళ్) పొల్లాతెన్ఱిరుక్కచ్చెయ్తే- కైవిడప్పోకాత అర్థసుఖత్తాల్ ప్రయోజనమిల్లై -ఎన్ఱుమామ్. (నెరుక్కా మున్ తిరుప్పాలిన్ద వాకత్తాన్ పాతమ్ నినైమిన్ కణ్డీర్) "నినైమిన్" ఎన్గిఱవితు ఇరణ్డిడత్తిలుమ్ క్కిడక్కిఱతు.

అరు : నాల్పతామ్బాట్టు : పఞ్చధా- పఞ్చప్రకారతయా. పఞ్చభూతాత్మకమాన శరీర మెన్నుతల్;- పఞ్చప్రాణనై యుడైయ శరీరమెన్నుతల్. భోగమ్ - ఐశ్వర్యమ్. అటిన్దు మటియాత- సర్వేశ్వరనై యటిన్దు మటియ వొట్టాత అర్థ మెన్నుతల్; తన్నై త్యాజ్య మెన్ఱటిన్దుమ్ కైవిడప్పోకాత అర్థమెన్నుతల్. పొరుళ్ - ప్రయోజనమ్. ఆకైయాలే. పాతమ్ నినైమిన్- ఎన్ఱు ఇఙ్గు జ్యూట్టువతు.

అప్పిళ్ళై నాల్పతామ్బాట్టు : అవ : ఇప్పడియానపిన్బు సమస్తవేదఙ్గళుక్కుమ్ తాత్పర్యాన్తర్భూతనాన శ్రియఃపతియై పరమపదశాపన్న రావతఱ్కుమున్నే కడుక ఆశ్రయియఙ్గోళ్ -ఎన్గిఱార్.

ఉరై : శులావి నిన్ఱ - శరీరమెఙ్గు మొక్క పూర్వత్తిల్ వ్యాపిత్తునిన్ఱు, ఐయార్-శ్లేష్మావానతు, శురుక్కాక- శరీరవిశ్లేషదశైయిలే కణ్ణస్థానత్తిలే వన్దు శెటియ త్తక్కతాక చ్చురుఙ్గ, వాఙ్గి- వలిత్తిళ్ళుత్తుక్కొణ్డు, నెరుక్కా మున్- వాగ్వ్యవహారయోగ్యతై ఇల్లాతపడి మిడఱ్ఱియడైత్తు మిఱుక్కుప్పడువతుక్కు మున్నే, తిరు- పెరియపిరాట్టియారాలే, పొలిన్ద- సమృద్ధమాయ్ విళఙ్గానిన్ఱుళ్ళ, ఆకత్తాన్ - తిరుమేనియై యుడైయనాన సర్వేశ్వరన్, పాతమ్ - తిరువడికళై, నీర్-నీఙ్గళ్, నినైమిన్ కణ్డీర్- అనుసన్ధిత్తుక్కొణ్డు నిల్లుఙ్కొడికోళ్; అటిన్దుమ్ - భగవద్విషయత్తై యటిన్దువైత్తుమ్, అటియాత-అటియాతార్ కణక్కామ్బడి పణ్ణక్కడవ, పోకత్తాల్- శబ్దాది భోగఙ్గళాల్ పరక్కడవ, పొరుళ్- ఒరు ప్రయోజనమ్, ఇల్లై - ఇల్లై "శులావినిన్ఱ ఐయ్యార్ శురుక్కాక వాఙ్గి నెరుక్కా మున్ తిరుప్పాలిన్ద ఆకత్తాన్ పాతమ్ నీర్ నినైమిన్ కణ్డీర్ - ఎన్ఱన్వయమ్.

40. **అవ :** గడచిన పాశురంలో పల్కిన రీతిలో అన్ని వేదాల అర్థమై ఉండేవాడు శ్రీమన్నారాయణుడు. మీ ఆయుస్సు చూస్తే చాలా పరిమితంగా ఉన్నది. అందువల్ల అంతిమకాలం సమీపించడానికి ముందే అతని శ్రీచరణాలను ఆశ్రయించండి- అని శబ్దాది విషయాలలో లగ్నమై ఉండే సంసారులను చూచి పల్కుతున్నారు.

వ్యాఖ్య : (శురుక్కాక వాఙ్గి) - పంచభూతాల సమాహారమైన శరీరాన్ని కృశింప జేసి, **"శులావి నిన్ఱు"**- శరీరం అంతా తానే అయేరీతిలో వ్యాపించి- అని అర్థం.

(ఐయర్ నెరుక్కా మున్) - శ్లేష్మం మిమ్ములను చిత్రవధ చేయడానికి ముందే- అని భావం. ఇది పెరియవాచ్చాన్‌పిళ్ళై నిర్వాహం.

(శులావి నిన్ఱ ఐయార్)- ఆరోగ్యదశలో శరీరం అంతా సమంగా వ్యాపించి ఉండే శ్లేష్మం,

(శురుక్కాక వాఙ్గి నెరుక్కా మున్) - శరీరాన్ని ప్రాణాలు విడచిపోయేటపుడు కంఠంలోకి వచ్చి సమీకృతమై అడ్డుపడి, చాలా ఆకర్షించి, నోరు తెరచి మాటలాడలేని రీతిలో క్లేశాన్ని కల్గించడానికి ముందే- అనేది అప్పిళ్ళై నిర్వాహం.

(ఐయార్ నెరుక్కా మున్ నీర్ నినైమిన్)- **"ప్రాణప్రయాణసమయే కఫవాతపిత్తైః కణ్ఠావరోధనవిధౌ స్మరణం కుత స్తే"** (ముకుందమాల) (ప్రాణం శరీరాన్ని విడచి వెళ్ళే సమయంలో కఫం, వాతం, పిత్తం అనేవి కంఠానికి అడ్డుపడినపుడు నిన్ను స్మరించడం ఏవిధంగా సాధ్యం!) అనేవిధంగా అంతిమకాలంలో కంఠానికి కఫం అడ్డు పడినపుడు స్మరించడం సాధ్యం కాదు కనుక, ఇపుడే స్మరించండి. దేనిని స్మరించాలి? అంటే,

(తిరుప్పాలిన్ద ఆకత్తాన్ పదమ్ నీర్ నినైమిన్ కణ్డీర్) - లక్ష్మితో ప్రకాశించే

వక్షఃస్థలాన్ని కల సర్వేశ్వరుని శ్రీచరణాలను మీరు స్మరించాలి కదా !

(తిరుప్పాలిన్ద ఆకత్తాన్) - **"శ్రద్ధయా దేవో దేవత్వమశ్నుతే"** ((శ్రద్ధా అనబడే లక్ష్మీదేవి చేత దేవుడైన నారాయణుడు దేవుడై ఉండే స్వభావాన్ని పొందుతున్నాడు) **"ఉత్తమరాజకన్యయా సమేయివాన్ అతీవ రామః శుశుభే విభుః శ్రియా విష్ణు రివామరేశ్వరః"** (రామా-బాల-77-39) (దేవతలకు నాథుడై, సర్వేశ్వరుడైన విష్ణువు శ్రీదేవితో ప్రకాశించేటట్లే, ఉత్తమరాజకన్య అయిన ఆ సీతతో కూడినవాడై శ్రీరాముడు గొప్పగా ప్రకాశించాడు) **"వడివాయ్ నిన్ వలమార్బినిల్ వాழ్‌కిన్ఱ"** (తిరుప్పల్లాణ్డు-2) (నీ వక్షస్సులో కుడివైపున వెలిగే లక్ష్మీదేవి) **"తికழ్‌కిన్ఱ మార్బిల్ తిరుమఙ్గై తన్నోడుమ్ తికழ్‌కిన్ఱ తిరుమాలార్"** (తిరువాయ్-10-6-9) (ప్రకాశించే వక్షస్సులో లక్ష్మితో వెలిగే శ్రియఃపతి) అనేవిధంగా **"తిరు"** అనబడే లక్ష్మీదేవిచే చాలా ప్రకాశించే వక్షఃస్థలం కలవాడు.మనలను దరిచేరనివ్వడానికి పురుషకారస్వరూపిణి దగ్గర ఉన్నది- అనిభావం.

(పాదమ్ నీర్ నినైమిన్) - చంటిబిడ్డకు తల్లిస్తన్యం వలె, శేషభూతునకు భోగ్యాలైన శ్రీచరణాలను స్మరించడం. ఈలోకంలో మనం అనుభవించే శబ్దాదివిషయాలతో కలిగే సుఖమే మాకు భోగ్యంగా ఉన్నదే !- అని అంటే,

(పాదమ్ అఱిన్దుమ్ అఱియాద పోకత్తాల్ పొరుళ్ ఇల్లై) - సర్వేశ్వరుని శ్రీచరణాల గొప్పతనాన్ని తెలిసినప్పటికీ, తెలియని వారినివలె మిమ్ములను చేయగల్గిన విషయభోగాల వల్ల ఏ ప్రయోజనం లేదు.

(అఱిన్దుమ్ అఱియాద పోకత్తాల్ పొరుళ్ ఇల్లై) - ఈ విషయం సుఖంవంటిది కాదు- అని తెలిసినా, దానిని విడువలేని రీతిలో ఉండే విషయభోగాలవల్ల ఏ ప్రయోజనం లేదు- అనికూడా భావం. **"అఱియాద"** అని జ్ఞానఫలమైన విషయత్యాగం చెప్పబడుతున్నది.

(నినైమిన్) - విషయభోగాలను విడచి పెట్టి, లక్ష్మి ప్రకాశించే వక్షస్సును కలవాని శ్రీచరణాలను శరణుపొందండి- అని భావం.

41. పొరుళా లమరులకమ్ పుక్కియలలాకాతు,
అరుళా లఱుమరుళు మన్నే, - అరుళాలే
మామఱైయోర్ క్కీన్ద మణివణ్ణన్పాతమే,
నీ మఱువేల్ నెఞ్జే! నినై

అమర్ ఉలకమ్ = దేవకులాన్ని, పొరుళాల్ = ధనంతో, పుక్క ఇయలల్ ఆకాదు= పోయి చేరాలని ప్రయత్నించడం తగదు, అరుళాల్= కరుణయే మూర్తీభవించిన భగవానుడు, అఱుమ్ = పుణ్యఫలం అయిన ఆ లోకాన్ని, అరుళుమ్ అన్నే = తన కృపతో లభింపజేస్తాడు కదా!, అరుళాలే = కృపతో, మా మఱైయోర్క్కు = పరమవైదికులకు, ఈన్ద = తననే అనుగ్రహించిన, మణి వణ్ణన్ పాదమే = నీలమణి వర్ణుడైన భగవానుని శ్రీచరణాలనే, నెఞ్జే != ఓ మనసా!, నీ మఱువేల్ = నీవు మఱువకు, నినై = ధ్యానిస్తూ ఉండు.

పెరియ : అవ : నాఱ్పత్తోరామ్బాట్టు : (పొరుళిత్యాది) పొరుళాలే స్వర్గత్తిల్ పుక యత్నమ్ పణ్ణప్పోకాతు. (అరుళిత్యాది) కృపైయాలే ఇవై స్వర్గత్తై యాశై పట్టతాకిల్ స్వర్గత్తై క్కొడుప్పో మెన్నిరుక్కుమ్. (అరుళాలిత్యాది) తన్కృపైయాలే తన్నై క్కొడుక్కుమవన్ తిరువడికళై మఱువాతేకొళ్. అవ**న్**నై నినై. "మామఱైయోర్" ఎన్నతు "శుకో ముక్తో వామదేవోఽపి ముక్తః" ఎన్నవర్కళ్ శ్రీదణ్డకారణ్యత్తిల్ ఋషికళెన్నుమామ్; శ్రీమార్కణ్డేయనెన్నుమామ్.

అరు : నాఱ్పత్తోరామ్బాట్టు - ఆనాలుమ్ స్వర్గాదికళుక్కు అర్థమ్ సాధనమాయున్నో ఇరుక్కిఱతు- ఎన్న; అరుళిచ్చెయ్కిఱార్ (పొరుళిత్యాది) అఱుమరుళుమ్ అర్థత్తాలే ధర్మత్తై సాధిత్తాలుమ్, ధర్మమ్ అచేతనమాకైయాలే ధర్మకార్యమాన స్వర్గత్తై అరుళాలే కొడుక్కు మెన్నపడి.

అప్పిళ్ళై : నాఱ్పత్తోరామ్బాట్టు : అవ : కీ**ళ్**, పిఱుక్కు త్తాముపదేశిత్త ఉపదేశ మవర్కళ్ తిరుకైక్కుడలన్నిక్కే, తమ్ వైశద్యత్తుక్కుడలాయ్ త్తన్దిరువుళ్ళత్తై క్కుఱిత్తు శ్రమహరమాన సర్వేశ్వరన్తిరువడికళై నీ మున్దఱి మున్నమ్ మఱువాతే కిడాయ్- ఎన్గిఱార్.

ఉరై : పొరుళాల్ - శాస్త్రసిద్ధమాకైయాలే మోక్షత్తోపాతి ఇతువు మొరు పురుషార్థమన్నో ఎన్ఱు బుద్ధిప్పణ్ణి, అమరుకలమ్ - బ్రహ్మాదిలోకఙ్గళిలే, పుక్కు- పుక్కు అనుభవిక్కవేణుమెన్ఱు, ఇయలలాకాతు- అతుక్కిడాక యత్నిక్కలాకాతు; అతుక్కడి, అరుళాన్ - నిరవధికకృపావానాన సర్వేశ్వరన్, అఱుమ్ - ధర్మఫలమాన స్వర్గాదికళై అరశు మన్నే - తన్దరుళుమవనన్నో, ఆన పిన్బు - మామఱైయోర్క్కు- సంసారభోగఙ్గళిల్ విరక్తరాయ్, త్తన్నై ప్పెర**ు**్**ర**నుభవిక్క వేణుమెన్ఱు ఇరుక్కుమ్ శుకవామదేవాదికళాన పరమవైదికర్క్కు, అరుళాలే- "శుకో ముక్తో వామదేవో ముక్తః" ఎన్నుమ్బడి తన్నుడైయ కృపైయాలే, ఈన్ద- మోక్షత్తై క్కొడుత్తరుళినవనాయ్, మణి- అవర్కళుక్కు అనుభావ్యమాయ్, నీలరత్నమ్పోలే శ్రమహరమాన, వణ్ణన్- వడివైయుడైయ సర్వేశ్వరనుడైయ, పాతమే - తిరువడికళైయే, నెఞ్జే !- అటివుక్కు ప్పిఱప్పిడమాన నెఞ్జే!, నీ-నీ, మఱువేల్- మఱువాతేకొళ్, నినై- ఎప్పోతుమ్ నినైత్తపడియే, యిరు. అఱుమెన్ఱు లక్షణైయాలే తత్పలత్తైనినైక్కిఱతు. అన్నిక్కే, అర్థత్తై సాధనమాక్కిక్కొణ్డు నిత్యసూరికళ్ నిరన్తరానుభవమ్బణ్ణి వా**ళ్**ుకిఱ పరమపదత్తిలే పోయ్ పుకవొణ్ణాతు, స్వర్గాపవర్గఙ్గళిరణ్డుమ్ తన్ కృపైయాలే కొడుక్కుమ్ సర్వేశ్వరనై మఱువాతే కొళ్ -ఎన్నుమామ్. ఇప్పోతు ఇప్పడమ్పోదే అవనై మఱువాతే అనుభవిక్కప్పెఱిల్ పరమపదమ్ అనపేక్షిత మెన్ఱు కరుత్తు. అన్నిక్కే, మామఱైయోర్క్కు ఎన్ఱ- శ్రీదణ్డకారణ్యత్తిల్ ఋషికళైయాయ్, అవర్కళుక్కు "దదృశు ర్విస్మితాకారాः" ఎన్నుమ్బడి తన్ విగ్రహత్తై అనుభవిప్పిత్తవన్ -ఎన్నుమామ్. మామఱైయోఱ్కెన్ఱు అకర వొ**ణ్**ాతపోతు

మార్క్కణ్డేయనుక్కు నిత్యత్వమ్ కొడుత్తపడియై చ్చొల్లుకిఱతు.

41. **అవ :** గడచిన పాశురంలో తాము ఇతరులకు ఉపదేశించినది వారు సంస్కరింపబడడానికి ఉపయోగపడకుండా, తమ మనఃప్రసాదానికే ఉపయోగపడినందున, తమ మనస్సును ఉద్దేశించి "దర్శించినవారి శ్రమను తీర్చే సర్వేశ్వరుని శ్రీచరణాలను నీవు మునుముందు మఱవకుండా ఉండు" అని పల్కుతున్నారు.

వ్యాఖ్య : (పొరుళాల్ అమరులకమ్ పుక్కు ఇయలల్ ఆకాదు) - అర్థం (ధనం)తో బ్రహ్మాది దేవతల లోకాలనో, నిత్యసూరుల లోకమైన పరమపదాన్నో పొందగోరి ప్రయత్నించడం వ్యర్థం. గడచిన పాశురంలో **"పోకత్తాల్ ఇల్లై పొరుళ్"** అని కామపురుషార్థం వల్ల ప్రయోజనం లేదు- అని అన్నారు. ఇక్కడ అర్థమనే పురుషార్థం వల్ల కూడా ప్రయోజనం లేదు- అని అంటున్నారు. **"అమరరులకమ్"** అనేది **"అమరులకమ్"** అని అవుతుంది. బ్రహ్మాదిలోకాలను తృణీకరించిన ఆళ్వార్లు **"అమరులకమ్ పుక్కు"** అని దానిని ఒక గొప్ప పురుషార్థం పల్కుతారా? అంటే, **"అమరులకమ్"** అనేది భ్రమ ప్రమాదాది జ్ఞానాన్ని కల నిత్యసూరుల లోకం- అని అర్థం గ్రహిస్తే, ఇందులో దోషం లేదు. బ్రహ్మాదిలోకాలని చెప్పినా, "అర్థంతో బ్రహ్మాదిలోకాలను కూడా పొందడం సాధ్యం కాదు" అని తెలుపబడినట్లు గ్రహించాలి. లేక, **"పొరుళాల్ అమరులకమ్ పుక్కు ఇయలల్ ఆకాదు"** అని "శాస్త్రాలలో చెప్పబడినందున మోక్షం వలె ఇది కూడా ఒక పురుషార్థం కదా- అని తలచి, బ్రహ్మ మొదలైనవారి లోకాలలో ప్రవేశించి, ఆనందించాలని తలచి, దానికి తగిన ప్రయత్నాలను చేయడం వ్యర్థం" అనే అర్థాన్ని చెప్పవచ్చు. "అర్థంతో దేవతల లోకాన్ని సాధించడం వీలు కాదంటే, మఱి, వీటిని సాధించి ఇచ్చేది ఏది? అని ప్రశ్నిస్తే,

(అరుళాన్ అఱమ్ అరుళుమ్ అన్ఱే) - అవధి లేని కరుణే మూర్తీభవించినవాడైన సర్వేశ్వరుడే కదా, స్వర్గమోక్షసాధనాలైన ధర్మాలను, వాటి

ఫలాలైన ఆస్వర్గ మోక్షాలను ఇస్తాడు. **"అఱమ్"** ధర్మం. ఇక్కడ ఇది అజహల్లక్షణ ద్వారా ధర్మఫలాన్ని సూచిస్తున్నది. అర్థకామాలనే పురుషార్థాలు ప్రయోజనం లేనివి- అని గడచిన పాశురంలో పలికారు. ధర్మమోక్ష పురుషార్థాలు అతని అధీనాలు - అని ఇక్కడ పల్కుతున్నారు. **"అరుళాన్"**- కరుణే మూర్తీభవించినవాడు. **"అరుళాల్"** - అని పాఠమైనపుడు కృపతో మణివర్ణుడు అనుగ్రహిస్తాడు.- అని అర్థం. ఈవిధంగా అయినపుడు, తమ మనస్సు చేయవలసిన కార్యాన్ని గూర్చి ఇకపై పల్కుతున్నారు.

(అరుళాలే మామఱైయోర్క్కీన్ద మణివణ్ణన్ పాదమే నీ మఱవేల్ నెఞ్చే!) - ఓ మనసా ! పరమవైదికులకు కరుణతో తననే అనుగ్రహించే మణివర్ణుని శ్రీచరణాలను నీవు మఱువవద్దు.

(అరుళాలే) - అతని కృపయే తనకు అన్ని కారణాలై ఉన్నందున నీవు దానిని ఆలంబనంగా గ్రహించు.

(మామఱైయోర్క్కు) - సంసారసుఖాలలో సంగాన్ని లేనివారై, సర్వేశ్వరునే పొంది అనుభవించాలి- అనే గొప్ప ఉద్దేశాన్ని (భావాన్ని) కల వైదికులైన శుకవామదేవాదులకు అని అర్థం. శ్రీరామావతారం మనస్సులో మెదులుతున్నదని గ్రహిస్తే, అపుడు దండకారణ్యంలో ఉండే మహర్షులను తెల్పుతున్నదని కూడా చెప్పవచ్చు.

(మామఱైయోర్క్కు) - అని ఱకారాన్ని కల పాఠాన్ని గ్రహిస్తే పరమవైదికుడైన మార్కండేయుని ప్రళయంలో తన ఉదరంలో ఉంచి, తనను తన ఉదరంలోని లోకాలను చూపినట్లు మహాభారతంలో చెప్పబడే వృత్తాంతాన్ని భావిస్తున్నారని కూడా చెప్పవచ్చు.

(ఈన్ద) - **"శుకో ముక్తో వామదేవోపి ముక్తః"** (శుకుడు ముక్తుడు, అయ్యాడు. వామదేవుడు ముక్తుడు అయ్యాడు) అని శాస్త్రాలు ఘోషించేరీతిలో

వారికి మోక్షాన్ని అనుగ్రహించినా, రావణునిచే పీడింపబడ్డ దండకారణ్యఋషుల దుఃఖాలన్నీ తీరేటట్లు వారికి తనను దర్శింపజేశాడు. **"రూపసంహననం లక్ష్మీం సౌకుమార్యం సువేషతామ్, దదృశు ర్విస్మితాకారా రామస్య వనవాసినః"** (రామా-ఆరణ్య-1-13) (శ్రీరాముని రూపంలోని పొందిక, అందం, సౌకుమార్యం, అలంకారం మొదలైన వానిని అరణ్యంలో నివసించే ఋషులు ఆశ్చర్యంతో దర్శించారు)

(మామతైయోర్క్కీన్ద) - పరమవైదికుడైన మార్కండేయునకు నిత్యత్వం ప్రసాదించి, ప్రళయకాలంలోను తనను చూపిన.

(మణివణ్ణన్) - దర్శించిన వారి శ్రమను తీర్చే నీలమణివంటి వర్ణాన్ని కలవాడు. వర్ణం, కాంతి, గొప్ప విలువకల్గి ఉండడం, కొంగుకు కట్టుకొని ఉంచుకొనే రీతిలోని సౌలభ్యాన్ని కల్గి ఉండడం మొదలైన స్వభావాలతో నీలమణిని పోలి ఉండేవాడు.

(పాదమే నినై)- మిగిలిన అన్నీ అవయవాలుండగా మన స్వరూపానికి అనుగుణమైన అతని శ్రీచరణాలనే స్మరించు. ఒకసారి స్మరిస్తే చాలునా? అని అంటే,

(నీ మఱవేల్) - ఏ నాటికీ మఱువకుండా ఉండు. ఇపుడు ఈ శరీరంతో మఱువకుండా అతనిని దర్శించగలవారమైతే, మనకు పరమపదం కూడా అక్కరలేదు- అని భావం.

(నెఞ్జే !)- జ్ఞానం ప్రసరించేచోటు అయిన నీవు జ్ఞానులకు చేసే పనిని చేయాలి.

42. **నినైప్పన్ తిరుమాలై నీణ్డతోళ్ కాణ,**
నినైప్పార్ పిఱప్పిన్ఱుమ్ నేరార్,- మనైప్పాల్
పిఱన్దార్ పిఱన్దెయ్తుమ్ పేరిన్ప మెల్లామ్,

తుఱన్దార్ తొழுతారత్తోళ్

తిరుమాలై = లక్ష్మీనాథుడవైన స్వామిని, నీణ్డ తోళ్ కాణ నినైప్పన్ = (అతని) భోగ్యమైన బాహువులను దర్శించి, అనుభవించాలని తలుస్తున్నాను, నినైప్పార్= ఈ విధంగా తలిచేవారు, పిఱప్పు ఒన్ఱుమ్ = ఏ విధమైన జన్మలను, నేరార్ = పొందరు, అత్తోళ్ = ఆ బాహువులను, తొழுవార్ = నమస్కరించే వారు, మనై ప్పాల్ పిఱన్దార్ పిఱన్దు ఎయ్దుమ్ పేర్ ఇన్బమ్ ఎల్లామ్ = సంసారంలో జన్మించినవారు జన్మ పొందినందువల్ల పొందే అల్పానందాలను అన్నిటినీ, తుఱన్దార్ = గర్హిస్తారు.

పెరియ : వ్యాఖ్య : నాఱ్పత్తిరణ్డామ్బాట్టు : **(నినైప్పన్ తిరుమాలై)** అత్రిభగవానాశ్రమత్తిల్ పిరాట్టియోడే వన్దాఱ్పోలే నినైయానిన్ఱేన్. ఎతుక్కు నినైక్కిఱతు? ఎన్నిల్; అవళోట్టై క్కలవియాలే భోగ్యతై అళవిఱన్ద తోళై క్కాణ, స్వర్గాదికళుక్కన్ఱు. **(నినైప్పార్ పిఱప్పిన్ఱుమ్ నేరార్)** అత్తోళై నినైక్కుమవర్కళ్ సంసారత్తై యెరునాళుమ్ కిట్టార్కళ్ (మనైప్పాలిత్యాది) సంసారసుఖత్తై త్తుఱన్దనర్కళ్ అతో**ழ**ుత్తొழுపెఱువర్కళ్.

అప్పిళ్ళై నాఱ్పత్తిరణ్డామ్బాట్టు : అవ : పుఱమ్బుళ్ళ సంసారభోగఙ్గళై త్తుఱన్దు అవనై అనుసన్ధిక్కుమవర్కళిఱే జన్మఙ్గళిల్ ప్రవేశియాతార్- ఎన్గిఱార్.

ఉరై : తిరు- ఇవ్వాత్మావుక్కు ప్రియహితఙ్గళ్ తాను మవనుమాయ్ క్కొణ్డు నడత్తిక్కొణ్డుపోరుమ్ పెరియపిరాట్టియారోడే కూడిక్కొణ్డిరుక్కుమ్, మాలై- సర్వేశ్వరనై, నీణ్డ- అవళోట్టై క్కలవియాలే అళవిఱన్ద భోగ్యతైయై యుడైత్తాన, తోళ్- తిరుత్తోళ్కళై, కాణ- కణ్డనుభవిక్కైక్కాక, నినైప్పన్ - నినైయానిన్ఱేన్, నినైప్పార్- ఇప్పడి నినైక్కుమవర్కళ్, ఒన్ఱు- ఇవ్వనుభవత్తుక్కు ఇడైచ్చువరానతొరు, పిఱప్పుమ్- జన్మత్తైయుమ్, నేరార్- కిట్టార్కళ్, అ-అన్ద, తోళ్- అழகియ తోళై, తొழுతార్ - తొழுవార్కళ్, మనైప్పాల్ - ఓరో మనై యిడత్తు, పిఱన్దార్- పిఱన్దవర్కళ్, పిఱన్దు- పిఱన్దు, ఎయ్తుమ్-

ప్రాపిక్కుమ్, పేరిన్బమెల్లామ్- నిరవధికసుఖ మెల్లావ**ర్**ైయుమ్, తుఱన్దార్ - పరిత్యజిత్తవర్కళావర్ కిడీర్ తో**ళ్**లకుతానే మ**ర్**ైక్కుళ్ళ ఇన్బజ్గళై త్తుఱక్కుమ్బడి పణ్ణుమెన్ఱె. పేరిన్ప మెల్లామ్ తుఱన్దవర్కళితే అత్తోళ్కళ్ తొ**ళ్**ుువారాకిఱార్- ఎన్నవుమామ్. అన్టిక్కే, ఒరు స్మృతిమాత్రమే ప**ర్**ైక్రాశాక అవన్తానే తన్నైక్కొడువన్దు కాట్టుమతొ**ళ్**ియ, ఆర్ తానివ**ర్**ై త్తుఱన్దు అత్తోళై త్తొ**ళ్**ువార్ -ఎన్నవుమామ్. "పిఱవిప్పెన్ఱుమ్ నేరార్" ఎన్ఱు పాఠమానపోతు- ఎల్లా క్కాలత్తిలుమ్ జన్మత్తై క్కిట్టార్కళ్- ఎన్ఱు పొరుళాకక్కడవతు.

42. అవ : తమ మనస్సును ఉద్దేశించి భగవంతుని ఆశ్రయించమని గడచిన పాశురంలో పలికారు. అతనిని ఆశ్రయించినవారు ఈ జన్మలో సంసారంలో ఉండే అల్పానందాలను వీడి, అనంతర జన్మలను పొందకుండా ఉంటారు- అని ఇందులో పల్కుతున్నారు.

వ్యాఖ్య : **(నినైప్పాన్ తిరుమాలై)** - తల్లి అయినందువల్ల తన బిడ్డలకు ప్రియాన్ని కల్గించడంలో ఆశను కల్గించడంలో ఆశను కల్గి ఉండే లక్ష్మితో పాటు కూడినవాడై, తండ్రి అయినందున హితాన్నే కల్గించేవాడైన సర్వేశ్వరుని భావిస్తాను. ఈ విధంగా లక్ష్మిని పురస్కరించుకొని భగవానుని ఆశ్రయించేవారి ప్రియం, హితం- అనే రెండు సిద్ధిస్తాయని భావం. మీరు భావించడం ఎందుకోసం? అంటే,

